ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, నవంబరు 14, 2007

12 వ శా. స. XII స. వాల్యూం -- IX సంబరు --6

శక సంవత్సరము - 1929, కార్తీకం - 23

## WEDNESDAY, THE 14th NOVEMBER, 2007

## 12 L.A. XII S. VOL-- IX No. - 6

**23 - Kartik, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పన్నెండవ సమావేశము : ఆరవ రోజు)
**బుధవారము, నవంబరు 14, 2007**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము(వాయిదా తీర్మానములను గురించి )
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము
4. ప్రభుత్వ బిల్లులు
    1. 2007, భూసేకరణ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
    2. 2007, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, దంత వైద్య సంస్థల (సెమీ అటానమస్ సంస్థలుగా మార్పుచేయు) బిల్లు (ప్రతిపాదించబడినవి)
5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)(అనుబంధము –1)
6. ప్రభుత్వ బిల్లు
    1. 2007, ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయ బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.23 ) (ఆమోదించబడినది)
7. చట్టబద్ధ తీర్మానము
    1. 2007, ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రణాళిక కమిటి ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.13)
    2. 2007, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు (సవరణ) ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.12) (నిరాకరిస్తూ)
8. ప్రభుత్వ బిల్లులు
    2. 2007, ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రణాళిక కమిటి బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.24)
    3. 2007,ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు (సవరణ)బిల్లు(2007/ఎల్.ఎ.బిల్లు నెం.25)
    4. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.21)
    5. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (నాల్గవ సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.22) (ఆమోదించబడినవి)
9. చట్టబద్ధ తీర్మానము
    3. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( సవరణ) ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.10) (నిరాకరిస్తూ)
10. ప్రభుత్వ బిల్లులు
    6. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (ఐదవ సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.27)
    7. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( ఆరవ సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.28)
    8. 2007, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి సరుకుల ప్రవేశంపై పన్ను విధింపు (సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.20)
11. చట్టబద్ధ తీర్మానము
    4. 2007, ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ ( సవరణ) ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.11) (నిరాకరిస్తూ)

12. ప్రభుత్వ బిల్లు

9. 2007, ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ ( సవరణ) బిల్లు

(2007/ ఎల్.ఎ.బిల్లు నెం.26) (ఆమోదించబడినది)

**&&&&&&&&**

## సభా కార్యక్రమం
## (వాయిదా తీర్మానములను గురించి)

మిష్టర్ స్పీకర్ ః ఈరోజు 14 వ తేదీ, సతీష్‌పాల్‌గారి జన్మదినం . సతీష్‌పాల్‌గారూ, మీకు సభ తరపున శుభాకాంక్షలు.

శ్రీ సతీష్‌పాల్‌రాజ్ (వేమూరి)ః థ్యాంక్యూ సార్ .

MR.SPEAKER: Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri D.Narendra Kumar and others regarding failure of the Government in payment of compensation to the ryots those who lost their crops in Nellore, Chittoor and Prakasam Districts during the recent floods is disallowed.

2. Adjournment Motion given notice of by Dr.G.Vijaya Rama Rao Garu and others regarding the need to recognise thandas and girijan gudems as gram panchayats is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding failure of the Government in providing compensation to the people who lost their crops, properties and houses by natural calamities during the last two months in the State is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding measures taken to repair the roads which were damaged and to pay the compensation to the ryots who lost their crops caused by the heavy rains and floods in the State is disallowed.
5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the tardy implementation of Rs.2,000/- crore special package for the old city of Hyderabad is disallowed.
6. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding forcible taking over of the lands from the small farmers for allotment to the industrialists, real estate and also industries set up in Special Economic Zones is disallowed.
7. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the need to separate the twins named Veena and Vani through operation in Niloufer hospital, Hyderabad is disallowed.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు – వరదపురి, నిర్లక్ష్యం నిండా ముంచింది, వరద కరువు అంచనాలు లేవు – ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, వరద–కరువు నష్టం అంచనా ఏది, బాధిత రైతాంగానికి సాయం ఎక్కడ? అని వ్రాసి వున్న ప్లకార్డులను హౌస్‌లో ప్రదర్శించారు.)

SRI KOMIREDDI RAMULU (METPALLY): I just leave it to you because you will not allow me to speak.

MR.SPEAKER: Everybody prays that the children should be separated and they should recoup well and the operation should be successful. మీరు ఇచ్చిన మిగతా వాయిదా తీర్మానాల గురించి దయచేసి ఆలోచించండి.

డాక్టర్ జి. విజయరామారావు (ఘనాపూర్): స్పీకర్ సార్, గిరిజన తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా వాటికే అందే అవకాశం ఉంటుంది. ఈనాడు గ్రామాలకు అందుతున్న నిధులు గిరిజన తండాలకు, గూడేలకు చేరడం లేదు. గిరిజన తండాలను, గూడేలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నేరుగా వాటికే అవకాశం వుంది కాబట్టి రాష్ట్రంలోని అన్ని గిరిజన తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్పు చేయవలసిన అవసరం వుంది. అందుకే తీర్మానం కోరాం .

మిస్టర్ స్పీకర్ : మీరు నన్ను మాట్లాడనిస్తే పరిష్కారం చెబుతాను. ఈరోజు క్వశ్చన్ అవర్ తర్వాత ......

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట): సార్, రెండు హెలికాప్టర్స్ పెట్టుకుని........

మిస్టర్ స్పీకర్ : ఈరోజు ప్రశ్నోత్తరాల తర్వాత స్టేటుమెంట్లు వుంటాయి, గిట్టుబాటు ధరలపై పై ప్రభుత్వ రిప్లై ఉంటుంది, ప్రభుత్వ సమాధానం వస్తుంది. ఈరోజు చాలా ఎజెండా వుంది. మీరు ఏదైతే వరదల నష్టపరిహారం గురించి అడిగారో తప్పనిసరిగా, it will come up. We can take it up. విజయరామారావుగారూ, మీరు ఏదైతే తండాలను, గూడెంలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని కోరుతున్నారో ....

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి): సార్, వరదల మూలంగా 50 మంది చనిపోయారు, లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగింది, బస్సు బోల్తా పడింది, ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరిగింది. అనేక రకాలుగా నష్టం వాటిల్లింది కాబట్టి ప్రభుత్వం ఈ అంశంపై ఒక స్టేటుమెంటు ఇవ్వాలని కోరుతున్నాం .

మిస్టర్ స్పీకర్ : ఏయే అంశాలపై స్టేటుమెంటు కావాలో, చర్చ కావాలో , లేకుంటే ఏ విధంగా దీనిపై పరిష్కారం కావాలనో దయచేసి మీరు నా ఛేంబర్‌కు రండి, చెబుతాను. మీకు ఏదైనా ఇబ్బంది వుంటే నన్ను నా ఛేంబర్‌లో కలవమని మొన్న చెప్పాను, నిన్న చెప్పాను, ఈరోజు కూడా చెబుతున్నాను . అక్కడ పరిష్కారం కాకపోతే హౌస్‌లో రెయిజ్ చేయండి. మీరు నిన్న రెండు స్టేటుమెంట్లు అడిగారు, ప్రభుత్వం దానికి ఒప్పుకుని ఆ రెండు స్టేటుమెంట్లు ఇవ్వడం జరిగింది.

MD.MOAZAM KHAN (Asifnagar): What happened to our Old City Development Package Sir?

MR.SPEAKER: Minorities Welfare discussion is listed for today. It will definitely come up for discussion. You can take it up.

SRI AKBARUDDIN OWAISI: Sir, we want a special package for the old city.

MR.SPEAKER: Minorities welfare is listed for discussion today.

SRI AKBARUDDIN OWAISI: It is not the minorities issue Sir. It is about special package to old city.

MR.SPEAKER: If you want to take up the issue of development of old city for discussion, you kindly meet me in my Chambers. We will find a way out.

SRI AKBARUDDIN OWAISI: Two times, the Hon'ble Minister has said that he will call for a meeting. In the last Session also, he told. Two times he called and two times, he postponed the meeting.

శ్రీ ఇ. దయాకర్ రావు ః సార్, ముఖ్యమంత్రిగారి నిర్లక్ష్యం వల్ల కడపలో నష్టం జరిగింది.

మిష్టర్ స్పీకర్ ః మీకు చర్చ కావాలో, స్టేటుమెంటు కావాలో దయచేసి మీరు నాకు ఛేంబర్‌కు వచ్చి కలవండి. We will sort it out. It is applicable to all.

(ఈ దశలో టిఆర్‌యస్ పార్టీ సభ్యులు - గిరిజన తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలి- అని వ్రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వెల్‌లోకి వచ్చారు. )

విజయరామారావుగారూ, మీరు దయచేసి వినండి. వాల్మీకి బోయలను యస్‌టిలుగా గుర్తించాలని మీరు కోరిన అంశంపై మినిష్టర్‌గారితో మీటింగు ఉంది ఈరోజు . దాంతోబాటు మీరు ఈ విషయాన్ని కూడా చర్చించవచ్చు . మీకు అక్కడ సంతృప్తికరమైన సమాధానం రాకపోతే అప్పుడు హౌస్‌కు రండి.

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్)ః సార్, గిరిజల తండాల గురించి కూడా కొంచెం ఆలోచించండి.

మిష్టర్ స్పీకర్ ః ఈరోజు చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. మీరొకసారి ప్రశ్నోత్తరాలు చూడండి, they are all very very important. You are losing your time. At 10-15 a.m., the question hour will be closed .

DR.G.VIJAYA RAMA RAO: Let the Government react.

MR.SPEAKER: I have made it abundantly clear. Each and every Adjournment Motion వాటిని ఏ విధమైన పద్ధతిలో హౌస్‌కు తీసుకరావాలో మార్గాలు చూపించాను. I have advised you to utilize the options available. Now, it is upto the Hon'ble Members to decide.

ఉ.8.40

(శ్రీ ఎస్. రామలింగా రెడ్డి, శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి, శ్రీ టి.పద్మారావు, శ్రీ నాయని నర్సింహారెడ్డి, శ్రీ గోవింద నాయక్ మొదలైన టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు. )

విజయరామారావుగారూ, 11.00 గంటలకు గిరిజన శాఖామాత్యులతో మీటింగు ఉంది. ఆ సమయంలో ఈ విషయం కూడా చర్చించండి. సంతృప్తి చెందకపోతే అప్పుడు అడగండి. ఇది కూడా టేకప్ చేయమని చెబుతున్నాను. You represent to him. మీకు ఆప్షన్ ఉంది. I have already told that the matter can be discussed with him. ఈ అంశాన్ని హౌస్‌లో చర్చించాలంటే ఏ పద్ధతిలో టేకప్ చేయాలో నన్ను స్పీకర్ ఛాంబర్సులో వచ్చి కలవండి. అది హౌస్ ముందుకు తీసుకువస్తాము. ఇది గవర్నమెంట్‌తో సంబంధం లేని ఇష్యూ. ఈ హౌస్‌లో ఎలా చర్చించాలో నేను నిర్ణయం చేస్తాను. మీరు నన్ను కలవండి. There only, it will be decided.

శ్రీ చాడా వెంకట రెడ్డిః కలుస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) ఛాంబర్‌లో ఏమి ఉంటుంది సర్?

మిస్టర్ స్పీకర్ః ఛాంబర్‌లో కెమేరాలుండవు, మీరు నేను కూర్చుని మాట్లాడుతాము.

(టిఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు. )

నాయక్ సాబ్, పరిష్కారం వచ్చిన తరువాత అల్లరి చేయడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వాల్మీకి బోయల గురించి మినిస్టరుగారితో మాట్లాడేటప్పుడు తండాలను, గూడేలను గ్రామ పంచాయితీలుగా మార్చే విషయం గురించి చర్చించండి. సంతృప్తి చెందకుంటే హౌస్‌కు రండి.

(టిఆర్ఎస్ సభ్యులు గిరిజన గూడేలను, తండాలను గ్రామా పంచాయితీలుగా మార్చాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

The concerned Minister is not here. I have told you very clearly, గిరిజన శాఖామాత్యులతో సమావేశమైనపుడు ఈ అంశాన్ని కూడా చర్చించండి. మినిస్టర్ అంటే ప్రభుత్వమే. స్పీకర్‌తో వద్దు, మినిస్టర్‌తో వద్దు. గవర్నమెంట్‌తో అంటే ఎవరు? గవర్నమెంట్ అంటే మినిస్టరుగారు కదా. ఇంత కన్‌ఫ్యూజన్ ఎందుకు? ఇప్పటికే పదిహేను నిమిషాలు అయింది.

SRI AKBARUDDIN OWAISI: What about the Old City Development Package Sir? Twice it was assured that the meeting would be called, but no such meeting has been called yet.

MR.SPEAKER: About Old City Development Package, you kindly meet me in my Chambers. We will find a way out. But the matters cannot be sorted out like this. Here

we have a listed agenda. First hour is question hour. Your apprehensions, your anxiety is reflected through your Adjournment Motion. I have read out and I have showed you a way out for it. You kindly use those options. If you are not satisfied after meeting the Hon'ble Minister, you can always come back to the House.

డా. జి. విజయ రామారావుః తండాలను, గిరిజన గూడేలను గ్రామ పంచాయితీలుగా మారిస్తేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నేరుగా వారికి చేరుతాయి. ఆ ఏర్పాటు తక్షణమే చేయాలి.

మిస్టర్ స్పీకర్ః విజయరామారావు గారూ , ప్రస్తుతం ఈ హౌస్ ఆర్డర్‌లో ఉంది. ఆ తరువాత ప్రశ్నలు వస్తాయి. I have already told you.

డా. జి. విజయ రామారావుః మంత్రిగారి ఎజెండాలో 11 గంటలకు జరిగే మీటింగులో ఈ అంశం లేదు. మీరు డైరెక్షన్ ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ః గిరిజన శాఖామాత్యులతో చర్చించండి. సంతృప్తి లేకపోతే యు కమ్ బ్యాక్ టు ది హౌస్. ఫ్లోర్‌లీడర్సుకు తెలుసు. I have already told you. ఈ అంశాన్ని కూడా వారితో మాట్లాడండి. అదే చెప్పాను. తప్పనిసరిగా మంత్రిగారితో మాట్లాడండి. హౌస్‌లో చర్చ కావాలంటే నోటీసు ఇవ్వండి. హౌస్‌లో చర్చకు పెడదాము. మీరు కూర్చుని నిర్ణయం తీసుకుని నాకు చెప్పండి. You can come back.

DR.G.VIJAYA RAMA RAO: Let the Government react.

MR.SPEAKER: This House has its sanctity. I am telling you, మినిస్టరుగారితో మీటింగ్ ఫిక్స్‌అప్ చేశాను. వారితో మాట్లాడిన తరువాత హౌస్‌లో చర్చ కావాలంటే నోటీసు ఇవ్వండి, చర్చకు తీసుకువస్తాను. రెండు options మీ ముందున్నాయి. You utilize these options. కోల్పోయిన ప్రతి నిమిషం క్వశ్చన్ అవర్‌పై ప్రభావం ఉంటుంది. I have found a solution. If you want to lose the question hour, you continue with this.

DR.G. VIJAYA RAMA RAO: Same direction can be given to the Government.

MR.SPEAKER: What am I saying? మినిస్టరుగారు ఇక్కడ లేరు. I will inform him. This matter you can discuss with him. I request the Members to resume their seats.

(టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్ద నుండి తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు. )

We will take up the question hour now. For every question, not more than 5-10 minutes. Only then, all the questions can be taken up. You decide on that. Yes, Question No.8630, Minister for Rural Water Supply.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

## నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడు ప్రభావిత గ్రామాలకు కృష్ణాజలాల సరఫరా

ప్రశ్న నెం .51(8630)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్), జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎం .ఎ.గఫూర్ (కర్నూల్), టి. వీరభద్రం (ఖమ్మం)సున్నం రాజయ్య(భద్రాచలం) పాటూరు రామయ్య(నిడుమోలు) కె. వెంకట నర్సయ్య(మధిర) ఎం . నర్సింహ(ఇబ్రహీంపట్నం) కె. లక్ష్మణమూర్తి (నాగూరు) – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత గ్రామాలలో కృష్ణా జలాలతో రక్షిత త్రాగునీటి సరఫరా పథకం అమలుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రు. 600 కోట్ల మొత్తాన్ని విడుదల చేసేందుకు ఒప్పుకున్న విషయం వాస్తవమేనా? అయితే ఆ వివరాలేమిటి? ఎప్పటిలోగా ఈ పథకం/ప్రాజెక్టు అమలవుతుంది?

ఆ. జలాశయానికి దగ్గరగా నెలకొని ఉన్న గ్రామాలను పోల్చి చూస్తే, ఎక్కువ దూరంలో వున్న గ్రామాలను చేర్చేటప్పుడు పజ్జూరు–నకిరేకల్ నీటి సరఫరా పథకం నుండి కొన్ని గ్రామాలను మినహాయించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, అందుకు గల కారణాలేమిటి?

**గ్రామీణ నీటి సరఫరా శాఖామాత్యులు (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు ):**

అ. లేదండి. ఏమైనప్పటికీ, కేంద్ర , రాష్ట్ర రంగ పథకాల క్రింద నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత నివాసాలకు రక్షిత త్రాగునీటిని కల్పించేందుకు రు.371 కోట్ల వ్యయం కాగల 16 ప్రాజెక్టులను మంజూరు చేయడమయింది.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు స్పష్టమైన సమాధానంతో సభకు వస్తే మంచిది. వారి అధికారులు ఆ విధంగా గైడ్ చేస్తే మంచిదని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి స్థానం అనేది అతి ప్రధానమైనది. ఆ స్థానం నుండి వచ్చిన ప్రతి మాట ఒక ఆదేశము. (పేపర్ క్లిప్పింగ్ చూపిస్తూ) నల్గొండ జిల్లాలో రు.606 కోట్ల వ్యయంతో చేపట్టే పానగల్లు లిఫ్ట్ ద్వారా త్రాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏ జిల్లాకు వెళ్లనంతగా, మా జిల్లాకు ముఖ్యమంత్రిగారు 30 సార్లు వచ్చారు. రు.600 కోట్లు నిజం కాదని అంటున్నారు. ఎన్ని కోట్లు ఉందో వివరాలు ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు చెప్పిన అంశం పత్రికలలో కూడా వచ్చింది. మీ మంత్రులకు, మీ యంత్రాంగానికి పట్టదు. అమలు చేయడానికి ఆలోచన ఉండదు. పైగా లేదంటే ఎలా? ఇది ఏ రకమైన రెస్పాన్సిబుల్ ఆన్సర్? మీ అధికారులు మిమ్ములను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాని రెవ్యూ చేసి ఏది ఎంత? ఏమి జరుగుతుందనేది లోతుగా తెలియనివ్వడం లేదు. ప్రపంచంలోనే అతి ఎక్కువ ఫ్లోరిన్ బాధితులు నల్గొండ జిల్లా వారేనని సుప్రీంకోర్టు చెప్పింది, నేను చెప్పింది కాదు. క్లియర్‌కట్‌గా డైరెక్షన్ ఇచ్చింది. అది పాలకుల పరువు తీసింది.

ఉ 8.50

అయినా సరే ఆరువందల గ్రామాలకు పై చిలుకు ఇస్తామని చెప్పారు. అది కూడా వాస్తవం కాదు. మంత్రిగారు ఒకసారి చూసుకోవాలి. ముఖ్యమంత్రి గారు చెప్పిన స్టేట్‌మెంట్‌లోనే 359 గ్రామాలకు అమలైంది, 258 గ్రామాలకు అమలు చేస్తామని చెబుతున్నారు. ఫ్లోరిన్ వల్ల ముప్ఫయి సంవత్సరములకే ముసలి వాళ్లు అయ్యేటటువంటి నల్లగొండ జిల్లా బాధితులు, వికలాంగులు అక్కడ ఢిల్లీ నగరం దాకా వెళ్లి, అక్కడ గవర్నరు గారి దగ్గర వండుకొని తిన్నారు. నేను అనేది ఏమంటే దయచేసి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఒక స్పష్టమైన సమాధానం చెప్పమనండి. దీనికి ఒక పరిష్కారం వచ్చే విధంగా చెప్పమని చెప్పండి. నేనేదో ఎవరినీ నిందించడానికి కాదు. కనీసం సమీక్ష లేదు. 358 గ్రామాలకు మంచినీళ్లు ఇస్తే యాభై శాతం కూడా త్రాగడం లేదు. ఎందుకంటే దానికి అనేక కారణాలు వున్నాయి. ప్రధానమైనదేమంటే ఇచ్చినటువంటి కాంట్రాక్టును నీళ్లు రివ్యూ చేయలేదు. జిల్లాలలో కూడా రివ్యూ కాలేదు. కనీసం ఎంపి., ఎంఎల్ఏల స్థాయిలో కూడా రివ్యూ కాలేదు. గ్రామ పంచాయితీలలో ఊరి బయట వదిలేసి వెళితే ఏమి వుంటుంది. అవి ఎక్కడకు పోతాయో తెలియదు. కృష్ణా జలాలను త్రాగినట్లా? దీనికి ఏమిటి పరిష్కారం? మంచినీళ్లు రావలసిన గ్రామాలు 258 వున్నాయి. అల్లాడుతున్నటువంటి ప్రాంతం సార్ మాది. దేవరకొండ, నార్కట్‌పల్లి ప్రాంతాలు, నల్లగొండ జిల్లా అంతా కూడా మంచి నీళ్ల కొరకు ఇబ్బంది పడుతున్నాయి. దయచేసి నేను కోరేదేమిటంటే మరింత మెరుగైన పద్ధతులలో అధికారుల నుండి సమాచారం తెప్పించుకోండి.

మిస్టర్ స్పీకర్ ః సభకు వివరంగా చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఇది ప్రాణాలు పోతున్న సమస్య సార్. అందుకని నేను కోరేది ఒక్కటే. మీరు డీటైల్‌డ్ ఆన్సర్ ఇవ్వండి. పరిష్కారం అయ్యేటట్లు చెప్పండి. దానిలో వున్న లోపాలను సరిచేయడానికి చెప్పండని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి (భోన్‌గిర్)ః అధ్యక్షా, గతంలో మాధవరెడ్డి గారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో 147 కోట్ల రూపాయలతో పానగల్ నుండి దాదాపు వెయ్యి గ్రామాలకు ఉపయోగపడే మంచినీటి ప్రాజెక్టును ఆనాడు శంఖుస్థాపన చేసుకున్నాము. ఆ రోజు 95 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించడం జరిగింది. అందులో ఏమిటంటే భువనగిరి నియోజక వర్గంలో కృష్ణా వాటర్ వస్తుంది. పోచంపల్లి, చౌటుప్పల్ ప్రాంతాలకు ఆ ప్రాజెక్టులో నీటిని అందించవలసిన అవసరం వుంది. 18 కోట్ల రూపాయల నిధులు అయితే ఆ రెండు మండలాలకు కూడా నీరు వచ్చే అవకాశం వుంది. కాని కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆ ప్రాజెక్టులో పోచంపల్లి, చౌటుప్పల్ గ్రామాలు అసలు లేవని చెప్పడం జరిగింది. అందువలన మంత్రిగారు ఒకసారి అధికారులను పిలిచి ప్రాజెక్టు రిపోర్టును వెరిఫై చేసి పోచంపల్లి, చౌటుప్పల్ మండలాలు మొదలుపెట్టిన ప్రాజెక్టులో వున్నాయా, లేవా అని వెరిఫై చేయవలసిందిగా నేను కోరుతున్నాను. అదే విధంగా బీబీ నగర్, భువనగిరి మండలాలకు నీళ్లు వచ్చే దానికి కొంతమేర పైప్‌లైన్ అయింది కాని వేగంగా పనులు జరగడం లేదు. అక్కడ గుర్రాలదండి అనే గ్రామంలో మోటార్ల ఎరక్షన్ కాలేక ఇంతవరకూ కూడా టెండర్లను పిలిస్తే ఎవరూ రావడం లేదని అన్నారు. కాంట్రాక్టర్లు రాని పద్ధతిలో కనీసం

డిపార్టుమెంట్ ద్వారా అయినా చేయించి ఆ పనులు పూర్తి చేయించవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చెబుతాము.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి : అదే విధంగా సుంకటపల్లి గ్రామంలో గ్రౌండ్ లెవల్ వాటర్ చేర్చే ట్యాంక్ మీద నుండి పైన గుట్ట మీదకు అందించినట్లయితే చౌటుప్పల్, పోచంపల్లి గ్రామాలకు రావడానికి అవకాశం వుంది కాబట్టి దానిని కూడా వీలైనంత త్వరలో అక్కడ కూడా మోటార్లు పెట్టించి ఆ పనులు సత్వరం చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే చౌటుప్పల్, పోచంపల్లి మండలాలలో ఒక దిక్కు ఫ్లోరిన్, ఒక దిక్కు మూసీ వాటర్‌తో కలుషితం అయ్యాయి కాబట్టి అక్కడ మీరు వీలైనంత తొందరలో ఆ 18 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఒక రోజు మీటింగ్ పెట్టి స్థానిక ఎంఎల్‌ఏలను పిల్చి ఆ ప్రాజెక్టు ఆఫీసర్స్‌తో ఒక సమావేశంను పెట్టినట్లయితే బాగుంటుందని, ఆ విధంగా చేయవలసిందిగా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్(దేవరకొండ) : ఈ ఫ్లోరైడ్ ఎఫెక్ట్ గ్రామాలకు సంబంధించి ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో దేవరకొండ, మునుగోడు నియోజక వర్గాలలో ఈ ఫ్లోరైడ్ కంటెన్స్ ఎక్కువగా వున్న గ్రామాలను గుర్తించడం జరిగింది. 2005వ సంవత్సరం, జనవరి మాసంలో గౌరవ మంత్రిగారు నసర్లపలి, గుళ్లకొండ్ల ప్రాజెక్టు పనులకు ఫౌండేషన్ వేయడం జరిగింది. అప్పటి నుండీ ఇప్పటి వరకూ 97 కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ కూడా మరి వ్యాట్ ట్యాక్స్ పెరగడం వల్ల ఈ సివిల్ వర్క్స్‌కు సంబంధించి యూనిట్ కాస్ట్ పెరిగింది. ఈ పది కోట్ల రూపాయలను రిలీజ్ చేయమని గత కొన్ని సంవత్సరాల కాలంగా గౌరవ పార్లమెంటు సభ్యులు సుధాకర రెడ్డి గారు, దేవరకొండ, మునుగోడు నియోజక వర్గాలకు సంబంధించి మేము ఇద్దరం ఎంఎల్‌ఏలము ప్రతి రోజూ సెక్రటేరియట్ చుట్టూ తిరిగి,తిరిగి అలసిపోతున్నాము. నిన్నటి రోజున కూడా సెక్రటేరియట్‌కు వెళితే దానికి సంబంధించి ఫైల్ కూడా దొరకలేదు. అది అత్యంత దారుణమైన విషయం. ఈ రెండు నియోజక వర్గాలకు సంబంధించి ఈ రెండు గ్రామాలు ఏవైతే వున్నాయో, ఈ పదిన్నర కోట్ల రూపాయలు రిలీజ్ చేయడానికి కూడా దానికి సంబంధించి ప్రతిసారీ పంపించినప్పుడల్లా జిల్లాలో వున్న ఇతర ప్రాజెక్టులు అన్నీ కలిపి ఎక్కువ అమౌంట్ పంపించడం వల్ల అక్కడ చీఫ్ సెక్రటరీ గారు కానీ, ఫైనాన్స్‌కు సంబంధించిన వాళ్లు గానీ ఇంత పెద్ద మొత్తంలో అమౌంట్ ఇవ్వలేమని చెప్పి ఆ డబ్బు రిలీజ్ చేయకపోవడం వల్ల ఇబ్బంది జరుగుతూ వుంది. మేము నల్గొండ జిల్లాలో జరిగే రివ్యూ మీటింగులలో కూడా పదే,పదే అడుగుతున్నాము. అయితే గ్రామాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయితీల హెడ్‌క్వార్టర్స్‌కు మాత్రమే ఈ పైప్‌లైన్స్‌ల ద్వారా కృష్ణా జలాలను తీసుకుపోతున్నారు. ఆ గ్రామాలను అనుసరించి వున్న గిరిజన తండాలను వదిలేసిపోతున్నారు. ఒక గ్రామానికి తీసుకుపోయినప్పుడు మధ్యలో వున్న తండాలను, ఆ ఫ్లోరైడ్ కంటెంట్ ఆ తండాలలో కూడా వుంటుంది కాబట్టి గిరిజన తండాలకు ఇవ్వకుండా గ్రామ పంచాయితీలకు సంబంధించి హెడ్ క్వార్టర్స్‌కు ఇవ్వడం వల్ల ఆ గ్రామం మొత్తం కవరయినట్లుగా అధికారులు లెక్కలు చూపిస్తున్నారు. తండాలకు సంబంధించిన గిరిజనులు చాలా ఆవేదన చెందుతున్నారు. మేము మనుషులం కాదా, మాకు ఎందుకు నీళ్లు రావడం లేదని చెప్పి అడుగుతున్నారు. దానికి సంబంధించి గ్రామ పంచాయితీ కవర్ అయినప్పుడు గిరిజన తండాలు, ఆ పక్కనున్న హ్యామ్లెట్స్ అన్నీ కవర్ చేయవలసిన అవసరం వుంది. దానితోబాటుగా యల్ అండ్ టి. వాళ్లకు ఈ పనులు ఇచ్చారు. ఈ పనులలో నాణ్యత లేదని, ఇచ్చిన గ్రామాలలో

కూడా నెలకు రెండు, మూడు సార్లు పైప్‌లైన్ లీకేజీలు, సంప్‌లు లీకేజీలు రావడం, వున్న గ్రామాలకు సక్రమంగా నీళ్లు అందే పరిస్థితి లేదు. పనులలో నాణ్యత కూడా లేదు. ఈ విషయాలలో కూడా మంత్రిగారు ఆలోచించి, ముఖ్యంగా పదిన్నర కోట్ల రూపాయలకు సంబంధించి అధికారులు డబ్బులు రిలీజ్ చేయాలి. దానితోబాటు గిరిజన తండాలను కూడా దృష్టిలో పెట్టుకొని అన్ని తండాలలో ఈ మంచి నీళ్లు అందే విధంగా వారు గౌరవ మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకోవాలి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం వారిని చెప్పనివ్వండి. ఆ తరువాత I will come back to you. అందరూ అడిగేది అదే అంటారా, అయితే చెప్పండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, 371 కోట్ల రూపాయలతో 16 ప్రాజెక్టులను నల్లగొండ జిల్లాలో మేము పూర్తి చేస్తామని చెప్పారు. ఈ 16 ప్రాజెక్టులలో ఎన్ని పూర్తి అయ్యాయి? ఈ 16 ప్రాజెక్టులలో ప్రాథమిక స్టేజ్‌లో చాలా ప్రాజెక్టులు వున్నాయి. మా నియోజక వర్గంలోని హుజూర్ నగర్, మటంపల్లి ఈ రెండు మండలాలకు సంబందించి 57 గ్రామాలకు గాను 22 కోట్ల రూపాయలు రిలీజ్ చేశారు. ఇప్పటికీ మూడు,నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసి పని జరగడం అనేది జరగలేదు. మా నియోజక వర్గం మొత్తం కూడా కృష్ణా నది ఒడ్డునే వుంటుంది. కాని అక్కడ ఫ్లోరిన్ తీవ్రంగా వుంది. కాబట్టి రెండు, మూడు ప్రాజెక్టులను గవర్నమెంట్‌కు కూడా సబ్‌మిట్ చేయడం జరిగింది. నేరేడ్‌చర్ల గానీ, వేములపల్లి గానీ, మిర్యాలగూడ ఈ ప్రాజెక్టులు మంజూరు కాలేదు. మంజూరు అయిన ప్రాజెక్టుల పనులు పూర్తి కావడం లేదు. మరి సోదరి ఉమా మాధవరెడ్డి గారు చెప్పినట్లుగా వెంటనే నల్లగొండ జిల్లాలోని ఈ ప్రాజెక్టుల విషయంలో మంత్రిగారి సమక్షంలో సంబంధిత ఇంజనీర్స్, అధికారులతో ఒక సమావేశం పెట్టి ప్రత్యేకంగా రివ్యూ చేస్తే, ఒక్కొక్క ప్రాజెక్టు పైన రివ్యూ చేస్తే న్యాయం జరుగుతుంది. ఎందుకంటే చాలా ఆందోళనగా వున్నారు. 600 కోట్ల రూపాయలతో నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య లేకుండా తీరుస్తామని చెప్పి అనేకసార్లు గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రులు చెప్పడం జరిగింది. కాని ఇప్పటికీ ఒక 20,30 శాతం కంటే ఎక్కువ చేసినటువంటి పరిస్థితి లేదు. ప్రజలంతా చాలా ఇబ్బందులు పడుతున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఏరియాలో కూడా సాల్ట్ వాటర్, ఫ్లోరిన్ వాటర్ త్రాగవలసిన పరిస్థితి రావడం అనేది జరుగుతుంది. తక్షణమే మంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత ఎంఎల్ఏలతోటి, ఆ లెవల్‌లో ఇంజనీర్స్‌తో ఒక మీటింగ్ ఏర్పాటుచేసి, ఒక్కొక్క ప్రాజెక్టు పైన రివ్యూ జరిపి, ఆ ప్రాజెక్టులు ఎంతకు శాంక్షన్ అయినవి, ఎందుకు పని జరగడం లేదు, కొత్తగా శాంక్షన్ కావడానికి ఆటంకాలు ఏమిటనేవి ఆ రకంగా ఒక మీటింగ్‌ను ఏర్పాటుచేస్తే న్యాయం జరుగుతుంది సర్.

మిస్టర్ స్పీకర్ : చెబుతాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : సర్, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఈ ఫ్లోరైడ్ సమస్య పూర్తిగా నిర్మూలించాలని అంతకు ముందు రాజశేఖరరెడ్డి గారు ప్రతిపక్ష నాయకుడిగా వున్నప్పుడు కోరారు. దానికి అనుగుణంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి, వాళ్ల దృష్టికి తీసుకువెళ్లి వాళ్లను ఈ ఫ్లోరైడ్ మొత్తం అంతా కూడా నిర్మూలించాలన్న విషయంలో కోరినప్పుడు వారు శ్లాగ్ కమిటీని వెరిఫికేషన్‌కు పంపించింది.

ఉ.9.00

ఈ స్లాబ్ కమిటీ వచ్చి, వైరిఫై చేసి రిపోర్ట్ ఇచ్చేసరికి లేట్ అవుతుందనే ఉద్దేశ్యంతో, ఇక్కడున్న ఇతర బడ్జెట్స్ నుండి డబ్బు కేటాయించి నల్గొండ జిల్లాలో పనులు ప్రారంభించాలని అనుకున్నాము. దాని తరువాత 12వ ఫైనాన్స్ కమీషన్ క్రింద 325 కోట్ల రూపాయతో లాస్ట్ ఇయర్ అంటే 2006 మార్చి తరువాత సాంక్షన్స్ సెంట్రల్ గవర్నమెంట్కి పంపించింది. అప్పటికే చాలా వాటికి నల్గొండ జిల్లాలో ఈ ప్రాజెక్ట్స్ తీసుకోవడం జరిగింది. 690 హ్యాబిటేషన్స్ నల్గొండ జిల్లాలో ఉన్నాయని గుర్తించడం జరిగింది. 366 హ్యాబిటేషన్స్‌కి ఈరోజు మంచినీళ్లు అందించడం జరుగుతుంది. ఇది కాకుండా 282 హ్యాబిటేషన్స్‌కి బడ్జెట్ మంజూరయ్యింది. 16 ప్రాజెక్టులు శాంక్షన్ అయ్యాయి అందులో అయిదు కంప్లీట్ అయ్యాయి, 6 ఆన్ గోయింగ్‌లో ఉన్నాయి, వర్క్స్ జరుగుతున్నాయి., 5 ప్రాజెక్టులు టెండర్ స్టేజ్‌లో ఉన్నాయి. ఈ రకంగా 42 హ్యాబిటేషన్స్ మిగిలాయి. ఈ 42 హ్యాబిటేషన్స్‌కి 92 కోట్ల రూపాయలు విడుదలవ్వాలి. రవీంద్రకుమార్ గారు, వెంకట్‌రెడ్డి గారు అడిగార. ఈ పదిన్నర కోట్ల రూపాయలకు సంబంధించి ఏదైతే ఉందో, ఇంతకు ముందు శాంక్షన్ చేసిన అమౌంట్‌లో ముప్పై కోట్ల రూపాయలు డెఫిసిట్ వచ్చింది. దీనికి సంబంధించి ఫైనాన్స్ వారితో మాట్లాడుతున్నాము. తొందరలో ఆ నిధులు విడుదల చేసి, ప్రాజెక్ట్స్ ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయో, వాటిని పూర్తి చెయ్యడం జరుగుతుంది. 42 హ్యాబిటేషన్స్ ఏవైతే ఉన్నాయో దానికి సంబంధించి బడ్జెట్ వచ్చే సంవత్సరం కేటాయించి, 2009 మార్చికి ఫ్లోరైడ్ రహిత జిల్లాగా తీసుకొస్తామని, అన్ని రకాల శాంక్షన్స్ ఈ జిల్లాకు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వారు ప్రస్తావించిన అంశాలు చాలా అస్పష్టంగా ఉన్నాయి. మా జిల్లాలో చాలా మంది విషపునీరు తాగుతున్నారు. వీరు చెబుతున్నటువంటి మాటలకు, చేతలకు పొంతన లేదు. పనులలో ఇర్రెగ్యులారిటీస్ చాలా ఉన్నాయి. అందుకు ఒక ఉదాహరణ చెబుతాను. పర్చూరు స్కీమ్‌కి సంబంధించి నా నియోజికవర్గంలో గుర్రప్పగూడెం, ఆదామెత్పూరు, తోపుచర్ల వీటిని వదిలిపెట్టి అవంతీపురం అంటే ఆరు కిలోమీటర్ల దూరం తీసుకెళ్లారు. ప్రాజెక్టు ఉన్న గ్రామాలవి. మీరు డిల్లీకి పోయింది నిజం, ప్రతిపక్షంలో లేవనెత్తడం నిజం, తేవడానికి అమలు చేస్తున్నారు. కాని ఇది ఎంతవరకు అమలు అవుతుంది? అమలు కాకపోతే వచ్చే దుష్ప్రభావాలు, ఇర్రెగ్యులారిటీస్‌తో మీకు సంబంధం ఉండదా? ఈ ప్రభుత్వానికి శక్తి లేదని చెబుతున్నారు. ఎందుకని ఆరు కిలోమీటర్ల దూరానికి ఇచ్చారు? ఈ 600 గ్రామాలకు నీళ్లు ఇచ్చే పానగల్లు చెరువు నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఒక ఊరుంది. అక్కడ త్రాగడానికి విషపునీరే దిక్కు. కనీసం అక్కడికి నీళ్లు ఇవ్వమంటే చేతనవ్వడం లేదు. పది, పదిహేను లక్షల రూపాయలు పెడితే మొత్తం అయిపోతుంది. రెండు కోట్ల రూపాయలిస్తే మొత్తానికి మొత్తంగా ఐటిపాముల, నక్రేకల్, మంచినీళ్ల స్కీమ్ పూర్తవుతుందని చెబితే సిద్ధంగా లేరా మీ అధికారులు? ఆలేరుకు సంబంధించి స్కీమ్ మంజూరు చేశారు, అది ఎప్పుడవుతుంది? మీ వాళ్లకు సోయ ఉండాలి. జిల్లా గ్రామీణాభివృద్ధికి సంబంధించిన సమావేశం, విజిలెన్స్ అండ్ మానిటరింగ్‌కి సంబంధించిన సమావేశం,డి.డి.ఆర్.సిలలో అన్నింటిలో చూడండి, మీ వాళ్లు ఇచ్చిన రిపోర్ట్స్ ఏమున్నాయో చూడండి. ఇంత నిర్లక్ష్యంగా, అశ్రద్ధగా ఉంటే మంచినీళ్లు ఏ విధంగా అందిస్తారు. ఇంత ప్రగాఢమైన నిద్రలో ఉన్నారు. మంచినీళ్లు రావడానికి కష్టాలు పడుతున్నారు. అధికారులతో అసెంబ్లీ సమావేశాలు కాకముందు ఒక సమావేశం ఏర్పాటు చెయ్యండి. ప్రాజెక్టు వారీగా సమీక్షించండి వాస్తవాలు తెలుస్తాయి. మీరు పూర్తి చేసిన వాటిలో చాలా నష్టాలున్నాయి. కాగ్ చీవాట్లు పెట్టింది. బీబీనగర్ దాకా, భువనగిరి దాకా పైప్‌లైన్ వేశారు. వాటర్ సోర్స్ లేదు. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చీవాట్లు వేసినా లాభం లేదు. విషపు నీళ్లు త్రాగుతున్నారు. మా నియోజక వర్గంలో సుమారు సగం గ్రామాలకు నీళ్లు

రాకుండా పోతున్నాయి. డబ్బు ఇచ్చారు, పనులు కావడం లేదు. నిద్రలో ఎంత కాలం ఉంటారు? ఆయా రామ్ గయా రామ్ అని ఎంత కాలం ఉంటారు? ప్రభుత్వాన్ని స్పష్టమైన వైఖరితో స్పందించమని చెప్పండి.

డా.కె.నగేష్ (ఆలేర్) : అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు ఆలేరు ప్రాజెక్ట్‌ని ఎప్పుడు ప్రారంభిస్తారు? మాకున్నటువంటి గ్రామాలకు 42 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. గత రెండు సంవత్సరాల నుండి డబ్బు మంజూరయ్యింది కాని పనులు ప్రారంభం కాలేదు. ఫ్లోరైడ్ సమస్యను తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది, చాలా సంతోషం. అయితే, దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారు. దాని డిజైన్‌లో, అలైన్‌మెంట్‌లో మార్పులు వస్తాయి . పానగల్లు నుండి నీళ్ల తీసుకొస్తారు కాబట్టి పక్కన ఉన్న గ్రామాలకు ఇవ్వాలి. ఆలేరు ప్రాజెక్ట్‌కి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి పనులు చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పల్లా వెంకట రెడ్డి(మునుగోడు) : అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు. ఈ ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ కోసం సంవత్సరం నుండి ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వందల కోట్ల వాగ్ధానాలు వస్తున్నాయి. ఫ్లోరైడ్ ప్రాంతాలను గుర్తించి దశల వారీగా అయిదు కోట్ల రూపాయలు, పది కోట్ల రూపాయలు విడుదల చేసినా ఈపాటికి పూర్తయ్యేవి. హడ్కో, నాబార్డ్ అన్నీ కలిపి లోన్ మంజూరు చేసుకోవాలనే అభిప్రాయంతో స్కీమ్స్‌ను పెండింగ్‌లో పెట్టడం జరిగింది. 12వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా.. నాకు తెలిసినంతవరకూ డబ్బు ఖర్చు కాలేదని తెలుస్తోంది. అందువల్ల ప్రయారిటీగా తీసుకొని , ఫ్లోరైడ్ ఎక్కువ ఉన్న గ్రామాలకు ఈ 12వ ఫైనాన్స్ కమీషన్ నుండి డబ్బు ఖర్చుపెట్టాలని కోరుతున్నాను. ఆ కాలువలు, తండాలను దృష్టిలో పెట్టుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామ సర్పంచ్‌ల దగ్గర డబ్బు లేదు. వీటికి ప్రత్యేకమైన స్కీమ్ ఆలోచించాలి. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు వెంటనే 12వ ఫైనాన్స్ కమీషన్ నుండి నిధులు మంజూరుచెయ్యాలి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఇందాక నేను చెప్పినట్లు మొత్తం అన్ని ప్రాజెక్టులను ఈ జిల్లాలో తీసుకోవడం జరుగుతుంది. కొన్ని షార్ట్‌ఫాల్స్ ఉన్నాయని, ప్రాజెక్టులు ఇంకా స్టార్ట్ కాలేదన, సరైన రెవ్యూ లేదని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఉమామాధవ రెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు అడిగినట్లు తప్పకుండా స్థానిక శాసనసభ్యులతో మీటింగ్ కండక్ట్ చేస్తాము. డేట్ కూడా ఇన్‌ఫార్మ్ చేస్తాము. గౌరవసభ్యులందరి సూచనలను తీసుకొని డిస్కస్ చేస్తాము. 12వ ఫైనాన్స్ కమీషన్ గురించి వెంకట్‌రెడ్డి గారు అడిగారు. ఈ జిల్లాకు రావలసిన 23 కోట్ల రూపాయలు ప్రపోర్షనేట్ శాంక్షన్ ఇస్తే, దీనికి గాను 65 కోట్ల రూపాయలు నల్గొండ జిల్లాలకు ఇవ్వడం జరిగింది. అంటే మేము పెట్టిన దానికంటే కూడా ఎక్కువ శాంక్షన్ చేసాము. రెగ్యులర్‌గా హోం మినిస్టర్ గారు కూడా ముప్పై కోట్ల రూపాయల గురించి పర్స్యూ చేస్తున్నారు. తొందరలోనే క్లియరెన్స్ తీసుకొచ్చి పెండింగ్ ప్రాజెక్టులన్నీ క్లియర్ చేస్తామని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీటింగ్ పెడతానన్నారు, మీటింగ్‌లో సార్ట్ అవుట్ చేసుకోవచ్చు.

DR.G.VIJAYARAMA RAO: Sir, I want to protest.

MR. SPEAKER: You want to protest for what?

(Addressing Dr. G. Vijayarama Rao) Your demand has been conceded then where is the need for protest? మీరు సమావేశం జరపమన్నారు, మంత్రిగారు జరుపుతామని చెప్పారు. It is not good. Please understand. Please register your protest.

డా.జి.విజయరామారావుః స్పీకర్ సర్, ఫ్లోరోసిస్ వ్యాధి తీవ్రతను ప్రభుత్వం సరిగా గుర్తించడరలేదు. ఈ వ్యాధి పోలియో వ్యాధి కంటె భయంకరమైన వ్యాధి . ఈ వ్యాధి తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా నల్గొండ జిల్లాలో చాలా ఎక్కువగా ఉంది.

MR.SPEAKER: The Minister has agreed to convene a meeting. ఇది ప్రశ్నోత్తరాల సమయం. మంత్రిగారు సమాధానంలో సమావేశం జరుపుతామని చెప్పారు.

DR.G.VIJAYA RAMA RAO: Unless I say certain points, I cannot make protest and without saying the reasons, I cannot stage a walk out.

మిస్టర్ స్పీకర్ః మీరు దయచేసి వినండి. మీరు అడిగిన దానిని అంగీకరించకుంటే నిరసన తెలపడానికి అవకాశం ఉంటుంది.

డా.జి.విజయరామారావుః అధ్యక్షా, కారణం చెప్పకుండా ఎలా నిరసన తెలియజేస్తాం ?

మిస్టర్ స్పీకర్ః మీరు అడిగిన దానికి అంగీకరించకుంటే నిరసన ఉంటుంది కానీ మంత్రిగారిని మీరు మీటింగ్ పెట్టమన్నారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య ఉంది. దీనిలో రెండో అభిప్రాయం లేదు. He has agreed to convene a meeting. Please register your protest. I don't want to argue with you.

డా.జి.విజయరామారావుః అధ్యక్షా, ఈ సమస్య చాలా ప్రాముఖ్యం గల అంశం. ఫ్లోరోసిస్ చాలా భయంకరమైన వ్యాధి. ఈ వ్యాధి వలన చిన్న పిల్లలు, పెద్దలు, ముసలివారు కూడా బాధలు పడుతున్నారు. ఈ వ్యాధి చాలా భయంకరమైన వ్యాధి. పోలియో వ్యాధి పిల్లల్లో వస్తే ఈ వ్యాధి అందరికీ వస్తుంది. ఈ వ్యాధి తాగునీటి ద్వారా వస్తుంది కాబట్టి సభలో చర్చకు వచ్చింది. కేవలం నీటిలో కాదు, ఆ ప్రాంతంలో పండించే పంటలను ఆహారంగా తీసుకున్నా కూడా ఈ వ్యాధి బారిన ప్రజలు పడుతున్నారు. ఆ ప్రాంతంలోని భూగర్భ జలాల్లో.................

మిస్టర్ స్పీకర్ః ఈ ప్రశ్న మంచినీటికి సంబంధించినది. మీరు అన్ని విషయాలు తెలిసి కూడా ఇలా కలగలిపి మాట్లాడుతున్నారు.

డా.జి.విజయరామారావుః భూగర్భ జలాల్లో మూడు వందల మి.గ్రా.ల పైన ఫ్లోరిన్ ఉన్న ప్రాంతాల్లో పండిన పంట ధాన్యాల్లో, దినుసుల్లో కూడా ఫ్లోరైడ్ నిల్వ ఉండి ఉంటుంది. ఇది కేవలం త్రాగునీటిద్వారానే కాకుండా తినుబండారాల్లో నుంచి, దినుసులలోనుంచి కూడా ఫ్లోరోసిస్ వ్యాప్తి చెందుతుంది. 1940వ

సంవత్సరంలో ప్రకాశం జిల్లా, కనిగిరి మండలంలోని దిమిశా గ్రామంలో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం సర్వే చేపించి............

MR.SPEAKER: Vijayarama Rao garu! let me advise you.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి. మూడు నుంచి పంద మిల్లీగ్రాముల ఫ్లోరైడ్ అక్కడ నీటిలో ఉందని చెప్పి, అలా ఉంటే ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుందని, ఆ గ్రామానికి కృష్ణా నది నుంచి త్రాగునీరు ఇవ్వాలని సర్వే చేసి రికమెండ్ చేస్తే ఆ గ్రామానికి పదిహేను సంవత్సరాల క్రితం కృష్ణా నది నీరు ఇచ్చారు. త్రాగునీటికి సంబంధించి ఫ్లోరైడ్ ను నివారించడంతోనే పరిష్కారం ఉంటుంది. ఆ గ్రామానికి త్రాగునీరు కల్పించినా కూడా ఈనాటికీ కూడా అక్కడ ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలు ఉన్నాయి. నా పాయింట్ ఏమంటే కేవలం ..........................

MR.SPEAKER: Your protest is registered now. ఈ ప్రశ్న తాగునీటి సమస్యపైన వచ్చినది. ఫ్లోరైడ్ ఎక్కువ ఉందనే విషయంలో రెండో అభిప్రాయానికి తావు లేదు. It is an agreed fact. మంత్రిగారు కూడా చెప్పారు. He said that in the next one year he would complete it. ఒక్కో నియోజకవర్గంలో ప్రత్యేకమైన సమస్యలున్నాయని, వాటి గురించి సమావేశం జరుపుతామని మంత్రిగారు చెప్పారు. ఆహార ధాన్యాలలో కూడా ఫ్లోరైడ్ ఉందని అంటే nobody is disputing it. Let us not waste the precious time of the House. మీరు మీ ఉపన్యాసం పూర్తి చేయండి. నిరసనను ప్రత్యేకంగా చెప్పి కూర్చోండి. లేదా మీ ఇష్టప్రకారం చేయండి. Don't generalize it.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో తాగునీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం లేదు. తాగునీటికి తోడు సాగునీరు ఇస్తే తప్ప నల్గొండ జిల్లాలో, తెలంగాణ లోని అన్ని జిల్లాల్లోని ఫ్లోరైడ్ సమస్య తీరదు. బాధిత కుటుంబాలను ఆదుకొనే పరిస్థితి రావాలంటే సాగునీరు ప్రభుత్వపరంగా ఇచ్చేంతవరకు ఫ్లోరైడ్ ద్వారా వచ్చే జబ్బులను నివారించే మార్గాలనేవి లేవు. ప్రభుత్వం కేవలం త్రాగునీటి సమస్య పట్లనే ఆలోచిస్తే పోదు. సాగునీరు ఇవ్వనంతకాలం ఫ్లోరైడ్ నివారించే అవకాశం లేదు. కావున తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకంగా నల్గొండ, వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలో భూగర్భంలో ఉన్న ఫ్లోరైడ్ నిల్వలు ఎక్కువగా ఉన్నందున ఈ జిల్లాలకు త్రాగునీరు అందించలేని పరిస్థితుల్లో ఈ ప్రాంతంలో కృష్ణా నీరు గానీ, గోదావరి నీరుగాని సాగునీరుగా అందిస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. ప్రభుత్వం ఫ్లోరైడ్ సమస్య పట్ల తీవ్రంగా ఆలోచించనందుకు, ఫ్లోరైడ్ తీవ్రతను గుర్తించనందుకు, నల్గొండ జిల్లాకు కృష్ణా జలాలు త్రాగునీరుగా, సాగునీరుగా అందించనందుకు నిరసనగా మా తెలంగాణ రాష్ట్ర సమితి పక్షాన వాకౌట్ చేస్తున్నాం.

(టిఆర్‌యస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నల్గొండ జిల్లాకు కృష్ణా జలాలు ఇస్తున్నాం. జిల్లాలో ఉన్న ఫ్లోరైడ్ సమస్యను నివారించడానికి 371 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని చెప్పాను. దానికి సంబంధించి 2009 మార్చి కల్లా నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్‌ను నిర్మూలించడానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు డాక్టరు. విజయరామారావుగారు కూడా డాక్టరే. మనం తీసుకొనే ఆహారంలో కూడా ఫ్లోరైడ్ ఉన్నందున, దాని నివారణ కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సంస్థను ఒక రీజనల్ రీసెర్చ్ సెంటర్‌ను హైదరాబాదులో

ఏర్పాటుచేయమని ముఖ్యమంత్రిగారు కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా అడిగారు. వారు అందుకు అంగీకరించడం జరిగింది. ఆ రీసెర్చ్ సెంటర్ మనం తీసుకొనే ఆహారంలో వ్యాధి నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో సూచిస్తుంది. వారి సలహాలు తీసుకొని ఈ వ్యాధి ఏవిధంగా రాకుండా ఉంటుందో అటువంటి చర్యలను ప్రభుత్వం తీసుకొంటుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, ఎటువంటి పరిస్థితుల్లోను ఫ్లోరైడ్‌ను ఈ రాష్ట్రంలో నిర్మూలించడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు, రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

**MR.SPEKAR: Question No.8444 (52) is postponed at the request of the Member.**

## చేతి వృత్తులవారికి బడ్జెటు కేటాయింపు

ప్రశ్న నెం . 53 (8636)

శ్రీ జి.కిషన్‌రెడ్డి, – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) శీఘ్రగతిన సాంఘిక, ఆర్థిక, రాజకీయ మార్పుల ఫలితంగా గీత కార్మికులు, చేనేతకారులు, విశ్వబ్రాహ్మణులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగులు, నాయిబ్రాహ్మణులు, గొర్రెల పెంపకందారులు, మత్స్యకారులు, ఉప్పరులు (కులరీత్యా మట్టి పని చేసేవారు), ఆరె కటికలు, బుట్టలు అల్లేవారు వంటి అనేక చేతివృత్తులవారు తమ జీవనోపాధిని కోల్పోతున్నారనే విషయం వాస్తవమేనా;

ఆ) అట్టి వ్యక్తులకు సహాయం అందించడంకోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఇ) ఇందు నిమిత్తం ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయడమయిందనే విషయం వాస్తవమేనా ; అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) ఇతర కులాలనుండి వారికోసం ప్రత్యేకంగా సంస్థలను ఏర్పాటుచేయాలనే విజ్ఞాపనలు ఏవైనా అందాయా;

ఉ) వారికి సహాయం అందించడానికి గత మూడున్నర సంవత్సరాలుగా చేసిన బడ్జెటు కేటాయింపుల వివరాలు ఏమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎం .ముఖేష్ గౌడ్) :**

అ) అవునండీ.

ఆ) బిసి కులాలకు చెందిన ప్రజలకు స్వయం ఉపాధికల్పన యూనిట్లను ఏర్పాటుచేయడంకోసం సహాయం సమకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1974 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్‌ను ఏర్పాటుచేసింది. బ్యాంకుల సహకారంతో ఈ సహాయాన్ని సమకూర్చడమవుతుంది.

ఇ) అవునండి.

కొన్ని కులాల ఉన్నతికోసం ఈక్రింది ప్రత్యేక సమాఖ్యలను ఏర్పాటు చేయడమయింది:

1. ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్
2. ఆంధ్రప్రదేశ్ రజకుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్

3. ఆంధ్రప్రదేశ్ వడ్డెర సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్

4. ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంక్షేమ సంస్థ

5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్

6. ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సమాఖ్య లిమిటెడ్

ఈ) అవునండీ. ఒక ప్రత్యేక సమాఖ్యను ఏర్పాటుచేయవలసిందిగా విశ్వబ్రాహ్మణుల నుండి ఒక విజ్ఞాపన అందింది.

ఉ) గత నాలుగు సంవత్సరాలకు చేసిన బడ్జెటు కేటాయింపు వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఉ.9.20

శ్రీ జి.కిషన్‌రెడ్డి : సర్, ఇది చాలా ప్రాధాన్యత గల ప్రశ్న.

మిస్టర్ స్పీకర్ : మీ ప్రశ్నలను స్పష్టంగా అడగండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : సుమారు డెబ్బై శాతం జనాభా వెనుకబడిన వర్గానికి చెందిన వారు చేతి వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ రోజు గ్రామీణ ప్రజల జీవన విధానమే చేతి వృత్తుల మీద ఆధారపడి ఉంది. గ్రామీణ చేతి వృత్తులను రక్షించి, భావి తరాలకు గ్రామీణ జీవన మూలాలను, గ్రామీణ సంస్కృతులను పరిరక్షించడానికి అనేక ఆలోచనలు చేస్తున్నా కూడా ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి. వెనుకబడిన వర్గాలలో ప్రధానంగా చేతి వృత్తుల వారికి సామాజిక న్యాయం జరగాలని కోరుకుంటున్నాను. వారికి తరతరాలుగా అన్యాయం జరిగింది. విద్య, ఉపాధి రంగాల్లో వారు నిలదొక్కుకోవాలని, గౌరవ ప్రదమైన జీవనాన్ని వారు కొనసాగించడానికి జీవనాధరమైన వృత్తులకు సహకారం కావాలని వారు కోరుకుంటున్నారు. కానీ ఈ రోజు ప్రభుత్వం చెప్పిన సమాధానం గానీ, ప్రభుత్వ కార్యక్రమాలు గానీ ఇచ్చిన నోటు గానీ వెనుకబడిన వర్గాల ఆశలకు కనీసం దరిదాపుల్లో కూడా లేవని ప్రస్ఫుటమవుతున్నది. ఈనాడు చాలా గ్రామీణ చేతి వృత్తులు కనుమరుగవుతున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. చాలా నిర్లక్ష్యంగా ఉన్నాయి. ఎన్ని రకాల చేతివృత్తులను ఈ ప్రభుత్వం గుర్తించిందని నేను మీ ద్వారా కోరుతున్నాను. ఈనాడు నేత కార్మికులు, గీత కార్మికులు, మత్స్య కార్మికులు అనేక మంది తీవ్రమైన అసంతృప్తితో ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఈప్రభుత్వం ఎంత మందిని గుర్తించింది? ఎంత మందికి ప్యాకేజీ ప్రకటించింది? ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకం దార్ల సహకార సమాఖ్య లిమిటెడ్ ను రెండు సంవత్సరాల క్రితం స్థాపించారు. దీనికి ఒక ఛైర్మన్‌ను వేసారు. ఆ ఛైర్మన్‌కు ఒక కారు, ఒక రూము, ఒక ఫ్యాను, ఒక ఫోను మాత్రమే ఉన్నాయి. ఆ ఛైర్మన్‌కు కనీసం డైరెక్టర్లు లేరు. 10 కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అయింది. కానీ ఒక్క నయాపైసా కూడా ఇంతవరకు ఇవ్వలేదు. ఒక్క వ్యక్తి కోసమే ఛైర్మన్‌లను అడగడం లేదు. మా కులానికి, మా చేతివృత్తులకు న్యాయం జరుగుతుందని ఆ కులాల వారు కోరుకుంటున్నప్పుడు మనమేం చేస్తున్నామని నేను ప్రశ్నిస్తున్నాను. ఎంతోమంది చేనేత కార్మికులు, గీత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరికి సంబంధించి 767 జీఓ ను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చినా కూడా ఆ జడ్జిమెంట్‌ను ఖాతరు చేయకుండా సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న విషయం వాస్తవమేనా? రాష్ట్రంలో ఎన్ని ఉప వృత్తులు, చేతి వృత్తులు ఉన్నాయి, వాటిపై ఆధారపడి జనాభా ఎంత

మంది ఉన్నారు? వారికి ఆధారంగా ఎంత బడ్జెటు కేటాయించారు అనేవి తెలపాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారు మీరు నోట్ చేసుకోండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్) : స్పీకర్ సర్, మొత్తం గ్రామీణ వ్యవస్థలో చాలా మంది చేతివృత్తుల మీద ఆధారపడి ఉన్నారు. యంత్రాలు వచ్చిన తరువాత వీరు పూర్తిగా జీవనాధారాన్ని కోల్పోయి వలస కూలీలుగా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. వారి జీవితాలను బాగు పరచవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ప్రభుత్వం వారిచ్చిన సమాధానం ఒకసారి చూస్తే జనాభాలో 52 శాతం ఉన్న బీసీ ల పరిస్థితి ఈ ప్రభుత్వ పరిపాలనలో ఎంతో దిగజారింది. ఈనాడు పరిశ్రమలను అభివృద్ధి చేయటానికి ఒక ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఐడిబిఐ ఉన్నది. ప్లాంట్లు ఉన్నాయి. ఈ విధంగా లక్షల కోట్లు రూపాయలు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి వారికి లోన్లు ఇవ్వడం జరిగింది. వారికి ఇచ్చిన ఎన్నో వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసారు. ఆ విధంగా పరిశ్రమల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ చేతి వృత్తుల మీద ఆధారపడి, జనభాలో 52 శాతం ఉన్న ఈ వెనుకబడిన తరగతుల జనాభా చేతి వృత్తులను ఆధునీకరించడానికి, వాళ్ల జీవన విధానం మెరుగు పడడానికి బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ అనేది ఒకటి ఏర్పరచారు. ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సగటున ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నది. బిక్షగాళ్లకు ఒక్కొక్క రూపాయి వేసినట్లు బీసీ జనాభా ఎంత మంది ఉన్నారో వారికి మనిషికి ఒక్కొక్క రూపాయి పడవేసినట్లుగా లెక్కలు కట్టి ఆరు కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చారు. మత్స్యకారుల కార్పొరేషన్‌కు మనిషికి కనీసం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ముఖ్య మంత్రి గారు, ఫైనాన్స్ మినిష్టరు గారు ఒక్క మాట వినాలి, నాయి బ్రాహ్మణులకు బడ్జెట్‌లో కేటాయించింది రు. 25 లక్షలు. అందులో ఖర్చు పెట్టింది రు. 12 లక్షలు. ఏదైనా కోత వేయాలంటే అక్కడ నుంచే కోత మొదలు పెట్టారు. ధోబీ ఇల్లు లేని గ్రామం ఉందా? ప్రతి ఊరిలోఉంటారు. ధోభీ ఘాట్‌లు ఉన్న చెరువులు అన్ని ఎండి పోయాయి. ధోభీలను గ్రామం లోపలకు రానీయరు కనుక వారికి బోరు వేసుకొని ధోభీ ఘాట్‌లు నిర్మించుకోవటానికి మా ప్రభుత్వం ఒక స్కీమ్ మొదలు పెట్టింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం ఒక ధోభీ ఘాట్‌ను అయినా నిర్మించిందా? వారికి కేటాయించిన బడ్జెట్ కనీసం సబ్బు బిళ్ల కొనటానికి కూడా సరిపోదు. గీత కార్మికుల్లో చనిపోయిన వారికి ఇచ్చారా?

(కాంగ్రెసు సభ్యుల నుంచి అంతరాయం)

అయ్యా మీకు వినబుద్ధి కాదు, రాజ్యం మీది నాయనా, ఈనాటి పరిస్థితి ఏమిటి అని ఒక్క సారి చూసుకోండి.

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారూ పూర్తి చేయండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్): మీ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు ఏ విధంగా బ్రతుకుతున్నారో ముఖ్యమంత్రిగారిని, ఫైనాన్స్ మినిష్టర్ గారిని చూడమనండి. హాస్టళ్ల మీద చర్చ జరుగుతున్నప్పుడు మొన్న ముఖ్యమంత్రి గారు లేరు. ఈనాడు ఆ పిల్లలు చదువుకోవడానికి చదువు లేదు. వృత్తి చేసుకోవడానికి ఒక్క రూపాయి కూడా మీరు వారికి ఇవ్వడం లేదు. మీరు ఇవ్వదలచుకున్నారా? లేకపోతే వారి మీద కక్ష గట్టి ఈ

రాష్ట్రంలో మేము ఉన్నన్ని రోజులు ఒక్క రూపాయి ఇవ్వము, మీ దిక్కున్న చోట చెప్పుకోండి అన్నట్లు ఈ ప్రభుత్వ పరిపాలన ఉంది.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఒక్క నిమిషం.

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారు ఒక్క నిమిషం, ముఖ్యమంత్రిగారూ మాట్లాడండి.

DR.Y.S.RAJA SEKHARA REDDY : Sir, if the Member desires to have a discussion on backward classes welfare, we are ready for it. మీరు టైము ఫిక్స్ చేయండి, డిస్కస్ చేస్తాము. 9 సంవత్సరాలు వీళ్లు అధికారం లో ఉండి ఆ 9 సంవత్సరములు ఆయన గారు ముఖ్యమంత్రిగా ఉండి, ఈయన గారు ప్రక్కన నెం.2 గా ఉండి, బీసీ విద్యార్థులకు అరవై శాతానికి మించి అర్హులైన వారికి ఏనాడైనా స్కాలర్ షిప్‌లు ఇచ్చారా? ఏ సంవత్సరంలోనైనా 60 శాతానికి మించి ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇచ్చారా? అసలు చేయాలన్న ఆలోచన వచ్చిందా? బీసీ లకు సంబంధించి ఉద్ధారకులమని చెప్పి ఈరోజు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, మీరు ఏదైనా స్పెసిఫిక్ గా ప్రశ్న వేయండి. ఆన్సర్ వినండి. అంతే తప్ప చర్చించడానికి మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. ఎన్ని రోజులైనా, ఎప్పుడైనా, ఏ సమస్య మీదైనా చర్చించడానికి ఈ ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది. అసలు సంక్షేమంలో మా ప్రభుత్వం చేసిన దానిలో వందో వంతు కూడా గత ప్రభుత్వం ఎప్పుడూ చేయలేదు. ఎప్పుడైనా అటువంటి ఆలోచన వచ్చిందా? ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు ఇవ్వాలి. పెన్షన్లు లేని వారందరికీ పెన్షన్లు ఇవ్వాలి. కార్డు లేని వారందరికీ కార్డులు ఇవ్వాలి, ఆరోగ్యం బాగ లేక ఆసుపత్రికి వెళ్లలేక తమ కళ్ల ముందే పిల్లలు, పెద్దలు, కుటుంబ సభ్యులు చనిపోతుంటే అటువంటి వారికి సాయం చేయాలనే ఆలోచన గత ప్రభుత్వానికి వచ్చిందా?

ఉ.9.30

కార్డులు లేని వారికి కార్డులు ఇవ్వాలి, ఆరోగ్యం బాగా లేకుండా, ఆసుపత్రికి పోలేకుండా తమ కళ్ల ముందే తమ పిల్లలు, కుటుంబ సభ్యులు చనిపోతుంటే అటువంటి వాళ్లకు సహాయం చెయ్యాలన్న ఆలోచన వీళ్లకు వచ్చిందా ? ఎప్పుడూ కూడా ఇటుంటి ఆలోచన వీళ్లకు రాలేదు. 9 సంవత్సరాలు భగవంతుడు వీళ్లకు అధికారం ఇస్తే, ఆ అధికారాన్ని దేనికి వాడుకున్నారు? వూరికే నోటికి ఇష్టం వచ్చినట్లు, ఏదంటే అది మాట్లాడుతున్నారు ,అది తప్పు. అధ్యక్షా, మీకు మనవి చేస్తున్నాను, ప్రతి దానికీ వీళ్లకు కోపమే. ఇందిరమ్మ పథకం క్రింద అందరికీ ఇళ్లు కడితే కోపం, నూటికి ఎనభై రెండు శాతం ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు ఇస్తే కోపం, ప్రతి సంవత్సరం కొత్తగా పది నుంచి పన్నెండు లక్షల మందికి పెన్షన్లు ఇస్తే కోపం, ఆ పెన్షన్లు కూడా యాభై రూపాయలు కాదు, డెభై రూపాయలు కాదు రెండు వందల రూపాయలు ఇస్తే కోపం. ఆ పెన్షన్లు, ఆ రెండు వందల రూపాయలు కూడా ప్రతి నెల ఒకటవ తారీకున ఇస్తే కోపం. ఎందుకీ కోపం? ఎందుకీ బాధ? ప్రతి దానికి ఏదో ఒకటి మాట్లాడుతుంటారు. వీళ్లకి ప్రతి సంవత్సరం వర్షాలు పడినా కోపమే. ఎప్పుడన్నా వీళ్లు చేశారా? ఆడవాళ్ల ఓట్లు పొందడానికి మహిళా సంఘాలు, డ్వాక్రా సంఘాలు పెట్టామని అనిపించుకున్నారే తప్ప, మహిళా సంఘాలు, డ్వాక్రా సంఘాలను వీళ్లు ఉద్ధరించింది ఏమీ లేదు.

( ఏమిటి సార్ ఇది అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలుగచేయ సాగారు. )

అధ్యక్షా, ఇవ్వాళ ఒక్కొక్క మహిళా సంఘానికి ఐదు నుంచి ఆరు లక్షల రూపాయల రుణాలు వస్తున్నాయి. వాళ్లెవ్వరూ కూడా వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకు పోవలసిన అవసరం లేకుండా వుంది. సంక్షేమాన్ని గురించి, ఏ ఒక్కరి సంక్షేమాన్ని గురించి కూడా మేము వీళ్ల దగ్గర పాఠాలు నేర్చుకోవాల్సిన పనిలేదు. ప్రతి విషయంలోనూ సంక్షేమానికి ఎంత డబ్బు ఖర్చు పెట్టాలో, ఇంతకుముందు కంటే బాగా ఖర్చు పెడుతున్నాము. ప్రతి దానికి ఇంత బాధ అయితె ఎట్లా? మీరు అంత ఆవేశం ఎందుకు పడుతున్నారండి? మీరు అంతగా ఎందుకు బాధ పడుతున్నారు? ప్రాజెక్టులు కడితే వీళ్లకు బాధ, ప్రాజెక్టులు కడితే నీళ్లెక్కడవి అంటారు, డబ్బులు ఎక్కడవి అంటారు, అవినీతి అంటారు. ఇవాళ మీ కళ్లముందు ప్రాజెక్టులు కనపడుతున్నాయా, లేదా అంటే మాకేం కనపడటం లేదు అంటారు. మీకు కనపడకపోయినా, రాష్ట్ర ప్రజలకు కనపడుతున్నాయి. మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. మీరు జనరల్ చర్చ పెడితే పెట్టండి, మాకు ఎప్పుడైనా సిద్ధమే. లేదంటే స్పెసిఫిక్‌గా దీనికెంత దీనికెంత ఒకటో, రెండో, మూడో సప్లిమెంటరీలు అడగమని చెప్పండి, అంతేగాని ఇది పద్ధతి కాదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం )

MR. SPEAKER: Yes, you will continue Devender Goud garu.

(INTERRUPTIONS FROM SRI G. KISHAN REDDY)

ఒక్క నిమిషం .. కిషన్ గారు, దేవేందర్ గౌడ్ గారు ఒక్క నిమిషం కూర్చోండి. జనరల్‌గా ఈ ఇష్యూపైన మీకు తెలుసు. నిన్నగాని, మొన్నగాని చూసిన అనుభవంతో పూర్తిగా క్వశ్చన్ అవర్ ఒక డిబేట్ క్రింద కన్వర్టు అవుతుంది. మిగతా క్వశ్చన్స్ అన్ని కూడా రోజుకు ఒకటి రెండు ప్రశ్నల కంటే ఎక్కువ రావడం లేదు. దీనిలో రెండు ఆప్షన్స్ ఉన్నాయి. స్పెసిఫిక్‌గా దీని మీద మాట్లాడి క్లోజ్ చేయడం ఒకటి, లేకుంటే - if you want half-an-hour discussion then I can convert this into half-an-hour discussion and we can take it up. But at this stage, let us not convert it into a debate.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చారు. దయచేసి మీరు అంగీకరించి దీన్ని మొత్తం ఆఫ్ ఎన్ అవర్ డిస్కషన్‌గా మార్చండి. దయచేసి మాకు సమయం ఇవ్వండి, వాళ్లను కూడా జవాబు చెప్పమనండి. ఎవరేం చేశారు? ఏం జరుగుతూ వుంది? ఆనాడు బడ్జెట్టు ఎంత? ఈనాడు బడ్జెట్టు ఎంత? వనరులు ఏవిధంగా పెరిగినాయి? వనరులు ఎవరికి పోతున్నాయి? ఏ రంగంలో పోతున్నాయి? ఏ ప్రజలు వీళ్ల పరిపాలనలో సుఖంగా వున్నారు? ప్రజలు ఏ విధంగా బాధపడుతున్నారో, ఆ విషయాలు చర్చించడానికి అరగంట సమయం ఇవ్వండి. ఇది ఈ రాష్ట్రంలో వున్న యాభై శాతం ప్రజలకు సంబంధించిన సమస్య. ఈ శాసన సభలో ఇంతకంటే అత్యంత ప్రాధాన్యత వున్న విషయం వుండదు. కాబట్టి దయచేసి దాన్ని కన్వర్టు చేయండి, సరిపడా వ్యవధిని మాకు ఇవ్వండి. వ్యవధి ఇచ్చి వాళ్లను కూడా జవాబు చెప్పమనండి.

MR. SPEAKER: As requested by you I will take it up under half-an-hour discussion. I will fix up the time and we will take it up. దేవేందర్ గౌడ్ గారు ఇప్పుడు బి.సి. వెల్ఫేర్ పైన చర్చ కావాలి అన్నపుడు ప్రభుత్వం నుంచి కూడా డిటేల్డ్ నోటు వస్తుంది . I will allocate the time and we will take it up. మీ అందరిని కన్సల్ట్ చేసి I will fix up the time. Now, let us leave it here. దీనిపైన మీరుగాని, గవర్నమెంటు గాని అందరూ అంగీకరించారు. మీకు దీనిపైన చర్చకావాలన్నారు. దీనిపై చర్చ పెడదాము. మీ అందరితో కన్సల్ట్ చేసి పెడదాము. Let us not waste further time on this issue. I will fix up the time and take up the half-an-hour discussion.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నా అభ్యర్థన ఏమంటే ఈ హౌస్‌లోపల ఏది కూడా సక్రమంగా డిబేటుకు రావడం లేదు. వస్తుందన్న నమ్మకం మాకు కనపడటం లేదు. ఎందుకంటే వాళ్లు ఎత్తుగడతో ఏదో ఒక విధంగా దీన్ని తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు ఇప్పుడే దీన్ని కన్వర్టు చేయండి. డిబేటు కూడా చేద్దాము. వ్రాతపూర్వకంగా సమాధానం మేము కోరము. ముఖ్యమంత్రిగారికి ఫిగర్స్ అన్నీ కళ్లల్లో వున్నాయి కదా, నోటితో చెబుతున్నారు కదా, మేము కూడా మా దగ్గర ఉన్నటువంటి ఇన్‌ఫర్మేషన్ ప్రకారం మాట్లాడతాము, ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పమని చెప్పండి. అంతే తప్ప మీరు దీన్ని మళ్లీ వాయిదా వేస్తే మాత్రం బాగుండదు.

MR. SPEAKER: I will fix up the time Devender Goud garu.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్ నన్ను మాట్లాడనివ్వండి. సార్ నాకు వచ్చేది ఈ సెషన్ మొత్తంలో రెండు ప్రశ్నలు. పుణ్యానికి మొన్న ఒకటి పోయింది. ఇంకా నాకు వచ్చేది ఒకటే సార్.

మిస్టర్ స్పీకర్ : అందుకే మీరు ఇచ్చిన ప్రశ్నకున్న ప్రాధాన్యతతో దీన్ని ఆఫ్ ఎన్ అవర్ డిస్కషన్‌గా మార్చడం జరిగింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా నేను కోరేది ఒక్కటే, మీరు కంటిన్యూ చేస్తే ఇప్పుడు చేయండి నాకేమి అభ్యంతరం లేదు, లేకపోతే ప్రశ్న పూర్తి చేయండి. పూర్తి చేసే అధికారం మీకు వుంది. కాబట్టి నా ప్రశ్నను మళ్లా ఎపుడో అనకుండా ఇపుడు పూర్తి చేయండి.

MR. SPEAKER: If that is the case, you just put your supplementaries and I will close the issue. మీరు సప్లిమెంటరీలు అడగండి. Since there is difference of opinion, we will take up discussion in some other form.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్ నేను అట్లా అనడం లేదు. దీన్ని కంటిన్యూ చేయమని అంటున్నాను. I am requesting you to continue this question upto half-an-hour. ఆఫ్ ఎన్ అవర్ డిస్కషన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : అది అరగంటా లేదా నలభై నిమిషాలా అన్నది కాదు ప్రశ్న . దీనికి డిటేల్డ్ డిస్కషన్ కావాలంటే నోట్ అవసరం వుంటుంది. అది ఫిక్సప్ చేయిద్దాం. ఈ ప్రశ్నను ఇలాగే కంటిన్యూ చేయాలంటే మీరు సప్లిమెంటరీలు అడగండి. దానికి మినిష్టరుగారు సమాధానం చెబుతారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, చాలా సందర్భాల్లో మీరు ఇదే సభలో ప్రశ్నలను కంటిన్యూ చేస్తూ ఆఫ్ ఎన్ అవర్ చేశారు. తరువాత ఎప్పుడో తీసుకోవాల్సిన అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు, ఆఫ్ ఎన్ అవర్ డిస్కషన్‌కి, ప్రశ్నోత్తరాలకు తేడా వుంటుది కిషన్ రెడ్డి గారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రతి పక్షాలను పూర్తిగా సమైక్యం చేసి డిస్కషన్ చెయ్యాలని చెప్పి కోరుతున్నాను. కాబట్టి మీరు తీసుకోండి. We are accepting it, sir. మీ సూచనను అంగీకరిస్తాము.

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారు మీరు ఒక్కటి ఆలోచించండి. దీన్ని ఇమిడియట్‌గా ఆఫ్ ఎన్ అవర్‌కు మార్చమని అంటున్నారు. వారి నోటికొచ్చిన సమాధానం వారు చెబుతారు, మీ దగ్గర వున్న సమాచారం మీరు చెబుతారు అంటే ఆ విషయానికి న్యాయం జరగదు. ఎక్కడైనా సరే పట్టింపులు అవసరం లేదు. అందరు కూడా బి.సి. సంక్షేమంపై చర్చ కావాలని కోరుతున్నారు. Let the Government come up with the information and we will take it up. కాబట్టి ఇప్పుడే, ఈ రోజే వెంటనే మీతో మాట్లాడి దాన్ని చర్చకు తీసుకుందాము. ఇప్పుడు దీంట్లో పట్టింపులు, చాలెంజెస్ అనేవి బాగుండవు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు నుంచి అంతరాయం )

చర్చ జరిగినపుడు ఆ అంశానికి న్యాయం జరగాలి. అది మన ఉద్దేశంగా వుండాలి. In the mean while, the Government will also come up with the note. ఈ రోజే నేను మీతో మాట్లాడి టైము ఫిక్స్ చేస్తాను. ఈ రోజో, రేపో మాట్లాడి టైము ఫిక్స్ చేస్తాను. అది బాగుంటుంది. ఇందులో పట్టింపులు ఏమున్నాయి. హౌస్ అంతా కూడా ఏకాభిప్రాయంతో వుంది. చర్చ కావాలంటున్నారు. చర్చ జరిగినపుడు మీకు తోచింది మీరు, వారికి తోచింది వారు అనడం బాగుండదు. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం ఏదో వారు తీసుకువస్తారు, అపుడు మీ అభిప్రాయం చెప్పండి. అపుడు మాట్లాడండి. ఆ విధంగా జరుగుతుంది అంతేగానీ, వెంటనే ఒక సబ్జెక్టును జనరలైజ్ చేసినపుడు దానికి పూర్తి సమాచారం రావాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేసుకుంటూ ఒక్కొక్కరే వెల్ వద్దకు రాసాగారు )

ఉ. 9.40

MR. SPEAKER: I will fix up the time. నేను ఈ రోజు మీతో మాట్లాడి టైమ్ ఫిక్స్ చే స్తాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం.)

మీకు detailed నోటు తీసుకువచ్చి పెట్టిస్తాను. ఈ రోజే మీతో మాట్లాడి టైమ్ ఫిక్స్ చే స్తాను . మీరు మాట్లాడేది మీరు మాట్లాడుతారు. న్యాయం జరగదు. అవునండి, కంటిన్యూ చేస్తే దానికి ఒక సమాచారం రావాలి కదా. వివరణ కావాలా ? వద్దా? ఈ అంశంపై న్యాయం జరగాలంటే Government నోటు వస్తుంది, దానిపై మీరు చర్చించాలి.

(తిరిగి అంతరాయం)

రోజులు జరిగిపోతూ ఉంటాయి. చెప్పిన మాట విని వెళ్ళి కూర్చోండి. నేను టైమ్ ఫిక్స్ చే స్తాను. ఇట్లా అయితే సభను ఎడ్జర్న్ చేసి నేను వెళ్ళి పోతాను.

(తెలుగుదేశం సభ్యులు వెల్ లోకి ప్రవేశించారు. )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మనవి చేసేది ఒకటే. మనము 10 రోజుల పాటు శాసనసభా సమావేశాలను జరుపుకుందామని నిర్ణయం తీసుకున్నాం. ఈ సమయం చాలదు అనే వారు కూడా వున్నారు. ఈ 10 రోజులు అర్థవంతమైన చర్చలు జరిగి సమయాన్ని బాగా ఉపయోగించుకుందాం.

(డా. యన్. జనార్ధన రెడ్డి గారు అంతరాయం.)

ఎట్లా సర్ ఇది? మీరు డాక్టరై ఉండి బాగాలేక పోతే ఎమైనా మందు తీసుకుని రండి. సర్, నేను మనవి చేసేది ఏమిటంటే నాకు సభ నడవాలి. గవర్నమెంటు వైపు నుండి సభ నడవాలి. మేము ఆశించినంత రీతిలో చర్చలు జరగడం లేదు. చర్చల్లో వారి సలహాలు వినాలి అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. వారిని కూడా సహకరించమని పదే పదే కోరుతున్నాను. ప్రతి రోజు సమయాన్ని వృధా చేసుకుంటున్నాం. ఇప్పుడైనా దయ చేసి situation ను అర్థం చేసుకోండి. గౌరవనీయ దేవేంద్రగౌడ్ గారు క్వశ్చన్ సమయంలో చాలా ఎలాబరేటెడ్‌గా మాట్లాడారు. సర్, వారు చాలా అనుభవం కలిగిన వారు. క్వశ్చన్ అవర్ లో యాప్ట్‌గా ఒకటి, రెండు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టు కోవడం వేరు. ఆయన ఎలాబొరేటు చేయడానికి ప్రయత్నించారు. ఎలాబొరేట్ చేస్తే అది మాత్రమే రికార్డుల్లోకి పోయి, గవర్నమెంటు మౌనంగా కూర్చుందనే అపవాదు వస్తుందని ముఖ్యమంత్రి గారి version వారు వినిపించారు. కిషన్‌రెడ్డి గారిని వారు అడిగిన క్వశ్చన్ కు ఆన్సరు కావాలంటే కంటిన్యూ చేయమనండి. దేవేంద్రగౌడ్ గారిని కావాలంటే వేరే రూపంలో రమ్మన్నండి. The Government is prepared to give its reply. అంతేగాని కిషన్‌రెడ్డి గారికి ఇచ్చిన సమయానికి భంగం కల్గించవద్దు. దయచేసి కోపరేట్ చేయండి. మీరు రండి ఏదో ఒక ఫామ్ లో. క్వశ్చన్ అవర్ లో ఒక మాట వచ్చింది. ఇక మిగతా వన్ని ఆపివేసి ఇప్పుడే చర్చ పెట్టండి అంటున్నారు. క్వశ్చన్ అవర్ లో చర్చ పెట్టమని ఎక్కడ చెప్పారండి?

మిస్టరు స్పీకరు : Please go back. మీరు కూర్చోండి నేను చెబుతాను.

(బిసి లకు న్యాయం చేయాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు.)

కిషన్‌రెడ్డి గారు I will continue the question. ధేవేందర్ గౌడ్ గారు మీరు సప్లమెంటరీ అడగండి. The Minister will give reply to it.

టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, ఒకటి Finance Corporation. Finance Corporation గురించి అసలు సమాచారం మీ ప్రభుత్వం లోపలే ఉంది. ఎన్ని కోట్ల మంది ఏ ఏ వృత్తుల వారు వారి వృత్తులపైన ఆధారపడి బ్రతుకుతున్నారు? వారికి ఆర్థికపరమైన సహకారం అందించవలసిన బాధ్యత ప్రభుత్వముపైన ఉన్నది. ముఖ్యమంత్రి గారు మీరు ఏమి చేసినారు అంటున్నారు. మేము మా ప్రభుత్వం చివరిలో రూ. 430 కోట్లు ఎలాట్ చేశాం. ఈ నాడు ఆర్థికపరమైన పరిస్థితులు మెరుగై రాష్ట్రంలోనే కాదు, దేశంలో బడ్జెట్ 3 రెట్లు పెరిగిపోయింది. ఆ లెక్కన చూసినా ఒక వేయి కోట్ల రూపాయల పైన ఖర్చు పెట్టాలి. కాని మీరు ఇస్తున్నది 6 కోట్ల రూపాయలు. అదే పద్ధతిలో ఒక్కొక్క కార్పోరేషన్ లో నాయి బ్రాహ్మణులకు రు. 25 లక్షలు ఇచ్చారు. మత్స్యకారులకైతే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. వడ్డెర్లకైతే వారికి ఏదో సంఘం పెడుతున్నారని చెప్పినారు. వాళ్లు రోడ్డుపై రాళ్లు కొట్టుకొనే వారనుకొని వారికి ఒక రూం కూడా ఇచ్చిన పాపాన పోలేదు. గొర్రెల కాపరుల పరిస్థితి అంతే. అదే గీత కార్మికులకైతే వారి చావుకు ఇచ్చినారు కాని వాళ్లు బ్రతకడానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ విధమైన పరిస్థితులలో కుల వృత్తుల వారికి సంబంధించి బడ్జెట్ లో ఎందుకు కేటాయింపులు చేయరు? బిసి కార్పోరేషన్ అధికారులతో మాట్లాడితే అప్పు ఇచ్చినటువంటి వాటిని వసూలు చేసుకొని

జీతాలు తీసుకొంటున్నామని చెప్పినారు. ఈ నాడు ముఖ్యమంత్రి గారు మా మీద ఎదురు దాడి చేస్తున్నారు. ఈ నాడు కోట్లాది మందిని మనము చూస్తే సిగ్గుతో తల వంచుకోవాలి. ఈ యొక్క బడ్జెట్ 25 లక్షలు రూపాయలు కనీసం చస్తే చావుకు కూడా పనికి రాదండి. ఆ విధంగా బిక్షం వేసినట్లు వేస్తూ పైగా మామీద ఎదురు దాడి చేస్తున్నారు. అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారికి ఒకటి రిమైండ్ చేయదలచుకున్నాను. ఆనాడు మీ పాద యాత్రలో పల్లె కన్నీరు పెడుతుందంటూ ఊరూర పాటలు పాడుతూ తిరిగారు. మరి ఈ నాడు పల్లె పరిస్థితి ఏమైంది? ఈనాడు కక్ష కట్టినట్లు గా ఉన్నారు.

MR. SPEAKER: I have given you two options. I have allowed the Member to complete the question.

(అంతరాయము)

శ్రీ యం. ఏ. గఫూరు : సర్, దురదృష్టం ఏమిటంటే ఈ రోజు ప్రశ్న చాలా స్పెసిఫిక్‌గా వుంది. చేతి వృత్తుల వారికి సంబందించినటువంటి ప్రశ్న. ఈ ప్రశ్నకు జవాబు వచ్చినప్పుడు గవర్నమెంటు వారి దగ్గర ఉన్న సమాచారం ఇచ్చారు. దానిపై మాట్లాడుతున్నప్పుడు అత్యధికులు వెనుకబడిన కులాలకు సంబందించినటువంటిది కాబట్టి వారి పట్ల నిర్లక్ష్యం జరుగుతుంది. అశ్రద్ధ జరుగుతుంది. కాబట్టి వారి యొక్క వేదనను గౌరవ సభ్యులు చెప్పారు అధ్యక్షా.

ఉ. 9.50

అధ్యక్షా, ప్రశ్న చాలా స్పష్టంగా వుంది. చేతి వృత్తుల వారికి సంబంధించిన ప్రశ్న. ఈ చేతి వృత్తుల వారికి సంబంధించిన ప్రశ్న వచ్చినపుడు, ప్రభుత్వం వారి దగ్గరున్న సమాచారం ఇచ్చారు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, చేతివృత్తుల వాళ్లు అత్యధికులు వెనుక బడిన కులాలకు చెందిన వారని, వారి పట్ల నిర్లక్ష్యం, అశ్రద్ధ జరుగుతుందని వారి యొక్క వేదనను వెలిబుచ్చారు. కాని నా బాధ ఏమిటంటే ప్రభుత్వానికి అంత అసహనం ఉండకూడదు. ఎందుకంటే మరలా ఇళ్లు ఎన్ని కట్టిస్తున్నాముఅని జనరల్ డిస్కషన్స్‌లోకి వస్తుంది.

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్న ఏ విధంగా వేయాలో కూడా ఒక ఉదాహరణగా అడగండి. You give an example.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, కొంచెము సహనముతో వుండండి.

మిస్టర్ స్పీకర్ : గఫూర్ గారూ, మీరు చాలా అనుభవం వున్న శాసన సభ్యులు. ప్రశ్నోతరాలలో ప్రశ్నలు, ఉప ప్రశ్నలు ఏ విధంగా వేయలనో you kindly give certain examples.

శ్రీ ఎం . ఎ. గఫూర్: నేను డివియేట్ కావడం లేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మీరు డీవిడయేట్ అవుతున్నారని నేను అనడం లేదు. మీరు దయచేసి ఈ సభకు ఆదర్శంగా ఉండండి.

శ్రీ ఎం . ఎ. గఫూర్: గతములో మా పార్టీవైపు నుంచి గొర్రెల మేకల పెంపకందారులకు, నాయి బ్రాహ్మణులకు, రజకులకు సంబంధించి చాలాసార్లు ప్రస్తావించాం. కమ్మర, కుమ్మర, వడ్రంగి ఈ కులాలన్నీ వ్యవసాయనికి ఉపవృత్తులు. వ్యవసాయం గురించి గంటల తరబడి రోజుల తరబడి చర్చిస్తున్నాం. ప్రభుత్వం కూడా అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఉపవృత్తులను కాపాడుకోకపోతే, మరోరకంగా పరోక్షంగా దాని ప్రభావం గ్రామీణ జీవనం పై పడుతుంది. జనాభాలో అత్యధికులు ఈ కుల వృత్తులను చేసేవాళ్లు వున్నారు. కాని గతములో తెలుగుదేశం బాగా చేసిందా, లేదా, ఇప్పటి ప్రభుత్వం బాగా చేస్తుందా లేదా అని ఇక్కడ ఆలోచించ కూడదండీ. సమస్య ఏమిటంటే, ప్రభుత్వం దృష్టిలో, ఆ ప్రభుత్వం కావచ్చు, ఈ ప్రభుత్వం కావచ్చు ఈ వృత్తులకు చేసిన కేటాయింపులు న్యాయం చేసేవిధంగా లేవు. కాబట్టి ఈ వృత్తులు క్షీణించిపోతున్నాయి. గ్రామీణ ప్రజాజీవితం చాలా దుర్భరంగా తయారవుతుంది. పూర్వ రంగంలో అన్ని విషయాలలో అంత శ్రద్ధ తీసుకునే ఈ నాటి ప్రభుత్వం. ఎందుకు ఈ వృత్తుల పట్ల నిర్లక్ష్యం చేస్తోంది? ఎందుకంటే, వాళ్లు చెప్పిన సమాధానంలో ఆరు రాష్ట్రవ్యాప్త సంఘాలను (Corporations) ఏర్పాటు చేసారు. కేటాయింపుల విషయంలో మాత్రం రజకులకు మార్జిన్ మనీతో కలుపుకొని సంవత్సరానికి రు.75 లక్షలు. నాయి బ్రాహ్మణులకు రు.30 లక్షలు. మొత్తము కలిపితే ఒక కోటి ఆయిదు లక్షలు అవుతుంది. వడ్డెర వారికి కేటాయింపు లేదు. మత్స్యకారులకు కేంద్రం నుండి వచ్చే బడ్జెట్ తప్ప రాష్ట్రం నుండి ఇచ్చేది ఏమిలేదు. గీత కార్మికులలో చనిపోయిన వారికి మాత్రమే ఎక్స్-గ్రేషియా చెల్లిస్తున్నారు. గొర్రెలు, మేకల పెంపకందారుల గురించి, వడ్డెర వారి గురించి ఏమీ చెప్పలేదు. అంటే వాళ్లు ఏర్పాటు చేసినటువంటి ఆరు సంస్థలకు నిధులు ఇవ్వకుండా పస్తులు పెడుతున్నారు. గ్రామీణ జీవితంలో బి.సి కులాలకు సంబంధించి పిల్లలు శాసన సభ్యులమైన మా దగ్గరకు వస్తున్నారు. ఏ కార్పోరేషన్‌లోనైనా సహాయం దొరుకుతుంది కాని బి.సి కార్పోరేషన్‌లో జీరో సార్ అంటున్నారు. బి.సి కార్పోరేషన్ వట్టి పోయిందని విద్యార్థులు అంటున్నారు. ఏదైనా స్వయం ఉపాధి పథకాలు చేపడతామన్నారు. మార్జిన్ మనీకి కూడా డబ్బులు లేవు. ఏ ఒక్క స్కీము కూడా గ్రౌండ్ కావడంలేదు. బి.సి కార్పోరేషన్‌ను చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ తరువాత మిగతా కుల సంఘాలకు సంబంధించి ధోభీ ఘాట్‌లున్నాయి. ఈ ధోభీ ఘాట్‌లు చాలా అవసరమండి. ఈ ధోభీఘాట్‌ల కొరకు నిధులు ఎంతఇస్తున్నారు చెప్పండి. ఒక్క జిల్లాలోనైనా గ్రౌండ్ అవుతున్నాయా, అంటే లేదు. మరి నాయి బ్రాహ్మణులకు సంబంధించి, వడ్డెర వారికి సంబంధించి లేదు, గనుక వారి గురించి ప్రభుత్వం స్పందించాలి. మేము కోరేదేమిటంటే, మీరు ఈ బడ్జెట్‌లో ఈ సంఘాలకు ఎంత కేటాయించారు? మీరు వెంటనే ఎంత పెంచుతారు? కనీసం ఒక్కొక్క జిల్లాకు రు.5 కోట్లైనా ఈ సంఘాలకు ఇస్తే ఎంతోకొంత ఉపాధి దొరుకుతుంది. ఆ వృత్తులవాళ్లు బాగుపడతారు. ఆ విధంగా బడ్జెట్ కేటాయింపు గురించి గౌరవ వెనుకబడిన తరగతుల శాఖా మాత్యులను అడిగితే వారు చెప్పలేరు సార్.

మిస్టర్ స్పీకర్ : అట్లా అడగకండి. దయచేసి మీరు అడగండి వారు చెపుతారు.

శ్రీ ఎం . ఎ. గఫూర్: నా మనవి ఏమంటే సార్. ఫండ్స్ వున్నంతవరకు సంబంధిత మంత్రిగారు చెపుతారు. మామూలుగా ఇచ్చేటువంటి ఫండ్స్, విధ్యార్థుల చదువుల కొరకు స్కాలర్‌షిప్‌లకు మాత్రమే కేటాయిస్తున్నారు. కానీ, ఈ సంఘాలకు, బి.సి కార్పోరేషన్‌లకు నిధులు ఇవ్వడంలేదు. కాబట్టి దయచేసి గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ఎక్కువ కేటాయించి ప్రభుత్వానికి మంచి పేరు సంపాధించుకోండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్న చేతివృత్తులకు సంబంధించింది. గ్రామీణ ప్రాంతాలలో 50 శాతం పైబడిన జనాభాకు సంబంధించిన ప్రధానమైనటువంటి సమస్య. అసలు ఈ వృత్తులన్నీ కూడా ఈ దేశంలో నూతన ఆధునిక విధానాలు అమలులోకి వచ్చిన తరువాత చిన్నాభిన్నమైపోయాయి. ఈ వృత్తులకు సంబంధించి ప్రధానంగా మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని గమనించినట్లయితే. ఇప్పుడున్న పరిస్థితులలో ఆరు కార్పోరేషన్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. విశ్వబ్రాహ్మణులకు సంబంధించి పరిశీలనలోవుందని చెప్పారు. అసలు ఈ విశ్వ బ్రాహ్మణుల జనాభా ఎంత ఈ రాష్ట్రంలో వుంది? వీరికి ఫెడరేషన్‌ను ఇప్పటివరకు ఎందుకు ఏర్పాటు చేయలేదు? ఎప్పుడు ఏర్పాటు చేస్తారని? తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రెండవది, కుమ్మరి, ఉప్పరలకు సంబంధించి కూడా అనేక విజ్ఞాపన పత్రాలు అందినాయి. వీరు కూడా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయమని అడినారు. వీళ్లకు కుడా ఫెడరేషన్ ఏర్పాటు చేస్తారా లేదా అని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అలాగే బి.సి కార్పోరేషన్‌కు సంబంధించి చూస్తే, మార్జిన్ మనీ లేక బి.సి కార్పోరేషన్‌లన్నీ వెలవెల పోతున్నాయి. అక్కడ ఎవరికి కూడా మార్జిన్ మనీ లేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఉపాధి పథకాలన్నీ కూడా నిర్వీర్యమైపోతున్నాయి. దానికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం నామమాత్రం కేటాయింపులు చేయకుండా......... (మైక్ కట్ అయినది)

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు చెపుతారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఉప ప్రశ్న వేస్తున్నాను. అందువల్ల దానికి సంబంధించి పరిశీలన చేయాలని అడుగుతున్నాను. అలాగే రజకులకు సంబంధించి చూస్తే, గ్రామాలలో అడుక్కునే బ్రతుకెవరిదీ అంటే రజకులది. బట్టలుతికే వారి బ్రతుకు బజారు బ్రతుకు ఒక రకంగా చెప్పాలంటే. వారికి సంబంధించి బడ్జెట్ కేటాయింపు విషయంలో రాష్ట్రమంతటికీ కలిసి రు.25 లక్షలేనా కేటాయించేది. గ్రామీణ ప్రాంతాలలో దోభీ ఘాట్‌లకు సంబంధించిన విషయంలో ఎక్కడైనా రేవులు కట్టుకుంటే మోటార్స్ గాని, దానికి సంబందించిన సౌకర్యాల కల్పనకు కనీసం రు.5 కోట్లయినా కేటాయించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే నాయి బ్రాహ్మణులకు సంబంధించి చెప్పుకోవడానికి రు.25 లక్షలు కనీసం కేటాయింపులు వున్నాయి. వీటికి సంబంధించిన విషయంలో సంగీత పాఠశాలలకు కూడా రు.10 లక్షలు కేటాయిస్తున్నారు. ఇవి ఖర్చు అవుతున్నాయా లేదా అనేది లెక్కలేదు. కేటాయింపులే స్వల్పం, ఖర్చు అంతంతమాత్రంగా ఉన్నాయి. దానికి సంబంధించిన విషయంలో పరిస్థితి ఏమిటనే విషయం తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా, మత్స్య కార్మికులకు సంబంధించి ఫెడరేషన్ ఎందుకు ఉన్నదోగాని. ఈ మత్స్య కార్మికుల సహకార సంఘాల సమాఖ్యకు సంబంధించి వీరికి పెట్టుబడి లేక చాలా చెరువులు పెద్ద పెద్ద పెట్టుబడిదారుల చేతులలోకి వెళ్లిపోతున్నాయి. చేపల వ్యాపారములు జరుగుతున్నాయి. అందువల్ల, మత్స్య కారులను ప్రోత్సహించి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఆలోచించాలి. చనిపోయిన గీత కార్మికులకు సంబంధించి. వారికి చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా విషయంలో ఇన్సూరెన్స్ కంపెనీలు వయస్సు ఎక్కువ వుందని ఇంకా రకరకాల ఇబ్బందులు పెడుతున్నారు. దానికి సంబంధించి కూడా ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని కోరుతున్నారు. గొర్రెల పెంపకానికి ఫెడరేషన్ విషయంలో గాని, వడ్డెర ఫెడరేషన్ విషయంలో గాని కొంత సొమ్ము కూడా కేటాయించినట్లు లేదు. అసలు కేటాయింపులు లేవా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఇ.రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, దీనికి సంబంధించి అనేక సందర్భాలలో చర్చలు జరిపాము. ఎప్పుడు కూడా పరిష్కార మార్గం మాత్రం లేదు. మేము ఎప్పుడు అడిగినా గతము కంటే అనే కంపేరటీవ్ స్టేట్‌మెంట్ తప్ప. నిజంగా మనము తీసుకున్న చర్యలు గాని, మనమేదైతే కేటాయింపులు చేశామో , వాటి ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయా లేదా అనే దానిని బేరీజు వేసుకోవడం లేదు. మేము గతములో ఒక సూచన చేశాము. నూటికి 50 శాతం మంది వెనుకబడిన కులాలకు సంబంధించిన వాళ్లు ఉన్నారు. కాబట్టి, ఇప్పటికీ అనేక రకాల కుల వృత్తులు మంగలి షాపులు వేరే కులాల వాళ్లు పెట్టు కుంటున్నారు. చాకలి వృత్తి కూడా లాండ్రీస్ వేరే కులాల వాళ్లు పెట్టు కుంటున్నారు. అదేవిధంగా, గార్మెంట్ దుస్తులు వచ్చి మేరోళ్ల వృత్తులు దెబ్బతిన్నాయి. ఇలా అన్నీ వృత్తులు సర్వనాశనం అయిపోయాయి. మీకు తెలుసు గతములో స్వర్ణ కారులైతే ఒక్కొక్క కుటుంబంలో మొత్తం చనిపోయిన పరిస్థితి చూస్తున్నాము. కాబట్టి, బడ్జెట్ లోనే వీళ్లకు కేటాయింపులు జరపాలని, అనేక మార్లు సూచనలు చేశాం. ఆ బడ్జెట్ కేటాయింపులు లేకుండా మనము ఎన్ని రకాల మాటలు చెప్పినా, పరిష్కారం కాదు కాబట్టి. దయచేసి ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నాము. గ్రామీణ ప్రాంతాలలో అన్నమో రామ చంద్రా అనే జనము సంఖ్య పెరుగుతూ వుంది. కాబట్టి, ఒక వైపు సమాజం రెండుగా విడిపోయినట్లు కనబడుతుంది. ఒక వర్గానికి విపరీతంగా డబ్బులున్న పరిస్థితి. మరొకవర్గానికి కనీసం పిల్లలకు బట్టలు కుట్టించలేని పరిస్థితి, అన్నము పెట్టలేని పరిస్థితి, బడికి పంపించలేని పరిస్థితి వుంది. కాబట్టి ఆ అశేష వర్గాన్ని ముందుకు తీసుకుపోకుండా, మనము బాగుపడ్డట్టు కాదు కాబట్టి. దయచేసి ప్రభుత్వం మానవతా దృక్పథంతో కేటాయింపులు చేసి, ఆ వర్గాన్ని ఆదుకోకపోతే. రాబోయే కాలం ఇంకా అంధకారముగా వుండే అవకాశం వుంది కాబట్టి. మానవతా దృక్పథంతో కేటాయింపులు చేసి వారిని ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ ఎం .ముఖేష్‌గౌడ్: అధ్యక్షా, చాలా సంతోషం, పార్టీలకు అతీతంగా ఒక్క తాటిపై బిసిల కోసం ఇంత ఆవేదన చెందినందుకు నేను సభ్యులందరికి నా హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఇప్పుడు ప్రతిపక్షాలు చెప్పినట్టు ఈ బడ్జెట్‌తో చేతి వృత్తులను ఉద్ధరిస్తామని, వాళ్ల సమస్యలు అన్ని తీరిపోతాయని మేము అనుకోవడంలేదు. మొదటిసారి మంత్రిని అయిన తరువాత ముఖ్యమంత్రిగారి దృష్టికి ఇవి అన్ని తీసుకుపోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా నాకు ఆదేశించారు. ఈ వృత్తులకు పగడ్బందీగా ఏదైనా మంచి ప్రణాళిక తయారు చేసుకొని నా దగ్గరకు తీసుకొని వస్తే తప్పకుండా ఈ వృత్తులకు మనం న్యాయం చేద్దామని చెప్పడం జరిగింది. దాని ప్రకారమే నేను మా అధికారులను తమిళనాడు, కేరళ, కర్నాటక, రాష్ట్రాలకు పంపించడం జరిగింది. వారు సమగ్రమైన రిపోర్టు తయారు చేయడం నాకు రిపోర్టు ఇవ్వడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగారికి సబ్‌మిట్ చేసి బడ్జెటు పెంచుకొనే ప్రయత్నం చేస్తాను. నేను మంత్రిగా ఉన్నంత కాలం ఈ చేతివృత్తుల ప్రజలకు న్యాయం చేసేటట్టు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తానని ఈసభా ముఖంగా తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు ప్రతిపక్షాలనుంచి బిసిల కోసం ఆవేదన వ్యక్తం అయినందుకు చాలా సంతోషం . వాళ్ల కన్నా ఎక్కువ మా కాంగ్రేస్ పార్టీకి ఆవేదన ఉన్నదని చెప్పి, మా ముఖ్యమంత్రిగారు డా.రాజశేఖరరెడ్డిగారికి వాళ్ల కన్నా ఎక్కువ ప్రేమ ఉన్నదని చెప్పి నేను తెలియచేసుకుంటున్నాను.

స్కాలర్‌షిప్పు విషయం తీసుకుంటే వాళ్ల 9 సంవత్సరాల పరిపాలనలో స్కాలర్‌షిప్పు కోసం రోజు ధర్నాలు, అవి, యివి, చేస్తూ వుండేవారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ప్రప్రథమంగా ఈ రోజు అర్హులైన

ప్రతియొక్క విద్యార్థికి మా ముఖ్యమంత్రిగారు స్కాలర్‌షిప్పు ఇవ్వడం జరిగింది. ట్యూషన్ ఫీజ్ రిఎంబర్సుమెంటు గత 12 సంవత్సరాలలో నుంచి ఎప్పుడు చూడు 20, 30 శాతం ఇచ్చేవారు. మా ముఖ్యమంత్రిగారు ప్రతియొక్క విద్యార్థికి ట్యూషన్ ఫీజ్ ఇచ్చే ఏర్పాటు చేసినారు. రాష్ట్ర చరిత్రలో కని, విని ఎరుగని సంఘటన ఇది . నేను ఎందుకు చెబుతున్నాను అంటే 2003-04 సంవత్సరంలో వీళ్ల ఇచ్చిన ట్యూషన్ ఫీజ్ 18 కోట్ల 45 లక్షల రూపాయలు. ఈ రోజు మా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ట్యూషన్ ఫీజు 118 కోట్ల రూపాయలు దానిని బట్టి ముఖ్యమంత్రిగారికి మా బిసిల మీద ఎంత చిత్తశుద్ధి వుందో మీరు అర్థం చేసుకోవాలని మీద్వారా వారికి తెలియచేస్తున్నాను. వాళ్ల వీళ్ల గొడవ చేసి బిసిల మీద మా అంత ప్రేమ లేదని వాళ్ల అనుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 44 లక్షల 73 వేల పెన్షన్సు ఇవ్వడం జరిగింది. దాంట్లో 21 లక్షల 32 వేల పెన్షన్స్ బిసిలకు ఇవ్వడం జరిగింది. దానిని బట్టి అర్థం అవుతుంది మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి. ఇందిరమ్మ గృహాలు ఫేజ్ 1లో 16 లక్షల 78 వేల ఇళ్ల నిర్మిస్తే దాంట్లో బిసిలకు 8 లక్షల 10 వేల ఇళ్ల ఇవ్వడం జరిగింది. అంటే 49 శాతం వచ్చింది. అర్బన్ హౌసింగ్‌లో లక్షా 85 వేల ఇళ్ల నిర్మిస్తే బిసిలకు 95 వేల ఇళ్ల ఇవ్వడం జరిగింది. దీనిని బట్టి మీరు అర్థం చేసుకోవాలి మాకు ఎంత కమిటిమెంటు ఉన్నదో కాని ఇది ఒక్కటి మాకుగోబెల్స్ ప్రచారం వద్దు . నేను ఎన్ని చేసినా కాని ఎప్పుడు ఎక్కువ మాట్లాడను, ఏదన్నా చేసిది వుంటే చేస్తా లేకపోతే ఏమి చప్పుడు చేయను. వాళ్ల 9 సంవత్సరాలలో చేసిన సంస్కృతి మా మీద వేసిపోయినారు. ఒక్కొక్క టిగా దానిని సరిచేసుకుంటూ ఈ రోజు వరకు వచ్చాము. 9 సంవత్సరాలలో హాస్టల్సు పరిస్థితి వాళ్లకు తెలుసు. హాస్టల్సుకు ప్రెస్ వాళ్లను వెంటపెట్టుకుని మహబూబ్‌నగర్‌లో ఒక ఫోటో, నల్గొండలో ఒక ఫోటో, హైద్రాబాదులో ఒక ఫొటో తీసుకొని వాళ్ల మీద ప్రేమ చూపెట్టడం జరిగింది. మూడు రోజులలో హాస్టల్సు మీద ప్రేమ అయిపోయింది. వెనుబడిన తరగతులకు సంబంధించిన కార్పొరేషన్సు పనితీరు గురించి ఒక సమగ్రమైన దర్యాప్తు కోసం మూడు రాష్ట్రాలకు అధికారులను పంపించడం జరిగింది. వారు మొత్తం స్టడీ చేసి నాకు రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టును నేను ముఖ్యమంత్రిగారి సబ్‌మిట్ చేసి తప్పకుండా ఈ చేతివృత్తులకు న్యాయం చేసేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తాను అని మీ ద్వారా తెలియచేస్తున్నాను.
ఉ.10.10

( తెలుగుదేశం, బిజెపి సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Now, no more supplementaries. Only protest now. I will come to you Kishan Reddy Garu. మీకు సబ్జెక్ట్ కావాలంటే, you can come in other form. మీరు వినండి, మీరు తరువాత మాట్లాడవచ్చు.

( తిరిగి అంతరాయం )

మినిస్టర్ గారు చెప్పే సమాధానం ఈ సబ్జక్ట్ మీద చెప్పడం జరిగింది. మనం క్వశ్చన్ అవర్‌లో వున్నాము. దీనిపైన వివరంగా చర్చ కావాలంటే నేను ఇందాక మీకు సజెషన్ ఇచ్చాను, we will take up other questions.

( శ్రీ జి.కిషన్ రెడ్డి చే అంతరాయం )

కిషన్‌రెడ్డి గారూ మీరు వినండి. You have asked your supplementaries. మీకు సంతృప్తి కలగకపోతే ప్రొటెస్ట్ చేసే అవకాశం వుంటుంది.

( తిరిగి అంతరాయం )

మంత్రిగారి సమాధానంపై మీరు సంతృప్తి చెందకపోయినట్లయితే నిరసన తెలపమని చెప్పాను. దయచేసి కూర్చోండి. If you want to register your protest, you can do the same. మీరు ప్రొటెస్ట్ రిజిస్టర్ చేయండి, మీకు అవకాశం వస్తుంది. కాని మీరు ఇట్లా చేయడం సరికాదు. మీకు వివరంగా చర్చ కావాలంటే నేను అలౌ చేస్తాను.

( అంతరాయం )

Only on protest. Nothing more. I am sorry. ఇటు వైపున మాట్లాడారు, అటు వైపు నుంచి సమాధానం చెప్పారు, సబ్జెక్ట్ క్లోజ్ అయింది. మినిస్టర్ గారు కార్పొరేషన్స్ మీద స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పారు.

( శ్రీ జి.కిషన్ రెడ్డిచే తిరిగి అంతరాయం )

కిషన్ రెడ్డి గారూ మీరు కూర్చోండి, నేను చెప్పేది మీరు వినకుంటే ఎట్లా ? You go back to your seats.

( తిరిగి అంతరాయం )

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నేను మాట్లాడలేదు కాబట్టి నాకు అవకాశం ఇవ్వాలని రోశయ్య గారు కూడా చెప్పారు. సర్, నేను మంత్రి గారిలాగ, ముఖ్యమంత్రి గారి లాగ డీవియేట్ కాను. నేను సప్లిమెంటరీ మాత్రమే అడుగుతాను.

MR.SPEAKER: He has already given his reply. This is the last one.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సర్, ఎన్ని కుల వృత్తులను ఈ ప్రభుత్వం గుర్తించింది ? ఉదాహరణకు ఇదే హౌజ్‌లో 2005 లో చేతి వృత్తులకు సంబంధించి ఒక నోట్ ఇవ్వడం జరిగింది. అందులో 15 చేతి వృత్తులను గుర్తించినట్లుగా ఇచ్చారు. వారి జనాభా మన రాష్ట్ర జనాభాలో 3 కోట్ల మంది వున్నట్లుగా రిటెన్‌గా జవాబు ఇచ్చారు. ఈ ప్రభుత్వం అందులో ఏమైనా మార్పులు చేసిందా ? ఎంత మంది చేతి వృత్తుల వారున్నారు, ఎన్ని కులాలు వున్నాయి ?

కల్లుకు సంబంధించి 8 ఉప కులాలు వున్నాయి. దానికి సంబంధించి ఏమైంది ? చేపలు పట్టే వారికి సంబంధించి 14 కులాలు వున్నాయి, వాటికి సంబంధించి ఏమైంది ? పద్మశాలీలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో 14 ఉప కులాలు వున్నాయి. మట్టి పని చేసే వారు, వడ్డెరలు, ఉప్పరి వారు, దూదేకుల వారు – వీరందరికీ సంబంధించి, మంత్రిగారు శ్రీనివాస్ గారు వుండగా ప్రభుత్వం ఇదే హౌజ్‌లో ఒక నోట్‌ను సర్క్యులేట్ చేసింది. వాటికి సంబంధించిందే అడుగుతున్నాను తప్ప నేను వేరే ఏమీ అడగడం లేదు.

నేను ప్రశ్న చాలా క్లియర్‌గా అడుగుతున్నాను. శీఘ్రగతిన ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్పులు చోటు చేసుకున్న కారణంగా గీత కార్మికులు, నాయీ బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులు, గొర్రెల పెంపకందారులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మత్స్యకారులు, ఆర్య కటిక, మట్టి పనిచేసేవారు, బుట్టలు అమ్మేవారు – వీరందరూ ఉపాధి కోల్పోతున్న విషయం వాస్తవమేనా ? దాని విషయం చెప్పమని కోరుతున్నాను. అన్ని వృత్తుల వారికీ

సహాయం అందించడం కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? 2005 లో కనీసం సమాచారమైనా ఇచ్చారు. ఇప్పుడు ఆ విషయం కూడా చెప్పడం లేదు.

ఈ ప్రభుత్వం వచ్చి సుమారు 4 సంవత్సరాలైంది. ఇంకొక సంవత్సరంలో దీని టెర్మ్ అయిపోతుంది. 4 సంవత్సరాలలో వారి సంక్షేమం కోసం ఏమీ చేయని వారు ఒక్క సంవత్సరంలో ఏమి చేస్తారు? నిన్న కాక మొన్న శాసన సభ అయిపోయిన తరువాత హైదరాబాదు కలెక్టరేట్ కార్యాలయంలో బ్యాంకర్స్ మీటింగ్‌కు వెళ్లాను. మన సిటీలో వున్న 50 లక్షల మంది జనాభాలో 10 శాతం మంది బిసిలు వున్నారు. కలెక్టర్ గారి సమక్షంలో బ్యాంకర్ల మీటింగ్ జరిగితే, బిసి కార్పొరేషన్ వారు ఇద్దరు బిసిలకు ఆర్థిక సహాయం చేసినట్లుగా పేర్కొన్నారు. ఇది చాలా సిగ్గు చేటైన విషయం, నేను చాలా బాధతో చెబుతున్నాను. ఇద్దరు కంటే ఒక్కరికి ఎక్కువ ఇచ్చినా నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను.

చేనేత కార్మికులు 446 మంది ఇప్పటి వరకూ ఆత్మహత్యలు చేసుకున్నారు. అందులో అనారోగ్యంతో చనిపోయిన వారున్నారు. చేనేత కార్మికులకు సంబంధించిన వివరాలను మీకు పంపిస్తున్నాను.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు చెప్పిన దాంట్లో ఏమీ తప్పు లేదు. నేను ముందే చెప్పాను, వ్యవస్థలో కొన్ని మార్పులను తీసుకురావలసి వుంది. అందు గురించి 3 రాష్ట్రాలకు మన అధికారులను పంపించి ఒక సమగ్రమైన నివేదికను రూపొందించడం జరిగింది. బ్యాంకర్లు ముందుకు రావడం లేదంటే కారణం సబ్సిడీ లేకపోవడమే. అందువల్ల సబ్సిడీను ఏర్పాటు చేస్తూ ఒక సమగ్రమైన విధానాన్ని తయారు చేయడం జరిగింది. దానిపై ముఖ్యమంత్రి గారితో చర్చించి చేతి వృత్తుల వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య : తమరి ద్వారా నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే మూడు రకాలైన వృత్తులు వున్నాయి. ఉత్పత్తి చేసే వృత్తి ఒకటి.

మిస్టర్ స్పీకర్ : మీరు నిరసనపై వున్నారు, you continue, the subject is closed. Only for protest, you are permitted.

శ్రీ నోమువల నర్సింహయ్య : ఇప్పుడు వున్న పరిస్థితులలో ఉత్పత్తి వృత్తులకు సంబంధించి పలుసార్లు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాము. గీత కార్మికులకు వృత్తి రీత్యా అన్యాయం జరుగుతోంది, సరి చేయమని క్యాటగారికల్‌గా కోరాము, ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంకు వారిని అన్ని రకాలుగా ముంచుతోందని చెప్పాము. అది సరి కాలేదు.

ఉ.10.20

అది సరికాదు. దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రె కాపరులకు ఇన్స్యూరెన్స్ స్కీమ్ కల్పించారు. సంతోషం. మేము స్వాగతించాము. రెండు సంవత్సరాలౌతున్నా అమలు చేసే ఏజన్సీ లేక 20 శాతం కూడా దాటలేదు. అమలు చేసే ఏజన్సీ లేకుండా ఇంకెంత కాలం ఆ రకంగా ఉంచుతారని అడుగుతున్నాను. నేత కార్మికులు అల్లాడుతున్న పరిస్థితి ఉంది. ఉత్పత్తి వృత్తులను రక్షించడానికి మీరు ఒక ప్లాన్ తయారుచేసి

చేయాలి. అసలు ప్లాన్ మీదగ్గర లేనట్లు ఉంది. మీకు ఆలోచన ఉండవచ్చు గాక. ప్లాన్ లేని ఆలోచన ఏమి చేస్తుంది? దాన్ని అమలు చేయాలన్న ఆలోచన లేకపోతే ఎట్లా? రజక సంఘానికి రూ. 25 లక్షలు మంజూరు చేసి రూ.5 లక్షలు విడుదల చేశారు. నాయిబ్రాహ్మణ సంఘానికి రూ.25 లక్షలు ఇచ్చి రూ. 3 లక్షలు విడుదల చేశారు. సేవా వృత్తులను రక్షించడానికి ఆలోచనలేకపోతే ఎట్లా అవుతుంది? యాచకవృత్తుల వారు కనుమరుగైపోయారు. వంశరాజుల కులం అనేది యాచకవృత్తి క్రింద వస్తుంది. వారికి ఏమి చేయాలోతోచని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పారు, పాదయాత్రల సందర్భంగా చెప్పారు. ఈ వృత్తులను రక్షించడానకి, నర్దిష్టమైన చర్యలు తీసుకోడానికి ఈ ప్రభుత్వానికి సమయం దొరకడం లేదు. 50శాతం పైన ఉన్న వీరిని విస్మరిస్తే మానవ వనరులు ఎక్కడ నుండి వస్తాయి? బి.సి. కార్పోరేషన్‌కి రూ.50 కోట్లు ఇచ్చి రూ.5 కోట్లు రిలీజ్ చేశారు. ఇది అత్యంత బాధాకరం. ప్రభుత్వం మాటలు ఒకటి చెపుతోంది, చేతలు ఒకటి చేస్తోంది. చేతి వృత్తుల వారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోతే మీకు ఏమి చేతనౌతుంది? మేమంతా ఈ సంపద సృష్టించే వారమేనా, ఈ సంపదలో మాకు వాటా లేదా? రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పెద్దలు పాలకేతర వర్గాతలను కిరాతకంగా అణచి వేసే పరిస్థితి ఉంది. మీరు అధికారంలో ఉన్నారు. మూడు నాలుగు రెట్లు బడ్జెటు పెరిగింది. మా వాటా మేము అడుగుతున్నాం. బడ్జెట్‌లో వృత్తిదారుల వాటా అడిగితే నేరమా? ఈ ప్రభుత్వం కాకులను కొట్టి గద్దలకు వేసే చందంగా కొంత మందికి ఇస్తున్నారు. బడ్జెట్‌లో డబ్బు రిలీజ్ చేయకపోవడం వల్ల బిసి కార్పోరేషన్ నామ మాత్రంగా మిగిలిపోయింది. బి.సి.లకు ఎక్కడా అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఇచ్చిన ఇన్స్యూరెన్స్ అమలు చేయడానికి కనీసం ఎమ్.డి.ఓ. నన్నా పెట్టండి. వారు చనిపోతే కనీసం ఎక్స్‌గ్రేషియా అయినా ఇవ్వండి. గీత కార్మికులు అల్లాడుతున్నారు. ఆకలి చావులు చచ్చిన నేత కార్మికులను పట్టించుకొనే పరిస్థితి లేదు. వడ్డెర ఫెడరేషన్ చేశారు. పైసా ఇవ్వలేదు. కర్ర పనిచేసే వారు, మట్టి పని చేసే వారు రకరకాల ఇబ్బందులకు గురౌతున్నారు. మీరు మాటలు చెపుతున్నారే కానీ చేతలు చేయడం లేదు. మీరుఅధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైంది. చేతి వృత్తులను రక్షంచడంలో, వాటికి కేటాయించాల్సిన సొమ్ము విషయంలో ఈ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నది. 50 శాతం జనాభాని అణిచివేస్తున్నందుకు నిరసనగా మా సి.పి.ఐ.ఎమ్. పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఎమ్. పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్ : మీరు నిరసన తెలియజేస్తానంటే చేయండి. This is only protest. Chandrababu Naidu Garu, వారు (సి.పి.ఐ.ఎమ్.) నిరసన తెలిపి వాకౌట్ చేశారు. దీనిపై రిప్లై మాత్రం రాదు. I cannot permit. క్వశ్చన్ అవర్‌ని మాత్రం కంటిన్యూ చేయడం జరగదు. I have closed the issue. Kindly understand. I have already mentioned. Nothing more on this. No, I am sorry. Now, any one of you can register your protest.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, బి.సి.ల పరిస్థితి గురించి ఇక్కడ చెప్పుకొన్నా, బయట చెప్పుకొన్నా వినే నాథుడు లేడు. ఈ సభలో నేటికి కూడా 70 కులాల వారు ఇంకా కాలు పెట్టనే లేదు. ఉన్న పదిమందిమైనా మా ఆవేదననైనా చెప్పుకోనీయండి. ఇంతకు ముందు మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు అయింది, మీరేమి చేస్తున్నారు ఫైనాన్స్ కార్పోరేషన్ పెట్టి అంటే మంత్రి గారు సమాధానం చెపుతూ, మా అధికారులను వేరే రాష్ట్రాలకు పంపి సమాచారం తెప్పించుకొని అవి ముఖ్యమంత్రి గార్కి సమర్పించడం జరిగిందని చెప్పారు. మీరు (మంత్రి) అయ్యప్ప దీక్షలో ఉన్నారు. మీరు అయ్యప్ప కొండకు వెళ్లి అక్కడ హుండీలో వేస్తే ఆ దేవుడైనా కరుణిస్తాడేమో కానీ, రాజశేఖరరెడ్డి గార్కి అప్పజెప్పిన తరువాత మూడున్నర సంవత్సరాలైనా ఇంతవరకు అతీ

గతీ లేదు. ఎంత దౌర్భాగ్యమైన పరిస్థితో ఒకసారి ఆలోచించండి. ఈనాడు చాలా వరకు స్టాటిస్టిక్స్ లేవు. కరీంనగర్ జిల్లాలో స్వర్ణ కారులు 250మంది చనిపోయినట్లుచెపుతున్నారు. వందలాది మంది అర్ధఆకలితో వలసలు వెళుతున్నారు. పేద వాడికి బ్రతుకుదెరువు చూపించలేని పరిస్థితి ఇక్కడ ఉంది. బి.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ పరిస్థితి దారుణంగా ఉంది. ముఖ్యమంత్రి గారు సభకి రావాలి. మీరు పిలిపించండి. ఆయన జవాబు చెప్పాలి. ఖచ్చితంగా దీనికి జవాబు చెప్పేంతవరకు ఏదైనా సరే. మీరు మాకు ఎంత శిక్షవిధించినా సరే మేము పడడానికి సిద్ధంగా ఉన్నాము. Let the Chief Minister come and answer this question.

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారు వినండి. ఈ ప్రశ్నను ముగించానని చెప్పాను. ఈ అంశంపైనా, బి.సి. సంక్షేమం పైన చర్చించాలంటే, I have already mentioned. You come under a different rule. ఒకపార్టీ వారు నిరసన తెలిపి వారు సభ నుండి వెళ్లిపోయారు. కావున, ఇప్పుడు మీరు నిరసన అయినా తెలపండి లేక డిస్కషన్ కావాలంటే we will take it up. ఈ రెండు ఆప్షన్స్ మీ ముందు ఉన్నాయి. ఈ విధంగా సభా కార్యక్రమాలు ముందుకు సాగనివ్వమంటే ఇది బాగుండదు. You are an experienced man. Please register your protest.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : శాసనసభలో అర్ధవంతమైన చర్చ జరగాలి. బాధ్యత కల ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం నుండి కనీస సమాధానమైనా మేము ఎక్స్‌పెక్ట్ చేస్తాము. ప్రతిసారి మేము రావడం ప్రొటెస్ట్ చేసి వెళ్లిపోవడమా అండీ? వారు కనీస సమాధానం కూడా చెప్పడానికి ప్రయత్నం చేయకుండా అవహేళన చేసే పద్ధతిలో వారు మాట్లాడుతుంటే ఎట్లా? మీరు అధికారంలోకి వచ్చి మూడున్న సంవత్సరాలైంది. మీరు ఎవరెవరికి అప్పాయింట్‌మెంట్స్ ఇచ్చారు? ఎవరెవరికి అధికారాలు పంచారు ? మూడురోజుల క్రితం ఇదే ముఖ్యమంత్రి గార్కి నేను మొదటిసారి ఒక ఉత్తరం వ్రాశాను. పేదలు చదువుకొనే అంబేద్కర్ యూనివర్శిటీలో బలహీన వర్గాలకు సంబంధించి చాలా ఉత్తముడైన బి.సి. అభ్యర్థి ఉన్నాడు, వారికి అప్పాయింట్‌మెంట్ ఇవ్వండంటే, కె.సి. రెడ్డి గారు మొన్న మూడు రోజుల క్రితం తీసుకు వచ్చి ఒకాయన్ని పెట్టారు. అపోజిషన్ పార్టీ తరపున లేవనెత్తిన సబ్జెక్టుకి అయినా ఇవ్వకుండా, కేర్‌లెస్‌గా మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అనే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. అధికారంలో ఉన్న మీరు మీ ఇష్టానుసారంగా అప్పాయింట్‌మెంట్స్ వైస్ ఛాన్సిలర్స్ కానీయండి,........

MR.SPEAKER: Now, Devender Goud Garu, this is not allowed. I am sorry. మీరు బాధ్యత కల సభ్యులు. మీరు నిరసన తెలియజేయండి. You are a responsible Member.

(టి.డి.పి. సభ్యులు పోడియం దగ్గరకు వెళ్లారు.)

(అంతరాయం)

మీకుఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ఇది న్యాయం చేసే పద్ధతి కాదు. మీరు ఇష్యూని జనరలైజ్ చేసి చెపుతానంటే ఎట్లా? The moment you get the mike, if you want to generalize, nobody can help you. It is a highly irresponsible behaviour. What is this? No, this is not done. You are misusing the opportunity given to you.

(INTERRUPTIONS CONTINUED)

మీరు విమర్శలు చేసుకోవాలంటే నేను పర్మిట్ చేయను. కార్పోరేషన్ ఎక్కడ, వైస్ ఛాన్సిలర్స్ ఎక్కడ? In what way it is related? No. This is a total misuse of the opportunity given. I am sorry. This cannot be permitted.
ఉ. 10.30

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది గౌరవసభ్యులు పోడియం వద్దకు చేరుకుని ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయసాగారు )

This will not be allowed. నేను ఏ పద్ధతిలో ఈ హౌస్‌లో చర్చించవచ్చో చెప్పాను. ఏ విధంగా చర్చకు రావడానికి అవకాశముందో ఆ మార్గాలు చూపించాను. You are not serious. I am sorry. You people are not serious . You are just misusing the opportunity. Please go back to your seats. This cannot go on like this. నేనేం చెప్పినా వినకుండా మీరు చేసే పద్ధతులలోనేచేస్తామంటే సభ నడవదు. This is not good. I am sorry ఈ విధంగా అల్లరి చేస్తామంటే సభ నడపడం కష్టం. It will not be allowed. Please go back to your seats .It is most unfortunate incident. మీద మీద పడుతున్నారేమిటి? What good are you trying to do?

ఇదేమండీ శాసన సభను మాకరీ చేస్తున్నారు ….. This forum cannot be used for political purposes. This will not be tolerated. There are ways and means. This is totally unpardonable behaviour. I have never seen such a behaviour. I am sorry. Please go back to your seats. ఫ్లోర్ లీడర్లంతా చూస్తూనే వున్నారు. పది సార్లు స్పష్టంగా చెబుతూ వచ్చాను. మీరు చర్చించటానికి అవకాశమిస్తానని చెప్పాను కదా ! అసలు ఇది సభనా ఏంటి? Can't you call back your party people. What is this? This is the worst behaviour. మీరు చర్చించటానికి అవకాశమిస్తానని చెప్పాను ….. మీ నిరసన తెలపమని చెప్పాను …. సభ నడపాలా లేదా

(పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు " ముఖ్యమంత్రీ క్షమాపణ చెప్పాలి "……." ముఖ్యమంత్రీ క్షమాపణ చెప్పాలి "…… అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు)

The House cannot run like this. ఇది ఏమిటి? శాసన సభనా ఏమిటి? The House will run in such a situation. I am sorry. Now you please go back to your seats. I want to make an appeal to the House today and settle the matter once and for all. You have totally misused the opportunity. మీకు ఒక రూల్ లేదు- ఒక పద్ధతి లేదు- ఒక ప్రొసీజర్ లేదు. I am sorry ఈ విధంగా చేస్తే ఏ సబ్జెక్టుకూ న్యాయం జరగదు. మీరూ వారూ ఒకరినొకరు రాజీనామా చేయాలనుకోవటానికి మాత్రం ఇది వేదిక కాదు.ఈ వేదికపై అటువంటి అవకాశముండదు. మీరు కేవలం చర్చించాలి ఇక్కడ. ఎవరైనా కాని చర్చించాలి ఇక్కడ. అటువైపు వారు కాని ఇటువైపు వారు కాని కేవలం చర్చించాలి. ఇప్పుడే చెప్పాలి….. ఇట్లాగే చెప్పాలి….. ఇట్లాగే మాట్లాడాలి అంటే ఏమిటి? అసలు సభనా ఇది? ఈ విధంగా సభ జరిగితే ఏమైనా న్యాయం జరుగుతుందా? ఈ విధంగా ప్రజలకు న్యాయం చేస్తామా మనం?

I will not allow. Enough is enough. సీనియర్ సభ్యులున్నారు. ఇదేనా మీ ప్రవర్తన? Please go back to your seats. What is this? I am sorry. It is a very unfortunate situation. I am sorry. Please go back to your seats. Where are we heading మాట్లాడడానికి అవకాశమిస్తానన్నాను….. నిరసన తెలపడానికి అవకాశమిస్తానన్నాను. ఏదీ పట్టదు మీకు? What is this? Please go back to your seats. There is a limit for tolerance. మనిషి ఓపికకు కూడా ఒక లిమిట్ వుంటుంది.What is this? Everyone should have some tolerance. తమాషానా ఇది? Please

go back to your seats. You are only making mockery of democracy. మాట్లాడమంటే మాట్లాడరు...... నిరసన తెలపమంటే నిరసన తెలపరు....గంటన్నర సేపు విజ్ఞప్తి చేశాను..... What is this? Is this the attitude? I am sorry. Now you please go back to your seats.

SRI AKBARUDDIN OWAISI : It is not right Sir.

DR. G. VIJAYARAMA RAO : They cannot hijack the House.

MR.SPEAKER : I request all the floor leaders to go back to your seats. If this is the attitude. ఏవిధంగా కంప్లీట్ చేస్తాం? This is unfair. I am telling you, this kind of attitude will leave you no where. ఇన్ని అంశాలున్నాయి...... ఇన్ని పార్టీలున్నాయి...... వాటిని చర్చించడానికి ఇదా పద్ధతి? I am very serious. It is very very unfortunate.

ఉ.10 .40

(టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు. ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు, సిపిఐ పార్టీ సభ్యులు, ఎమ్ఐఎమ్ పార్టీ సభ్యులు సభను ఆర్డర్‌లో ఉంచవలసిందిగా కోరారు. )

మిస్టర్ స్పీకర్: ఇంతకంటే ఏమి చేస్తారండీ? మాట్లాడే అవకాశం ఇచ్చాను. నిరసన తెలపండని చెప్పాను. చర్చ జరపండని చెప్పాను. అన్ని వ్యక్తిగతంగా స్కోర్స్ చేసుకోవడానికా ఇది? మీ మీద కోపం నేను , నా మీద కోపం మీరు తీర్చడానికా ఇది? What is this? It cannot be allowed. It cannot be displayed in this form.

(అంతరాయం )

ఈ విధంగా ఇప్పుడు గౌరవ ఫ్లోర్ లీడర్స్ గ్రహించి చూడాలి. ఈ శాసనసభలో ఈ విధంగా నడవడానికి వీలు లేదు. ఈ విధంగా కొనసాగడానికి వీలు లేదు. ఇది ఏమిటండీ? ఏమవుతుంది ఇక్కడ? చట్ట సభనా ఏమిటిది? ఏదైనా ఒక పద్ధతి, విధానం ఉంటుంది. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ల మాట్లాడతామంటే ఎలా? ఇది కావాలి, అది కావాలి అని అంటే ఏమిటిది? నేను చెప్పాను మీకు అవకాశం ఉంది. మార్గాలు చూపించాను. గంటన్నర సేపటి నుండి విజ్ఞప్తి చేస్తూ వచ్చాను.

(At that juncture, the Hon'ble Speaker rose from his Chair with folded hands requesting the Members of the Opposition parties standing at the podium, to go back to their seats)

Yes, please go back to your seats. ఈ విధంగా హౌస్ జరగదు. ఈ విధంగా అయితే న్యాయం జరుగుతుందా? I request all the Floor Leaders to observe this and come back to my chambers and then only I will come back to the House. The House is adjourned till then.

(The House then adjourned at 10.42 am)

**(The House re-assembled at 12.55 p.m. afterBreak with Hon'ble Speaker in the Chair)**

Mr. Speaker : Question NOs. 8444(52) and 8509 (60 )are postponed at the request of the members. Except the postponed questions the rest of the six questionsare deemed to have been answered.**(<u>అనుబంధము - 1</u>)**

Before that, ఈ లాస్ట్ క్వొశ్చన్ మధ్యలో వుంటిమి. దానిపై ప్రొటెస్ట్ తెలుపుతామని అన్నారు.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : వాళ్లు అట్లా మాట్లాడుతూ వుంటే మేము కూడా మాట్లాడుతాము సార్.

మిస్టర్ స్పీకర్ : . దయచేసి కూర్చోండి, అందరూ కూర్చోండి. Chandra Babu Naidu garu, please register your protest. సురేఖ గారూ, రామకృష్ణా రెడ్డి గారూ కూర్చోండి ప్లీజ్.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు హౌస్‌లో మినిష్టరు గారు ఇచ్చిన సమాధానం చూస్తే పూర్తిగా ఏ మాత్రం కూడా సంతృప్తికరంగా లేదు. నాలుగు బడ్జెట్‌లు అయ్యాయి, ఇంకొక బడ్జెట్ వుంది. ఈ నాలుగు బడ్జెట్‌లు అయిన తరువాత వారి సమాధానం చూస్తే ఈ రోజున మేము వేరే రాష్ట్రాలకు పంపిస్తున్నాము. నిన్నా,మొన్నా ఆ రిపోర్టులు వచ్చాయి. అవన్నీ ఎనలైజ్ చేస్తున్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రి గారికి చెబుతామని వారు చెప్పే పరిస్థితి వచ్చింది. ఇదే హౌస్‌లో చాలాసార్లు ప్రామిస్ చేశారు. మంత్రిగారు కొత్తగా పెట్టారు గానీ, ఈ యొక్క బి.సి. వెల్ఫేర్ పైన, చేతి వృత్తుల పైన చాలా సార్లు మాట్లాడారు. ఎవరికైనా వారు ఇచ్చిన సమాధానం చూస్తే బాధ వేస్తుంది. అసహ్యం కూడా వేస్తుంది. కోపం కూడా వేస్తుంది. రోశయ్య గారు ఇక్కడే వున్నారు. ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఈ రోజున ఏవైతే చేతి వృత్తులు వున్నాయో, ప్రపంచీకరణలో పూర్తిగా వృత్తులు కోల్పోతున్నారు. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఒక ప్రక్క ప్రపంచీకరణ, మరొక ప్రక్క మోడ్రనైజేషన్‌లో చాలా మంది ఉపాధి కోల్పోయి, చాలా అవస్త పడే పరిస్థితి వస్తుంది. అలాంటి సందర్భాలలో ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి వారిని ఆదుకోవడం పోయి ప్రభుత్వం కూడా పూర్తిగా నిరాదరణ చూపించినప్పుడు వారి బ్రతుకు ఏమవుతుందో మనం ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అదే విధంగా ఈ రోజున చేతి వృత్తులు చేసుకుంటున్న చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చాలామంది ఏ మాత్రం ఉపాధి లేకుండా బజారున పడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వానికి ఆదాయం బాగా పెరిగింది. నేను అడుగుతున్నాను అధ్యక్షా. ప్రభుత్వానికి ఆదాయం పెరిగినప్పుడు ఆ ఆదాయాన్ని ఇలాంటి చేతి వృత్తుల పైన, కుల వృత్తుల పైన మీరు ఖర్చు పెట్టవలసిన అవసరం వుంది. మీరు చెప్పేది ఒకటి చెబుతున్నారు, చేసేది ఒకటి చేస్తున్నారు. వారు ఇచ్చిన సమాధానం మీరు ఒకసారి చూస్తే ఏవైతే ఆరు ఫెడరేషన్‌లు వున్నాయో, ఈ రోజు ఫైనాన్స్ మినిష్టరు గారు ఇక్కడే వున్నారు, ఇదే హౌస్‌లో చెప్పారు. ఏదైతే రాజీవ్ అభ్యుదయ యోజన వుందో మేము ఆ రోజునే అడిగాము. తెలుగు దేశం పార్టీ హయాంలో ఆదరణ వుంది. ఈ రోజు మీరు ఆదరణ అమలు చేయడం లేదు. చేతి వృత్తులను ఏ విధంగా ఆదుకుంటారని, మీరేం చేయదలచుకున్నారని గట్టిగా అడిగితే ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రి గారు గానీ......

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

అంటే, మీరేం మాట్లాడినా గమ్మున కూర్చుంటామా అండీ. తప్పకుండా మేము చెప్పవలసింది చెప్పిన తరువాతనే ప్రొటెస్ట్ చేస్తాము. అది కూడా, మీరు హౌస్‌లో కూడా మీకంత అసహనం వుంటే కనీసం వెనుకబడిన వర్గాల గురించి, చేతి వృత్తుల గురించి మాట్లాడే అర్హత మాకు లేదంటే మీరు ఏమైనా చేయండి, మేము సిద్ధముగా వున్నాము. మీరు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. మీరు చేసిన పనికి సిగ్గు పడాలి తప్ప దానిని ఏదో మళ్లీ మేము దబాయించుకుంటామనే పరిస్థితికి రాకూడదు.

( అంతరాయం )

చెబుతున్నామయ్యా, ఆ ఫిగర్‌లనే ఇస్తున్నాము. మీరు చేసిన పనులు చూస్తే నాలుగు సంవత్సరాలలో వెనుకబడిన వర్గాల పైన, చేతి వృత్తుల పైన కక్షగట్టి మీరు వున్నారు. కావాలని చెప్పి మీరు చేస్తున్నారు. ఆ విషయమే నేను చెబుతున్నాను.

( అంతరాయం )

మేము కాదు, మీరు పడాలి సిగ్గు.

( అంతరాయం )

మ.1.00

అధ్యక్షా, మంత్రిగారు ఫిగర్స్ చెప్పారు. స్కాలర్‌షిప్పులు మంజూరు చేసామన్నారు. వాస్తవాలు చెప్పడం లేదు. 2004-05 లో ఖర్చు పెట్టింది ఆరు కోట్ల రూపాయలు. నా దగ్గరున్న సమాచారం ప్రకారం 2005-06 లో 24.80 లక్షలు ఖర్చు పెట్టారు. 2006-07 లో ఇరవై ఆరు కోట్ల ఇరవై లక్షల రూపాయలు ఖర్చు పెట్టారని మీరిచ్చిన ఫిగర్స్ వల్ల తెలిసింది. ఈ ప్రభుత్వం రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద 1300 కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని చెప్పారు. 5 సంవత్సరాల్లో పది లక్షల మంది చేతి పని చేసేవారికి ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. కానీ మొదటి సంవత్సరం 2005-06 లో 5 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించి 20,510 మందికి ఇస్తామని రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 4500 మందికి మాత్రమే ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు ఒక్క నిముషము.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నానో చెబుతున్నాను. నేను ఎవర్నీ నిందించటం లేదు.

MR.SPEAKER : You are well-versed with the rules on protest. చంద్రబాబు నాయుడు గారు Please register your protest.

(అంతరాయం)

He is completing. I will come to you. Please sit down.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద 1300 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు.

శ్రీ కె.రోశయ్య : సర్, ప్రతిపక్ష నాయకులు తమ ఛాంబరులో తమతో జరిగిన చర్చలో లేరు, రామకృష్ణుడు గారు, జనార్ధన రెడ్డి గారు, అచ్చన్నాయుడు గారు ఉన్నారు. తమరు ప్రయత్నించిన తరువాత ఈ రకమైన వాతావరణం మరలా కొనసాగకుండా మార్పు తేవటానికి సభ ఒక పద్ధతిగా నడవటానికి మీ వంతు ప్రయత్నం చేసారు. మిగిలిన పార్టీల వారు కూడా తమ అభిప్రాయాలను తెలియ చేసారు. నేను మాట్లాడటం కాదు వారు చెప్పిన మాట ఇందాకటి సమస్యపై ప్రొటెస్టు చేసి వెళతామన్నారు. ప్రొటెస్టు అని చంద్రబాబు నాయుడు గారు మరలా మొత్తం మాట్లాడాలని అంటే క్వొశ్చన్ అవర్‌లో మాట్లాడటానికి వీలుందా? క్వొశ్చన్‌అవర్‌లో సమాధానం తృప్తికరంగా లేకపోతే ప్రొటెస్టు చేసి వెళ్లడానికి ఆస్కారం ఉంది. నా రిక్వెస్టు ఏమిటంటే మిగిలిన పార్టీలు మీ ఛాంబరులో జరిగిన సమావేశానికి హాజరు కాని పార్టీల ప్రతినిధుల అభిప్రాయం తెలుసుకోండి. అది బాగానేఉంటుంది. కొనసాగించండి అంటే మేము మాట్లాడకుండా కూర్చుంటాము.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు, please register your protest now. Then we will close.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ సమావేశంలో గానీ, బయట గానీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేసాము. చేతివృత్తుల వారికి అన్యాయం జరుగుతున్నది. కుల వృత్తులకు అన్యాయం చేసారు, దగా చేసారు. ఆ విషయం చెప్పాము. కానీ ఏ మాత్రం ప్రభుత్వం పట్టించుకోలేదు. వారిచ్చిన ఫిగర్స్‌లో చూస్తే మేము ఏది చెప్పామో అది ధృవీకరించే పరిస్థితి వచ్చింది. నేను ఎందుకు ప్రొటెస్టు చేస్తున్నానో బయట ప్రజలకి తెలియాలి, ఏమి చెపుతున్నాం, ఎందుకు ప్రొటెస్టు చేసామో రికార్డు లోనైనా ఉండాలి అని చెబుతున్నాను. ఒక ప్రక్క ఆర్ధికంగా, రాజకీయంగా ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలని, చేతి వృత్తులను, కుల వృత్తులను అణగ ద్రొక్కే ప్రయత్నం చేస్తున్నారు. దానికి నిరసనగా ఈ రోజు మేము ప్రొటెస్టు చేస్తున్నాము. 1300 కోట్ల రూపాయలు ఖర్చుతో రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద పది లక్షల మందికి 5 సంవత్సరములలోగా ఉపాధి కల్పిస్తామని చెప్పారు. మీరు అధికారం లోకి ఇప్పటికి 4 సంవత్సరములు పూర్తి అయింది. ఇంత వరకు సంవత్సరానికి సుమారు 5 కోట్ల రూపాయల చొప్పున 15 కోట్ల రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదు, ఇది వాస్తవం. వాషర్‌మెన్ కో అపరేటివ్ సొసైటి ఫెడరేషన్ పెట్టారు. వారికి ఖర్చు పెట్టింది 12 లక్షల రూపాయలు.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు ఇవన్నీ మీరు ఎట్లాగు నిరసిస్తున్నారు కాబట్టి యు ఆర్ ఆన్ ప్రొటెస్ట్ కంపారెటివ్ అనేది on some other occasion you kindly avail it, you are on protest kindly register. మళ్లీ అవకాశం వచ్చినప్పుడు వారిచ్చిన సమాధానం పైన తెలపండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఆ మాటే చెబుతున్నాను. ఈ సభ లో మేము సరిగా ప్రొటెస్ట్ చేయటానికి కూడా అవకాశం లేదు. మేము బయటకి పోయిన తరువాత గంటల తరబడి వాళ్లు మమ్మల్ని తిడతారు. దానికి మాత్రం అవకాశం ఉంటుంది. అదే మా బాధ. వాషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్

పెట్టారు. వారికి అలకేషన్స్ ఏమీ ఇవ్వలేదు. నాయి బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ పెట్టారు. దానికి కూడా అలకేషన్స్ ఏమీ ఇవ్వలేదు. ఫిషర్‌మెన్ కైతే ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. గీత కార్మికులకి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా తప్ప ఏమి ఇవ్వలేదు. ఎపి వడ్డెర కో ఆపరేటివ్ సొసైటీ పెట్టారు. వారికి ఆఫీసు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఈ విధంగా చేతివృత్తుల వారికి చాలా దారుణంగా అన్యాయం జరుగుతు ఉన్నది. గీత కార్మికులను అణగ ద్రొక్కే విధంగా 767 జిఓ ను తెచ్చి 50 కిలో మీటర్ల పరిధి పెట్టి వారి పొట్ట కొట్టారు. వారికి ఆర్థిక సహాయం చేయక పోతే చేయక పోయారు. వారు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా చితికి పోయే పరిస్థితి వచ్చింది. దీనికి నిరసన తెలుపుతున్నాను. ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు 24 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. దానికి కూడా నిరసన తెలుపుతున్నాను. చేనేత కార్మికులు 513 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసారు. 35 రికమెండేషన్లు ఇచ్చారు. వాటిలో ఏ ఒక్క రికమెండేషన్ కూడా అమలు చేయనందుకు నిరసన తెలుపుతున్నాను. ఇప్పటికీ చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. సునామీ వచ్చినపుడు ప్రభుత్వానికి డబ్బులు వచ్చాయి ఆ డబ్బులు మత్స్యకారులకు ఖర్చు పెట్టలేదు వారిని పూర్తిగా నిరాదరించారు. దానికి నిరసన తెలుపుతున్నాను. 14 లక్షల గొర్రెలు చనిపోతే ఆ గొర్రెల కాపరులను ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. 250 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. వారికి ఏ మాత్రం సహాయం చేయలేదు. దానికి నిరసన తెలుపుతున్నాను. స్వర్ణకారులను పోలీసులు వేధిస్తున్నారు. బంగారు ఆభరణాలన్నీ మోడర్‌నైజేషన్ లోకి వెళ్లి వారు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఆ వృత్తిదారులకు పునరావాసం కల్పించకుండా, ఆదరించక పోవటం వలన 20 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వడ్రంగి, కమ్మరి, శిల్పులను ఆదరించలేదు. అధ్యక్షా మీరొక సారి ఆలోచిస్తే మంగలి వాళ్ల పైన కూడా పడే పరిస్థితి వచ్చింది. మొట్టమొదటి సారి జుట్టు మీద కూడా పన్నువేసే పరిస్థితి వచ్చింది. వారు ఆందోళన చేస్తే దాన్ని తీసివేసే పరిస్థితికి వచ్చింది. మేము చాలా సార్లు చెప్పాము. మీకు వెనుకబడిన వర్గాల మీద కోపం ఉంది. అందుకని జిఓ నెం.23 తెచ్చి గౌడ, పద్మశాలి మున్నూరు కాపు, ముదిరాజులను బిసీల్లో నుంచి తీసివేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దీన్ని మేము ప్రొటెస్ట్ చేస్తే దాని మీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులను చూస్తే కనీసం ఒక్కరిని కూడా చేతివృత్తులు, వెనుకబడిన తరగతికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వలేక పోయారు.

మ. 1.10

చేతి వృత్తుల వారు, కుల వృత్తుల వారు, వెనుకబడిన వర్గాల వారు ఎక్కువగా ఉన్నారు. వారిని రాజకీయంగా అణగద్రొక్కే ప్రయత్నం జరుగుతుంది. ఒక ప్రక్క రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మీరు పూర్తిగా వారిని అన్యాయం చేసే పరిస్థితి వచ్చింది. దీనిని నిరశిస్తున్నాము. ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల వ్యతిరేక ప్రభుత్వం. ఏ వర్గాన్ని అణగద్రొక్కడం మంచిది కాదు. వారి కడుపు కొట్టడం మంచిది కాదు. టిడిపి పార్టీ దీనిని పూర్తిగా ఖండిస్తూ , తెలుగుదేశం పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నది.

(టిడిపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుల ప్రసంగం పూర్తిగా విన్నాను. అది ప్రొటెస్ట్ ప్రసంగమో, ఏమిటో నాకు అర్థం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రి వర్గంలో ఒకరు లేకపోవడం అనేది ఈ ప్రశ్నపై ఉత్పన్నమైన జవాబులో ఒక భాగమా? చదవేస్తే ఉన్న మతి పోయిందంట. నాకు అర్థం కావడం లేదు. దానికి నిరసన అంటే ఎలా?

డా.జి. విజయ రామారావు: కేంద్ర ప్రభుత్వంలో ఈనాడు ఒకరు లేకుండా పోయారు కాని వారి కాలంలో ఎవరూ లేకుండా పోయారు. ఈ మధ్య కాలంలో బలహీన వర్గాల వారందరూ ఏకమవుతున్నారు. వారు ఏకమవుతుంటే చూసి అన్ని పార్టీలకు జంకు పుడుతుంది. బలహీన వర్గాల పట్ల కనీసం మొసలి కన్నీరు కార్చకుంటే రేపటి ఎన్నికలలో ఎక్కడ ఆగం అయిపోతామో, ఎక్కడ దూరమై పోతామో అనే ఆవేదనతో ఒక పార్టీ కాదు, కాంగ్రెసు పార్టీతో సహా అన్ని పార్టీలు కూడా బలహీన వర్గాల పట్ల ఈనాడు అమితమైన ప్రేమ చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రధానంగా చేతి వృత్తుల వారుచేసే రోజు వారి వృత్తులు దెబ్బతిన్నవి. ఈనాడు మన దగ్గర చేతి వృత్తుల ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువులను , ఈ ప్రపంచీకరణ వల్ల సరళీకృత విధానాల వల్ల రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువగా ఉత్పత్తి చేయడం వల్ల మన దగ్గర ఉత్పత్తి చేసే వస్తువులకు డిమాండ్ తగ్గిపోయింది. పోటీని తట్టుకోలేకపోతుంది. గతంలో ఉన్న ప్రభుత్వం ఆన్‌లైన్ టెక్నిక్ కంప్యూటర్ విధానం లేటెస్ట్ సరళీకృత విధానాల వల్ల వెనుకబడిన వర్గాల వారిని ప్రపంచీకరణ ద్వారా లభ్యమయ్యే శాస్త్రీయ పరిజ్ఞానాన్ని , సాంకేతిక పరిజ్ఞానాన్ని వారికి అందుబాటులోకి తేవడంలో ఘోరంగా విఫలం అయింది. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా వారికి ఆ విజ్ఞానాన్ని అందించలేకపోయింది. అందువల్ల వారు ఉత్పత్తి చేసే సరకులకు గిరాకీ లేదు. వారికి కనీస మద్దతు ధర అందకపోవడం వల్ల వారు నిర్వీర్యం అయి వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వచ్చింది. వారికి ప్రభుత్వ పక్షాన అమితంగా నిధులు కేటాయించి వారిని ఆదుకుంటే మూడు సంవత్సరాలలోనే వారు ఆగం అయిపోయారా? మూడు ఏళ్లలోనే వారు తయారు చేసిన ఉత్పత్తులకు గిరాకీ తగ్గిపోయిందా? ఈ మధ్య కాలంలోనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారా అనేది సమాధానం రాబట్టవలసిన అవసరం ఉంది. ఈనాడు ప్రభుత్వం కేటాయింపులలో మాటలలో, హామీలలో వెనుకబడిన వర్గాల వారిని, చేతి వృత్తుల వారిని ఆదుకోవడానికి వారు చెప్పినట్లుగా, హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగలేదనేది వాస్తవము. కాంగ్రెసు పార్టీలోని చాలా మంది మిత్రులకు వారి హృదయానికి తెలుసు. వారికి సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల చాలామంది రోడ్డున పడ్డారు. వారికి ఉపాధి లేకుండా పోయింది. బ్రతకడం కష్టమైన సందర్భంలో నిన్న మొన్న హైదరాబాదులో గీత కార్మికుల వృత్తిని దూరం చేసే విధంగా నిర్ణయం చేస్తే వారందరూ రోడ్డు మీద పడ్డారు. ఆనాటి ప్రభుత్వం ఒక్కొక్క కులాన్ని మైక్రోస్కోప్‌లో వెతికి ప్రత్యేక సమాఖ్యలను, సంఘాలను ఏర్పాటు చేసింది. కాని నిధుల కేటాయింపులు ఆ ప్రభుత్వం కాని, ఈ ప్రభుత్వం కాని చిత్తశుద్ధితో అంకితభావంతో వారిని ఆదుకోవడానికి అభివృద్ధి చేసేందుకు కృషి చేయలేదు. వారి మీద చేసిన నిర్లక్ష్యానికి నిరసనగా టిఆర్‌ఎస్ పక్షాన నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

**(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**

(టిఆర్‌ఎస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు ఇచ్చిన జవాబు చూస్తే బిసిలకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు నామ మాత్రంగా ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. వారి జవాబులో మా సీనియర్ అధికారులు ఇతర రాష్ట్రాలు తిరిగి వచ్చారని, దీనిపై సంతృప్తికరంగా లేమని చెప్పారని అన్నారు. బిసి వర్గాలలో అసంతృప్తి నెలకొని ఉంది. బిసి కార్పోరేషన్‌లో రు.3.64 లక్షలు అంటే మార్జిన్ మనీ ఒక జిల్లాకు ఇద్దరికి, ముగ్గురికి కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. మిగతా కార్పోరేషన్‌లు నామ మాత్రంగా ఉన్న పరిస్థితి. ఆఫీసు సిబ్బంది ఉంది కాని అక్కడ ఆ వృత్తులకు న్యాయం జరగని పరిస్థితి నెలకొని ఉంది. చేనేత వృత్తుల వారి బ్రతుకులు చితికి పోతున్న పరిస్థితి ఉంది. వారు ఆర్థికంగా అణగారి ఆకలి చావులు ఎక్కువైన పరిస్థితి వచ్చిందని రాష్ట్రం అంతా

కోడై కూస్తుంది. ఇప్పుడే కాదు, గత ప్రభుత్వ కాలం నుండీ ఉన్నాయి. ఇంకా అవి అసంపూర్ణంగా ఉన్నాయని మేము అభిప్రాయపడుతున్నాము. రజక ఫెడరేషన్‌కు దోభీ ఘాట్స్‌కు సంబంధించి రు.25 లక్షలు ఏ మాత్రం సరిపోవని మంత్రిగారికి చెప్పాము. నాయిబ్రాహ్మలకు రు.25 లక్షలు ఏ మాత్రం సరిపోవు. వారికి కేటాయింపులు చాలా తక్కువగా చేశారు. మత్స్య కార్మికులకు కేటాయింపులు లేవు. అది చాలా బాధ్యతా రాహిత్యంగా ఉన్న పరిస్థితి . గీత కార్మికులకు గత సంవత్సరం బాగా కేటాయింపులు చేశారు. కాని ఈ సంవత్సరం ఇన్స్యూరెన్సు కంపెనీలు ఎక్స్‌గ్రేషియా అలాట్ చేయడం వల్ల ఇన్స్యూరెన్సు వారు, వారిని నానా చికాకులు పెట్టి ఇన్స్యూరెన్సు రాని పరిస్థితి ఏర్పడింది. దాని వల్ల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అది చాలా అన్యాయంగా ఉందని మంత్రిగారికి చెప్పాము. దానికి సరైన సమాధానం చెప్పలేదు. గొర్రెలు, మేకల సహకార సంఘాల సమాఖ్యలకు , ఒడ్డెర సహకారం సంఘాల సమాఖ్యకు సంబంధించి ఒక్క పైసా కూడా కేటాయింపు చేయని పరిస్థితి ఉంది. ఇన్స్యూరెన్సు చేసిన వారికి ఇన్స్యూరెన్సు కంపెనీ వారు సరైన పద్ధతిలో చెల్లింపులు చేయడం లేదు. దానిని సరిగా మానిటరింగ్ చేయడం లేదు. ఆ సమాచారం పొందుపరచలేదు. ఆ విషయమై మంత్రిగారి నుండి సరైన సమాధానం రానందుకు మాకు ఆవేదన ఉంది. రాష్ట్ర స్థాయిలో విశ్వ బ్రాహ్మణ ఫెడరేషన్ పెడతారా? అంటే అవునని కాని కాదని కాని సమాధానం చెప్పలేదు.
మ. 120

అలాగే స్కాలర్‌షిప్పుల గురించి చాలా బ్రహ్మాండముగా మంత్రిగారు జవాబు చెప్పారు. నిన్ననే మా ఏఐయస్‌యఫ్‌కి సంబంధించి రాష్ట్ర స్థాయిలో పెద్దయెత్తున బిసి స్కాలర్‌షిప్ విద్యార్థులకు, అర్హులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందడం లేదని ధర్నా చేస్తే పోలీసులు అరెస్ట్ చేసినటువంటి పరిస్థితులు కూడా చాలా స్పష్టంగా పత్రికలలో వార్తలు వచ్చాయి. అందువల్ల స్కాలర్‌షిప్పులు అర్హులైన వారందరికీ ఇస్తామని చెప్పినా ఇవ్వడం లేదని చాలా స్పష్టమైన ఆధారాలు మా దగ్గర వున్నాయని చెబుతున్నాము. ఎడ్యుకేషన్ లోన్స్ బిసిలకు సంబంధించి నామమాత్రంగా జిల్లాలో 15,20 మందికి మాత్రమే ఇస్తామని చెబుతున్నారు. అందువల్ల వెల్ఫేర్‌కి సంబంధించిన విషయంలో ప్రభుత్వం దాదాపుగా 70,80 శాతం ప్రజలు వున్నటువంటి ఒక రకంగా చేతి వృత్తులు చితికి పోయిన సందర్భంలో ప్రభుత్వం చాలా తక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్న పరిస్థితి కనబడుతుంది. బిసిలు అందరూ కూడా ఒక్కటైతున్న కారణమేమిటంటే మాకు నిధుల కేటాయింపులు తక్కువగా వున్నాయి, మేమందరమూ ఒక్కటై రాజ్యాధికారం మా చేతికి వస్తే మేము కేటాయింపులు బాగా పెంచుకుంటాము, మేము అభివృద్ధి చెందుతాము అనేటటువంటి ఒక కాన్‌సెప్ట్, ఒక థింకింగ్, ఒక ఆలోచన వారికి కలుగుతుంది అంటే దీనికి ఈ ప్రభుత్వాలు గానీ, గత ప్రభుత్వాలు కూడా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నదనేది అర్థమవుతుంది. కాబట్టి కేటాయింపులు చాలా తక్కువగా వున్నాయి. ఈ బిసి వర్గాల పట్ల ఒక నిరక్ష్య ధోరణి పెరుగుతుంది. కేటాయింపులు చాలా తక్కువగా వున్నాయి కాబట్టి దానికి నిరశనగా సిపిఐ పార్టీ తరపు నుండి వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, on behalf of my party, I would like to lodge a strong protest and my protest is not just limited to the reply given by the Hon'ble Minister for Backward Classes Welfare, but my protest is also about the behaviour and the manner in which the major Opposition Party has the made the protests in front of the Hon'ble Speaker. Madam, seeing is believing and it will apply for both.

Further, coming to the subject, six Corporations were formed for protecting the interests of the backward classes people and the figures which were given in the reply and circulated to all the Hon'ble Members in this House, clearly shows that the Government has not been successful enough in addressing the real problems of this community. I hope that the Minister as promised by him just now, may well take care of successful implementation of various schemes meant for the welfare of these backward class people. I would like to raise my concerned that when the issue has come before this august House, we are not here to politicise, but we are here to address the issue and resolve then thus real justice can be done to them. But, if the Opposition Party trying to portray as champions of the backward classes, I would say that when they were in power for nine years, they failed to do justice and probably one of the reasons for losing the power. I hope and trust that the Government may realise this fact and do some serious work for the welfare of these people.

Secondly, Madam Deputy Speaker, I did not like to rise and say when the Hon'ble Leader of the Opposition was making an allegation that the Treasury Benches were not allowing him to lodge his protest. This is only one example wherein two leaders from the same political party were allowed to protest. Before adjourning the House, Sri T. Devender Goud, Deputy Leader of TDLP was allowed to protest and again when we came back to the House, the Leader of the Opposition was allowed to lodge his protest over the same issue. When one person was allowed to lodge his protest, the same person ought to have permitted to lodge his protest on the same issue.

Further, my protest here is also about the behaviour of the Members of the Opposition Party, which was not condemned by anybody. It is very sad for the democracy. In spite of the Hon'ble Speaker's request with folded hands by rising from his Chair, the Opposition Party Members who rushed to the Podium, did not heed. When they don't have respect and regard to the Chair and to the august House, how can they respect the feelings of the millions of backward classes people. It is nothing but politicizing every issue that is coming before this House.

I would further like to go on record that when some unruly things happen in the House, it is also the responsibility of the Hon'ble Leader of the House to come to the rescue of the Chair. It is very sad that in spite of the developments that took place on the Floor of the House, the Leader of the House did not say anything. I feel very sorry for that. We the members of the smaller political parties representing in the House are requesting the members of the Opposition Party to kindly cooperate with the Chair for smooth running of the House. Today you are in power and tomorrow you may not be here and today we are here and tomorrow we may not be here, but this august House will be here. Dignity and decorum of this august House needs to be protected under any circumstances. We should not set in such sad examples for future generations. Ample opportunity was given to them by converting the question into a Short Discussion and one and a half-hour to two hours time was given for discussion and the Government has given its reply. The Opposition may not be satisfied with the reply given by the Government. The people are the ultimate judges about the performance of both the Government as well as the Opposition Party. We the Members of this august House are not really respected by the people outside. It is high time, we as Law Makers not become the Law Breakers and let us behave in a decent and dignified manner. I am really condemning the behaviour of the Members of the Telugu Desham Legislature Party. Their behaviour is uncalled for and unwanted. After the adjournment of the House, certain comments were made against the TRS Members for whom they have reacted. I don't understand as to what is happening in this House. It is not Uttar Pradesh State Legislative Assembly, but it is Legislative Assembly of State of Andhra Pradesh. I also appeal to the Chair that, whoever rushes to the Podium, should be suspended forthwith. I hope and trust that the Hon'ble Leader of the House may rise to

the occasion and we all put together protect the dignity, decorum and etiquette and manners of this august House.

మ. 1.30

: Lastly, again, I would like to say that BCs. have been neglected as the minorities have been neglected. Please do justice to the BCs. Please fulfil the promises made. Please do not do the same as what the Opposition has done when they were in the ruling. People taught them a lesson. From there, they have come here. We do not want to see you coming back here. We want you to be there. If you want to be there, please do something for the BCs. Please them not by just forming a Corporation and visiting three States. Do it in practical terms. See that justice is done to BCs. and a serious note should be taken. This I have mentioned in my protest. I also lodge my protest on that and I am not walking out. I am lodging my protest and sit down. Thank you for giving me this opportunity.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఈ ప్రశ్న వేసింది నేను. కానీ జరుగుతున్నదేమంటే I have not said like that. My party being a small party, injustice has also been done to me.

ఇప్పుడు రాష్ట్రంలో బలహీనవర్గాలకు ఏవిధంగా అన్యాయం జరుగుతుందో, నా ప్రశ్నకు సంబంధించిన చర్చలో కూడా నేను తప్ప మిగిలిన అందరూ మాట్లాడారు.

(అంతరాయం)

ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. చేతివృత్తులకు సంబంధించి వారికి కొన్ని పాజిటివ్ విషయాలు చెప్పాలనుకొంటున్నాను. ఎందుకంటే హైదరాబాదు నగరానికి సంబంధించి మొన్ననే బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో ప్రభుత్వం తరపున రుణాలిప్పించడానికి చాలా ప్రయత్నం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉన్నా బ్యాంకర్లు మీ మాట వినడంలేదు, ఖాతరు చేయడంలేదు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు వినాలి. హైదరాబాదు నగరంలో బ్యాంకర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రగతిని సమీక్షించడం జరిగింది. మైనారిటీస్ కార్పోరేషన్‌కు సంబంధించి హైదరాబాదు నగరంలో 130 మంది ముస్లింలకు మాత్రమే రుణాలిచ్చారు. హైదరాబాదులో ముస్లింలు అంతే నిష్పత్తిలో ఉన్నారా? ఈ సమాచారం ప్రభుత్వం మరియు బ్యాంకర్లు ఇచ్చినదే. వెనుకబడిన తరగతులకు సంబంధించి ఈ సంవత్సరం ఇద్దరికి మాత్రమే రుణ సౌకర్యం కల్పించారు. ఇవన్నీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కలే. కావున బ్యాంకర్ల గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. వచ్చే సంవత్సరం కూడా బ్యాంకర్లు మీ మాట వినరు కాబట్టి ఇకనైనా గట్టిగా ప్రయత్నం చేయాలి. షెడ్యూలు కులాలకు సంబంధించి ఈ సంవత్సరం 36 మందికి మాత్రమే రుణాలిచ్చారు. కావున ఇవన్నీ పరిశీలించి మీ ప్రభుత్వం సంగతి, బ్యాంకర్ల సంగతి చూసుకోవాలి.

ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన చాలా ప్రతిష్ఠాకరమైన కార్యక్రమం. కానీ ఈ సంవత్సరం ఒక్కరికి కూడా రుణం మంజూరుకాలేదు. అదేవిధంగా రాజీవ్ యువశక్తి కార్యక్రమం కింద 97 మందికి హైదరాబాదు నగరంలో రుణాలిచ్చారు. బ్యాంకర్ల మెడలు వంచి అయినా సరే ప్రభుత్వం పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి. పాల ఉత్పత్తి చేసే గొల్లలు, గొర్రెలు కాసే కురుమల గానీ పథకాలు అమలు కావడంలేదు. బట్టలు నేసే చేనేతలు సుమారు 475 మంది ఆత్మహత్యలు, ఆకలి చావుల పాలవుతున్నారు. చేనేత కార్మికులకు కూడా చాలా అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టినా ఫీల్డ్ లెవల్‌లో అమలుకావడంలేదు. కల్లు వ్యాపారం చేసే గౌడలు, మట్టిపనిచేసే ఉప్పరలు, వడ్డెరలు, చేపలు పట్టే మత్స్యకారులు, గంగపుత్రులు, జాలరి,

పల్లెకాపు, మట్టి కుండలు చేసే కుమ్మరులు, నాయీ బ్రాహ్మణులు, బుట్టలు, తట్టలు తయారుచేసే మేదరులు, బంగారం, వెండితో నగలుచేసే కంసాలి, విశ్వబ్రాహ్మణులు, ఇనుప పనిముట్లు చేసే కుమ్మరులు, కర్రపనిచేసే వడ్రంగులు ప్రధానమైన చేతివృత్తులవారు. వీరి సంక్షేమంకోసం ప్రభుత్వం ఆలోచించాలని ఈ సందర్భంగా నేను మీద్వారా కోరుతున్నాను. వచ్చే సంవత్సరమైనా సరే చేతివృత్తులవారి సంక్షేమంకోసం బడ్జెట్‌లో సరిపడా కేటాయింపులు చేయాలి. కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ చేతి వృత్తులవారి సంక్షేమానికి సహాయంచేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, గ్రామీణ సంస్కృతిని, చేతివృత్తులవారిని పరిరక్షించాలి. పవర్‌లూమ్ పాలసీ, టెక్స్‌టైల్ పాలసీ, అపెరల్ పాలసీలను ప్రభుత్వం తీసుకొచ్చింది గానీ, హ్యాండ్‌లూమ్ పాలసీని రాష్ట్రంలో ఎవరూ తీసుకరాలేదు.

గొర్రెల పెంపకందార్ల సంఘాలు 7500 వరకు ఉన్నాయి. వారికి ఏవిధమైన సహాయం అందడంలేదు. చేతివృత్తులవారిని సుమారు పదిహేను భాగాలుగా విభజించారు. ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో 5 కులాలకు సంబంధించిన సమాచారం మాత్రమే ఇచ్చారు. కానీ మిగతా పది వృత్తులకు సంబంధించి ఏవిధమైన సమాచారం ఇవ్వలేదు. గత సమావేశంలో కొంత సమాచారమైనా ఇచ్చారు కానీ ఇప్పుడు సమాచారం ఇచ్చిన పాపాన పోలేదు. చేతివృత్తులకు సంబంధించి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. ప్రభుత్వం కార్పోరేషన్లకు కేటాయిస్తున్న బడ్జెట్ కేటాయింపులు అందులో పనిచేసే ఉద్యోగుల జీతాలకే సరిపోవడంలేదు. కావున ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని బడ్జెట్‌లో సరిపడినంత నిధులు పెంచాల్సిందిగా కోరుతున్నాను. చేతివృ త్తులకువారిని నిర్లక్ష్యం చేసినందుకు భారతీయ జనతా పార్టీ తరపున నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(బిజెపి సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో చేతివృత్తులకు సంబంధించిన చర్చ సవ్యంగా జరిగితే కావలసిన సమాచారం వస్తుంది. రాష్ట్ర ప్రజలకు కూడా సందేశాలు అందుతాయి కావున మనమందరం ఆ విషయాన్ని గమనించాలి. సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రిగారినుంచి సరైన సమాధానం రాకపోతే నిరసన తెలియజేయాలి, వాకౌట్ చేయాలి. ఈ ప్రశ్నకు సరైన సమాధానం మంత్రినుంచి రాలేదని అంటున్నారు కావున అరగంట అయినా చర్చిద్దామని స్పీకరుగారు చెపుతున్నా గానీ అటువంటిదేమీ లేకుండా ప్రభుత్వం కూడా పక్కదారి పట్టించే ప్రయత్నం చేసింది. చర్చ సంపూర్ణంగా జరిగితేనే ప్రభుత్వ లోపాలు బయటపడతాయి. గత ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు ఆదరణ పథకం ప్రకటించి అమలు చేశామని చెబుతున్నారు. ఎటువంటి ఆదరణ లేక ఏదో ప్రయోజనం కలుగుతుందని ఆశించిన వెనుకబడిన తరగతులవారు వారిని గద్దెనుంచి దించివేశారనే విషయం వారు మరచిపోయారు. మీద్వారా ప్రభుత్వానికి ఒక విషయం గుర్తుచేస్తున్నాను. వారు నిజంగానే వెనుకబడిన తరగతులవారు, చేతివృత్తులవారు గత ప్రభుత్వ ఆదరణలేక నష్టపోయి వారిని గద్దెనుంచి దించివేశారు. మీరు కూడా ఇప్పటిదాకా వారిని మరచిపోయారు. కావున ఇకనైనా వారికి కేటాయించాల్సిన బడ్జెట్ కేటాయింపులు చేయాలి. ఇప్పుడు మిత్రులు శ్రీ జి.కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లు బలహీనవర్గాలవారిని బ్యాంకర్లు దగ్గరకు కూడా రానివ్వడంలేదు. ప్రభుత్వంనుంచి సూచనలు ఏమైనా ఉంటే తెలియజేయండి. ప్రభుత్వం చేతివృత్తులవారిని చిన్నచూపు చూస్తుంది. ఈరోజు అన్ని పక్షాలవారు ఈ విషయమై వాకౌట్ చేశారు. కావున వెనుకబడిన తరగతులవారిని ఆదుకోవడంలోసం, వారి సంక్షేమంకోసం కేటాయించాల్సిన నిధులను కేటాయించి, ఆ నిధులను సక్రమంగా అర్హులకు అందుతున్నాయో, లేదో చూడాలి.

మ. 1.40

మేము అప్పుడప్పుడు కలెక్టర్ల దగ్గర, మా ఐ.టి.డి.ఎ. పి.ఒ. దగ్గర చెబుతూ వుంటాము. ఈ బ్యాంకు వాళ్లు మీరేమో పరమిస్తున్నారు, అక్కడ పూజారి అడ్డుతగులుతున్నాడు అని చెప్పి చెబుతున్నారు. ఆ విధంగా ఎన్నిసార్లు ఎంతమంది చెబుతున్నాగాని, కనీసం పట్టించుకోవడం లేదనేటువంటిది ప్రజలే కాదు, మేమూ ఆవేదన చెందుతున్నాం. ఆ పద్ధతిలో వ్యవహరిస్తే నిజంగానే వాళ్లని ఏ పద్ధతిలో తిరస్కరించారో ఆ విధంగానే, వాళ్లను పక్కకి పంపి మిమ్మల్ని ఎట్లా గద్దెనెక్కించారో ఆ విధంగానే మళ్లీ మిమ్మల్ని కూడా చేస్తారు. కాబట్టి ఆ విషయంలో మీరు జాగ్రత్తలు తీసుకోండి. అడ్డదిడ్డంగా సమాధానం చెప్పి దాటవేసే పద్ధతులు అనుసరించకండి, ఆ విధంగా చేస్తే మంచిది కాదనే విషయాన్ని తెలియజేస్తూ నేను కూర్చుంటున్నాను అధ్యక్షా.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము

Madam Deputy Speaker : All the Papers are deemed to have been laid on the Table of the House.

1. "A copy of the Report and Accounts of Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2002, in compliance with Section 619-A of the Companies Act, 1956 along with reasons for delay."

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మేడమ్, నా రిక్వెస్ట్ ఏమిటంటే వాళ్లు ప్రొటెస్ట్ చేస్తూ అనేకమైనటువంటి ఆరోపణలు ప్రభుత్వం మీద చేశారు. దయచేసి ప్రభుత్వం తరుపున ఆరోపణలకు సమాధానం చెప్పడానికి, ప్రభుత్వం ఏం చేస్తోందని చెప్పడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2007, భూసేకరణ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES (Deputising Minister for Revenue): Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007."

(PAUSE)

The motion was carried and the Bill was Introduced.

2. **2007, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, దంత వైద్య సంస్థల (సెమీ అటానమస్ సంస్థలుగా మార్పుచేయు) బిల్లు**

(ప్రతిపాదించబడినది)

SMT.GALLA ARUNA KUMARI, MINISTER FOR MEDICAL EDUCATION & HEALTH INSURANCE: Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into Semi-Autonomous Institutions) Bill, 2007."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Government Medical and Dental Institutions (Conversion into Semi-Autonomous Institutions) Bill, 2007."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

మేడమ్‌డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్ రఘువీరా రెడ్డి గారు.

## _నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు_(కొనసాగింపు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మేడమ్, ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలో వున్నటువంటి వృత్తికారుల మీద ప్రశ్న వచ్చింది. దురదృష్టమేంటంటే ఆ వృత్తి కారుల సంక్షేమం కంటే రాజకీయమైనటువంటి మైలేజ్ తీసుకోవడానికి తెలుగుదేశం పార్టీ ప్రయత్నం చేసింది, వారికి వచ్చినటువంటి ఆపర్చ్యూనిటీని మిస్‌యూజ్ చేశారు. ఇది చాలా దురదృష్టకరమైనటువంటి అంశం. ఈ అసెంబ్లీ ద్వారా ఒక్కసారి మనం ఏం చేస్తున్నాం అనేది చూస్తే , 6 రోజులైంది మేడమ్. 60 ప్రశ్నలు పోస్ట్ అయ్యాయి. అందులో సమాధానం చెప్పబడినవి కేవలం 10 ప్రశ్నలు మాత్రమే. ఇంకా 36 ప్రశ్నలు డీమ్డ్ టు బి అన్సర్ అయ్యాయి. మరో 13 ప్రశ్నలు పోస్ట్‌పోన్ అయ్యాయి. 60 ప్రశ్నలలో 10 ప్రశ్నలు మాత్రమే ఇక్కడ చర్చించబడితే నిజంగా ప్రజలకు న్యాయం జరిగిందా? ప్రశ్నోత్తరాల సమయం అనేది మొత్తం సభ్యులకు సంబంధించినది. ఒక్కోరోజు కనీసం 30 నుంచి 40 మంది సభ్యులకు అవకాశం వస్తుంది. ప్రతి ప్రధానమైన అంశాల మీద చర్చ జరిగే అవకాశం వుంది. అలాంటిది కేవలం 10 ప్రశ్నలు, మిగిలిన యాభై ప్రశ్నలు ఇక్కడ చర్చకే రాకుండా వుండే పరిస్థితిని ఈ రోజు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ కల్పించింది. ఈ రోజు ఒక్క షార్ట్ నోటీసు క్వశ్చన్ రాలేదు. ఒక్క 304 రాలేదు, ఒక్క 74 రాలేదు. 6 రోజులుగా ఒకే ఒక్క షార్ట్ డిస్కషన్. అది కూడా ఇంకా పూర్తి కాలేదు. మేం పేపర్లో చూశాం, టీవీల్లో కూడా చూశాం. ప్రధాన ప్రతిపక్షమైనటువంటి తెలుగుదేశం పార్టీ వారు మూడున్నర సంవత్సరాల తరువాత కాంగ్రెసేతర రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో ఒక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పేపర్లో, టి.వి.ల్లో నేను చూసింది, స్నేహితుల ద్వారా తెలుసుకున్న విషయమేమంటే తెలుగుదేశం పార్టీ కాకుండా మిగిలిన పార్టీల లీడర్లు కూడా తెలుగుదేశం పార్టీ వారిని ప్రశ్నించారు. ప్రతి అసెంబ్లీలో కూడ మీరు ప్రజా సమస్యలు ప్రస్తావనకు రాకుండా రాజకీయ స్కోరు కోసం అసెంబ్లీని వేదికగా వాడుకుంటున్నారు. ఆ విధంగా అయితే చాలా తప్పు. మీలో మార్పు రావాలంటే టిడిఎల్పి నాయకుడు

లెంపలేసుకుని నిజమే నాకు కూడా ఫీడ్‌బాక్ వచ్చింది, గత మూడున్నర సంవత్సరాలుగా మేము తప్పు చేశాం, మా వ్యూహంలో తప్పిదం వుంది, కాంగ్రెసు పార్టీ వాళ్లు అపొజిషన్‌లో వున్నపుడు వాళ్లు రోజుకు ఏడు, ఎనిమిది అంశాలు కూడా ప్రజా విషయాలు చర్చించే వాళ్లు, మా ప్రవర్తన మానుకుంటాం, కనీసం వాయిదా తీర్మానం కూడా క్వశ్చన్ అవర్ తరువాత ఇస్తాము, సభా సమయాన్ని వృధా చేయము, ప్రభుత్వాన్ని నిలదీస్తాం, లేకుంటే ప్రజాస్వామ్యయుతంగా, పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం ప్రొటెస్ట్ చేయడమో, కూర్చోవడమో లేదా వాకౌట్ చేయడమో చేస్తాం అని వాళ్లు చెబితే ఆ రోజు వాళ్లందరూ కూడ ఈ విధంగానే ప్రవర్తిద్దాము అని అనుకున్నారు. కానీ ఏం జరుగుతోంది అధ్యక్షా. కుక్క తోక వంకర . అక్కడ మాట్లాడుకున్నారు కానీ ఇక్కడ అసెంబ్లీలోకి వచ్చేటప్పటికి కుక్క తోక వంకర అన్న మాదిరిగా కనిపిస్తోంది. మరి దీన్నేం చేయాలి? ఇది చాలా బాధాకరం. ఈ రోజు ఏం జరిగింది అధ్యక్షా. ప్రశ్న కిషన్ వేయడం ఏమిటి, సరే రెండవ ప్రశ్న కాబట్టి అందరికీ వేసినా పర్వాలేదు. ఉపన్యాసమిస్తామంటే దేవేందర్ గౌడ్ గారు సంబదం లేనంటువంటి అంశాలు మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగారు సభా నాయకుడిగా, తన బాధ్యతగా సభ డైవర్ట్ కాకూడదు, ఒక గాడి మీద వుంచాలని చాలా క్లియర్‌గా చెప్పినారు. అయ్యా మీరు ఈ ప్రశ్నకే పరిమితం అయ్యి మీరు మాట్లాడితే పరవాలేదు, తద్వారా ప్రశ్నోత్తరాలలో మిగిలినటువంటి ప్రశ్నలకు అవకాశం వస్తుంది. అలాకాదు, మీరు బిసిలకు సంబంధించిన సమస్తమైన విషయాలను ఇక్కడ మాట్లాడాలంటే మాకు అభ్యంతరం లేదు, స్పీకరు గారు ఏవిధంగా అనుమతి యిస్తే ఆవిధంగా మేము తయారుగా వున్నామని ముఖ్యమంత్రి గారు అన్నారు. దానికి అందరు షార్ట్ డిస్కషన్ కాదు, సెపరేట్‌గా తీసుకుందాం అని అన్నారు. ఈ క్వశ్చన్‌ను పూర్తి చేద్దామని మిగిలిన రాజకీయ పార్టీలు అంటే దానికి పాడిందే పాటరా పాసిపళ్ల దాసుడా అని మళ్లీ ఉపన్యాసాలు ప్రారంభించారు. ఆ నేపథ్యంలో మళ్లీ అవకాశం యిచ్చి, అందరం అయిన తరువాత మంత్రిగారు ఒక సారి సమాధానం యిచ్చినారు. క్లారిఫికేషన్స్ అయినాయి, రెండవసారి సమాధానం యిచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో అంతకంటే సమయం ఇస్తారా? గంటన్నర సేపు తరువాత మళ్లీ స్పీకరు గారు మీరు ప్రొటెస్ట్ చేయండి అంటే సిపియం నుంచి ప్రొటెస్ట్ స్టార్ట్ చేశారు. మిగిలిన వారు కూడా ప్రొటెస్ట్ చేయడానికి తయారు అంటే తెలుగుదేశం పార్టీ వారు అడ్డుకుని మిగిలిన వాళ్లు దబాయించి మైకు తీసుకున్నారు. ప్రొటెస్ట్ చేయమంటే వాళ్లు అన్నటువంటి మాటలేమిటి? రికార్డుల్లో వున్నాయి దయచేసి చూడండి. మేము ఏదేమైనాకాని, ఎంత పనిష్మెంట్ అయినా కాని ఈ సభ జరగడానికి వీలు లేదు. ముఖ్యమంత్రి రావాలి. అంటే వాళ్ల అర్థం ఏమిటి, నాకు అర్థం కావడం లేదు. వాళ్లు సభను స్తంభింప చేస్తామని, జరగనివ్వమని అంతటితో ఆగకుండా నాయకుడు, ఉపనాయకుడు సభ్యులను రప్పించి ఇక్కడకు పంపించినారు. స్పీకరు గారికి ఈ రోజు ఉన్నటువంటి, ఆయన చూపించినటువంటి సహనం బహుశా ఈ భూ ప్రపంచం మీద ఎవరికీ వుండే అవకాశం లేదని నేను అనుకుంటున్నాను. ఎంత సహనము, ఏం కత, మొదటి సారి నిల్చుకున్నారు. గతంలో మేము కూడా పోడియం వద్దకు వచ్చి, మళ్లీ మా మా సీట్లలోకి పోయిన సందర్భాలు అనేకం వున్నాయి. ఆ సమయంలో స్పీకరు గారు రెండు చేతులు జోడించి దయచేసి మీ సీట్లలోకి వెళ్లండి అన్నపుడు కూడా వాళ్లు వెళ్లకుండా పోతే ఇదేమైనా తెలుగుదేశం పార్టీ ఆఫీసు అనుకున్నారా? అని అడుగుతున్నాను.

మ. 1.50

స్పీకర్ గారికి ఈ రోజు వారు చూపించిన సహనం నిజంగా ఈ భూప్రపంచంలో ఎవరికీ వుండదు. స్పీకర్ గారు లేచి నిలబడి దయచేసి మీ సీట్లలోకి వెళ్లండని చెప్పినా, వాళు అక్కడే పోడియం దగ్గర నిలబడి ఉన్నారు. గతములో మేముకూడా పోడియం దగ్గరకు పోయిన పరిస్థితి ఉంది. స్పీకర్ గారు నిలబడిన వెంటనే మేము మా సీట్లలోకి వచ్చేసేవాళ్లం. స్పీకర్ గారు రెండుచేతులు జోడించి దయచేసి మీ సీట్లలోకి

వెళ్లండని చెప్పినా, వెళ్లకుండా అక్కడే నిలబడతారు. ఇది ఏమైనా తెలుగుదేశం పార్టీ ఆఫీసు అనుకున్నారా లేక అసెంబ్లీ అనుకుంటున్నారా? ఏ విధంగా అనుకొంటున్నారు వీళ్లు. మేము చెప్పిందే జరగాలి. మేము చెప్పినట్లే సమాధానం రావాలి. స్పీకర్ కూడా మేము చెప్పినట్లు చేయాలని, సభను నియంత్రించడానికి ప్రయత్నం చేస్తూ వుంటే. ఇంత కంటే అప్రజాస్వామ్యం ఏమైనా వుందా? మీకు *★★ రాకుండా పోతే, ప్రజలు ఇప్పటికీ అనేక సందర్భాలలో మీకు ★★ నేర్పినారు. ఇప్పటికీ మీరు ★★ మార్చుకోకపోతే. మీరు అంధకారములోకి వెళ్లిపోతున్నారు. మీ గొయ్యి మీరే త్రవ్వుకొంటున్నారు.

ఈ రోజు వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం గురించి వీళ్లకు చిత్తశుద్ధి వుందా? అని అడుగుతున్నాను. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, మాకు కోపము వస్తోంది, మాకు అసహనమేస్తోంది, మాకు అసహ్యమేస్తోంది అన్నారు. ఎందుకు వస్తోంది? బహుశా వాళ్లు తొమ్మి సంవత్సరాల తెలుగు దేశం పాలనలో, వెనుకబడిన తరగతులకు సంబంధించి స్కాలర్‌షిప్‌ల రూపంలో కేవలం రు.413 కోట్ల 41 లక్షలు మాత్రమే ఇచ్చారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో, డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో కేవలం మూడు సంవత్సరాలలోనే రు.511 కోట్ల 97 లక్షల స్కాలర్‌షిప్‌లుగా ఇచ్చాం.

ఈ ప్రభుత్వం ద్వారా with all humility at my command చెపుతున్నాను, ఈ రాష్ట్రంలో ఏ ఒక్క వెనుకబడిన తరగతికి చెందిన విద్యార్థిగానీ, విద్యార్థినిగానీ మాకు స్కాలర్ షిప్ రాలేదు అని చెప్పగలవారు ఈ రాష్ట్రంలో ఒక్కరు కూడా లేకుండా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి వుంది. వాళ్లు రికార్డుకు పోయారు. వాళ్ల ప్రభుత్వాలు వున్నప్పుడు 40 నుంచి 60 శాతం స్కాలష్ షిప్‌లు రాని విద్యార్థులు అనేక మంది మిగిలిపోయారు. ఈ రోజు శాట్యూరేషన్ అనే concept తో ఏవిధంగానైతే యస్.సీ, యస్.టీ విద్యార్థులకు ఇస్తున్నామో. అదే విధంగా వెనుకబడిన తరగతులులకు, మైనారటీలకు శాట్యూరేషన్‌తో, ప్రతి ఒక్కరికీ స్కాలర్ షిప్‌ను ఇస్తున్నది మా ప్రభుత్వం. బహుశా అందుకే వాళ్లకు అసహనము, అసహ్యము, కోపము వస్తోంది. వాళ్లు ఆనాడు ఇచ్చిన స్కాలర్ షిప్‌లలో కూడా రు.10 కోట్ల రూపాయలు పేద విద్యార్థులకు అందకుండా తెలుగు దేశం పార్టీకి సంబంధించిన ★★ దోచుకున్నారు. అందుకోసమే వారికి అసహనము, అసహ్యము, కోపము. ఈ రోజు వెనుకబడిన కులాలకు చెందిన ఒక్క విద్యార్థికూడా నాకు స్కాలర్ షిప్ రాలేదని వీధులలోకి రావడం లేదు.

విద్యార్థుల కోసం ట్యూషన్ ఫీజ్ రియంబర్స్‌మెంట్‌గా వారి తొమ్మిది సంవత్సరాల పాలనలో కేవలం రు.69 కోట్లు రు.99 లక్షలు ఇస్తే, కేవలం ఈ మూడు సంవత్సరాలలోనే రు.87 కోట్లు రు.20 లక్షలు ట్యూషన్ ఫీజ్ రియంబర్స్‌మెంట్‌కు ఇవ్వడం జరిగింది. మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు కలెక్టర్ల సమావేశంలో ఆదేశాలు జారీ చేశారు. ఏ ఒక్క విద్యార్థి కూడా పొరపాటున స్కాలర్ షిప్ రాలేదని, ట్యూషన్ ఫీజ్ రియంబర్స్‌మెంట్ రాలేదని అంటే you will be held responsible అని అధికారులతో చెప్పి, ఆదేశాలు జారీ చేసినారు. ఆర్థిక శాఖకు కూడా చెపుతూ, మిగతా వాళ్లకు కుడి ఎడమలు కావచ్చును కాని, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి. అట్టడుగున ఉన్న వాళ్లకు నిధుల విడుదల విషయంలో గాని, మరే విషయంలోనైనా నిర్లిప్తత జరిగితే నేను సహించననే మాట ముఖ్యమంత్రిగారు అంత బహిరంగంగా చెప్పడంవలన. ఈ విధంగా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

---

* Expunged as oreder by the Chair

బి.సి లకు చాలా గొప్పగా చేశామని వీళ్లంటున్నారు, ఏమి చేశారు వీళ్లు. వాళ్ల తొమ్మిది సంవత్సరాల బడ్జెట్ కేటాయింపులలో బి.సిలకు రు.1,557 కోట్లు 96 లక్షలు కేటాయించారు. కాని ఈ మూడు సంవత్సరాలలోనే రు.1,531 కోట్ల రు.33 లక్షల రూపాయలు కేటాయించాం. ఏది ఎక్కువగా కనిపిస్తుంది. వీళ్లు అంటున్నారు, ఈ వృత్తికి సంబంధించిన వాళ్లను మేం చాలా నిర్లక్ష్యం చేశారని అంటున్నారు.

వ్యవసాయ తరువాత అతి పెద్ద వృత్తి, చేనేతలు. చేనేతలకు మీరు చేసినది ఏమిటని అడుగుతున్నాను? 4 వేల చేనేత కుటుంబాలకు 25 కిలోల బియ్యాన్ని ఉచ్చితంగా ఇస్తున్నటువంటి ప్రభుత్వం మా ప్రభుత్వం. పెద్దలు రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసి, అక్కడ ఏమి ఇబ్బందులున్నాయని తెలుసుకొని వాటిని అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. మిగిలిన వాళ్లకు 65 సంవత్సరాలకు రు.200 పెన్షన్ ఇస్తే, వీళ్లకు 50 సంవత్సరాల వయస్సుకే రు.200 పెన్షన్ అందిస్తున్నాము. ఇలా లబ్దిపొందుతున్న వాళ్లు ఇప్పటికే 80 వేలకు పై బడి వున్నారు. ఆత్మహత్యలు విషయంలో ఆ రోజు శాసన సభా పక్ష నాయకునిగా వున్న ప్రస్తుత ముఖ్యమంత్రిగారు సిరిసిల్లలో జరిగిన ఆత్మహత్యల గురించి అప్పటి ప్రభుత్వాన్ని అడిగితే. పట్టిచుకోలేదు ఆ నాటి ప్రభుత్వం. కాని ఈ నాడు అత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు, రైతులతో సమానంగా అదే ప్యాకేజి ఇస్తున్న ప్రభుత్వ మా ప్రభుత్వం. వాళ్ల ఆ రోజు ఆప్కోకు కేవలం రు.20 కోట్ల మాత్రమే ఇచ్చారు. ఈ రోజు 150 కోట్లు ఈ ప్రభుత్వం కేటాయించింది. ఆ రోజు చీరలు నేస్తే అమ్ముకోవడానికి నెల, రెండు నెలలు, ఆరు నెలలు అయిన అమ్ముకోలేని దుస్థితి ఉన్నది. కాని ఈ రోజు ఇంకా మగ్గము మీద నేస్తూ ఉండగానే, కొనుగోలుదారులు వాళ్ల దగ్గరకు వచ్చి తీసువేళ్లే డిమాండ్ ఈ ప్రభుత్వం కల్పించింది.

అదే విధంగా, గీత కార్మికుల గురించి వీళ్లు చాలా గొప్పగా చెప్పుకొంటున్నారు. ఏదో యాభై కిలోమీటర్లు నిషేధం విధించామని ప్రశ్నిస్తున్నారు. మిగిలిన విషయాలన్నింటిని వదిలేసి. కోడిగుడ్డుమీద ఈకలాగినట్లు, ఏదో ఒక్కొక్క విషయం పెట్టు కుంటారు. వాళ్లు టాక్స్ రూపంలో రు.550 ఈత చెట్టుకు లేదా తాటిచెట్టుకు వసూలు చేస్తే, ప్రస్తుతం రు.20 లకు తగ్గించాం, రు.550 ఎక్కువనా రు.20 ఎక్కువనా. అసలు రు.20 లు కూడా వస్తూలు చేయడంలో మా ప్రభుత్వ ఉద్దేశం కేవలం గుర్తింపు కోసం, లెక్కల నిమిత్తం మాత్రమే. గీత కార్మికులలో ఎవరైనా ప్రమాదవ శాత్తు చినిపోతే వాళ్లు రు.50 వేల కూడా ఇచ్చేవాళ్లు కాదు. అడపాదడపా అయిదు పది మందికి ఇచేవాళ్లు. ఆ విధంగా కాకాండా గీత కార్మికులలో ఎవరైనా ప్రమాదవ శాత్తు చనిపోతే, ఒక్కొక్కరికి రు.2 లక్షల రూపాయలు, గీత కార్మికుల కుటుంబాలకు ఇస్తున్నటువంటి ప్రభుత్వం ఈ ప్రభుత్వం. వాళ్లు మరుగుపరచడానికి ప్రయత్నం చేస్తే, పిల్ల కళ్లు మూసుకొని పాలు త్రాగితే ఏ విధంగా వుంటుందో తెలుగు దేశం పార్టీ వాళ్లు మాట్లాడితే అలాగే వుంటుంది.

గొర్రెలు, మేకల పెంపకందార్లకు సంబంధించి ఆనాడు తెలుగు దేశం ప్రభుత్వం వున్నప్పుడు 10 మంది ఆ వృత్తికి సంబంధించిన వాళ్లు యం.ఎల్.ఏలుగా, మంత్రులుగా వున్నారు. యనమల రామకృష్ణుడు గారు కుడా మంత్రిగా వున్నారు. ఆ రోజు నేను కుడా అపోజిషన్‌లో వున్నాను. ఆ రోజు నేను చెప్పాను, నేను వస్తే మీకు జరిగే పని జరగకపోవచ్చు. మీరే వెళ్లి మనవిచేయండి అన్నాను. ఆ రోజు వాళ్లు వెళ్లి మాకు గొర్రెల సహకార సమాఖ్యను ఏర్పాటు చేయండని. మా వాళ్లలో ఎవరినో ఒకరిని ప్రెసిడెంట్‌ను చేయండని, అలా ఆ వృత్తులకు సంబంధించిన వాళ్లకు న్యాయం జరగడానికి అవకాశం వుంటుందంటే. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చెప్పినటువంటి మాట ఏమిటి. ఈ రోజు యనమల రామకృష్ణుడు గారు కూడా

ఇక్కడ వున్నారు. వారిని కూడా అడుగుతున్నాను, నిజాయితీగా మీరు మాట్లడండి. మీకు ఒక కుర్చీ కావాలనా? మీకు ఒక ఆఫీసు కావాలనా? మీకు ఒక కారు కావాలనా? సమస్యేలేదు నేను ఫెడరేషన్ ఏర్పాటు చేయను పొండని, వాళ్ల మీద చీవాట్లు వేస్తే, పాపం వారు ఏమీ మాట్లాడకుండా వచ్చినటువంటి పరిస్థితి. ఈ రోజు రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన వెంటనే అతి ప్రధానమైనటువంటి మేకలు గొర్రెల పెంపకందారుల కోసం. ఒక సమాఖ్యను ఏర్పాటు చేసి అందులో యం.ఎల్.ఏ గా పని చేసిన గోపీనాద్ అనే అనుభవం గల వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించి. రోజు గొర్రెల పెంపకం కోసం వాళ్లు పడుతున్న ఇబ్బందులు, సంవత్సరానికి లక్షలు లక్షలు గోర్రెలు చనిపోతూవుంటే వారి పరిస్థితిని పట్టించుకొనే వాళ్లు లేకపోతే. ఈ రోజు గొర్రెల భీమా కోసం బడ్జెట్‌లో రు.40 కోట్ల రూపాయలు కేటాయించిన చరిత్ర రాజశేఖర్ రెడ్డి గారి హయాములోనే జరిగింది. ఈరోజు ఎవరూ మాట్లాడడం లేదే. ఎవరూ బాధపడడంలేదే. భీమా చేసుకుంటున్నారు, జీవాలు చనిపోతే వాళ్లకు రు.1000, రు.2000 భీమా డబ్బు వస్తోంది. ఆ ఆలోచన మీకు రాలేదు. ఈ రోజు దాని గురించి మీరు మాట్లాడతారా? 20 వేల గొర్రెల యూనిట్లు చీఫ్ మినిస్టర్ మరియు ప్రైమ్ మినిస్టరు ప్యాకేజి క్రింద, 50 శాతం సబ్సిడీతో. రాష్ట్రం మొత్తంగా ఇదే సమాఖ్య ద్వారా. వాళ్లనే ఎంపిక చేసుకునే వారిగా, నిర్ణయించే వాళ్లగా, వాళ్లను కూడా కమిటీలో సభ్యులుగా పెడుతూ, ఈ రోజు ఈ అవకాశం ఆ వృత్తి వాళ్లకి ఇస్తూ వుంటే. గొర్రెల పెంపకందార్లకు ఏమీ చేయడం లేదని మీరు ఉత్తి మాటలు చెబుతూ వుంటే ఎవరు హర్శిస్తారని నేను అడుగుతున్నాను.

మ.2.00

వడ్డెర కులస్థులకు సంబంధించి కొన్ని రోజులుగా అడుగుతున్నటువంటి ఫెడరేషన్ ఏర్పాటు చేయకపోతే, ఈరోజున ముఖ్యమంత్రిగారు ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేశామో లేదో, అప్పుడు ఏమీ చేయడం లేదు, ఆఫీసు లేదు, డబ్బులు లేవంటున్నారు. వాస్తవాల్ని కూడా మరుగున పెడితే ఎట్లా? ఈ రోజు తెలుగు సంక్షేమ భవన్‌లో ఫెడరేషన్‌కు సంబంధించి ఒక కార్యాలయం ఉంది. వాళ్లను ఏ విధంగా డెవలప్ చేయాలో ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. వడ్డెర కులస్థులు అంటే చాలా మంది భవన కార్మికులే. భవన కార్మికుల్లో చాలా మంది వెనుకబడిన కులాలకు చెందిన వారే. వాళ్లను అభివృద్ధిలోకి తీసుకొని రావాలి, వాళ్లకు కూడా ఇన్స్యూరెన్స్ రావాలి, హెల్త్ ఇన్స్యూరెన్స్ రావాలి, లైఫ్ ఇన్స్యూరెన్సు రావాలి, ఒక ఎలక్ట్రీషియన్ కాని, ఒక ప్లంబర్ కాని లేదా భవన నిర్మాణం పని చేసే కార్మికులు కాని ఎవరైనా సరే వాళ్ల నైపుణ్యాన్ని పెంచాలి, వాళ్ల యొక్క టెక్నికల్ స్కిల్స్ పెంచాలని ఈ రోజు ప్రత్యేకమైన నిధుల్ని ఆ ఫెడరేషన్‌కు సమకూర్చే కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు నిమగ్నమై ఉంటే, మీరు ఏమీ చేయడం లేదనే మాట మాట్లాడుతున్నారు. నేను అడుగుతున్నాను మేడమ్ -- వృత్తికారులు, వృత్తికారులు అని ఇన్ని మాటలు మాట్లాడుతున్నారు. ఈ రోజు వారి ఆలోచన ఏమిటి? వృత్తికారులంటే, గడ్డం గీసేవాడు ఆయన తాత, ముత్తాత, నాయన, కొడుకు, మనమలు అందరూ అదే పని చేయాలి. రజకుల విషయానికి వస్తే, ఆ కులానికి చెందిన మహిళలు మీరు వేసుకున్న బట్టల్ని ఉతుకుతూ ఉంటే, అదే విధంగా వాళ్ల చేతులతోనే ఉతికి, వాళ్ల జీవితకాలం వంశపారపర్యం మీ గుడ్డలు ఉతుకుతూ ఉండాలి. చెప్పులు కుట్టేవాడు జీవితాంతం చెప్పులు కుడుతూనే ఉండాలి. అవును -- మీరు కూపస్థమండకాలు. మీరు ఆ చిన్న చిన్న మాటలు చెప్పి *ఏమి చేస్తున్నారు? ఈ కార్పొరేషన్‌లో డబ్బు లేదూ లేదూ అని భూతద్దంలో చూపిస్తున్నారు ఈ రోజు. రెండు సంవత్సరాల కిందట ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు మాతో షేర్ చేసుకుంటూ వారి అనుభవాల గురిం* చి చెపుతున్నారు. ఈ వృత్తి పట్ల ఆలోచన లేని ఇదిగో ఇటువంటి తెలుగుదేశం ప్రతిపక్షాలు పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పార్లమెంటులో చేతివృత్తుల వారికి సంబంధించి చర్చ జరుగుతున్నప్పుడు వాషింగ్ మిషీన్స్ ఇంపోర్ట్

చేసుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు. వారికి డ్యూటీ ఎగ్జంప్షన్ కూడా ఇచ్చారు. కాని ఇదే తెలుగుదేశం పార్టీ, వాళ్లతోపాటు కొంత మంది కమ్యూనిస్టులు కూడా కలిసి దాన్ని తప్పు పట్టారు. మీరు తప్పు చేస్తున్నారు, మీరు వాషింగ్ మెషీన్స్ ఇంపోర్ట్ చేసుకుని గుడ్డలు ఉతికే మహిళలకు ఆ వృత్తి లేకుండా చేస్తున్నారు. మీరు పొరపాటు చేస్తున్నారు, ఏదో ద్రోహం చేస్తున్నారని మాట్లాడితే, ఆ రోజున పి.వి. నరసింహారావుగారు అన్నారు మేడమ్, నేనైతే వినలేదు రెండు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారు చెప్పిన దాన్ని చెపుతున్నాను -- నేను మీ ఆలోచనతో విభేదిస్తున్నాను, చెప్పులు కుట్టేవాడు వంశపారపర్యం చెప్పులే కుట్టాలి, ఇస్త్రీ చేసేవాడు ఎప్పుడూ ఇస్త్రీ చేయాలి, గడ్డం గోకేవాడు ఎప్పుడూ గడ్డమే గోకాలి, మీ గుడ్డల్ని నా అక్కలో, నా చెల్లెల్లో ఉతుకుతూ ఎప్పుడూ అదే పని చేయాలి, వేరే వృత్తుల్లోకి పోకూడదు, ఒకరు ఇంజనీరు కాకూడదు, ఒకరు డాక్టర్ కాకూడదు, వాళ్లు చేస్తున్న వృత్తులకు సంబంధించిన టెక్నాలజీ ఇంప్రూవ్ కాకూడదు అనే ఉద్దేశ్యం ఏదయితే ఉందో దానికి నేను కాదు, ఈ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకం, వాళ్ల వృత్తుల్లో కూడా నైపుణ్యం పెంచడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పునరంకితమయిందని ఆనాడు పి.వి. నరసింహారావు చెప్పారు. మాకు ఆ విధమైన కమిట్‌మెంట్ ఉంది ఏ విధంగా చేయాలని చెప్పేసి. వారి వృత్తులకు సంబంధించిన టెక్నాలజీస్‌ను ఇంప్రూవ్ చేయడం, వారి వృత్తుల్ని ఇంప్రూవ్ చేయడం, ఆ వృత్తుల్లో ఉన్నారు కాబట్టి అవే వృత్తుల్లో ఉంచకుండా, ఎక్కడెక్కడ అయితే అవకాశాలున్నాయో అక్కడ మిగిలిన అవకాశాలు కల్పించాలనే ప్రయత్నం చేస్తున్నాము మేడమ్. పూర్తి బాధ్యతతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది మేడమ్. ఈ రాష్ట్ర జనాభాలో 50 శాతం వెనుకబడిన కులాలకు చెందిన వారే. ఈ రాష్ట్రంలో బి.సి.లకు రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే. 73,74వ రాజ్యాంగ సవరణల ద్వారా లోకల్‌బాడీస్‌కు రిజర్వేషన్లు తెచ్చింది రాజీవ్‌గాంధీగారే. దానికి కట్టుబడి ఉన్నాము. అంతేకాకుండా, వాళ్ల జీవితాలు బాగుపడేందుకు కంకణం కట్టుకున్నాము. నేను అడుగుతున్నాను-- గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 13,14 లక్షల పెన్షన్లు ఉండేవి మొత్తం కలిపి. కనీసం 16,17 శాతం కూడా బి.సి.లకు పెన్షన్లు వచ్చేవి కావు. ఈరోజున మేము ఎంత బాధ్యతతో పనిచేస్తున్నామంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 44 లక్షల 73 వేల పెన్షన్లు మంజూరు చేస్తే, దాంట్లో 21 లక్షల 32 వేల పెన్షన్లు వెనుకబడిన కులాలకు ఇచ్చాము. అంటే 47.67 శాతం ఈరోజు బి.సి.లకు పెన్షన్లు పోతున్నాయి. నెలకు రూ. 200 చొప్పున ప్రతి నెల ఒకటవ తారీఖునే మేము ఇంటింటికి వెళ్లి ఇచ్చి వస్తున్నాము. ఇది సంక్షేమం కాదా? అవును అది సంక్షేమ కాదు వాళ్లకు. అది వింటే, తెలిస్తే వాళ్లకు కోపం వస్తుంది, అసహనం వస్తుంది, అసహ్యం వేస్తుంది.

ఇళ్ల విషయానికి వస్తే మేడమ్, ఆనాడు వాళ్లు ఇచ్చిన అరకొర ఇళ్లల్లో 20 శాతం కూడా బి.సి.లకు ఇచ్చే వాళ్లు కాదు. మేము ఇప్పటికే 16 లక్షల పైబడి ఇళ్లు నిర్మాణం చేస్తే, అందులో 8 లక్షల పైబడి బి.సి.లకు ఇస్తున్నాము. అంటే మేము కడుతున్న ఇళ్లల్లో 49 శాతం రూరల్ ఏరియాలోనూ, 51 శాతం అర్బన్ ఏరియాలోనూ ఈ రోజు బి.సి.లకు ఇళ్లు కడుతుంటే, దాన్ని వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎందుకంటే ఈనాడు ప్రతి ఒక్క బి.సి. కి పోతున్నది కాబట్టి.

ఈరోజు వారు అన్నీ మాట్లాడుతున్నారు. 7500 కోట్ల రూ.లు ఈ ఒక్క సంవత్సరమే పావలా వడ్డీ కింద మహిళలకు ఇందిరా కాంతి పథకం గ్రూపుల ద్వారా ఈరోజు అప్పులు ఇప్పిస్తున్నాము. బ్యాంకుల ద్వారానే. వాళ్లు ముప్పావల వసూలు చేస్తుంటే, అర్థ రూపాయి వడ్డీ మళ్లీ మేము వాళ్లు తీసుకున్న అప్పు మీద కడుతున్నాము. ఎవరికి ఇస్తున్నాము మేడమ్? ఇప్పటికే 41 శాతం బి.సి.లకు ఇస్తున్నాము. ఎందుకు ఇస్తున్నాము? ఎక్కడకి పోతున్నది ఆ డబ్బు? ఆ డబ్బు తీసుకున్న బి.సి. మహిళలు, వాళ్లు గాని, వాళ్ల భర్తలు

గాని చేస్తున్న వృత్తిలో అభివృద్ధి కోసమే ఉపయోగించుకుంటున్నారు. గొర్రెలు కాసేవాడైన, లేకపోతే ఒక బార్బర్ షాపు అయినా, ఒక లాండ్రీ అయినా, మరొకటి ఏది ఉన్నా, ఆ వృత్తికారులు తమ అభివృద్ధి కోసం ఉపయోగించుకుంటున్నారు. వాళ్లేమి షోకుల కోసం ఉపయోగించుకోవడం లేదు. వాళ్ల జీవన ప్రమాణాల్ని మెరుగుపరచుకోవడానికి ఉపయోగించుకుంటున్నారు. దాన్ని చూచి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. అది వాళ్ల అమాయకత్వం అనుకోవాలో, ఇంకొకటి అనుకోవాలో నాకైతే అర్థం కావడం లేదు.

మేడమ్, వారు ధోబీల గురించి ఇన్ని మాటలు మాట్లాడుతున్నారే ! వాళ్ల 9 సంవత్సరాల కాలంలో కేవలం 603 దోబీఘాట్‌లు కడితే, ఈ మూడు సంవత్సరాల్లోనే మేము 885 దోబీఘాట్‌లు ఇప్పటికే పూర్తి చేసిన విషయాన్ని వాళ్ల దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇందాక ప్రతిపక్షనాయకుడు అన్నాడు --మేము ఆదరణ పథకాన్ని అమలుచేశాం, మీరు చేయలేదని. ఎప్పుడు చేశారు ఆదరణ? 1999వ సంవత్సరంలో ఎలక్షన్స్ ముందు ఆదరణ అనే కార్యక్రమాన్ని చేశారు. దానికి మీరు రూ. 187 కోట్లు ఖర్చు పెట్టారు. మేమేమి కాదనడం లేదు. దాంతో నేను విభేదించడం లేదు.

మ.2.10

మీరే కేసులు పెట్టారు, మేము కాదు. 12 కేసులు పెట్టారు. ఇందులో అక్రమాలు జరిగాయని, అన్యాయాలు జరిగాయని. మీరు ఆ రోజు క్షురకులకు ఇచ్చిన కత్తి తీసుకుని గడ్డం గియ్యడానికి వెడితే, ఊళ్లో ప్రతి ఒక్కడూ, బాబూ, ఇది ఆదరణ పథకం కింద ఇచ్చిన కత్తి. దానితో గీయవద్దని పారిపోయేరు. మీరిచ్చిన పరికరాలన్నీ నాసి రకంవి. దానిలో డబ్బు దోచుకున్నారు. డబ్బు దళారుల పాలైంది. ఆదరణ నిరాదరణకు గురైంది. మీరు నిజాయితీగా చేస్తే, మీరు 1999లో దీన్ని ప్రారంభించారు. 2004 వరకూ మీరు ప్రభుత్వంలో ఉన్నారు. ఆదరణ కార్యక్రమాన్ని ఎందుకు కొనసాగించలేదు? 1999లో ఇచ్చారు కదా! మళ్లీ 2004 వరకూ ఒక్క రూపాయి అయినా బడ్జెట్‌లో పెట్టారా? ఒక్క వృత్తి కారునికి ఏదైనా ఇచ్చారా? ఇవ్వలేదే! ఎలక్షన్ల కోసం చేశారు. ఓట్ల కోసం చేసింది. మళ్లీ 2004 వచ్చేసరికి అది కోటి వరాలైంది. పేరు మారింది. కోటి వరాలలో మరో రూ.66 కోట్లు పెట్టారు . ప్రజలను ఒకసారి మోసం చేయగలరు గాని, మళ్లీ మళ్లీ మోసం చేసే శక్తి మీకు లేదు. 2004లో మీరు కోటి వరాలన్నా, సింపతీ గెయిన్ చేయాలనుకున్నా ఆ రోజు ప్రజలు మీకు బుద్ధి చెప్పారు. మీరు మరిచిపోవద్దు. మీకు బి.సి.ల పట్ల కపట ప్రేమే గాని, రాజకీయమే గాని ఎప్పుడూ నీతి నిజాయితీగా చేయాలనే సంకల్పం మీకు లేదు.

నిన్న, మొన్న సంక్షేమ యాత్ర అని చేశారధ్యక్షా వీరు. నేను మహబూబు నగరు పోయాను. న్యూస్ పేపరులో చూశాను. నాగం జనార్దన రెడ్డి గారు, దేవేందర్ గౌడ్ గారు, కడియం శ్రీహరి గారు హాస్టల్సుకు పోయారు. అక్కడకు పోయి పిల్లలకు వండిన అన్నం తిన్నారు. నాగం జనార్ధన రెడ్డి గారు అయితే నలుగురైదుగురు పిల్లల అన్నం లాగించేసి వుంటాడు. ఇది సాంబారేనా అన్నారు. అన్నమేనా అన్నారు. అయినా తిన్నారు. బాగా భోజనం చేశారు. చేశాక అక్కడే పడుకున్నారు. తర్వాత బయటకొచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చారు. అక్కడెంత దుర్భరంగా వుంది? పడుకోడానికి లేదు. అన్నం ఉడక లేదు. సాంబారులో ఉప్పు లేదు అన్నారు. అన్ని పేర్లు పెట్టారు. నేను అడుగుతున్నాను. మీరు 9 సంవత్సరాలు ఉన్నారు. సంక్షేమ శాఖ మంత్రులుగా పని చేసిన వాళ్లున్నారు వెళ్లిన వాళ్లలో. ఆరోగ్య శాఖా మంత్రిగా పని చేసిన వాళ్లున్నారు. బ్యాక్‌వర్డు క్లాస్ ఛాంపియన్సుగా చెప్పుకునే వాళ్లున్నారు. ఆ రోజు ఎందుకు హాస్టల్సుకు వెళ్లలేదు? హాస్టల్సులో పడుకోడానికి కావలసిన పరిస్థితులు అప్పుడు లేవని అనుకోవాలా? ఈ రోజు పడుకునే పరిస్థితి ఉంది కాబట్టి

వెళ్లి పడుకున్నారనుకోవాలా? ఆ రోజు అరకడుపుతో అర్ధాకలితో ఉన్నారు కాబట్టి, భోజనం చేస్తే ఇబ్బంది అవుతుందని పోలేకపోయారా? ఈ రోజు అవసరం ఉన్నంత వరకూ ఇచ్చి, మెస్ ఛార్జీలు పెంచాము కాబట్టి ఈ రోజు మీరు వెళ్లి నిండుగా భోజనం చేసి, పడుకుని వచ్చారా? చివరకు ఆ విధంగా పిల్లలను కూడా రాజకీయాలలోకి లాగడం చాలా బాధాకరం.

ఈ రోజు బ్యాక్‌వర్డు క్లాసెస్ గురించి మా క్యాబినెట్ చూస్తే అర్ధం అవుతుంది. 70 శాతం వీకర్ సెక్షన్సు ఉన్నాం క్యాబినెట్‌లో. ఒక బి.సి. గా ఛాలెంజ్ చేస్తున్నాను, తెలుగుదేశం పార్టీ హయాములో మీరు ఇన్ని ఇంపార్టెంట్ పోర్టుఫోలియోలు ఇచ్చారా? అగ్రికల్చర్, రెవెన్యూ, ఇరిగేషన్, కమర్షియల్ టాక్సెస్, ఇందిరమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ, హెల్త్, హయ్యర్ ఎడ్యుకేషన్, పోర్ట్సు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్. ఇన్ని ప్రధానమైన పోర్టుఫోలియోస్ బ్యాక్‌వర్డు క్లాసెస్‌కి ఇచ్చారు ఈ రోజు. ఎస్‌సి లకు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చారు. ఇన్ని పోర్టుఫోలియోలు ఇచ్చినప్పటికీ పూర్తి స్వేచ్ఛగా మేము పని చేసే పరిస్థితి ఉంది. మీ కాలంలో ఇంత స్వేచ్ఛ ఇచ్చారా మీరు? ఇన్ని పోర్టుఫోలియోలు ఇచ్చారా మీరు? చివరకు పొరబాటున మేజర్ ఇరిగేషన్ ను కడియం శ్రీహరి గారికిస్తే, ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎంత అవమానపరిచారు మేడమ్! ఒక విషయం గురించి ఆయన మాట్లాడితే, అతనికి అవగాహన లేదు. అతనెవరు చెప్పడానికి? అని ఒక మంత్రిని ఇన్సల్ట్ చేస్తే, ఒక దళితుడిని ఇన్సల్ట్ చేస్తే, వీకర్ సెక్షన్సు గురించి ఈ రోజు మాట్లాడే హక్కు తెలుగుదేశం పార్టీ వారికుందా అని అడుగుతున్నాను.

ఆ రోజు ప్రమాదవశాత్తు, స్పీకరుగా ఉన్న బాలయోగి గారు చనిపోతే, ఆ స్పీకరు పదవిని ఆనాడున్న ఎన్‌డిఎ ప్రభుత్వం వారు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎర్రంనాయుడు గారికి ఇవ్వబోతే మీరు ఎందుకు అడ్డుకున్నారు? ఒక బ్యాక్‌వర్డు క్లాస్ వ్యక్తి అని. ఆయనకు స్పీకరు పదవి వచ్చేది కదా? ఎందుకు రాకుండా చేశారు? ఇది వివక్షత కాదా? ఎర్రంనాయుడు కూడా పేర్లల్‌గా ఎదుగుతున్నాడని అతనిని అణచాలని మీ కుయుక్తులు కాదా? మీరు మాట్లాడుతున్న దానికి, చేస్తున్నదానికి దయచేసి, ఆలోచించండి.

ఈ రోజు మా పార్టీలో ముఖ్యమంత్రి గారున్నారు. పిసిసి ప్రెసిడెంట్‌గా బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు చెందిన వ్యక్తి ఉన్నాడు మొన్నటి వరకు. రేపు కూడా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తే నూటికి నూరు పాళ్లూ పిసిసి ప్రెసిడెంట్ అవుతాడు. రేపటి రోజున ఆ పిసిసి ప్రెసిడెంటే 294 మంది ఎమ్మెల్యే టికెట్లు, 42 మంది పార్లమెంటు టికెట్లు ఒక వీకర్ సెక్షనుకు సంబంధించిన వ్యక్తి కాంగ్రెసు పార్టీ అధ్యక్షులుగా ఇవ్వబోతున్నాడు. మీకు నిజాయితీ వుంటే, చాలా చెబుతున్నారు, చాలా పర్సంటేజిలు లెక్క వేస్తున్నారు, మేమేమీ చేయలేదని చెబుతున్నారు, మీరు గొప్పగా చేసినట్లు ఛాంపియన్లుగా చెప్పుకుంటున్నారే, ఈ రోజు మీ టి.డి.ఎల్.పి. లీడర్‌షిప్పును ఖాళీ చేసి, బ్యాక్‌వర్డు క్లాస్‌కి, వీకర్ సెక్షను వారికి ఇస్తారా? లేదా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిని ఇస్తారా? చేసి నిజాయితీని నిరూపించుకోండి. మీకు చేతనవుతుందా? మీరు గాని దీనిని టీవీలో చూస్తూ వుంటే నాలుగు రోజుల పాటు నిద్ర పట్టదు మీకు. మీరా మాట్లాడేది బ్యాక్‌వర్డు క్లాసెస్ గురించి?

మేడమ్, ఇది సంక్షేమ ప్రభుత్వం. ఈ రోజు ప్రతి విషయంలో, not only backward classes, ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని ఆకాంక్షించే వాళ్లం. అందుకు పూర్తిగా అంకితమైనాం. మీతో పాఠాలు చెప్పించుకునే దుర్గతి, ఖర్మ మా ప్రభుత్వానికి, మా రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికి పట్టలేదు. ఈ రోజు ఏ ఒక్క బ్యాక్‌వర్డు క్లాస్ వారూ మీ వెంట లేరు. గతంలో ఎన్‌టి రామారావు గారున్నపుడు కొంతమంది బిసిలు మీకు దగ్గరైన

మాట వాస్తవం. మేము అంగీకరిస్తున్నాం. ఆరోజు ఆయనను నమ్మేరు. అతను కూడా మాట మీద నిలబడేవాడు. కాని ఈ రోజు మాట మీద నిలబడలేని వ్యక్తి ఎవరైనా ఈ రాష్ట్రంలో ఉన్నారూ అంటే అది నారా చంద్రబాబు నాయుడు గారు. ఆయన మాట్లాడేవన్నీ అబద్ధాలు. సత్యదూరమైన మాటలు. అభూత కల్పనలు. ఏ విధంగా మాట్లాడుతున్నారు మేడమ్ ఈ రోజు? వాళ్లనుకుంటున్నారు, మేమేదో యాత్రకు పోతే జనం వస్తున్నారని . ఊర్లో నాకు సరిపడని వాళ్లు మీ వద్దకు వస్తారు. కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా కాదు. రాజశేఖర రెడ్డి గారికి వ్యతిరేకంగా కాదు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదు. ఈ రోజు ప్రతి వర్గం వారిని కలుపుకుని ముందుకు తీసుకు పోయే ప్రభుత్వం. అది చూసి కడుపు మండుతోంది. ఓపెన్‌గా ఇందాక చెప్పారు మేడమ్. He went on record. నాకు కోపం వస్తోంది. నాకు అసహ్యం, అసహనం కలుగుతోంది. ఎందుకు కలుగుతోంది? ఈ రోజు తెలుగు దేశం పార్టీ జెండా కట్టిన వారికి కూడా పెన్షన్ ఇస్తున్నాం, ఇళ్లిస్తున్నాం . పావలా వడ్డీతో రుణం ఇస్తున్నాం . తెల్ల కార్డులు ఇస్తున్నాం . మీకు ఏజెంటుగా కూర్చున్న వారికి కూడా సంక్షేమ కార్యక్రమం చేస్తున్నాం కాబట్టి మీ వెన్నులో చలి పుడుతోంది. ఈ రోజు కాంగ్రెసు పార్టీ వైపు అందరూ ఆకర్షితులవుతున్నారని మీకు భయం, కోపం, అసహ్యం, అసహనం , ఆందోళన ఉంది. ఆ తప్పు మాది కాదు కదా మేడమ్. ఆ పాపం మాది కాదు కదా మేడమ్. దయచేసి ఇప్పటికైనా మీ పద్ధతులు మార్చుకోకుంటే మీరు నిర్వీర్యం అయిపోతారని మనవి చేస్తూ, ఈ సంక్షేమ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అంకితమైన ప్రభుత్వం అని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House adjourned at 2.19 p.m. to meet again at 4.30 p.m.)

( సభ సాయంత్రం 4.33 గంటలకు తిరిగి సమావేశమైనది )
( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానం వహించారు )

CHAIRMAN: We have lot of agenda to-day. I am sure we can complete it. దయచేసి గౌరవ సభ్యులందరూ కోపరేట్ చేస్తే మన బిజినెస్ పూర్తవుతుంది.

## ప్రభుత్వ బిల్లు

## 1. 2007, ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయ బిల్లు
(2007/ఎల్.ఎ.బిల్లు నెం.23 )(ఆమోదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY (Minister for Agriculture): Sir, I beg to move :--

"That the Andhra Pradesh Horticultural University Bill, 2007 be taken into consideration."

CHAIRMAN : Motion Moved.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో 1.20 కోట్ల రైతు కుటుంబాలు వున్నాయి. అందులో కోటి మంది సన్నకారు, చిన్నకారు రైతులు వున్నారు. ఈనాటికి 60 శాతం పైబడి వ్యవసాయదారులు మెట్ట పైర్లతో, వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారు. వర్షాభావం వల్ల అనేక సందర్భాలలో రైతులు నష్టపోతున్న విషయం కూడా మనం చూస్తున్నాము. ఎప్పుడైతే ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తూ వుంటాయో అప్పుడు రైతు ఇబ్బంది పడుతూ వుంటాడు. ఆర్థికంగా కుదేలైపోతూ వుంటాడు. దానిని బాగా అర్థం చేసుకున్న ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా రైతు కాబట్టి, రైతు ఆర్థిక పరిస్థితి ఎప్పుడూ కూడా సస్టెయిన్ కావాలి, ఇబ్బందులు వచ్చినా కుదేలు కా కూడదు, దానికి ఏ విధంగా చెయ్యాలి అనే విషయమై ఒక కాంక్రీట్ అప్రోచ్‌తో పనిచేస్తూనే రైతు ఎక్కువగా ఒక్క వ్యవసాయం మీదనే కాదు, వ్యవసాయంతోపాటుగా ఉద్యానవనం మీద కాని, యానిమల్ హజ్బెండరీ మీద కాని, ఇతరత్రా వనరుల మీద కూడా అతను సమాన పాళ్లలో దృష్టి సారించాలి అనేది కేవలం ఒక ఉచిత సలహా ఇవ్వడమే కాకుండా ఆయా రంగాలకు పెద్ద పీట వేస్తోంది ఈ ప్రభుత్వం.

అందులో ప్రత్యేకించి, ఈ రోజు రీసెర్చ్‌కు టెక్నికల్ సపోర్ట్ ఇవ్వడానికి, ఉత్పాదకత పెంచడానికి, ఉత్పత్తులను పెంచడానికి, ఈ రోజు ప్రాసెసింగ్‌కు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. మనకు ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వుంది. గత 2 సంవత్సరాల క్రితం శ్రీ వెంకటేశ్వరా వెటర్నరీ యూనివర్సిటీని మనం ఎస్టాబ్లిష్ చేసుకున్నాము. దాని వల్ల ఫలితాలు బాగానే వున్నాయి. అనేకమైన దేశాల కంటే మన దేశం హార్టికల్చర్ క్రాప్స్ విషయంలో ఈ రోజు అగ్రగామిగా వుంది. భారత దేశంలో మన రాష్ట్రం అనేకమైన పంటలలో ఈ రోజు అగ్రగామిగా వుంది. ప్రత్యేకించి ............ మాంగో, ...........

అదే విధంగా అనేకమైన వాటిలో కూడా పళ్ల తోటలలో కాని, కూరగాయలలో కాని మనం ముందున్నాము. వాటి ఉత్పాదకత కూడా పెంచవలసిన అవసరం వుంది. ఇంకా సపోర్ట్ బాగా ఇవ్వవలసిన అవసరం వుందని గమనించి ప్రత్యేకంగా హార్టికల్చర్ యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది, దానికి ఆర్డినెన్స్ కూడా ఇవ్వడం జరిగింది. హార్టికల్చర్ యూనివర్సిటీని వెంకట రామన్న గూడెంలో ప్రారంభించడం జరిగింది. దానితోపాటుగా 3 కొత్త హార్టికల్చర్ కాలేజీలు కూడా ఒకటి వెంకటరామన్న గూడెం, యూనివర్సిటీ క్యాంపస్‌లోనూ ఇంకొకటి కడప జిల్లాలోని అనంతరాజు పేటలోనూ, మరొకటి మహబూబ్‌నగర్ జిల్లా లోని మోజర్ల గ్రామంలోనూ 3 ప్రత్యేకమైన కళాశాలలను ప్రారంభించాము. రాజేంద్రనగర్‌లో ప్రస్తుతం వున్న అగ్రికల్చర్ యూనివర్సిటీ క్యాంపస్‌లో హార్టీకల్చర్ కోర్సు గత కొన్ని దశాబ్దాలుగా నడుస్తోంది. దానిని అదే విధంగా కొనసాగిస్తున్నాము. ప్రస్తుతం బి.ఎస్‌సి. హార్టికల్చర్‌లో 80 సీట్లు వుంటే, కొత్త కాలేజీలు వచ్చిన తరువాత వాటిని 268 సీట్లకు పెంచడం జరిగింది. రాబోయే రోజులలో వాటిని 400 సీట్లకు పెంచే అవకాశం వుంది. ఈ రోజు హార్టికల్చర్‌లో రిక్రూట్‌మెంట్స్ జరపాలన్నా కూడా అభ్యర్థులు దొరకని పరిస్థితి వుంది. ప్రైవేటు రంగంలో విపరీతమైన డిమాండ్ పెరగడం వల్ల అన్‌ఎంప్లాయ్డ్ యూత్‌కు కూడా బాగుంటుంది. రైతులకు కూడా ఇది పెద్దఎత్తున ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో హార్టీకల్చర్ యూనివర్సిటీ మరియు కళాశాలలను ప్రారంభించాము. ఆ ఆర్డినెన్స్‌ను రీప్లేస్ చేయడానికి బిల్ రూపంలో దీనిని తీసుకువస్తున్నాము.

గౌరవ సభ్యులతో మరొక విషయాన్ని పంచుకోవడానికి సంతోషిస్తున్నాను. రైతులకు సంబంధించి అగ్రికల్చర్, వెటర్నరీ, హార్టీకల్చర్ – 3 యూనివర్సిటీలను కలిగి వున్న ఏకైక రాష్ట్రం మన దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఈ విధంగా ఏ రాష్ట్రంలోనూ లేదు. హార్టీకల్చర్ యూనివర్సిటీ మన దేశంలో ఒకే ఒక రాష్ట్రంలో వుంది, అది హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం. అక్కడ అగ్రికల్చర్ యూనివర్సిటీ లేదు. వాళ్లకు అన్నీ పళ్లతోటలే ఎక్కువ కాబట్టి వారు హార్టీకల్చర్ యూనివర్సిటీని పెట్టుకున్నారు. మనం ట్రెండ్ సెట్టర్స్‌మి. మనల్ని చూసి మిగిలిన కర్నాటక వంటి రాష్ట్రాలు హార్టీకల్చర్ యూనివర్సిటీని పెట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీని ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్‌కు కావలసిన టెక్నాలజీని డవలప్ చేయాలని ఈ ప్రభుత్వం సంకల్పించిందని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ 3 సంవత్సరాలలో హార్టీకల్చర్ అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకోవడం జరిగింది. 6 లక్షల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ చేయడం కాని, కొత్తగా దాదాపు 2.40 లక్షల ఎకరాలలో ఈ పళ్ల తోటలను పెంచే అవకాశం కాని వున్నందువల్ల చిన్నకారు, సన్నకారు రైతులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నూటికి నూరు శాతం సబ్సిడీని, మిగిలిన చోట్ల 70 శాతం సబ్సిడీని ఇస్తున్నాము. సన్నకారు, చిన్నకారు రైతులకు, బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యేకమైన సపోర్టును ఇస్తున్నాము. ఇది సస్టెయిన్ కావాలంటే, ఈ రోజు రీసెర్చ్ కావాలి, అందుకోసం యూనివర్సిటీని తీసుకురావడం జరుగుతోంది. ఇది రాబోయే రోజులలో చాలా ఉపయోగకరంగా వుంటుంది.

సా 4.40

దీని వల్ల రాబోయే రోజులలో రైతాంగానికి పెద్ద ఉపయోగంగా వుంటుంది. గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. ఈ బోర్డు కూడా అగ్రికల్చర్ యూనివర్శిటీ కాన్‌సెప్ట్ ఏదైతే వుందో యాజ్ ఇటీజ్‌గా తీసుకురావాలని మొదట మేము ఆర్డినెన్స్ తెచ్చినప్పుడు అందులో లోకల్ బాడీస్ నుండి ఒక మెంబర్ లేకుండా వున్నారు. ఒక మోడల్ యాక్ట్‌ను అనుసరించి దానిని తయారుచేశారు. ఒక పార్లమెంటు మెంబర్ అనేది లేకుండా వుంది. ఇప్పుడు అఫీషియల్ ఎమెండ్‌మెంట్‌ను కూడా మీ ముందుకు తీసుకువచ్చాను. నేను మీ

ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. రైతాంగానికి ఉపయోగపడేటటువంటి ఈ హార్టికల్చర్ బిల్లును, యూనివర్శిటీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, రాష్ట్రంలో ఉద్యానవన పంటల కోసం యూనివర్శిటీ ఏర్పాటును మేము స్వాగతిస్తున్నాం. మనకున్న అనుభవాలు వీటన్నింటినీ కూడా గౌరవ మంత్రిగారు గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. ఎందుకంటే వారు చెప్పిన యూనివర్శిటీని ప్రత్యేకించి ఈ రాష్ట్రంలో ఉద్యానవన పంటలకు సంబంధించి ఒక యూనివర్శిటీ తీసుకువచ్చే దానిలో ఉద్దేశాలు సభకు వివరించడం జరిగింది. వారిని నేను కోరేదేమిటంటే ఇవాళ మన రాష్ట్రంలో అగ్రికల్చర్ యూనివర్శిటీ వుంది. యన్.జి. రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీలో ఏ మేరకు పరిశోధన జరుగుతా వుంది? ఈ పరిశోధన యొక్క ఫలితాలు రైతాంగానికి ఏ విధంగా అందుతాయనేది మనం ఇక్కడ గమనించాలనేది ఇక్కడ నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే రాను, రాను యూనివర్శిటీ గురించి, పరిశోధనల గురించి మర్చిపోయే పరిస్థితులు వస్తున్నాయి. ఎందుకంటే మనం ఇవాళ వేగవంతమైన ప్రపంచములో వస్తున్న సాంకేతికపరమైన, విప్లవాత్మకమైన మార్పులను మనం ఇక్కడ మనయొక్క అవసరాలకు అనుగుణంగా ఏవైతే అవసరాలు వున్నాయో వాటిని అనుసంధానించి మనం కొత్త వంగడాలు గానీ, కొత్త రకాలను గానీ తీసుకువచ్చి దానిలో మనం ముందుకు వెళ్లలేకపోయామనేది గౌరవ మంత్రిగారు గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఇవాళ మనం యూనివర్శిటీని ఏర్పాటు చేస్తాము, కాలేజీలు పెడతాము, స్టూడెంట్స్‌ని తీసుకుంటాము. అంతవరకే పరిమితం అవుతున్నాము తప్ప మనం అనుకున్న ఆశయాసాధన దిశగా మన యొక్క యూనివర్శిటీల అడుగులు ముందుకు వెళ్లడం లేదనేది గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను. ఎందుకంటే ఏదైతే మనం పరిశోధన అంటున్నామో ఆ పరిశోధన వైపు మన యూనివర్శిటీలు, మనం దృష్టి సారించడం లేదు. ఈయొక్క పరిశోధనకు కావలసిన నిధులను మనం ఇవ్వవలసిన అవసరం వుంది. ఆ యొక్క పరిశోధనను మనం రైతాంగానికి అందే విధంగా, అమలు చేసే విధంగా విస్తరణ యంత్రాంగాన్ని మనం ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. లాక్ టు ల్యాండ్ అని మనం చెబుతున్నాము. ఆ విధమైన అనుసంధానం అక్కడ రైతాంగం పడుతున్న, వ్యవసాయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఇక్కడ వస్తున్న సాంకేతికపరమైన అందుబాటులో వున్న విజ్ఞానం ఈ రెండు కూడా ఒక చోటికి వచ్చినప్పుడు ఖచ్చితంగా మనం అనుకున్న ఉత్పాదకత పెరిగేది, ఉత్పత్తి పెరిగే దానికి అవకాశం వుంటుందని చెప్పి నేను మంత్రిగారికి తెలియజేస్తున్నాను. కాబట్టి వెటర్నిటీ యూనివర్శిటీ బ్రహ్మాండముగా చేస్తున్నామని చెప్పి మీరు చెప్పారు. ఎందుకంటే మా దగ్గర గుంటూరు జిల్లాలోనే లామ్‌లో ఒంగోలు జాతికి సంబంధించి ఒక చోట పరిశోధన కేంద్రం వుంది. మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నదేమిటంటే ఈ రాష్ట్రంలో అత్యంత, ఎక్కడా కూడా లేని ఒంగోలు బుల్స్ అనేవి పేరు ప్రఖ్యాతులు మనకుంది. కాని ఆ పరిశోధన కేంద్రంలో వున్న వసతులు, అక్కడ వున్న ప్రొఫెసర్స్ యొక్క సంఖ్య చూసుకుంటే ఖచ్చితంగా చాలా బాధ కలుగుతుందని కూడా గౌరవ మంత్రిగారికి నేను తెలియజేస్తున్నాను. మనకున్న వనరులను కూడా ఉపయోగించుకొని మన జాతికి ఎక్కడో బయట దేశాలకు వెళితే ఒంగోలు జాతి అంటే లక్షల రూపాయలు పెట్టి సెమన్ గానీ, అవన్నీ గానీ కొనుక్కునే పరిస్థితి వుంటే మనం దానిమీద దృష్టి నిలిపి, దానిని మనం అభివృద్ధి చేసుకోవాలి. కానీ వున్న వనరులను కూడా అభివృద్ధి చేసుకోలేని పరిస్థితులో మనం వున్నామనేది ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. నేను కోరేది మనం ఒక యూనివర్శిటీ క్రియేట్ చేసి కాలేజీలు పెట్టడంతోనే మన పని అయిపోయింది. యూనివర్శిటీని ప్రకటించడంతో, ఏర్పాటు చేయడంతో మన పని అయిపోయిందనేది కరెక్ట్ కాదు. ఏర్పాటు అనేది ప్రధానమైన అంశం, నిజమే. ఇవాళ హార్టికల్చర్ గురించి, పరిశోధన గురించి మనం ఏవైతే మాట్లాడుతున్నామో దీనిలో మెడిసినల్ ప్లాంట్స్ కానివ్వండి, లేదా కూరగాయలు కానివ్వండి, ఇతర ఉద్యానవన పంటలు, సుగంధ

ద్రవ్యాలన్నింటిపైనా మనం దృష్టి పెట్టి వాటిని రైతుకు లాభం చేకూర్చే విధంగా చేయవలసిన అవసరముందని కూడా నేను కోరుతున్నాను. తరువాత అత్యంత ప్రధానమైన అంశం మీద కూడా మనం దృష్టి పెట్టాలి. ఈ యొక్క ఆగ్రో ప్రాసెసింగ్ మీద కూడా మనం దృష్టి పెట్టవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఇవాళ మనం పండించిన పంటలను వ్యాల్యూ యాడెడ్ గూడ్స్ క్రింద కన్వర్ట్ చేస్తే దాని వల్ల వచ్చే విలువ రైతాంగానికి లాభం జరిగే లాభం ఎక్కువగా వుంటుంది కాబట్టి దీనిని కూడా యూనివర్శిటీలో ఒక ప్రధాన అంశంగా ఈ యొక్క వ్యాల్యూ యాడెడ్ ప్రొడక్ట్స్ ఆగ్రో ప్రాసెసింగ్ ఇవన్నీ ఏర్పాటు చేసే విధంగా వుండాలని కూడా నేను కోరుతున్నాను. ఆ విధంగా మన యొక్క పరిశోధనలు కొనసాగాలని చెప్పి నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను కోరేదేమిటంటే ఈ యొక్క పరిశోధన ఫలాలు రైతాంగానికి, మీరు అనుకున్నట్లు రైతాంగానికి, పంటలు పండించే రైతాంగానికి, కోట్లాది కుటుంబాలకు అందాలంటే దానికి కావలసిన నిధులు కేటాయించాలి. పరిశోధనలకు కావలసిన అన్ని వసతులు కల్పించాలి. ప్రపంచములో వస్తున్న మార్పులు ఏవైతే వున్నాయో వాటిని మన శాస్త్రజ్ఞులు రైతాంగానికి అందించే విధంగా ముందుకు వచ్చినప్పుడు న్యాయం జరుగుతుంది గానీ కేవలం యూనివర్శిటీలు, కాలేజీలు క్రియేట్ చేసి స్టూడెంట్స్‌ను రిక్రూట్ చేసినంత మాత్రాన ఆ రైతాంగానికో, ఆ పంటలకో లాభం జరగదని చెప్పి గుర్తుంచుకోవాలి. ఆ విధమైన స్వయం ప్రతిపత్తి నిర్ణయాధికారం నిధులు ఇచ్చే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : సపోర్టు చేస్తున్నట్లా, కానట్లా?

( అంతరాయం )

CHAIRMAN : We can take his support for granted.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ఇక్కడ మేము మొదటి నుండీ ఈ సభలో మొత్తుకుంటుంది ఒకటే సర్. మా వ్యవసాయ మంత్రిగారికి ఆ వ్యవసాయానికి సంబంధించినవి తప్పితే మిగతావన్నీ పడతాయని. ప్రారంభంలోనే చెప్పాను యూనివర్శిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నాము. మనకు వున్న అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఈ. రాజేందర్ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ బిల్లు ప్రతిపాదన చేశారు. దానిని తెలంగాణా రాష్ట్ర సమితి స్వాగతిస్తుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ ఈ రోజులలో బాగా పెరిగింది. అత్యున్నత స్థానంలో వున్న వాళ్లు సి.యం.గారు కావచ్చు, పి.యం.గారు కావచ్చు శాస్త్ర విజ్ఞాన ఫలాలు అశేష ప్రజానీకానికి అందడం లేదు. అందుచేతనే బీదరికాన్ని మనం నిర్మూలించలేకపోతున్నాము. ప్రజల సమస్యలను తీర్చలేకపోతున్నామని చెప్పి అనేక సందర్భాలలో మనం మాట్లాడుకున్నాము. ప్రైం మినిష్టరు ప్యాకేజీ గానీ, సి.యం.గారి ప్యాకేజీ గానీ డయరీ విషయంలో ప్రవేశపెట్టినప్పుడు చాలా దవాఖానాలలో, పశువుల దవాఖానాలలో కనీసం డాక్టర్లు లేని వ్యవస్థ చూశాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేకసార్లు చర్చ పెడితే ఓవర్ నైట్‌లో డాక్టర్లు రారు. కాబట్టి ఎప్పుడూ ఒక్కటే విశ్వవిద్యాలయం క్రింద డాక్టర్లు వస్తున్నారు కాబట్టి వేరే రాష్ట్రాల డాక్టర్లు వస్తే తప్ప మనకు దిక్కు లేని పరిస్థితి వుంది కాబట్టి ఒక్క వెటర్నిటీ డాక్టర్ల పరిష్కారానికే కాదు వ్యవసాయం కూడా గతంలోలాగా కాకుండా ఇవాళ టెక్నాలజీని అంతాకూడా అశేష ప్రజానీకానికి అందుబాటులో తీసుకురాకపోతే ఈ విజ్ఞాన ఫలాలు అశేష ప్రజానీకానికి అందవు.

కాబట్టి ఆకలి చావులు నివారించలేకపోతున్నాము. ఈ హార్టికల్చర్ యూనివర్శిటీ గాని, లేకపోతే ఈ వెటర్నిటీ యూనివర్శిటీ గానీ చేయాలనే ప్రతిపాదన వుందో నిజంగా ఇది ఎప్పుడో జరగవలసిన ప్రక్రియ ఈనాడైనా జరిగినందుకు సంతోషిస్తున్నాను. దీనిలో ఒక బాధాకరమైన విషయం వుంది, ఒక సంతోషకరమైన విషయం వుంది. సంతోషకరమైన విషయం ఏమంటే గతంలో యన్.జి. రంగా యూనివర్శిటీ క్రింద అగ్రికల్చర్ యూనివర్శిటీ గానీ, హార్టికల్చర్ గానీ ఒకటే గొడుగు క్రింద వుండేవి. ఇవాళ సపరేట్, సపరేట్ విశ్వవిద్యాలయాలు రావడం బాగానే వుంది. నేను అనుకుంటుంది ఏమంటే రేపు తెలంగాణా వస్తే మళ్లీ మా విశ్వవిద్యాలయం క్రిందనే ఇవన్నీ ఒకే గొడుగు క్రిందకు వచ్చే ఆస్కారం వుందేమో అని. మళ్లీ రాయలసీమకు ఒక విశ్వవిద్యాలయం, కోస్తా ప్రాంతానికి ఒక విశ్వవిద్యాలయం వుంటుందని సంతోషపడుతున్నాము. ఒక బాధ ఏమంటే ఇక్కడ 1983-84లో ఆనాడు ఒక మూడు అంటే ఒకటేమో బియస్సి., అగ్రికల్చర్ రాజేంద్రనగర్‌లో, అదే విధంగా పౌల్ట్రీ, డయిరీకి సంబంధించినది తిరుపతిలో, అదే విధంగా బి.టెక్., అగ్రికల్చర్ అనాడు బాపట్లలో మనం మూడు కాలేజీలు ఏర్పాటు చేసుకున్నాము. అది ఎంత బాధాకరమంటే, ఎంత వివక్షతలో కూడుకున్న అంశమో ఈ విషయంలో కూడా తేటతెల్లమవుతుంది.

సా. 4.50

ఆ రెండింటిని, తిరుపతిలో ప్రారంభించబడిన డెయిరీ కోర్సు, బాపట్ల అగ్రికల్చర్ కాలేజీ కి సంబంధించిన బి.టెక్ కోర్సు, 12 సంవత్సరాల క్రితమే ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశారు. కానీ రాజేంద్రనగర్‌లో ఉన్న కాలేజీని మాత్రం అప్‌గ్రేడ్ చేయలేదు. హార్టీకల్చర్ విశ్వవిద్యాలయం స్థాపిస్తున్న సందర్భంలో ఎన్.జి.రంగా కాలేజీని మూసేయాలని భావించడం జరిగింది. ఆది అన్యాయమని చెప్పాము. తెలంగాణాలో పది జిల్లాలు ఉన్నా, మా విశ్వ విద్యాలయాల పరిస్థితిని వివరిస్తున్నాను. మా విశ్వ విద్యాలయాలను అప్‌గ్రేడ్ చేసి అలాగే ఉంచాలని కోరినా, అదే కోర్సులను అలాగే కొనసాగిస్తామని అనడం ధర్మం కాదు. 12 సంవత్సరాల క్రితమే ఆ కోర్సులను రెగ్యులరైజ్ చేసి న్యాయం చేశారు. అలాగే ఇక్కడ కూడా ఉన్న దానిని రెగ్యులరైజ్ చేయాలి. అప్‌గ్రేడ్ చేయాలి. ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ కాలేజీగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పేజీ నెం. 25లో హార్టీకల్చర్ విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సిలర్‌ని నియమించే విషయాన్ని ప్రస్తావించారు. వ్యవసాయానికి సంబంధించిన వారిని, దీనికి సంబంధించిన వారిని సెలక్ట్ చేసే ఆస్కారం ఉందని అన్నారు. హార్టికల్చర్ విశ్వవిద్యాలయానికి నియమించే వైస్ ఛాన్సిలర్‌ని, హార్టికల్చర్ శాఖ నుండి వచ్చే వారికే ఇవ్వాలని సూచిస్తున్నాను. అలాగే విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సిలర్ పదవి కాల పరిమితి ఐదు సంవత్సరాలుగా కాకుండా మూడు సంవత్సరాలుగా పెడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్ : మంత్రి గారు ఇచ్చిన అఫీషియల్ అమెండ్‌మెంట్‌లో అది ఉంది.

శ్రీ ఇ. రాజేందర్ : నేటికి కూడా వెటర్నరీ డాక్టర్లు, హార్టీకల్చర్ సైంటిస్ట్స్ రావాలంటే సమయం పట్టేట్లు ఉంది. ప్రైమినిస్టర్ ప్యాకేజీ క్రింద గానీ, చీఫ్ మినిస్టర్ ప్యాకేజీ క్రింద గానీ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు బర్రెలు, గేదెలు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. కానీ డాక్టర్లు లేకపోవడం వల్ల, పేద ప్రజానీకానికి తెలియకపోవడం వల్ల అది నిర్వీర్యమైపోయే ప్రమాదం ఉంది. మా గ్రామంలో 20 లీటర్ల పాలు ఇచ్చే గేదె ఉంది. అది 20 లీటర్ల పాలు ఇవ్వాలంటే దానికి ఎంత ఎనర్జీ కావాలి, ఎంత ప్రోటీన్స్ కావాలి, వంటివన్నీ చూడాలి. కానీ పేద వారు ఏమి

చేశారంటే, ఇంత కుడితి పోస్తే, ఇంత పచ్చగడ్డి వేస్తే పాలు ఇస్తుందని అనుకొని రొటీన్‌గా చేశారు. అవి చనిపోయే వాతావరణం వస్తోంది. బి.ఎస్.సి. అగ్రికల్చర్ చదువుకొన్ని వారిని ఈ శాస్త్రజ్ఞులు బయటకు వచ్చే వరకైనా అప్పాయింట్ చేసి, ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరుతున్నాను.

CHAIRMAN: The Bill is about Horticulture University. మీరేమో వెటర్నరీ ఇష్యూలు మాట్లాడుతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్‌ని సభ ముందుకు తీసుకు వచ్చినందుకు వ్యవసాయశాఖ మంత్రి గార్కి, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు తెలిసినంత వరకు ఉల్లిగడ్డలు, టమాట, మిరపకాయలు అనేవి వ్యవసాయంతో వచ్చిన సబ్జక్ట్స్‌లో ఇవన్నీ ఉంటాయి. హార్టీకల్చర్‌లో పండ్ల తోటలకు సంబంధించినవి ఒక ప్రత్యేకమైన అంశం. వీటికి సంబంధించి ఇచ్చిన డెఫినిషన్‌లో వాటిని ప్రత్యేకంగా ఉంచితే బాగుండేది. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో, వర్షాభావానికి గురయ్యే ప్రాంతాల్లో పండ్ల తోటలు అతి ఎక్కువగా ఉన్నాయి. నెంబర్ వన్‌గా అనంతపూర్ జిల్లా ఉంది. దాని తరువాత నల్గొండ, తరువాత చిత్తూరు, కడప, మెహబూబ్‌నగర్ జిల్లాలు ఉన్నాయి. అయితే, హార్టీకల్చర్‌లో నెంబర్‌వన్‌గా తెలంగాణాలోని నల్గొండ, నెం. 2గా, రాయలసీమ, నెం.3గా కోస్తా జిల్లాలు ఉన్నాయి. నాకు దీంట్లో ఏరకమైన అభ్యంతరం లేదు. కానీ వారు పెట్టబోయేది హార్టీకల్చరని పెద్ద రాగం తీస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు సర్ ఆర్థర్ కాటన్ గారితో మనరాష్ట్రానికి వచ్చిన ధాన్యాగారాలు. ధాన్యాగారాలకు సంబంధించిన చోట మీరు తీసుకు వెళ్లి అక్కడ పండ్ల తోటలు పెడతారా. హార్టీ కల్చర్‌కి సంబంధించి, మీరు కోల్డ్ స్టోరేజీలు పెడితే, తెలంగాణా, రాయలసీమ సరకును తీసుకువెళ్లి అక్కడ డంప్ చేస్తారా? అక్కడేమైనా సముద్రంలాగా కనిపిస్తోందా. అనాలోచితమైన నిర్ణయాలు తీసుకొంటున్నారు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి ఇది రైస్ బెల్ట్ అక్కడ పెడితే వ్యవసాయ విశ్వవిద్యాలయం పెట్టండి. మీరు ఆలోచించకుండా తెస్తున్న బిల్‌లాగా ఇది ఉంది. ఈ యూనివర్సిటీ ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ మీరు పెట్టడం లేదు. హార్టీకల్చర్ యూనివర్శిటీ ఎస్టాబ్లిష్‌మెంట్‌కి సంబంధించి, మూడు కాలేజీలు మూడు ప్రాంతాల్లో పెట్టబోతున్నామని వారు ప్రియాంబుల్‌లో చెప్పారు. నల్గొండ హయ్యస్ట్‌గా ఉన్నా, మీరు అక్కడ పెట్టకపోతే పెట్టకపోయారు. నల్గొండ ప్రజలే అర్థం చేసుకొంటారు. హార్టికల్చర్ సైంటిస్టులు నాకు తెలిసినంత వరకు 40 మంది కంటే ఎక్కువగా లేరు. వీరిలో దాదాపు, 10,18 మంది అగ్రికల్చర్ యూనివర్శిటీకి they are must and should. They have to teach these subjects. మిగిలిన 30 మందితో మీరు ఎంతో పెద్ద హార్టికల్చర్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి నడుపుతారా? మీకు 800 ల నుండి 1000 మంది సైంటిస్టులు ఉండాల్సింది. అప్పుడే అది ఒక బలవంతమైన శాస్త్ర విజ్ఞాన కేంద్రంగా తయారౌతుంది. అంటే 40 నుండి వెయ్యి మంది వరకు కావాలంటే, వెన్నకు పండు వచ్చిననాడు, దూలాలు జంకిననాడు, ఇల్లు కూలిన నాడా? ఇది మీరు చేయబోతున్నదాని చరిత్ర. అగ్రికల్చర్ యూనివర్శిటీని అక్కడ వెంటనే పెట్టండి. ఇది ఆలోచించలేని పరిస్థితి ఉంటే, కేవలం ఇది జో కొట్టడానికే ఏమైనా చేస్తున్నారేమో అనిపిస్తోంది. పోలవరం వెనుకపడింది, ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయనా మీరు ఈ విధమైన అడుగులు వేస్తున్నారు. అటువంటి పని చేయకండి. మీరు అగ్రికల్చర్ యూనివర్శిటీని పెట్టి మీరు జో కొట్టండి. బిల్ ఉద్దేశ్యాలు చెపుతూ, వీరు కోల్డు స్టోరేజీలను కూడా ఏర్పాటు చేస్తారుట. ఓడ్లు కోల్డు స్టోరేజీలో దాచుకోడానకా అని అడుగుతున్నాను. రైతులు ధాన్యానికి ధర రాక అల్లాడుతున్నారు. అవి వారు దాంట్లో దాచుకోవాలా. బత్తాయి పండించడంలో నల్గొండ జిల్లా దేశంలోనే నెంబర్ వన్‌గా ఉంది. మా జానారెడ్డి గారు మంత్రైన తరువాత మమ్మల్ని మర్చే పోయారు. ఆయన నియోజకవర్గంలో ఎక్కువగా బత్తాయిలు పండుతాయి. పదివేల

నుండి నాలుగు వేలకు పడిపోయిన బత్తాయి రైతాంగం అక్కడ ఉంది. కోల్డు స్టోరేజీలు లేవు. మీ శాస్త్ర పరిజ్ఞానం అవగింజంత కూడా మాకు అక్కరకు రావడం లేదు. అయినా మా చావు మేము చస్తున్నాము. అయినా సరే కోల్డు సోరేజీలు పెట్టే శక్తి లేదు. మీరు చేయాలనుకొంటే ఇది మంచి కాన్సెప్ట్. విశ్వవిద్యాలయం మంచిది. దీనికి కావాల్సిన వెయ్యి కోట్లతో 800 నుండి వెయ్యి మంది శాస్త్రవేత్తలను బయట నుండి డంప్ చేస్తారా లేక ఎక్కడ నుండి డంప్ చేస్తారో చేసి అతి ఎక్కువగా ఉన్న హార్టికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కడ ఉన్నాయో చూడండి. మీ దగ్గర ఎకనామిక్ సర్వే రిపోర్టు ఉంది. ఒకసారి తీసి చూడండి.

సా.5.00

ఏదైనా దానిని బేస్ చేసుకుని చెయ్యండి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి అగ్రికల్చర్ యూనివర్సిటీ మస్ట్ అండ్ షుడ్ అక్కడ. ఆ రకంగా పెట్టి, రైస్ బెల్ట్ ఏరియాను కాపాడటానికి సిద్ధ పడండి. అప్పుడు మాత్రమే ఈ ప్రజలు క్షమిస్తారని నేను చెప్పదలచుకున్నాను. ఇక్కడ ఉన్నటువంటి దానిలో మా మంత్రి గారు చెబుతున్నారు, మాకు సంకల్ప బలం ఉంది. మంత్రాల బలం లేకపోయినా తుంపెర్ల బలం చాలా ఉంది, మా రఘువీరా రెడ్డి గారు కంఠంతో అదరగొడతారు. నేను అనేది, మీరు అనుకునేటటువంటి ఈ బిల్లులో మీరు చెప్పిన ప్రకారంగా ఇప్పటికే మీ అగ్రికల్చర్ యూనివర్సిటీ మేనేజ్మెంటు చక్కదనం ఒకసారి చూడండి. ఉన్న 14 లో మొత్తం సైంటిస్ట్లల్లో 60 శాతం బిసిలు ఉన్నారు, కింది వర్గాల వారున్నారు. కాని మేనేజ్మెంట్ బోర్డులో ఎక్కడ చూద్దామన్నా, మైక్రోస్కోప్ పెట్టి చూసినా ఎవరూ కనపడరు. ఏం పల్లకీ మోయడానికా వాళ్లు? పల్లకీ ఎక్కే అర్హత లేదా? అందుకని మీ పరిస్థితులను కూడా చక్కదిద్దుకోవలసిన అవసరం ఉంది. అదే కాకుండా మీరు పెట్టిన ఈ కాన్సెప్ట్ మంచిదే అయినా, ఈ ప్రాసెసింగ్ కోసం మీరు చాలా చేస్తామంటున్నారు. మీ వాళ్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి కొంత డబ్బు తెచ్చి ఒక ప్రయత్నానికి వచ్చారు. ప్రాసెసింగ్ ఎక్కడ అనేది మీరు ఈ బిల్లు తెచ్చేముందు ఐడింటిఫై చేసి ఉండాల్సింది. మీ అధికారులు ఎలా ఉన్నారో మీకు తెలుసు. నేను కూడా హార్టీకల్చర్ రైతును అధ్యక్షా. అగ్రికల్చరిస్టును. నేను చెప్పిన మందం కూడా ముడత పోవడానికి, పేనుబంక పోవడానికి గాని మందులు చెప్పనటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితి. మీ శాస్త్రం అంత గొప్పగా ఎదిగింది. మీ ఒక్కరిదే తప్పు కాదు. పరిపాలించిన వారందరిదీ. మీరేదో ఈ 3 ఏళ్లలోనే తెచ్చిపెట్టామని బాధ పడాల్సిన పని లేదు. దీనికి సంబంధించిన కనీస మెకానిజం, సిస్టం ఏర్పాటు చేయండి. సిస్టం ఏర్పాటు చేస్తే మంచిది.

సార్ మీరు చెబుతున్నారు. 6 లక్షలకు డ్రిప్ ఇచ్చారట. మా జానా రెడ్డి గారిని అడగండి డ్రిప్ ఇస్తామంటే వెంటబడుతున్నారు మా జిల్లాలో. డ్రిప్ వద్దు, నువ్వు వద్దు పొమ్మని వెళ్ల గొట్టాం .

ఆలిలేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అని అప్పుడే మొత్తం పైకి వెళ్లిపోయారు మా మంత్రి గారు. నేననేది ఏమంటే, 2 లక్షల 80 వేల ఎకరాలకు మీరు పళ్లతోటలకు సంబంధించిన మొక్కలు ఇచ్చారు సార్. పేదలకు ఇచ్చారు. బిసిలకు ఇచ్చారు, నేను కాదనడం లేదు. దానిలో కూడా శాస్త్రీయత లేదు మంత్రి గారూ. అధ్యక్షా, ఇది గమనించమని చెబుతున్నాను నేను. బాలాజీ నిమ్మ ఇస్తే కనీసం పెస్టిసైడ్సు తక్కువ ఉంటాయి. అది ఇవ్వమంటే యాక్షన్ ప్లాన్లో లేదంటాడు ఒకాయన. యాక్షన్ ప్లాన్ ఏంటయ్యా నేను పండించి చెబుతున్నాను, అట్లా కాదు అంటే అర్థం చేసుకునేట్లు లేదు. అందుకనే ఈ అధ్యయన రాహిత్యంతో ఈ యూనివర్శిటీని యిలా నెలకొల్పకండి. పూర్తిగా అధ్యయనం చేయండి. పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించిన యూనివర్శిటీని వెంటనే ఇవ్వండి. అక్కడ ఇవ్వడం తప్పు అంటే వినడానికి నేను

సిద్ధంగా లేను. ఇది తెలంగాణా జిల్లాలకు సంబంధించి వర్షపాతం తక్కువ వున్న జిల్లాలకు సంబంధించి ఆఖరుకు అనంతపురం జిల్లాకు తీసుకుపోయినా నేను సంతోషిస్తాను. నేననేది ఏమంటే వర్షపాతం తక్కువ వున్న చోట ఈ పండ్లతోటలు వేసుకునే వీలుంది, అక్కడ పెట్టండి. అందుకే గుట్టకు రాళ్లు మోయకండని చెప్పాను. అందుకుని మీరు ఆలోచించి, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని రైతులను ఆదుకునే విధంగా, కోస్తా జిల్లాలపై ప్రేమ ఉంటే ఆ రకంగా చూడండి నాయనా. అనవసరంగా మీరు కొంగకు పాయసం పోసినట్లు చేసి లేని ఇబ్బందులు పెట్టకండి. మీ దగ్గర ఏం శక్తి లేని దానిని పట్టుకుని మేమింత పొడవు చేస్తాం అంటే మీ దగ్గర ఉన్నది 40 మంది శాస్త్రవేత్తలే, అందులో 20 పోతారు. ఏ శాస్త్రవేత్తా లేకుండా ఉట్టినే బోర్డు తగిలిస్తారా? అందుకని ఈ బోర్డుల యూనివర్శిటీలు పెట్టకండి. పర్ఫెక్టుగా యూనివర్శిటీ పెట్టే ప్రయత్నం చేయమని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, ఈ హార్టీ కల్చర్ యూనివర్శిటీకి సంబంధించి ఈ బిల్లును సిపిఐ పార్టీగా మేము పూర్తిగా బలపరుస్తూ, యూనివర్శిటీకి శాంక్షన్ ఇచ్చి లేకపోతే, యూనివర్శిటీని నెలకొల్పడమే కాకుండా, దానికి అవసరమైన నిధులు, శాస్త్రవేత్తలను ఇంకా ఈ రాష్ట్రంలో 3 కాలేజీలను కూడా నెలకొల్పుతామని అన్నారు. మహబూబ్ నగర్, కడప, పశ్చిమ గోదావరి జిల్లాలలో. ఆ కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు సంబంధించి, ప్రొఫెసర్లు గాని, అసిస్టెంటు ప్రొఫెసర్లను ఏర్పాటు చేయడం, దానితోబాటు పూర్తి స్థాయిలో రీసెర్చి చేసే శాస్త్రవేత్తలు, యూనివర్శిటీని నడపడానికి కావలసిన నిధులను కూడా కేటాయించడంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉందని, ఇంతకు ముందు మాట్లాడిన వారందరూ మీకు మనవి చేశారు. మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో పూర్తి స్థాయిలో శాస్త్రవేత్తలు లేరు. భారత దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ అన్నపూర్ణగా పిలువబడుతోంది. అటువంటి అగ్రికల్చర్ యూనివర్శిటీని పూర్తి స్థాయిలో అటు శాస్త్రవేత్తలను గాని, లేకపోతే వివిధ రకాలైన స్టాఫ్ కొరతతో ఇబ్బంది పడుతున్న యూనివర్శిటీలున్నాయి. అందులో భాగంగానే ఈ హార్టీకల్చర్ యూనివర్శిటీని కూడా ఆ రకంగా తయారు చేయకుండా పూర్తి స్థాయిలో దానికి నిధుల కొరత లేకుండా ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో హార్టీకల్చరుకు సంబంధించిన పరిజ్ఞానం రోజు రోజుకూ పెరుగుతున్నది. ముఖ్యంగా రైతులు ఏ కొద్ది అవకాశం ఉన్నా ఈ పళ్లతోటలను వేసుకుని జీవనోపాధిని గడపాలన్న ఆలోచనతో ముందుకు వెడుతున్న సందర్భంలో ఈ యూనివర్శిటీని తీసుకురావడం కూడా సరైనదే కాని అలాంటి యూనివర్శిటీని పూర్తి స్థాయిలో నడిపించడంలో కూడా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని పని చేయాల్సిన అవసరం ఉంది.

దానితోబాటు ఈ పండ్ల తోటలకు సంబంధించిన విషయం ఒకటి వచ్చినప్పుడు ఈ విశ్వవిద్యాలయానికి సంబంధించిన విషయం కాకపోయినా, ముఖ్యంగా బత్తాయి రైతులు ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక శాతం నల్గొండ జిల్లాలో ఉన్నారు. మా నల్గొండ జిల్లాలో బత్తాయి వేసుకున్న రైతులందరూ సరైన ధరలేక , టన్నుకు రూ. 10 వేలు రావలసి ఉన్న చోట రూ. 2 వేలు 3 వేలకు పడిపోవడం వల్ల చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇంకా నిమ్మకు సంబంధించి అయితే చాలా దారుణమైన రేట్లున్నాయి. వాటితోబాటు, పండ్ల పంట వచ్చాక వెంటనే అప్పటికప్పుడు మార్కెట్ లేకపోతే దానిని స్టోరేజ్ చేసుకోవడానికి కావలసిన కోల్డు స్టోరేజీలు లేవు. దానితోబాటు జ్యూస్ తయారు చేసుకునే ఫ్యాక్టరీలు కూడా కావాలని చెప్పి చాలా మంది కోరుతున్నారు. అవి లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. వాటి గురించి కూడా గౌరవ మంత్రి గారు ఆలోచించాలి.

వాటితోబాటు, ప్రతి సంవత్సరం 40 మంది హార్టీకల్చర్ స్టడీ చేసుకుని బయటకు వచ్చే విద్యార్థులున్నారని చెబుతున్నారు. ఇప్పుడు 40 కి బదులు 240 మంది అంటున్నారు. మళ్లీ వచ్చే సంవత్సరం 400 పైచిలుకు శాస్త్రవేత్తలు బయటకు వస్తారు. పరిశోధనలు చేస్తారు. హార్టీకల్చర్ అధికారులు వస్తారని చెబుతున్నారు. ఇప్పుడయితే ఒక హార్టీకల్చర్ అధికారి 10 నుంచి 12 మండలాలు చూస్తున్నారు. దీనికి సంబంధించిన పళ్ల తోటలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. దానికి సంబంధించిన అధికారులు లేరు. మరి అలాంటి సందర్భంలో ఈ యూనివర్శిటీని తీసుకు వచ్చి, ఈ హార్టీకల్చర్ అధికారులు గాని, జిల్లా స్థాయిలో జెడిలను గాని ఏర్పాటు చేసి, రైతులకు , తోటలకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఈ యూనివర్శిటీ ప్రయత్నం చేయాలని, అందులో శాస్త్రవేత్తలను మంచిగా తయారు చేసి వివిధ జిల్లాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేయడానికి ప్రయత్నం చేయాలని , మరి మన రాష్ట్రంలో హార్టీకల్చర్ యూనివర్శిటీ వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, వెస్టు గోదావరి జిల్లాలో కొత్త యూనివర్శిటీని తీసుకు రావడాన్ని మేం స్వాగతిస్తున్నాం. ఇదే సందర్భంగా తమ ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేసేది ఏమంటే, నా నియోజక వర్గం చింతపల్లిలో హార్టీ కల్చర్ యూనివర్శిటీ , అగ్రికల్చర్ యూనివర్శిటీ వచ్చి 25 సంవత్సరాల పైబడింది. కానీ అది ఆ విధంగా ఎందుకు ఉంది? దానిని చూసేది ఎవరు? ఎవరూ దానిని పట్టించుకోవడం లేదు. మేం ఎప్పుడైనా అక్కడికి వెళ్లి చూస్తే అక్కడ ఇద్దరు లేక ముగ్గురు స్టాఫ్ మాత్రమే ఉంటారు. జీతాలు లేవు. అక్కడ స్టాఫ్ ఎందుకు ఉన్నారు? ఎందరు, ఎక్కడ ఉన్నారు? వారు ఏం చేస్తున్నారు? దాని వల్ల మాకు ఎటువంటి ఫలితాలూ అందడం లేదు. ఈ విషయాన్ని నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. మాకు హార్టీ కల్చర్ ఎక్కువగా ఉంది. మా వద్ద జీడి మామిడి, మామిడి పునాస, అనాస, కాఫీ, పండ్ల తోటలు ఉన్నాయి. అయితే, ఇక్కడ ప్రతి మండలానికి అధికారులు వచ్చి చూసే వారు ఎవరూ ఉండటం లేదు. కారణం ఒకటే, ఎప్పుడు చూసినా అక్కడ ఇద్దరు, ముగ్గురు అధికారులు మాత్రమే ఉంటారు. కాబట్టి అన్ని ప్రాంతాలకూ వెళ్లి చూసే అవకాశం వారికి ఉండటం లేదు. నిజానికి ప్రతి మండలానికి వ్యవసాయ అధికారి వెళ్లి చూస్తే బాగుంటుంది. కాబట్టి ఈ రోజు ఏ ఉద్దేశ్యంతో అయితే, ఈ యూనివర్శిటీని పెట్టడం జరిగిందో, ఆ ఉద్దేశ్యం నెరవేరేలా అక్కడ స్టాఫ్‌ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని , యూనివర్శిటీ పెట్టిన ఆశయాన్ని ఫుల్‌ఫిల్ చేయాలని తమ ద్వారా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

సా. **5.10**

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఉద్యానవనాల విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ఉద్దేశించిన చట్టాన్ని నేను స్వాగతిస్తున్నాను. దీనిని సక్రమంగా రన్ చే సినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్నోరకాల యూనివర్సిటీలు పెట్టారు. వాటిలో సిబ్బందిని పూర్తిగా భర్తీ చేయడం లేదు. అదేవిధంగా నిధుల కొరత కూడా వున్నది. ఈ కొత్త యూనివర్సిటీకి ఆ రకమైన ఇబ్బందులు రాకుండా చూడాల్సిన అవసరమున్నది. ఈ యూనివర్సిటీ పెట్టడం యొక్క ఉద్దేశం గురించి చెప్పారు. నిజానికి ఈ యూనివర్సిటీ బిల్లును ఏ సమయంలో పెట్టారంటే ఒకవైపు వరికి గిట్టుబాటు ధర గురించి మీరు కావాలని చెప్పి వరికి గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని రైతులు ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు వరి పెట్టవద్దని చెప్పారు. ఈ మంత్రి గారేమో రక్తం అని ఏదో అన్నారు.

చైర్మన్ః కిషన్ రెడ్డి గారూ, దయచేసి లెటజ్‌నాట్ డీవియేట్……….

శ్రీ జి.కిషన్ రెడ్డిః ఈ యూనివర్సిటి పెట్టడం మంచిదేకాని ఇప్పటికే వున్న విశ్వవిద్యాలయాల పని తీరు, వాటి పరిశోధనా ఫలితాలు రైతులకు అందుతున్నాయా అన్నదాని గురించి ఆలోచించాలి. ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి ఇంతకుముందు వెటర్నరీ విశ్వవిద్యాలయాన్ని, అంతకుముందు ఎన్జీరంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినప్పటికీ నిజంగా వాటి పరిశోధనా ఫలితాలు రైతులకు చేరుతున్నాయా, అలా చేరవేయడానికి అవసరమైన సిబ్బంది వున్నారా అనే వాటి విషయంలో ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వం ఆశించిన విస్తృతమైన ప్రయోజనాలు రైతులకు చేరుతాయి. యూనివర్సిటీలు ఏర్పాటు చేసినంత మాత్రాన లాభం లేదు. వాటి ఫలితాలు రైతులకు చేరే విధంగా చర్యలు తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వై.వెంకటేశ్వర రెడ్డిః అధ్యక్షా, వ్యవసాయ రంగంలో ఒక భాగమైన కూరగాయలు, పళ్లు, పూల తోటలకు సంబంధించిన హార్టికల్చర్ యూనివర్సిటీని స్థాపించడానికి మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్ధతు తెలుపుతున్నాను. ప్రత్యేకంగా నీటి వసతి తక్కువగా వున్న మెట్ట ప్రాంతాలలో తక్కువ పెట్టుబడితో ఈ పంటలు పండిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే వీటికి సంబంధించి ప్రాసెసింగ్, మార్కెటింగ్ మొదలైనగ్రాడ్యుయేషన్ కోర్సుల ద్వారా గ్రామీణ ప్రాంతాల రైతులకు తమ హార్టికల్చర్ పంట ఉత్పత్తులపై అవసరమైన విజ్ఞాన్ని అందించేందుకు మరియు కోల్డ్ స్టోరేజీలలో తమ వుత్పత్తులను నిల్వచేసుకోవటం ద్వారా వాటి నాణ్యత కాపాడుకోవటానికి ఈ యూనివర్సిటీ ఎంతో ఉపయోగపడుతుంది. మన రాష్ట్రంలో హార్టికల్చర్ క్రాప్స్ మన రాష్ట్రం యొక్క జిడిపి వాల్యూ పెంచటానికి దోహదపడుతున్న విషయం మనకు తెలిసిందే. ఆ విధంగా మన రాష్ట్ర జిడిపి పెరగటం వల్ల రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది. సాధారణంగా మన రాష్ట్రంలోరైతుల ఆత్మహత్యలు కమర్షియల్ క్రాప్స్ విషయంలో జరిగాయి కాని హార్టికల్చర్ క్రాప్స్ విషయంలో జరగలేదన్నది వాస్తవం. ఆ విధంగా హార్టికల్చర్‌క్రాప్స్‌ను మన రాష్ట్రంలో ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని సన్నకారు రైతుల పరిస్థితి ఎంతో మెరుగౌతుంది. అందుకు దోహదపడే విధంగా హార్టికల్చర్ యూనివర్సిటీని స్థాపించడానికి వుద్దేశించిన ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు మంత్రి గారికి అభినందనలు తెలియజేస్తూ నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొట్టు సత్యనారాయణః అధ్యక్షా, సాధారణంగా గోదావరి జిల్లాలు అంటే ఎల్లప్పుడూ సెలయేళ్లు కాలువలు పారుతుంటాయని అందరూ అనుకుంటుంటారు. అయితే జిల్లాలోని కొంత ప్రాంతంలోనే కాలువల ద్వారా నీరు పారుతూ డెల్టా ప్రాంతమవుతుంది తప్ప వున్న భూమిలో మూడవ వంతు అప్‌ల్యాండ్ క్రిందే వుంది. కాకపోతే రైతాంగం భూమిని నమ్ముకొని కష్టపడి లక్షలాది రూపాయలు అప్పుచేసి 500 నుండి 700 అడుగుల లోతు వరకు బోర్లను వేసుకొని నీరు తీసుకొచ్చి వ్యవసాయం చేస్తూవుంటే గత పది సంవత్సరాల నుండి మెట్ట ప్రాంతంలోని రైతులు అప్పులపాలైన పరిస్థితుల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రియతమ నాయకులు డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు ఆ మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో రైతంగానికి ఉచిత విద్యుత్‌ను ఇవ్వటం వల్ల ఆ రైతులు తమ కుటుంబాలను సక్రమంగా పోషించుకునే స్థితికి చేరుకున్నారు. జిల్లాయొక్క భౌగోళిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసిన తరువాత బోర్ల ద్వారా నీటిని తోడి వ్యవసాయం చేసి పంటలు పండించటం, వాటికి గిట్టుబాటు ధరల కోసం బాధపడటం కంటే ఉద్యానవన పంటల మీద దృష్టి సారించడం మేలన్న ఉదేశంతో అందుకనుగుణంగా జిల్లాలో ఒక హార్టికల్చర్ యూనివర్సిటీని స్థాపించినట్లయితే

ఈ ప్రాంతంలోని రైతులకు అన్నిరకాలుగా ఆదుకున్నట్లవుతుందన్న మా కోరిక మేరకు ఈ యూనివర్సిటీని స్థాపించటం మాకు చాలా సంతోషంగా వుంది. కోస్తాంధ్ర ప్రాంతంలో 22లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు ఇప్పటికే వున్నాయి. రాయలసీమలో చూసినట్లయితే 7.87 లక్షల ఎకరాలలోనూ, తెలంగాణాలో 13.70 లక్షల ఎకరాలలోనూ పండ్ల తోటలున్నాయి. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజశేఖర రెడ్డి గారు జలయజ్ఞం ద్వారా కాని ఉచిత విద్యుత్ ద్వారా రైతాంగానికి కల్పించిన తరువాత 2006-07లో ఈ పరిస్థితి వుంది. 2005-06లో లెక్క చూస్తే కూడా కోస్తాంధ్రలో 19.75 లక్షల ఎకరాలు, రాయలసీమలో 7.87 లక్షల ఎకరాలు, తెలుగాణాలో 13.70 లక్షల ఎకరాలలో ఈ పండ్ల తోటలుండేవి. సాధారణంగాఇక్కడున్న ఆంధ్ర ప్రాంత శాసనసభ్యులకు కొంచెం తక్కువగా మాట్లాడే అలవాటు. అందుకే వారేమి మాట్లాడినా తేలిగ్గా తీసుకుంటారు. కాని ఇక్కడున్న కొంత మంది నాయకులు సామెతలు బాగా చెబుతారు. పని కూడా డబాయించి చేయించుకోవడం అలవాటైంది. రాక రాక మా ప్రాంతానికి ఒక యూనివర్సిటీ వచ్చింది. మా ప్రాంత భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి గారు దయతో అర్థం చేసుకుని యూనివర్సిటి ఏర్పాటుకు అంగీకరిస్తే కొంగకు పాయసం కూజాలో పోస్తే ఎట్లా తాగుతుందని సామెత చెబుతున్నారు. ఆయనకు సామెతలు బాగా వచ్చు. మా ప్రాంతానికి రాకరాక ఒక యూనివర్సిటి వస్తే ఆయన సామెతలు చెప్పటం ఎంతవరకు న్యాయమో ఒకసారి ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను.

సా 5.20

ఈరోజు ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి, తాడేపల్లిగూడెం చుట్టు ప్రక్కల ప్రాంతాలలో హార్టికల్చర్ క్రాప్స్ క్యాష్యూనట్‌కు సంబంధించి గానీ, కోకోనట్, ఆయిల్‌ఫార్మ్, స్పైసెస్‌కు సంబంధించి గానీ రీసెర్చ్ స్టేషన్ అక్కడే వుంది. బనానాకు సంబంధించి కొవ్వూరులో రీసెర్చ్ స్టేషన్ వుంది. సపోటా, మ్యాంగో, కోకోనట్‌కు సంబంధించి వెంకట్రామునిగూడెంలో రీసెర్చ్ స్టేషన్ వుంది. కోకోనట్ ఆయిల్‌ఫార్మ్, వెజిటబుల్స్‌కు సంబంధించి విజయనగరంలో రీసెర్చ్ స్టేషన్ వుంది. ఈస్ట్‌గోదావరి, కృష్ణా జిల్లాలలో అక్కడ ఫ్లోరికల్చర్ ఉంది, మ్యాంగో రీసెర్చ్ స్టేషన్‌ను తాడేపల్లిగూడెం లో ఏర్పాటు చేయాలని చాలా కాలం నుంచి ఆ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే అక్కడ వున్న వ్యవసాయదారులు కేవలం ఒక ప్యాడీ మీద ఆధారపడినట్లయితే ఇబ్బంది వస్తుంది, అక్కడ వుండే నీటి వనరులను బట్టి ప్యాడీ వ్యవసాయం చేయలేం కాబట్టి, బోర్ల కింద ప్యాడీకి బదులుగా ప్రత్యామ్నాయపంట వేయాలని ప్రభుత్వం కూడా చెబుతోంది కాబట్టి ఇక్కడ హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం చాలా అవసరం . ఆ అవసరాన్ని గుర్తించిన ముఖ్యమంత్రిగారికి నేను హృదయపూర్వకంగా మా ప్రాంత ప్రజల తరపున, ఈ రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరోజు హార్టికల్చర్‌కు సంబంధించి ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. ఈరోజు మన రాష్ట్రంలో పండించిన పళ్ల ఉత్పత్తిలో కేవలం 1.5 శాతం నుంచి రెండు శాతం వరకు మాత్రమే ఎగుమతి చేయగలుగుతున్నాం . దీనికి ప్రధానమైన కారణమేమంటే, పండించిన ఉత్పత్తిలో నాణ్యత వున్నప్పటికీ , దాన్ని నిలువ చేయడానికి, ఎక్స్‌పోర్టు చేయడానికి కావలసిన టెక్నాలజీ మన దగ్గర లేకపోవడం, దాని మీద సరైన రీసెర్చ్ జరగకపోవడం వల్ల ఉత్పత్తి అయిన పళ్లను సక్రమంగా మార్కెటింగు చేయలేకపోతున్నాం . ఇటువంటి పరిస్థితుల్లో, ఈ హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, ఉత్పత్తులను నిలువ చేసుకోవడానికి లేదా ఎక్స్‌పోర్టు చేయడానికి, మరింత ఎక్కువ కాలం నిలువ చేసుకోవడానికి అనేక రకాలైన ప్రయోగాలు చేసి, ప్రపంచ స్థాయిలో ఉత్పత్తిలో మనం ఏవిధంగానైతే సెకండ్ ప్లేసులో వున్నామో, అదే విధంగా ఎగుమతి చేసి ఎక్కువ విదేశీ మారకద్రవ్యం సంపాదించాలంటే, అటువంటి పరిస్థితులు తీసుకరావాలంటే, ప్రభుత్వం ఈ హార్టి

కల్చర్ యూనివర్శిటీకి మరింత ప్రోత్సాహం ఇచ్చి, ఆ యూనివర్శిటీని ఏర్పాటు చేయడమేగాకుండా , దాన్ని భారతదేశంలోనే గర్వకారణంగా తీర్చిదిద్దాలంటే దానికి సముచితమైన నిధులు ఇచ్చి దాన్ని అన్ని విధాలుగా వెంటనే డెవలప్ చేయాలని కోరుకుంటూ, ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పాపం సత్యనారాయణ గారు, నేను చెప్పిందొకటి వారు అర్థం చేసుకుందొకటి . ఆయనకు మిస్‌లీడ్ చేసే తెలివి లేదని అనుకున్నాను, నిజంగా అలాగే కనిపిస్తారు. నేను అన్నదేమంటే, యూనివర్శిటీ వారికే ఇవ్వమనండి, ఒకటి కాదు రెండు ఇవ్వమంటున్నాం . ఇంతకు ముందే మా సభ్యులు దేముడుగారు చెప్పారు, ఒక చాప వుంది, నలుగురు మనుష్యులున్నారు, బోర్డు తప్ప ఏమీలేదని. విషయం అర్థం చేసుకుని చెప్పాలని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. తోటలు, మెట్ట ప్రాంతం వుండి అత్యంత తక్కు వర్షపాతం వున్న ప్రాంతం కాబట్టి దేవరకొండలో పెట్టారు. అదే విధంగా అనంతపూర్ కూడా అటువంటి ప్రాంతమే కాబట్టి అక్కడ కూడా పెట్టారు. నేను తోటల నిర్వచనం విషయంలో మాత్రమే చెప్పాను తప్ప మరొకటి కాదు, దాన్ని తీసుకెళ్ళి మొత్తం పశ్చిమ గోదావరి జిల్లా అంతా ఆయన పట్టా అయినట్లుగా మాట్లా డుతున్నారు . పశ్చిమ గోదావరి జిల్లా మాదే, తూర్పు గోదావరి జిల్లా మాదే, ఎక్కడైతే వెనుకబడిన ప్రాంతం, ప్రజలున్నారో, ఉత్తరాంధ్ర, రాయలసీమ, అల్లాడుతున్న తెలంగాణా , ఇటువంటి వాటి కోసం ఉన్న వాళ్ళం మేము. ఎక్కడో ఒక దగ్గర , ఇంత మూల కోసం కాదు మేము ఉన్నది. నేను చెప్పేదొక్కటే, హార్టికల్చర్‌కు సంబంధించి 40 మంది సైంటిస్టులతో ఏమి చేస్తారు? వెయ్యి మంది కావాలి. వెయ్యి మంది లేకపోతే చాప వేసుకుని కూర్చుంటారు . ఒక వెయ్యి కోట్ల రూపాయలు కావాలి.

శ్రీ యం . మహీధర్ రెడ్డి : అధ్యక్షా, అగ్రికల్చర్ మినిష్టర్‌గారు ప్రవేశపెట్టిన కనీసం ఒక బిల్లుకు కూడా మద్దతు తెలుపుకోవడానికి లేకపోతే దాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నామని చెప్పుకోవడానికైనా ప్రకాశం జిల్లాకు అవ కాశం ఇవ్వండి. అంతకు మించి మేము అడగలేదు. ఉద్యానవన విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టారు రాష్ట్రంలో , చాలా సంతోషం . మేమంతా దాన్ని స్వాగతిస్తున్నాం . నోముల నర్సింహయ్యగారు మంచి నాయకులని అను కున్నాం, ఆయనకు అన్ని ప్రాంతాలతో పరిచయాలున్నాయని అనుకున్నాం . కనీసం వెనుకబడిన ప్రకాశం జిల్లా పేరును కొసలోనైనా చెబుతారని అనుకున్నాను. ఆయనకు హరితాంధ్రప్రదేశ్ అంతా అక్కడే ఉన్నట్లు కని పిస్తోందా? సత్యనారాయణగారంటే ఆయన గురించి మేము చెప్పదలుచుకోలేదు. ప్రకాశం జిల్లా, ఉలవపాడు మండలం, ఇది నానియోజకవర్గంలోనే వుంది, కారులో తిరుపతికి ఎవరు వెళ్లినా ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలు వాళ్ల కారు అక్కడ ఆపి మామిడిపళ్లు కొనుక్కునే సాంప్రదాయం వుంది. అంత ప్రసిద్ధి చెందిన మామి డిపళ్లు ఆ ఉలవపాడు మండలంలో వున్నాయి. హార్టికల్చర్ డెవలప్‌మెంటు ఎక్కడ వుందంటే, నూటికి నూరు శాతం వర్షాభావ ప్రాంతమైన కందుకూరు ప్రాంతంలో వుంది, అక్కడ విస్తరించినట్లు ఎక్కడా లేదు. మీరు ఒక సారి గణాంకాలు తెప్పించుకుని చూడండి. ఒక విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. వారు చెప్పినట్లు బత్తాయిలు కనీసం వారం రోజుల వరకు నిల్వ ఉండే ఆస్కారం వుంది. కాని మామిడి పళ్లు త్వరగా చెడిపో తాయి, టోటల్‌గా అవి పెరిషబుల్ గూడ్స్ . ఈ అంశాన్ని దళారులు ఆసరాగా తీసుకుని మార్కెటులో ఎప్పటిక ప్పుడు రేట్లు తగ్గిస్తూ ఉద్యానవన రైతులను నిలువు దోపిడీ చేస్తున్న సంగతిని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాం . మంత్రిగారిని ఈ సందర్భంగా అడుగుతున్నాం, ఈ రైతులకు సంబంధించి మీరు ఏదైనా కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేసే ఆలోచనలో వున్నారా?

ఛైర్మన్ ః త్వరగా ముగించండి మహీధర్ రెడ్డిగారూ .

శ్రీ యం . మహీధర్ రెడ్డి ః  సార్, మాకు రోశయ్య గారు  ఫైనాన్స్ మినిస్టర్. ర్థిక శాఖ మా చేతిలో వుంది.  ఉద్యానవన విశ్వవిద్యాలయాన్ని ఎక్కడ పెడతారు పైనుంచి ఫండ్స్ రిలీజ్ కాకుండా?  అసలు ఈ విశ్వవి ద్యాలయం  ఈ సంవత్సరం ఇవ్వగలుగుతారా?  కనీసం మాకు వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అయినా ఇస్తా రంటే అది వచ్చే పరిస్థితి లేదు.  కనీసం మాట్లాడే అవకాశమైనా ఇవ్వండి.  దయచేసి అర్థం చేసుకోండి.  మీ గుంటూరు కు పారిన తర్వాత నాగార్జునసాగర్ నీళ్ల క్రిందకు  మాకు రావాలి.  అక్కడ పైన వుంటే, ఇక్కడ కూడా పైన వుండి మాగొంత నొక్కితే ఎలా?  ప్రభుత్వం మ్యాంగో పంటకు సంబంధించి, నాణ్యతకు సంబంధించి చర్యలు తీసుకోవాలి.  అదే రకంగా ప్రకాశం జిల్లాలో  వుండే స్వీట్‌లైమ్ గానీ, మ్యాంగోకు సంబంధించి గానీ ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచన వుందా?

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః  అధ్యక్షా,  గౌరవసభ్యులు నరేంద్రగారు, రాజేందర్‌గారు, నోముల నర్సింహ య్యగారు, రవీంద్రకుమార్ గారు,  కిషన్‌రెడ్డిగారు, వెంకటేశ్వరరెడ్డిగారు, కొట్టు సత్యనారాయణగారు, మహీధర్ రెడ్డిగారు – వీళ్లందరూ కూడా హార్టికల్చర్ యూనివర్శిటీ ఏర్పాటుకు సంబంధించి తీసుకొచ్చిన బిల్లును సమ ర్థించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.  అనేకమైన సూచనలు చేశారు.  మన పరిశోధ నాఫలితాలు రైతులకు అందడంలో ఇంకా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. నేను కూడా ఏకీభవిస్తు న్నాను.  తప్పనిసరిగా పరిశోధనా ఫలితాలు రైతులకు చేర్చడానికి ఇంకా ప్రత్యేకమైన  శ్రద్ధ తీసుకుంటాం . ఈ యూనివర్శిటీ అదే విధంగా కొత్తగా తెచ్చిన  పాలిటెక్నికులు దానికి దోహదపడతాయి.  రైతు పొలంలో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం చేపట్టాం .  శాస్త్రవేత్తలు నేరుగా  రైతులతో ఇంటరాక్ట్ అయ్యే కార్యక్రమాన్ని తీసు కుంటున్నాం .  ఫండ్స్ గురించి అడిగారు.  గతంలో మూడు, నాలుగు సంవత్సరాల క్రితం  కేవలం రూ. 102, 103 కోట్లు మాత్రమే ఉంటే ఈరోజు రూ. 150 కోట్ల వరకు ఇస్తున్నాం, అంటే యాభై శాతానికి పైగా నిధులు పెంచడం జరిగింది.

సా. 5.30

యూనివర్సిటీలో దాదాపు  10, 12 సంవత్సరాలుగా ఒక  సైంటిస్టు  పోస్టు కూడా  ఫిలప్ చేయకపోతే ఈ మధ్య కాలంలో  400  సైంటిస్టు పోస్టులను ఫిలప్ చేయడం జరిగింది.  దాని స్టాండర్డ్సు ఇంప్రూవ్ చేయడానికి  ఇంకా ప్రత్యేకమైన శ్రద్ధ  తీసుకుంటున్నాము.  అమెరికా, న్యూజిలాండ్‌లలోని  పది అగ్రికల్చర్ యూనివర్సిటీలతో  మన వాళ్లు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.  జార్జ్‌బుష్‌గారు వచ్చిన తరువాత ఇక్కడ టైఅప్ చేసుకొని ప్రత్యేకమైన  హెల్ప్ చేయడానికి  తయారుగా ఉన్నారు.  ఈ ఆగ్రో ప్రాసెసింగ్ చాలా ముఖ్యమైనది.  రీసెర్చ్, ఎక్స్‌టెన్షన్, ఎడ్యుకేషన్ మొదలైనవి ఎంత ముఖ్యమో  టెక్నికల్ సపోర్టు రైతాంగానికి ఎంత ముఖ్యమో,  ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్సు  అంత ముఖ్యము.  మనం పండిస్తున్న పంటలలో మూడు శాతం ప్రాసెస్ చాలా పెద్దయెత్తున చేయాలి.  రైతులు పండిస్తున్న పంటలలో  25 శాతం, 30 శాతం కుళ్లిపోతున్నాయి.  స్టోరేజ్, , ప్యాకింగ్, ప్రాసెసింగ్ అవకాశాలు లేవు.  గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో మాత్రమే ఈ ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి ప్రత్యేకమైన  మినిస్ట్రీ ఉంది.  మన రాష్ట్ర ప్రభుత్వంలో లేదు.  క్యాబినెట్‌లో దీని గురించి ముఖ్యమంత్రిగారు సుధీర్ఘంగా డిస్కస్ చేసిన  తరువాత  కేంద్ర ప్రభుత్వంలో ఉన్న రాయితీలు స్కీమ్స్ తీసుకువచ్చి ప్రయివేటు రంగంలో  కోల్డ్ స్టోరేజెస్, ప్యాకింగ్ హౌసెస్, ఎక్స్‌పోర్ట్ హౌసెస్, ప్రాసెసింగ్ యూనిట్స్  ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేకమైన ఆగ్రో ప్రాసెసింగ్ డిపార్ట్‌మెంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని,

ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉత్తర్వును త్వరలోనే ప్రభుత్వం తీసుకువస్తుంది. కొంతమంది మాట్లాడుతూ వెస్ట్‌గోదావరి జిల్లాలో పెట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. దాని గురించి ఎవరు ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. పండ్ల తోటల విస్తీర్ణం 44 లక్షల ఎకరాలుంటే, 22 లక్షల ఎకరాలు ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. మిగిలిన చోట లేవని చెప్పను. అందువల్ల మూడు ప్రాంతాలలో కాలేజీలు పెట్టడం జరిగింది. తెలంగాణాలో రెండు కాలేజీలు ఉన్నాయి. ఈ ఫలితాలు అందరికీ చెందే విధంగా చేస్తాము. విసిలను వేసేటప్పుడు సరైన వారిని వేయాలని అన్నారు. ఆ పోస్టులలో నిష్ణాతులను వేయడం జరిగింది. 5 సంవత్సరాలు, 3 సంవత్సరాలు అన్నారు. అఫీషియల్ అమెండ్‌మెంట్ కూడా నేను తీసుకురావడం జరిగింది. ఈ కోల్డ్ స్టోరేజ్ అక్కడ పెడితే ఉపయోగమేమిటని అన్నారు. యూనివర్సిటీలలో పెట్టరు. మిర్చి, చింతపండు పెట్టడానికి మనకు చాలా కోల్డ్ స్టోరేజెస్ ఉన్నాయి. కాని బత్తాయి, బొప్పాయి, పెట్టడానికి కోల్డ్ స్టోరేజెస్ లేవు. ఆ టెక్నాలజీతో కూడినవి లేవు. వాటికి రీసెర్చ్ ఎక్కువగా జరగవలసిన అవసరం ఉంది. ఈ స్టోరేజ్ కట్టినంత మాత్రాన కాదు, వాటిలో కంట్రోల్డ్ అట్మాస్ఫియర్‌ను మెయింటెయిన్ చేయవలసి ఉంది. ఈ స్టోరేజెస్‌ను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. డ్రిప్‌ను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అది తప్పు. దీనికి చాలా విపరీతమైన డిమాండ్ ఉంది. ఆరున్నర లక్షల ఎకరాలలో ఇప్పటికే డ్రిప్ ఇరిగేషన్ చేశాము. ఇంకా ఒక సంవత్సరంలో రెండున్నర లేక మూడు లక్షల ఎకరాలలో బావులు, బోర్లు క్రింద డ్రిప్ ఇరిగేషన్ చేసే అవకాశం ఉంది. కాలువల క్రింద రెస్పాన్స్ ఉందని అన్నారు. రాబోయే రోజులలో రైతులు కూడా కావాలని అన్నారు. దేముడుగారు స్పష్టంగా చెప్పారు. యూనివర్సిటీ కాదు రీసెర్చ్ స్టేషన్ ఉన్నట్టు ఉంది. యూనివర్సిటీ అధికారులకు చెప్పి యూనివర్సిటీ రీసెర్చ్ సెంటర్‌లో జరుగుతున్న కార్యక్రమాలు దేముడికి, మీకు కూడా చెబుతాను. మీరు, యూనివర్సిటీ అధికారులతో కలిసి విజిట్ చేయండి. అంతా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటే తప్పకుండా చేయడం జరుగుతుంది. అగ్రికల్చర్ కంటే హార్టీ కల్చర్‌లో జిడిపి గ్రోత్ రేటు మూడు శాతం , అగ్రికల్చర్ రెండు శాతం ఉంది. నిజంగా అది ఎక్కువగా స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఉంది. కిషన్ రెడ్డిగారు అఫీషియల్ అమెండ్‌మెంట్స్ ఇచ్చారు. వారు సూచించిన అమెండ్‌మెంట్స్ అన్నీ మా దృష్టిలో ఉన్నాయి. సాంప్రదాయబద్ధమైన తోటలు కాని వ్యవసాయ విధానాలు కూడా ప్రోత్సహించే భాగమేనని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారు ఇచ్చిన అమెండ్‌మెంట్స్ విత్‌డ్రా చేసుకొని ఈ బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Horticultural University Bill, 2007 be taken into consideration"

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 4**

CHAIRMAN: There are no amendments to Clauses 2 to 4 and they are before the House. The question is:

"That the clauses 2 to 4 do stand part of the Bill.

(Pause)

Motion was adopted and the Clauses 2 to 4 were added to the Bill.

**CLAUSE 5**

SRI G. KISHAN REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That add the following as sub clause (6) to Clause 5:

"(6) To study, understand indigenous ways of horticulture especially in villages as tribal areas with a view to sustain and further the traditional ways and to benefit the locals"

CHAIRMAN: Motion moved. The question is:

"That add the following as sub clause (6) to Clause 5:

"(6) To study, understand indigenous ways of horticulture especially in villages as tribal areas with a view to sustain and further the traditional ways and to benefit the locals"

(Pause)

Motion was adopted and the amendment was lost.

The question is:

That the Clause 5 do stand part of the Bill.

(Pause)

Motion was adopted and the Clause 5 was added to the Bill.

**CLAUSES 6 TO 9**

CHAIRMAN: There are no amendments to Clauses 6 to 9 and they are before the House. The question is:

"That the Clauses 6 to 9 do standpart of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 6 to 9 were added to the Bill.

**CLAUSE 10**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

a) "That in Cluse 10 (2) (iii) the word "or" substitute with "of",

b) "That in Clause 10(2)(xi) for the words "three persons" substitute with "four persons" and

c) "That Insert the following as sub clause (2)(xiv) in Clause 10:

"One person nominated by the Chancellor from among the members of State Chamber of Panchayath Raj":

.CHAIRMAN: Motion moved. The question is:

a) "That in Cluse 10 (2) (iii) the word "or" substitute with "of",

b) "That in Clause 10(2)(xi) for the words "three persons" substitute with "four persons" and

c) "That Insert the following as sub clause (2)(xiv) in Clause 10:

"One person nominated by the Chancellor from among the members of State Chamber of Panchayath Raj":

(Pause)

Motion was adopted and the Clause 10 as amended was added to the Bill.

**CLAUSE 11**

SRI G. KISHAN REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That add the following as sub clause (5) to Clause 11:

"(5) University can organise non-formal courses for the benefit of individual farmers, tribals, who practice horticulture".

CHAIRMAN: Motion moved. The question is:

"That add the following as sub clause (5) to Clause 11:

"(5) University can organise non-formal courses for the benefit of individual farmers, tribals, who practice horticulture".

(Pause)

Motion was adopted and the amendment was lost.

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 11(2)(vii) the word "Academic", substitute with "Academic Council"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 11(2)(vii) the word "Academic", substitute with "Academic Council"

(Pause)

Motion was adopted and the Clause 11 as amended was added to the Bill.

**CLAUSE 12**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 11(1)(i) TO (XVIII) substitute with the following:

1) The academic Council shall consist of the following members, namely:

i) The Vice-Chancellor, Chairman
ii) The VBice Chancellor, Acharya N.G. Ranga Agricultural University;
iii) The Vice Chancellor, Sri Venkateswara Veterinary University;
iv) The Deans of the Facultires;
v) The Directors;
vi) The Dean of Students Affairs;
vii) The Controller of Examinations;
viii) The University Librarian;
ix) The University Heads of Departments and Heads of Departments of Colleges;
x) The Associate Deans of Colleges;
xi) The Associate Directors of Research of the Regions/Zones;
xii) The Principal Scientists (Crop) to be nominated by the Vice-Chancellor;
xiii) Two Members of the Board nominated by the Board;
xiv) Two eminent educationists from outside the University in the field of Horticulture nominated by the Vice-Chancellor;
xv) One nominee of the Indian Council of Agriculture Research;
xvi) Two Associate Professors and two Assistant Professors from the Faculties nominated by the Vice-Chancellor;
xvii) Two Principals of Polytechnics nominated by Vice-Chancellor;
xviii) The Registrar, Ex-officio Member-Secretary;"

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 11(1)(i) TO (XVIII) substitute with the following:

1) The academic Council shall consist of the following members, namely:

i) The Vice-Chancellor, Chairman
ii) The VBice Chancellor, Acharya N.G. Ranga Agricultural University;
iii) The Vice Chancellor, Sri Venkateswara Veterinary University;
iv) The Deans of the Facultires;
v) The Directors;
vi) The Dean of Students Affairs;
vii) The Controller of Examinations;
viii) The University Librarian;
ix) The University Heads of Departments and Heads of Departments of Colleges;
x) The Associate Deans of Colleges;
xi) The Associate Directors of Research of the Regions/Zones;
xii) The Principal Scientists (Crop) to be nominated by the Vice-Chancellor;
xiii) Two Members of the Board nominated by the Board;
xiv) Two eminent educationists from outside the University in the field of Horticulture nominated by the Vice-Chancellor;
xv) One nominee of the Indian Council of Agriculture Research;
xvi) Two Associate Professors and two Assistant Professors from the Faculties nominated by the Vice-Chancellor;
xvii) Two Principals of Polytechnics nominated by Vice-Chancellor;
xviii) The Registrar, Ex-officio Member-Secretary;"

(Pause)

Motion was adopted and the Clause 12 as amended was added to the Bill.

**CLAUSE 13**

CHAIRMAN: There are no amendments to Clause 13 and the same is before the House. The question is:

"That the Clause 13 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 13 was added to the Bill.

**CLAUSE 14**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 12 (1) (ii) to (vi) substitute with the following:

"ii) The Director/Commissioner of Horticulture or his nominee not below the rank of Joint Director;

iii) The Director/Commissioner of Agriculture or his nominee not below the rank of Joint Director;

iv) The Director Women Development & Child Welfare or his nominee not below the rank of Joint Director;

v) The Director/Commissioner of Sericulture or his nominee not below the rank of Joint Director;

vi) The Principal Chief Conservator of Forests or his nominee not below the rank of Chief Conservator of Forests;

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 12 (1) (ii) to (vi) substitute with the following:

"ii) The Director/Commissioner of Horticulture or his nominee not below the rank of Joint Director;

iii) The Director/Commissioner of Agriculture or his nominee not below the rank of Joint Director;

iv) The Director Women Development & Child Welfare or his nominee not below the rank of Joint Director;

v) The Director/Commissioner of Sericulture or his nominee not below the rank of Joint Director;

vi) The Principal Chief Conservator of Forests or his nominee not below the rank of Chief Conservator of Forests;

(Pause)

Motion was adopted and the Clause 14 as amended was added to the Bill.

**CLAUSE 15 to 20**

CHAIRMAN: There are no amendments to Clause 15 to 20 and the same are before the House. The question is:

"That the  Clause 15 to 20 do stand part of the Bill "

(Pause)

Motion was adopted and the Clause 15 to 20 were added to  the Bill.

**CLAUSE 21**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 21 for the words "any act, proceeding" substitute with 'any act or proceeding"

.CHAIRMAN: Motion moved.  The question is:

"That in Clause 21 for the words "any act, proceeding" substitute with 'any act or proceeding"

(Pause)

Motion was adopted and the Clause 21 as amended was added to the Bill.

**CLAUSE 22 to 25**

CHAIRMAN: There are no amendments to Clause 22 to 25 and the same are before the House. The question is:

"That the  Clauses  22 to 25 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 22 to 25 were added to  the Bill.

**CLAUSE 26**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 26(2) for the words "five years" substitute with "three years"

MR.CHAIRMAN: Motion moved.  The question is:

"That in Clause 26(2) for the words "five years" " substitute with "three years"

(Pause)

Motion was adopted and the Clause 26 as amended was added to the Bill.

**CLAUSE 27 to 38**

.CHAIRMAN: There are no amendments to Clause 27 to 38 and the same are before the House. The question is:

"That the   Clauses  27 to 38  do stand part of the Bill "

(Pause)

Motion was adopted and the Clause 27 to 38 were added to the Bill.

**CLAUSE 39**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 39(1) for the words "sub-section (iii) to (xi) substitute with "clauses (iii) to (xi)"

CHAIRMAN: Motion moved.  The question is:

"That in Clause 39(1) for the words "sub-section (iii) to (xi) substitute with "clauses (iii) to (xi)"

(Pause)

Motion was adopted and the Clause 39 as amended was added to the Bill.

**CLAUSES 40 TO 55**

CHAIRMAN: There are no amendments to Clause 40 to 55 and the same are before the House. The question is:

"That the  Clauses  40 to 55 do stand part of the Bill "

(Pause)

Motion was adopted and the Clause 40 to 55 were added to the Bill.

**CLAUSE 56**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 56 (6) substitute with the following:

"(6) Research and extension Council may make regulations, for:

i) Constitution of Zonal Councils and working groups for various related disciplines in research stations and extension centers.
ii) Monitoring and evaluation of research and extension programmes.
iii) Functioning of different research and extension programmes.
iv) Integration of research, extension and teaching.
v) Training progames for various funtionaries involved in Horticultural development.
vi) Conferring distinctions and awarding prizes to the farmers and others who contributed for the development of horticulture.
vii) Any other purpose envisaged in the objects of the University relating to research and extension.

MR.CHAIRMAN: Motion moved.  The question is:

"That in Clause 56 (6) substitute with the following:

"(6) Research and extension Council may make regulations, for:

i) Constitution of Zonal Councils and working groups for various related disciplines in research stations and extension centers.
ii) Monitoring and evaluation of research and extension programmes.
iii) Functioning of different research and extension programmes.
iv) Integration of research, extension and teaching.
v) Training progames for various funtionaries involved in Horticultural development.
vi) Conferring distinctions and awarding prizes to the farmers and others who contributed for the development of horticulture.
vii) Any other purpose envisaged in the objects of the University relating to research and extension.

(Pause)

Motion was adopted and the Clause 56 as amended was added to the Bill.

**NEW CLAUSE 63**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That add the following as Clause 63:

"63. The Andhra Pradesh Horticultural University Ordinane, 2007 is hereby repealed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That add the following as Clause 63:

"63. The Andhra Pradesh Horticultural University Ordinane, 2007 is hereby repealed"

(Pause)

Motion was adopted and the New Clause 63 was added to the Bill.

SRI N. RAGHU VEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move

"That the Andhra Pradesh Horticultural University Bill, 2007 be passed.

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Horticultural University Bill, 2007 be passed.

(Pause)

Motion was adopted and the Bill was passed.

సా.5.40

శ్రీ జి. కిషన్‌రెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

CHAIRMAN: The amendments are placed on the Table of the House.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అమెండ్‌మెంట్ సర్క్యులేట్ కావాలి.

(INTERRUPTIONS)

ఇన్ని అమెండ్‌మెంట్స్ చేస్తున్నారు. అసలు టోటల్ బిల్లే కొత్తగా తయారు చేసి మళ్లీ పెట్టొచ్చు కదా. వారు చదివి మాకు ఇవ్వడం కరెక్ట్ కాదు. ఒక చట్టం చేస్తున్నప్పుడు మాకు ముందుగా ఇవ్వాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, శాసనసభలో ఒక చట్టం చేసేటప్పుడు దాని మీద క్షుణ్ణంగా చర్చ జరగాలి. చట్టానికి సంబంధించి మీరు చదువుతున్న అమెండ్‌మెంట్స్ చూస్తే, అసలు ఒరిజినల్ బిల్ ఉందా, అమెండ్‌మెంట్ పెడుతున్నారు అనిపిస్తోంది. అమెండ్‌మెంట్స్ సర్కులేట్ చెయ్యాలి. అప్పుడు మాకు చూసుకోడానికి ఉంటుంది. ఏమి మార్పు వచ్చిందో, ఎందుకు వచ్చిందో తెలుస్తుంది. ఏమి చెప్పకుండా బిల్ పాస్ చేయమంటే ఎలా? అన్నీ చదివి బిల్ పాస్ చెయ్యాలి. ఒకటి, రెండు అమెండ్‌మెంట్స్ అయితే ఫరవాలేదు. మొత్తం బిల్ చదివి అమెండ్‌మెంట్స్‌తో అవస్థపడుతుంటే మాకు బాధగా ఉంది.

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, శాసనసభ అంటే చట్టాలు చేసే సభ. మనం చట్టాలకు సంబంధించి ఆదరాబాదరాగా ఏదో ఒకటి కొంపమునిగినట్లుగా మొత్తం, రాష్ట్రం అంతా అస్తవ్యస్తం అయినట్లు సవరణకి సంబంధించి బిల్ ఇచ్చారు. సవరణ బిల్‌లో చెసుకుంటే మంచిదే కదా. వారు చదువుతుంటే ఇన్ని సవరణలున్నాయని మాకు అర్థమయ్యింది. ఇన్ని సవరణలున్నాయని మాకు తెలియలేదు.

(INTERRUPTIONS)

అధ్యక్షా, సభ ఆర్డర్‌లో లేదని తెలుపుతున్నాను. సమస్య ఏమిటంటే, ఈ బిల్‌లో ఇన్ని సవరణలుంటాయని అనుకోలేదు. తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తెచ్చేదేమిటంటే, ఇంత అతుకుల బొంత కాకుండా, మంచిగా కొత్తగా పెట్టమనండి. అప్పుడు పాస్ చేద్దాము. ఆదరాబాదరాగా చేస్తే బాగుండదని మనవి చేస్తున్నాను.

సా. 5.50

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, నాకంటే చాలా సీనియారిటీ ఉన్న వారు, చాలా మేధావులు అవతల కూర్చున్నారు. నేను వారికి చాలా రెస్పెక్ట్ ఇస్తున్నాను. ఇది చట్ట సభ, చట్టాలు చెయ్యడానికి ఉన్న సభ. ఈ సవరణలతో కూడుకున్నటువంటిది, ఒరిజినల్ బిల్ కాపీ పొద్దున నుండి ఇక్కడ ఉన్నాయి. Yes, it is not my responsibility to circulate to you. You cannot expect from the Minister. ఇవి తీసుకోవలసిన బాధ్యత వాళ్లది. It is not my responsibility. They are placed on the Table of the House. They are very much available. చట్టాలు చెయ్యవలసిన సభలో వీటి గురించి అధ్యయనం చెయ్యకుండా, ఇప్పటికిప్పుడు వచ్చి ఏదో ఒక బిల్లుందని, అప్పటికప్పుడు చదువుకొని, రాజకీయ ఉపన్యాసాలు చెయ్యడం

కాదు సార్ బిల్లు పాస్ చెయ్యడమంటే. ఎందువల్ల తీసుకురావలసి వచ్చిందనే విషయం వాళ్లు స్టడీ చెయ్యకుండా ఇప్పుడు అడగడం ఎంతవరకూ భావ్యం? సార్, ఈ చట్టంలో ఒరిజినల్‌గా ఆర్డినెన్స్ చేసినప్పుడు భారతప్రభుత్వం ఒక Model Act అనేది యూనివర్సిటీ కోసం నిర్దేశించింది. దానికి అనుగుణంగా మేము ఆర్డినెన్స్ తీసుకొచ్చాము. దానిని బిల్లు రూపంలో తీసుకొచ్చారు. మిగిలిన అన్ని యూనివర్సిటీలు పాత పద్ధతిలో అదే సిస్టమ్‌తో నడుస్తున్నాయి. మిగిలిన యూనివర్సిటీలు పాత పద్ధతిలో ఉండి, ఈ ఒక్క యూనివర్సిటీకి Model Act తీసుకొస్తే, అడ్మినిస్ట్రేటీవ్‌గా మరియు అన్ని రకాలుగా కొన్ని ఇబ్బందులు వస్తాయి. అందువల్ల అధికారులతో చర్చించిన తరువాత Model Actకు అనుగుణంగా మార్పులనేవి ఏకకాలంలో అన్ని యూనివర్సిటీలలో చెయ్యవలసిన అవసరం ఉందని భావించడం జరిగింది. అందుకోసం ఇది పాత పద్ధతిలో చెయ్యాలని నేను మొదటే చెప్పాను.

సార్, రాజేందర్ గారికనుకుంట నేను చెప్పాను. అఫీషియల్ అమెండ్‌మెంట్స్ నేను ఇచ్చానని చెప్పాను. ఈ Model Actకి అనుగుణంగా ఆర్డినెన్స్ తెచ్చాము, పాత పద్ధతిలో ఉన్నటువంటి మిగిలిన యూనివర్సిటీలకు అనుగుణంగా, సమాన పద్ధతిలో తీసుకురావాలని ఇప్పుడు తీసుకొచ్చాము తప్ప ఇది అతుకుల బొంత కాదు, అధ్యయనం చెయ్యలేనిది కాదు, ఆషామాషీగా వచ్చింది కాదు. నేను వారిని తప్పు పట్టడం లేదు. మన ధ్యాస రాజకీయంగా కాకుండా వీటి మీద పెట్టి ఉంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కావని నేను భావిస్తున్నాను. ఈ యూనివర్సిటీ తీసుకురావడంలో వారికి ఏదైనా బాధ ఉందేమో నాకు తెలియదు. ఈ యూనివర్సిటీ తీసుకురావడం రైతుకు అవసరం. అందువల్ల తీసుకొస్తున్నాము, దీనిని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సెలవిచ్చినట్లు ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యంలో కాని బిల్లు యొక్క ప్రయోజనం గురించి గాని ..... బహుశ నేను కూడా ఉపన్యాసం విన్నాను, ఎవరూ కూడా అభ్యంతరం చెప్పడం లేదు, నేను కూడా అభ్యంతరం చెప్పను. మరొకసారి వారిని అభినందిస్తున్నాను. శాసనసభ పద్ధతి ప్రాకరం, ప్రొసీజర్ ప్రకారం, మనకున్న నిబంధనల ప్రకారం, ఏ అమెండ్‌మెంట్ ఇవ్వదలచుకున్నా అమెండ్‌మెంట్స్ అక్కడ టేబుల్ మీద పెట్టాము, అక్కడ ఆఫీసులో ఉన్నాయని అనకుండా, అమెండ్‌మెంట్స్ అన్నీ కూడా సభ్యులకు బిల్లుతోబాటు, అఫీషియల్ అమెండ్‌మెంట్స్ పేరుతో సర్క్యులేట్ చెయ్యాలి. ఒకటో, అరో అప్పటికప్పుడు చెయ్యవలసి వస్తే, మంత్రి గారు తమ అనుమతి తీసుకొని ఈ అమెండ్‌మెంట్స్ ఇప్పుడు ఆఫీసు నుండి వచ్చింది, తమరి అనుమతితో సభ్యులను పరిశీలించమని కోరుతున్నాను, ఆమోదించమని కోరుతున్నానని అడగవచ్చు. క్లాజ్ 16, క్లాజ్ 10 మొదలుకొని అన్ని క్లాజులలో 10, 15 అమెండ్‌మెంట్స్ వచ్చాయి. ఈ బిల్లు యొక్క రూపాన్ని, స్వరూపాన్ని ప్రశ్నించడం కంటే మనం శాసనసభ నిర్వహించే సందర్భంలో ప్రొసీజర్ చాలా ముఖ్యమైనది. ఇలా ఇప్పటికప్పుడు కాగితాలు మాకిస్తే ఎలా? బిల్లు మీరు సగం ఆమోదించారు. ఇటువంటి పరిస్థితి ఈ శాసనసభకు రావడం చాలా అన్యాయం. ఇందులో పాలిటిక్స్ లేనే లేవు. మంత్రి గారు పొరపాటుని అంగీకరించి, దానిని వివరించాలని కోరుతున్నాను. ఈ అమెండ్‌మెంట్స్‌ని తిసుకోడానికి చాలా టైం ఇవ్వాలి.

ఛైర్మన్: రాజేశ్వరరావు గారు! ఒక్క నిమిషం. Speaker garu at about 12.30 p.m. ..... వినండి ఒక్క నిమిషం. The Hon'ble Speaker has announced that all the papers are deemed to have been placed. As far as I know, papers were circulated, amendments were placed in the

well of the House for everybody to take. I have verified that. It is not the responsibility of the Minister.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, పెద్దలు రాజేశ్వర రావు గారితో నేను ఆర్గ్యూ చేసే వయసు నాకు లేదు. వారికి అసెంబ్లీలో చాలా అనుభవం ఉంది. ఈ బిల్లును తీసుకురావలసిన ఆవశ్యకతను వాళ్లందరూ అభినందిస్తున్నారు. ఈ బిల్లును గత అసెంబ్లీలో తీసుకురావలసి ఉంది. కాని, అప్పుడు రాలేదు. ఈ అఫీషియల్ అమెండ్‌మెంట్స్ అనేవి ఇప్పటికిప్పుడు నేను తెచ్చి పెట్టలేదు. ఇంతకు ముందు పెట్టాము. సర్క్యులేట్ చెయ్యడం మంత్రి బాధ్యత అంటే రూలింగ్ ఇవ్వండి. గత పదిహేను, ఇరవై ఏళ్లుగా నేను ఉన్నాను. నాకు తెలిసినంతవరకూ, సర్క్యులేట్ చేస్ బాధ్యత మంత్రులదని నేను అనుకోవడం లేదు. అది సర్క్యులేట్ చెయ్యవలసిన బాధ్యత ఈ సెక్రటేరియేట్‌ది, తీసుకోవలసిన బాధ్యత సభ్యులని అవునో కాదో నాకు తెలియదు. That is not the responsibility of the Minister. మేము చాలా అడ్వాన్స్‌గా అన్నీ పెట్టడం జరిగింది. దయచేసి, వీటిని అమోదించవలసిందిగా కోరుతున్నాను. ఇందులో హడావుడి లేదు. నేను మరొకసారి గుర్తుచేస్తున్నాను. Model Actకు అనుగుణంగా మొదట మేము ఆర్డినెన్స్ తెచ్చాము. దానిని రీప్లేస్ చెయ్యడానికి అసెంబ్లీలో పెట్టాము. మిగిలిన యూనివర్సిటీలకు సమానంగా ఉండాలని, పాత పద్ధతిలో అమెండ్‌మెంట్స్ తెచ్చాము. ఏ కన్‌ఫ్యూజన్ ఇందులో లేదని తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Let's not continue the whole thing again. మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. Let us not continue the discussion again.

శ్రీ నోముల నర్సింహయ్య: సార్, ఇది Notice dated 14.11.2007. అంటే ఎప్పుడు, నిన్నా? అది ఎట్లా సార్? పోనీ, నిన్న అయినా మాకు ఎజెండాతో సర్క్యులేట్ చేశారా? బిల్స్ నిన్న తీసుకున్నాము. మేము చదవకుండా మార్కింగ్ చేస్తామా? మంత్రి గారిని తప్పు పట్టడం లేదు. ఈ బిల్లు వల్ల ప్రయోజనం లేదని అనడం లేదు. నోటీస్‌లో 14.11.2007 అని ఉంది. సర్క్యులేట్ చెయ్యవలసిన బాధ్యత వారిది కాదు, తీసుకోవలసిన బాధ్యత మాది. పది సార్లు బిల్లు తెప్పించాలని చెప్పాము. ప్రత్యేకంగా దీంట్లో రికార్డెడ్‌గా ఉంది. మంత్రి గారు భేషజాలకు పోవద్దని అంటున్నాను.

CHAIRMAN: Let me also advise you. I do not think you should comment because your amendments itself came in the afternoon at 1.00 p.m.

**OFFICIAL AMENDMENT TO CLAUSE-56:**

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move:

In Clause 56 (6) **substitute** with the following:

"(6) Research and extension Council may make regulations, for,-

{i} Constitution of Zonal Councils and working groups for various related disciplines in research stations and extension centres.
{ii} Monitoring and evaluation of research and extension programmes.
{iii} Functioning of different research and extension programmes.

{iv} Integration of research, extension and teaching.
{v} Training programmes for various functionaries involved in Horticultural development.
{vi} Conferring distinctions and awarding prizes to the farmers and others who contributed for the development of horticulture.
{vii} Any other purpose envisaged in the objects of the University relating to research and extension.

CHAIRMAN: Amendment moved. The question is:

In Clause 56 (6) **substitute** with the following:

"(6) Research and extension Council may make regulations, for,-

{i} Constitution of Zonal Councils and working groups for various related disciplines in research stations and extension centres.
{ii} Monitoring and evaluation of research and extension programmes.
{iii} Functioning of different research and extension programmes.
{iv} Integration of research, extension and teaching.
{v} Training programmes for various functionaries involved in Horticultural development.
{vi} Conferring distinctions and awarding prizes to the farmers and others who contributed for the development of horticulture.
{vii} Any other purpose envisaged in the objects of the University relating to research and extension.

(PAUSE)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause 56 as amended do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and Clause 56 as amended was added to the Bill.

**<u>CLAUSES 57-62</u>**

MR.CHAIRMAN: The question is:

"That Clauses 57-62 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and ClauseS 57 to 62 were added to the Bill.

**<u>OFFICIAL AMENDMENT, NEW CLAUSE - 63</u>**

CHAIRMAN: The question is:

Add the following as Clause 63:

"63. The Andhra Pradesh Horticultural University Ordinance, 2007 is hereby repealed."

(PAUSE)

The motion was adopted and the amendment was carried.

MR.CHAIRMAN:The question is:

“That New Clause-63 do stand part of the Bill.”

(PAUSE)

The motion was carried and New Clause-63 was added to the Bill.

**<u>CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:</u>**

MR.CHAIRMAN: The question is:

“That Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was carried and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.”

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move:

“That the Andhra Pradesh Horticultural University Bill, 2007 (L.A.Bill No.23 of 2007) be passed.”

MR.CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Horticultural University Bill, 2007 (L.A.Bill No.23 of 2007) be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was Passed.

శ్రీ నోముల నర్సింహయ్య: బిల్లులకు ఈ మధ్యన మీరే ఛైర్‌లో ఉంటున్నారు. ఇన్ని క్లాజెస్‌తో ఏ బిల్ అయినా ఉందా? నేనైతే ఎప్పుడూ చూడలేదు.

ఛైర్మన్: దాని రీజన్స్ మంత్రి గారు చెప్పారు కదా!

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రి గారిని నేను తప్పు పట్టడం లేదు. ఆయనకు కూడా తెలియాలి. ఆయన అర్థం చేసుకోవాలి. బిల్లుతోపాటు పెట్టేస్తే పోయేది. ప్రింటింగ్‌కి ఇబ్బంది పడితే ఎట్లా?

సా. 6-00

(INTERRUPTIONS FROM SRI G.KISHAN REDDY,MEMBER, BJP)

MR.CHAIRMAN: I would like to reiterate once again. Kishan Reddy garu, when the House re-assembled, an announcement was made stating that all the Papers were circulated and amendments were placed in the well of the House for everybody to take. It was there. I have verified that. That is not the responsibility of the Minister.మీరు దానిగురించి ఇప్పుడు అబ్జెక్ట్ చేస్తే ఎట్లా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, హైదరాబాదు రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో హార్టికల్చర్ కోర్సు నడుస్తుంది. దానిని కాలేజీగా అప్‌గ్రేడ్ చేయమని ఇంతకు ముందు చెప్పారు. It is under consideration of the Government.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు నేను ప్రస్తావిస్తున్నది మనకందరికీ సంబంధించిన విషయం. ఇది చట్టసభ కావున చట్ట సభలో అన్ని విషయాలు కూలంకషంగా చర్చించాలి. మంత్రిగారు మమ్మల్ని మీరు ఇంటి దగ్గర స్టడీ చేసి రావడంలేదని, ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తున్నారని అంటున్నారు. ఇది మనందరికీ సంబంధించిన విషయం కావున మీరు కూడా ఆలోచించండి. మేం స్టడీ చేసి వస్తున్నాం. కావున బిల్లుపై కూలంకషంగా చర్చించేందుకు మీరు అవకాశమివ్వాలి. సభలో మంచి చెడ్డలు చర్చించి ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తాం తప్ప మాకు వేరే ఉద్దేశం లేదు కావున అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

Let us club the Bills 24 and 25.

**THE ANDHRA PRADESH METROPOLITAN PLANNING COMMITTEE BILL, 2007 (L.A.BILL NO.24 OF 2007)**

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Metropolitan Planning Committee Bill, 2007 be taken into consideration."

MR.CHAIRMAN: Motion moved.

SRI KONERU RANGA RAO: అధ్యక్షా, ఇంకొక బిల్లు కూడా ఉంది. అందుచేత అది కూడా మూవ్ చేస్తాను.

**THE ANDHRA PRADESH MUNICIPAL LAWS (AMENDMENT) BILL, 2007 (L.A.BILL NO.25 OF 2007).**

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2007 be taken into consideration."

MR.CHAIRMAN: Motion moved.

# చట్టబద్ధ తీర్మానము

## 1. 2007, ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రణాళిక కమిటి ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.13) (నిరాకరిస్తూ)

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Metropolitan Planning Committee Ordinance, 2007 (A.P.Ordinance No.13 of 2007) promulgated by the Governor on 18th October, 2007."

MR.CHAIRMAN: Statutory Resolution moved. The question is:

"That this House disapproves the Andhra Pradesh Metropolitan Planning Committee Ordinance, 2007 (A.P.Ordinance No.13 of 2007) promulgated by the Governor on 18th October, 2007."

(PAUSE)

The Statutory Resolution was lost.

## 2. 2007, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు (సవరణ) ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.12) (నిరాకరిస్తూ)

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2007 (A.P.Ordinance No.12 of 2007) promulgated by the Governor on 18th October, 2007."

MR.CHAIRMAN: Statutory Resolution moved. The question is:

"That this House disapproves the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2007 (A.P.Ordinance No.12 of 2007) promulgated by the Governor on 18th October, 2007."

(PAUSE)

The Statutory Resolution was lost.

## ప్రభుత్వ బిల్లులు

## 2. 2007, ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రణాళిక కమిటి బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.24)

## మరియు

## 3. 2007,ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు (సవరణ)బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.25) (ఆమోదించబడినవి)

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Metropolitan Planning Committee Bill, 2007 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was Considered.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2007 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was Considered.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ ప్లానింగ్ ఆర్డినెన్స్ 2007 జారీ చేయడానికి గల ఉద్దేశాలు, కారణాలను వివరిస్తాను. మెట్రోపాలిటన్ ఏరియా అభివృద్ధి, ప్రణాళిక ముసాయిదా తయారుచేసిందును మరియు వాటికి సంబంధించిన విషయాలకొరకు మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ ఏర్పాటుచేయుటకు ఈ ఆర్డినెన్స్ జారీచేయడమైంది. కేంద్ర ప్రభుత్వ పథకం జెఎన్ఎన్‌యూఆర్ఎం కింద రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా కొన్ని సంస్కరణలు తీసుకరావాల్సిన అవసరం వచ్చింది. 74వ రాజ్యాంగ సవరణ 1992లో ఉద్దేశించిన వికేంద్రీకరణ చర్యల్లో భాగమే ఈ మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీల ఏర్పాటు. అయిదు సంవత్సరాల కాలంలో సంస్కరణలు అమలు చేయడానికి మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖతో 27.3.2006న ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పట్టణాబివృద్ధి మంత్రిత్వ శాఖతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకొన్న అవగాహనను అనుసరించి 2008 మార్చి నాటికి వాటికి ప్రతి మెట్రోపాలిటన్ ప్రాంతంలోను మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీలు ఏర్పాటుచేయవలసి ఉంది. మెట్రొపాలిటన్ ప్లానింగ్ కమిటీ ఏర్పాటుచేయడానికి మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ చట్టాన్ని రూపొందించడం జరిగింది. 29.9.2006వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో 2008 మార్చి నాటికి మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీలు ఏర్పాటుచేయాలని మంత్రివర్గం తీర్మానం చేసింది. జెఎన్ఎన్‌యూఆర్ఎం కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం పైన పేర్కొనబడిన నిర్ణీత కాలవ్యవధి గల నిర్ణయాలను దృష్టిలో ఉంచుతూ శాసనసభ సమావేశంలో లేనందున గవర్నర్ గారిచే ఆర్డినెన్స్ పాస్ చేయడం జరిగింది. కనుక అప్పుడు ఈ విషయాన్ని మంత్రిమండలి సమావేశంలో ఉంచుతూ ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి మెట్రోపాలిటన్ ప్రాంతంలో మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర

గవర్నర్‌గారిచే ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ కమిటీ ఆర్డినెన్స్ 2007 ను జారీ చేయడం జరిగింది. దాని స్థానంలో ఈ బిల్లును ప్రపోజ్ చేయడం జరిగింది. కావున ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ లాస్ అమెండ్‌మెంట్ 2007 జారీ చేయడానికి గల కారణాలు, ఉద్దేశాలను వివరిస్తాను. ఐఎస్ఐ మార్కులేని మినరల్ వాటర్ ప్యాకేజ్‌డ్ కింద రాష్ట్రంలో కొన్ని యూనిట్లు తయారుచేసి సరఫరా చేయుచున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు 11.8.2006వ తేదీన రిట్ పిటీషన్ నం. 11128/2006న వెలువరించిన ఉత్తర్వులను అనుసరించి ఐఎస్ఐ ధృవీకరణలేని ప్యాకేజ్‌డ్ బాటిల్స్‌లోని నీరు సురక్షితం కాదని, ప్రజలు వాటిని తాగవద్దని అన్ని స్థానిక మరియు ఇంగ్లీష్ దినపత్రికల్లో ప్రకటన ఇవ్వడం జరిగింది. తరువాత ఐఎస్ఐ మార్కులేని మినరల్ వాటర్ యూనిట్లను మూసివేసేందుకు ఆదేశాలు జారీచేయడమైంది. హైకోర్టు ఉత్తర్వులను పురస్కరించుకొని రాష్ట్రంలోగల అన్ని స్థానిక సంస్థల పరిధిల్లోని 299 ప్యాకేజ్‌డ్ త్రాగునీటి యూనిట్లలో 254 యూనిట్లను మూసివేయడం జరిగింది. ఇరవై యూనిట్లు మాత్రమే భారత ప్రమాణాల బ్యూరో అనగా బీఐఎస్ నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందినట్లు తెలుస్తుంది.

సా.6.10

29.09.2006 నాడు గౌరవ రాష్ట్ర హైకోర్టు వారు రిట్ పిటీషన్ నెం.1128/2006 లో ప్యాకేజ్‌డ్ వాటర్ తయారు చేస్తున్న యూనిట్లు తప్పనిసరిగా లైసెన్సు తీసుకొనేందుకు గాను హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు , 1955 మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ యాక్టు, 1965 లను సవరించేందుకు కావలసిన శాసనపరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలసిందిగా ఆదేశించియున్నారు. తదనుగుణంగా హైదరాబాదు మునిసిపల్ యాక్టు, 1955 లోని సెక్షన్ 2 మరియు 523 షెడ్యూలు 9 యొక్క పార్టు 14 మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ యాక్టులోని సెక్షన్ 263 మరియు 270 మరియు షెడ్యూలు 4 లో ఐటమ్ ను సవరించినందుకు మరియు HMC Act లోని సెక్షన్ 522 ని APM యాక్టు లో పొందు పరిచేందుకు నిశ్చయించడమైనది. దీని వల్ల లైసెన్సులు లేకుండా పాకెట్ డ్రింకింగ్ వాటర్ అమ్మకం జరుగకుండా, చట్టవిరుద్ధమైన వ్యాపారం జరుగకుండా నిరోధించవచ్చును. హైకోర్టు వారి ఆదేశాలకు అనుగుణంగా పై నిర్ణయాలను వెంటనే అమలు పరచాలని నిర్ణయించటం, ఆనాటికి శాసన సభ సమావేశంలో లేక పోవటం వలన రాష్ట్ర గవర్నర్ గారిచే 'ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ లా' స్ అమెండ్‌మెంట్ అర్డినెన్సు 2007 'ఎపి' ఆర్డినెన్సు నెం.12/2007 న జారీ చేయడమైనది. ఆ ఆర్డినెన్సు స్థానంలో ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. కాబట్టి ఈ బిల్లును సభ ఆమోదించ వలసిందిగా గౌరవ సభ్యులను కోరడమయినది.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, బిల్లు 24 గురించి మంత్రిగారు చెప్పిన మాటలు చాలా గొప్పగా ఉన్నాయి. కేంద్రంలో చేసుకున్న అవగాహన ప్రకారం ఈ బిల్లును తీసుకు వచ్చినట్టు గా చెప్పారు. దీని ప్రధాన ఉద్దేశాలు సంస్కరణలు అమలు చేయడానికి. అదే విధంగా అధికార వికేంద్రీకరణ కోసం ఉద్దేశించబడినది అని చెప్పారు. కానీ ఈ బిల్లు యొక్క స్వరూపం చూస్తే మన ఉద్దేశాల కనుగుణంగా లేవని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ముఖ్యంగా ఈ బిల్లులో ఈ మెట్రో పాలిటన్ ప్లానింగ్ కమిటీలో అసలు ఎంత మంది మెంబర్లు ఉంటారో దీనిలో చెప్పలేదు. మెంబర్లుగా ఉండటానికి అర్హత ఏంటనేది నిర్ణయించలేదు. ముడింట రెండవ మంతు సభ్యులను మెట్రోపాలిటన్ ఏరియా, మున్సిపాల్టీలు లేదా పంచాయితీల నుంచి ఎన్నుకోవటానికి అని పెట్టారు. అంటే మిగతా 1/3 వంతు ప్రభుత్వం నామినేట్ చేయాలనే

ఉద్దేశంగ స్పష్టంగా కనపడుతున్నది. ఇది కేవలం అలంకార ప్రాయమో రాజకీయంగా పునరావాస కేంద్రంగానో ఉండే విధంగానే ఉంది తప్ప మంత్రిగారు చెప్పినట్లు అధికార వికేంద్రీకరణ చేసే విధంగా లేదని దీని ద్వారా స్పష్టం అవుతున్నదని నేను తెలియచేస్తున్నాను. దీనిలో మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ యొక్క ఫంక్షన్లు చూస్తే వీటి ఛైర్మను, వైస్ ఛైర్మన్ లను గవర్నమెంట్ అపాయింట్ చేస్తుందని చెప్పారు. దీనిలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఉంటారు. అటు పంచాయితీల పరంగా గానీ, మునిసిపాలిటీల పరంగా గానీ, కార్పొరేషన్ల పరంగా గానీ వీళ్ల ద్వారా ఛైర్మన్ ఎన్నిక కాబడితే బాగుంటుంది తప్ప గవర్నమెంట్ నామినేట్ చేసే సాంప్రదాయం వల్ల సాధించేది ఏమీ ఉండదు. దీనిలో ఎన్నిక కాబడిన సభ్యులకు 5 సంవత్సరాల కాల పరిమితి పెట్టడం జరిగింది. ఈ కమిటీకి ఎక్కడా అధికారాలు ఇవ్వక పోవడం దురదృష్టకరం. అధికారాలు ఇవ్వకుండా ఏ విధంగా వికేంద్రీకరణ చేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను. కేవలం దీనిలో రెవ్యూ చేసే అధికారం తప్ప దానికి కావలసిన చట్టబద్ధమైన ఒక ప్రతిపత్తి గానీ, నిధులు గానీ, అధికారాలు గానీ లేవు. ఏ విధంగా వాళ్లు రివ్యూ చేయడం తో పాటు స్పష్టంగా చర్యలు తీసుకునే అవకాశాలు ఏంటనేది ఎక్కడ కూడా ఈ బిల్లులో స్పష్టంగా లేక పోవటం దురదృష్టకరం. ఇది కేవలం గవర్నమెంటుకి ఒక సబ్సిడియరీ గా పనిచేసే విధానంగా బిల్లులో చెప్పారు తప్ప దీన్ని ఒక స్వయం ప్రతిపత్తిగా ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేసేందుకు అనుగుణంగా ఎక్కడ కూడా దీనిలో ప్రస్తావన లేకపోవడం చాలా దురదృష్టకరం. మెట్రోపాలిటన్ కమిటీలో ఎక్కడ కూడా ఎక్స్‌పర్ట్సను ఇన్వాల్వ్ చేయలేదనే విషయాన్ని మంత్రిగారు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా తెలియచేస్తున్నాను. మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీలు వేసినపుడు ఎన్నో అవసరాలు ఉంటాయి. మంచినీరు, రోడ్లు, ఫ్లై ఓవర్‌లు, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ మొదలైన అవసరాలు ఉంటాయి. ఈ కమిటీల్లో ఎక్స్‌పర్ట్సని ఇన్‌వాల్వ్ చేయలేదు, మెంబర్లుగా ఎవరు ఉంటారు? ఎంత మంది ఉంటారు? అనేది ఎక్కడా చెప్పలేదు. కేవలం 2/3 మెంబర్లను ఎన్నుకొంటారు అని చెప్పారు తప్పితే మొత్తం ఎంత మంది మెంబర్లు ఉంటారు. ఈ మెంబర్లలో 1/3 వంతు ప్రభుత్వం నామినేట్ చేసే వాళ్లలో ఎవరికి మెంబర్లుగా నియమించడానికి కనీస అర్హత ఏమిటి? ఏ విధంగా ఎన్నుకొంటారు అనేది ఎక్కడ కూడా బిల్లులో లేదు. ఈ బిల్లు అస్పష్ట రూపంలో ఉన్నది. బిల్లులో ప్రభుత్వానికే సర్వాధికారాలు ఉండే విధంగా రూపొందించారు. ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రభుత్వం నిర్దేశించిన పనులు చేయటానికే ఈ కమిటీ ఉంది తప్పితే మంత్రి గారు చెప్పిన సంస్కరణలు, అధికార వికేంద్రీకరణ ఏవీ లేవని నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. మనం ఆశించిన విధంగా ఈ బిల్లు లేదు. కావున దీనిలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశ పెడుతూ ఆనాడు శాసన సభ సమావేశాలు జరగటం లేదు కాబట్టి ఆర్డినెన్సు ద్వారా దీన్ని తీసుకు వచ్చామని చెప్పారు. మంత్రిగారు అధికార వికేంద్రీకరణ అని చెప్పారు కానీ కేంద్రీకరణ చేస్తునట్లు ఈ బిల్లులో కనబడుతున్నది. వికేంద్రీకరణ అని చెబుతూ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను మేము నామినేట్ చేస్తామని చెబుతున్నారు. నేరుగా జరిగేఎన్నికలను తీసివేసి అసలుకే పంగనామాలు పెట్టారు. ఇది చాలా అన్యాయం. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకొనేటట్లుగా ఉండవలసిన దాన్ని తీసివేసి పరోక్ష పద్ధతి పెట్టారు. ఛైర్మన్‌ను ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది అని చెబుతున్నారు. ఇది ఎక్కడి దౌర్భాగ్యం, ఎన్నుకోవలసిన వాళ్ల చేత ఎన్నుకోబడాలి. కౌన్సిలర్ లచే ఎన్నుకోబడనీకుండా ప్రభుత్వం నామినేట్ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ప్రభుత్వానికి చాలా మెజారిటీ ఉంది, ప్రజల సపోర్ట్ ఉంది, మరి ఎందుకు బలహీనులు అవుతున్నారు? ఎందుకు ఇలాంటి బిల్లులు ప్రవేశపెడుతున్నారు? ప్రభుత్వం చేసే ఈ పని వల్ల వారి కాళ్ల క్రింద మన్ను కరిగి పోతున్నట్లు, అధికారం దూరమవుతున్నట్లు వారికి అనిపించి ఇలాంటి

పనులు చేస్తున్నారు. ఇటువంటి బిల్లులు ప్రవేశ పెట్టిన ఏ ప్రభుత్వం నిలబడలేదు. మీ పరిస్థితి కూడా అంతే. కాబట్టి ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే మీరు ప్రజాస్వామ్య పద్ధతిలో రండి, ప్రజలచే ఎన్నుకోబడే పద్ధతిని తీసివేసి ఛైర్మన్ ను మీరే నామినేట్ చేసేందుకు మీరు అవలంబిస్తున్న విధానాన్ని మా పార్టీ తరుపున వ్యతిరేకిస్తున్నాము. మీరు ఈ రోజు హైదరాబాదును గ్రేటర్ హైదరాబాదుగా మార్చివేసారు. దానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు అన్ని చోట్ల IAS ఆఫీసర్లను నింపి వేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల ప్రజలకు లాభం జరగడం లేదు, పనులు జరగడం లేదు. ఎక్కడా మాట వినేవారు లేరు. అంతా బ్యూరోక్రసీ నడుస్తున్నది. ప్రభుత్వానికి అండదండలు ఉండే వారితో, మీ చెప్పుచేతుల్లో ఉండే వారితో నింపివేస్తున్నారు. రేపు ఎన్నికలు జరిగినప్పుడైనా విషయం అంతా బయట పడుతుంది. ప్రభుత్వం వీలయినంత వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోవాలి తప్ప నామినేట్ చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలి. ప్రజలు ఎవరు ఎన్నుకొంటే వారిచే పాలన జరిగేట్లుగా చూడాలి తప్ప అధికారాన్ని హస్తగతం చేసుకునే పద్ధతిలో బిల్లులు తీసుకు రావడం మంచిది కాదు. ఈ పద్ధతి మార్చుకోవాలని నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

సా. 06.20

చైర్మన్ ః రంగారెడ్డి గారు చెప్పండి. మీరు మైకు యూజ్ చేయండి.

శ్రీ జె. రంగారెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు 73 మరియు 74 రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారంగా ఈ బిల్లు తీసుకురావడం నేను స్వాగతిస్తున్నాను. కానీ ముఖ్యంగా ఈ ప్లానింగ్ కమిటీకి మహానగర ప్లానింగ్ కమిటి అని చాలా గొప్ప పేరు పెట్టారు. ఆ మహానగర ప్లానింగ్ కమిటీకి తగిన విధంగా విధులుగాని, నిధులుగాని వుండాలి. పేరు పెట్టినంత మాత్రాన సమగ్రంగా అభివృద్ధి కావడానికి అవకాశం వుండదు. ఈ కమిటి ఎన్నికయ్యేటువంటి పద్ధతి కూడా సరిగా లేదు. ఎందుకంటే ఎన్నికైనటువంటి చైర్‌పర్సన్స్ వాళ్లంతా మెంబర్సుగా వస్తారు. పార్లమెంటు సభ్యులుగాని, ఎమ్ఎల్‌సిలుగాని, ఎమ్ఎల్‌ఏలు కాని అందరు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా వుంటారని చెప్పారు. కానీ చైర్మన్, వైస్ చైర్మన్, అట్లాగే ఇతర సభ్యులను కూడా ప్రభుత్వం నామినేట్ చేస్తుందని చెప్పి మరి దీంట్లో పేర్కొనడం జరుగుతుంది. ఎన్నికైన వారి నుండే చైర్మన్ గాని, వైస్ చైర్మన్‌గాని దానికి ఎన్నికైతే బాగుంటుందని చెప్పి నా సూచన. ఎందుకంటే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఇతర సంస్థల నుంచి ఏ విధంగానైతే ఎన్నిక అవుతున్నారో అదే విధంగా ఆ ఎన్నికైన వారి నుండే చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక జరిగినట్లైతే న్యాయంగా వుంటుంది. ఈ విషయంలో ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా మహిళలు, ఎస్‌సి, ఎస్టీలు ఇంతమంది అని రిజర్వేషన్లు కూడా దీనిలో పేర్కొనలేదు. సభ్యుల్లో మహిళలు ప్రత్యేకంగా ఇతర వర్గాల నుంచి ఇంతమంది వుండాలని పేర్కొనలేదు. మంత్రిగారు ఈ మధ్యే చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్నటువంటి ఆఫీసులు గాని, ప్రభుత్వ ఆస్తులు గాని ఏవైతే వున్నాయో వాటి తాలూకు వెయ్యి కోట్ల రూపాయలు బకాయిలు, పన్నులు మన రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాలని చెప్పడం జరుగుతూ వుంది. మరి ఆ వెయ్యి కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మీద ఎందుకు బలమైన ఒత్తిడి తీసుకుని వచ్చి వసూలు చేయలేకపోతున్నారు అనేటువంటిది ఆలోచించాల్సిన అవసరం వుంది. పేర్లు ఏవి పెట్టినా కూడా వీటిని సమర్థవంతంగా వాటి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి ఆ రకంగా సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కావలసినటువంటి పద్ధతిలో ఈ కమిటీ వుంటే ప్రజలందరూ హర్షిస్తారు. కానీ కమిటీలు వేయడం వరకే గొప్ప గొప్ప పేర్లు పెట్టి, వాటికి పూర్తి స్థాయిలో నిదులు లేకుండా, విధులు లేకుండా, కనీసం వాటికి నిదులు ఏవిధంగా వస్తాయో కూడా చెప్పలేదు. నిధులు ఎక్కడ నుండి వస్తాయి? కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంటు ఏంది? రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంటు ఏంది? ఆ నిధులు ఎట్లా

సమకూర్చుకుంటారు? ఆ ప్రణాళికా బోర్డు విదులేంటి? కేవలం రెవ్యూ చేయడం వరకేనా, రెవ్యూ చేయడం వరకే అయితే చాలా కమిటీలు వున్నాయి. రివ్యూ చేయడం వరకే అయితే ఈ మహానగర ప్లానింగ్ కమిటీ అని ఇంత గొప్ప పేరు పెట్టనవసరం లేదు. ఈ మహానగర ప్లానింగ్ కమిటీ పరిధిలోకి వచ్చే అన్ని ప్రాంతాలు, అన్ని స్లమ్ ఏరియాలు కూడా సమగ్రంగా అభివృద్ధి కావడానికి కావలసిన నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చి, అట్లాగే స్థానికంగా సమకూర్చుకుని ఆ రకంగా అభివృద్ధి చేసినట్లైతే ఈ మహానగర ప్రణాళికా కమిటి అంటే దానికి ఒక అర్థం వుంటుంది. ప్రజలు హర్షిస్తారు. ఆ విధంగా దీన్ని తీసుకురావాలని చెప్పి ప్రత్యేకంగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా దీని విషయంలో సెలక్ట్ కమిటీలో కొంచెం టెక్నికల్‌గా ఆలోచించే వాళ్లు, దీనిపైన ఎక్స్‌పీరియన్స్ వున్నటువంటి వాళ్లు వున్నారు. అవసరం అనుకుంటే కొంత టైము తీసుకుని వాళ్ల ముందు పెట్టి వాళ్ల అభిప్రాయాలను సూచనలను తీసుకుని ఫైనల్ చేసుకుని ఈ బిల్లు ఆ విధంగా పాస్ చేసుకుంటే బాగుంటుందని సూచిస్తున్నాను. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని గౌరవ మంత్రిగారు తొందర పడకుండా కాస్త సమగ్రంగా అందరి సూచనలను అభిప్రాయాలను, తీసుకుని ఇంకా సమర్థవంతంగా, శక్తివంతంగా అభివృద్ధి కావడానికి కావలసినటువంటి పద్ధతుల్లో ఈ ప్రణాళికా కమిటీ బిల్లు వుంటే బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

అదే విధంగా రెండవ బిల్లు వాటర్ సప్లైకి సంబంధించింది. పర్మిషన్ తీసుకుని వాటరు తయారు చేయడంగాని, అమ్మడం గాని మంచిదే. దానితో పాటు మీటర్లు పెట్టే పద్ధతి. ఈ మీటర్లు పెట్టి ప్రజల మీద అదనంగా భారం వేసే పరిస్థితి మాత్రం తీసుకురావద్దు. ఇప్పటికే పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతూ వున్నారు. కాబట్టి మీటర్లు పెట్టే పద్ధతి మాత్రం ఏ పరిస్థితిలో కూడా తీసుకురావద్దు. దయచేసి వద్దు. లైసెన్సులు తీసుకుంటున్నారు మరి వాటి మీద ఆజమాయిషి ఏంది? లైసెన్సులు తీసుకున్నంత మాత్రాన ఉపయోగం లేదు. వాటి మీద సరియైన ఆజమాయిషి లేక ఎవరు పడితే వాళ్లు ఎంబ్లెం వేసుకుని, ముద్ర వేసుకుని ఇష్టం వచ్చినట్లుగా ఇవాళ నీళ్ల వ్యాపారం చేస్తున్నారు. కాబట్టి లైసెన్స్ ఇవ్వడమే కాకుండా వాళ్ల మీద ఖచ్చితమైనటువంటి సూపర్ విజన్ వుండాలి. అవిధమైన పద్ధతులు వుంటే ఉపయోగంగా వుంటుంది. అట్లాగే మీటర్లు పెట్టే విషయంలో కూడా ఏ మాత్రం ఆ రకమైనటువంటి ఆలోచన చేయకుండా, ప్రజలకు ఇబ్బంది పెట్టనటువంటి పద్ధతుల్లో వాటర్ సప్లైకు సంబంధించిన బిల్లు కూడా తీసుకురావాలని మేము సూచిస్తున్నాము.

మిస్టర్ చైర్మన్ : నాజర్ వలి గారు.

శ్రీ షేక్ నాజర్ వలి (విజయవాడ – వెస్ట్): అధ్యక్షా, మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటి ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమైన విషయం. అందులో ప్రజాప్రతినిదులకు 2/3 వ వంతు వుండాలనేది తెలియజేశారు. అందులో మళ్లా చైర్మన్‌ను ప్రభుత్వం వారు ప్రత్యేకంగా కేటాయించి, నామినేట్ చేస్తామని అంటున్నారు. అది సరైంది కాదు. ఎందుకంటే అందులో అనుభవజ్ఞులైన వారిని నియమించడమనేది సక్రమైన పరిస్థితి. అలాగే మెట్రోపాలిటన్ నగరం ఏర్పడిన తరువాత అనేక సమస్యలు వున్నాయి, అనేక అభివృద్ధి చేసే కార్యక్రమాలను నిర్వహించవలసిన అవసరం వుంది. కాబట్టి దానికి నిధులు ఎక్కడ నుంచి మంజూరు చేస్తారు? కేంద్ర ప్రభుత్వమా లేక రాష్ట్ర ప్రభుత్వమా ? లేదా దానికి కొన్ని ప్రత్యేకమైన నిధులను కేటాయించి అధికారాలను యివ్వవలసిన అవసరం వుంది. అనేక మంది ఎక్స్‌పర్ట్స్ వున్నారు, పర్యూ్య చెయ్యండి, వారి సలహాలను కూడా తీసుకోండి అని అన్నారు. సలహాలు తీసుకోవడం కాదు. ఆ ఎక్స్‌పర్ట్స్ ఎవరైతే ఉన్నారో, వారిని శాశ్వత సభ్యులుగా ఆ కమిటీలో వేయడం వల్ల వారు దాని మీద శ్రద్ధ పెట్టి, దానిని అభివృద్ది చేయడానికి, సలహాలు యివ్వడానికి, దానిని ముందుకు తీసుకు వెళ్లడానికి అనేకమైనటువంటి సూచనలు ఇవ్వడమనేది

జరుగుతుంది. ఆ పద్ధతుల్లో ఈ మెట్రోపాలిటన్ కమిటీని ముందుకు తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవాలి , మీరు ఎన్ని కమిటీలు వేసినప్పటికి దానికి అవసరమైనటువంటి నిధులను మంజూరు చేయాల్సిన అవసరం వుంది. దానికి ఇవాళ పంచవర్ష ప్రణాళికలు చాలా వున్నాయి. కమిటీలు వేయడం కాదు, వేసిన తరువాత వాటిని అమలు చేయడానికి చర్యలు తీసుకునే విషయంలో మన పాత్ర వుండాలి తప్పితే, ఊరికే పంచవర్ష ప్రణాళికలు వేసి కమిటీలను గాలికి వదిలేస్తే సరిపోదు. దానికి కొన్ని ప్రత్యేకమైన గ్రాంటులను, అధికారాలను యివ్వవలసిన అవసరం వున్నది, అప్పుడే ప్లానింగ్ కమిటీ ముందుకు వెళ్లడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను.

సా .6.30

పంచవర్ష ప్రణాళికలు అనేకమున్నాయి. వాటిని వేయడం కాదు, వేసిన తరువాత వాటిని అమలు చేయడానికి చర్యలు తీసుకోవడంలో మన పాత్ర ఉండాలి తప్ప. ఊరికే కమిటీలను, పంచవర్ష ప్రణాళికలను వేసి వాటిని గాలికి వదిలి వేస్తే, సరిపోదని తెలియజేస్తూ. దాని మీద ఒక ప్రత్యేకమైన గ్రాంట్లను, కొన్ని అధికారాలను ఇవ్వాల్సిన అవసరమున్నది. అప్పుడే, ప్లానింగ్ కమిటీ ముందుకు వెళ్లడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. అలాగే మినరల్ వాటర్ గురించి చెప్పారు. ఇవ్వాళ మన రాష్ట్రంలో గాని ఎక్కడైనా మినరల్ వాటర్ విషయంలో ఏ కంపెనీ వస్తుందో, ఎవరు తయారు చేస్తున్నారో తెలియడం లేదు. తయారుచేస్తున్న వారికి ఐ.యస్.ఐ మార్కులు వుంటున్నాయా? దానికి హద్దూ పద్దూ లేకుండా ఒక పద్దతి లేకుండా పోయింది. కాబట్టి దాని మీద నిర్దిష్టమైన అధికారులు వుండాల్సిన అవసరం వుంది. ప్యాకేజ్డ్ వాటర్‌కి లైసెన్సు ఫీజు ఉందా? దానికి ఎవరు భాధ్యత వహిస్తారు అనేదాని పై కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ఇవాళ నగరాలలో ఇరవై నాలుగు గంటలు వాటర్ సప్లై చేస్తాం, నీటకి మీటర్లను పెడతామని అంటున్నారు. ఒక గంట రెండు గంటలు సరఫరా చేస్తున్నారు తప్ప 24 గంటలు నగరాలలో నీటి సరఫరా ఉండడం లేదు. కాబట్టి, నీటి మీటర్లనేది సరియైన పద్ధతి కాదు. దానిని ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం వుంది. దాని మీద పెద్ద వ్యతిరేకత వున్నది. నీటి మీటర్ల సమస్యను వెంటనే పరిష్కరించుకోవలసిన అవసరం వుంది. అలాగే ఈ ఐ.యస్.ఐ మార్కు లేనందుకు 154 కంపెనీలను మూసివేసారు. ఇవన్నీ భోగస్ అయినందున ఆ కంపెనీలను మూసి వేసారు? భాధ్యులపై నిర్ధిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. కాబట్టి అలాంటి కంపెనీలను ఎక్కడ నిర్వహించాలి? ఏ ప్రదేశంలో స్థాపించాలి? దానికి ఎలాంటి స్థలం కేటాయించాలి? అనే విషయాల పై ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోని. దానిని అమలు చేయాలి తప్ప, ఎవరికి పడితే వాళ్లకు లైసెన్సులు ఇవ్వడం సరైంది కాదని తమ ద్వారా మనివిచేస్తున్నాను. ఈ బిల్లును నేను స్వాగతిస్తున్నాను.

శ్రీ సయ్యద్ అహమద్ పాషా ఖాద్రి:

جناب احمد پاشاہ قادری: اسپیکر صاحب! یہ Metropolitan Planning Committee کے تعلق سے میں ایم آئی ایم پارٹی کی طرف سے پوچھنا چاہتا ہوں کہ آخر حکومت کو ایسی کیا ضرورت پڑی جو ایسی کمیٹی کی تشکیل دے۔ پھر آرٹیکل 74 کا حوالہ دیا گیا۔ وہ آرٹیکل کیا ہے؟ وہ بھی پورے ممبرس کو circulate کرنا چاہئے تھا تا کہ وہ اس کو بھی study کرسکیں اور معلوم کرسکیں۔ آج بلدیہ کا یہ حال ہے کہ جو بھی پلان بنتا ہے، وہاں سے پاس ہو کر گورنمنٹ کو جاتا ہے، لیکن یہ کمیٹی بنانے کے بعد آخر اس سے کیا فائدہ ہوگا؟ اور پھر عوام کے جو منتخب نمائندے ہوں گے، وہ نمائندے 2/3rd کو منتخب کریں گے اور باقی گورنمنٹ کی طرف سے مسلط ہوں گے۔ تو آخر ان کی تعداد کیا ہے؟ یہ کتنے لوگوں کی کمیٹی ہے، کتنے عوامی نمائندے منتخب کریں گے اور کتنے گورنمنٹ مسلط کرے گی؟ میں بھی 1986 سے 1991 تک بلدیہ کا سابقہ کاؤنسلر تھا، آج بھی جو Planning Committee ہے، جو کام آپ کے آفسرس کرتے ہیں، گورنمنٹ کو approval دے کر بھیجتے ہیں۔ آپ اندازہ کیجئے، Planning Committee میں جن لوگوں کو عوام منتخب کرتے ہیں، یعنی چیرمین اور میر، وہ Special Invitee رہیں گے، یہ تو سراسر عوام منتخب کرنے والے نمائندوں کی توہین ہے، اور پھر یہ جو میر یا چیرمین ہیں، ان کو اس میں Special Invitee کے طور پر بتایا گیا ہے، یہ تو سراسر غلط بات ہے، اور پھر یہ بات ہے کہ گورنمنٹ کی جو کمیٹی بنتی ہے، اس میں آپ جو منتخب کریں گے یا مسلط کریں گے، وہ پارٹی کے لوگ ہوں گے، جیسا کہ Indiramma Programme ہے، بے روزگاروں کو روزگار دلانے کا ایک دروازہ کھولنا چاہتے ہیں۔ Indiramma Programme گورنمنٹ کا ہے، لیکن کانگریس کے پورے ورکرس کو اس میں چیرمین بنادیا گیا ہے۔ آج ہمارے ایم آئی ایم کے لوگوں کو کیوں چیرمین نہیں بنایا گیا، دوسری جماعتوں کے لوگوں کو کیوں نہیں بنایا گیا، ایسا دکھائی دے رہا ہے کہ یہ concerned MLA کی توہین ہے کہ اسکو ممبر بنا کر Indiramma میں پارٹی کے ورکر کا چیرمین! اب اس میں بھی یہی دکھائی دے رہا ہے کہ یہ بے روزگاروں کو روزگار دلانے کا ایک دروازہ ہے۔ آپ اندازہ کیجئے، منتخب نمائندے جن کو پبلک سیلکٹ کرتی ہے، ان کی توہین ہے۔ گریٹر حیدرآباد بنا کر یہ کمیٹی بنائی جارہی ہے۔ ہم بارہا کہہ چکے ہیں کہ گریٹر حیدرآباد مت بنائیے۔ آج حیدرآباد کو گریٹ ہی نہیں ملا، ہر طرف تباہی ہے، کچرے کا انبار ہے، لیبر نہیں ہے، لائٹ کا یہ عالم ہے کہ پورا شہر اندھیرے میں ڈوبا ہوا ہے، maintenance کا کوئی کام برابر نہیں ہے، کوئی نیا کام منظور نہیں ہوتا، گریٹر حیدرآباد کا اعلان تو کردیا گیا ہے لیکن sanitation کا اسٹاف نہیں ہے۔ آج بیس سال سے نئے appointments رکے ہوئے ہیں، ہزاروں کی تعداد میں جائدادیں خالی ہیں، لیکن ان کو پر نہیں کیا جاتا۔ کرنے کے کام چھوڑ کر آپ نئے نئے plans بنا رہے ہیں، تو یہ بے روزگاروں کو روزگار دینے کی Planning Committee دکھائی دے رہی ہے۔ اس میں جو پروگرام پیش کیا گیا ہے، اس میں کوئی نئی بات نہیں ہے، اس کی ضرورت ہی نہیں ہے۔ آج بلدیہ میں جو منتخب نمائندے ہوتے ہیں، یا سٹی کے جو لوگ ہوتے ہیں، ان لوگوں کو ہزاروں کی تعداد میں لوگ منتخب کرتے ہیں، لیکن اس کے بعد اس طرح کی کمیٹی بنانا، یہ منتخب نمائندوں کی توہین ہے۔

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, రాజీవ్ గాంధీ పేరున ప్రవేశ పెట్టిన 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం నగరాలలో మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడింది. ఎందుకంటే, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులిస్తుంది. కాబట్టి ఆ నిధులను

ఉపయోగించుకోవాలంటే తప్పకుండా కమిటీ వేసినట్లు ఒక తంతు, ఒక డ్రామ, కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. అంతే వేరే ఉద్దేశం లేదు. జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాం నిధులు తీసుకోవాలంటే. ఈ రకమైన ప్రణాళికా కమిటీ ఉండాలని కేంద్రం నిర్దేశించింది కాబట్టి. ఆ ప్రణాళికా కమిటీలు కూడా 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం వికేంద్రీకరణ జరగాలని కేంద్ర ప్రభుత్వం చెప్పింది గనుక మేము వేశామని చెపుతున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో సుమారు రు.26 వేల కోట్లను మేము ఖర్చు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఏ ఒక్క రోజైనా గతములో వున్న కార్పోరేషన్ యొక్క అనుమతి తీసుకొని ప్రణాళిక చేశారా? లేక ఎన్నికైన శాసన సభ్యుల యొక్క అనుమతితో చేశారా? ఎన్నికైన పార్లమెంటు సభ్యుల యొక్క అనుమతి తీసుకొని చేశారా? హైదరాబాద్ నగరానికి సంబందించిన జి.హెచ్.యం.సి ఏర్పాటు నియంతృత్వంగా వుంది. వందమంది కార్పోరేటర్లుంటే కాంగ్రెస్ పార్టీతో సహా అందరూ వ్యతిరేకిస్తే, మీరు బలవంతంగా జి.హెచ్.యం.సి మా మీద రుద్దారు. రుద్దడమే కాదు, రు.26 వేల కోట్లతో, మీరు ప్రణాళిక కమిటీ ద్వారా ఖర్చు చేస్తున్నామని చెప్పారు. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాజీవ్ గాంధీ ఆశయాలకోసం పనిచేస్తున్నటువంటి ప్రభుత్వం మాది అని మీరు చెప్పుకొంటున్నారు. ఏ ఒక్క రోజైనా ఆ ప్రణాళికకు దేనికి ఎంత నిధులు కేటాయించారు అనేది, కనీసం స్థానికి శాసన సభ్యులను గాని, పార్లమెంటు సభ్యులను గాని కూర్చోపెట్టి ప్లాన్ చేశారా. ఒక్క రోజు కూడా అట్లా చేయలేదు. యం.ఆర్.టి.యస్ ఏర్పాటుకు రు.8,482 కోట్లతో ప్లాన్ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు కొరకు రు.4,600 కోట్లతో ప్లాన్ చేశారు. రేడియల్ రోడ్లకోసం రు.2,027 కోట్లతో ప్లాన్ చేశారు. రోడ్ల అభివృద్ధికి రు.500 కోట్లన్నారు. బి.ఆర్.టియ.స్‌కు రు.409 కోట్ల అన్నారు, అది మధ్యలోనే ఆగిపోయింది. ఈ రకంగా మొత్తం రు.26,165 కోట్లతో ప్లాన్ చేశారు. ఏ ఒక్క రోజైనా ఈ ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం గతములో వున్న కార్పోరేషన్ మాట వినలేదు. ఎన్నికైనటువంటి శాసన సభ్యులనుగాని, శాసన సభ్యులలో ఎక్కువ మంది మీ పార్టీ వాళ్ళు ఉన్నారు, కనీసం మీ పార్టీ వాళ్లను కూడా విశ్వాసంలోకి తీసుకోకుండా ప్లాన్ చేశారు.
సా.6.40

శాసన సభలో మెజారిటి ఒకరు, ఇద్దరు తప్ప మీ పార్టి వాళ్లను కాన్ఫిడెన్సులోకి తీసుకోకుండా ప్లాన్ చేశారా?

(అంతరాయం)

చట్టం గురించి చెబుతున్నారు, చట్టం అంటే ఏమిటి సర్? 74 రాజ్యాంగ సవరణ ప్రకారం అంటే పేపరు మీద రాజ్యాంగ సవరణ ఉంటుంది. ప్రాక్టికల్‌గా ఉంటుందా ,ఉండదా?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఏ విధంగా ఖర్చు పెడుతున్నాము, ఏమి చేశాము, మీకు చెబుదామని, వారు టైమ్ ఇవ్వవలేదు. ఈ చట్టం ద్వారా ఏమేమి అధికారాలు కోరుతున్నారు, ఈ విధంగా మేము ఇవ్వబోతున్నాము అనే దాని మీద చర్చ తప్ప, ఔటర్ రింగ్‌రోడ్డుకు ఇంత లేకపోతే మెట్రోట్రైన్ ఇది, ఇవి ఏమిటండి ఇక్కడ, దీసీజ్ యిర్రెలెవెంటు

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు అర్ధం చేసుకోవాలి, ఏ రకంగా ఖర్చు పెడుతున్నారు,74 రాజ్యాంగ సవరణలో రాజివ్‌గాంధీగారు ఏమి చెప్పారు? ఎంత ఖర్చు పెట్టినా స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో ఇవ్వమని ఆ విధంగా ఎన్నికైన కార్పొరేషన్ ఉన్నప్పుడు అతిగతి నిర్ణయించే బదులు సెక్రటేరియట్‌లో కూర్చొని

మీరు నిర్ణయించారు. శాసన సభ్యులం ఉన్నాము మాకు తెలియకుండా హైద్రాబాదు నగరం ప్లానింగ్ జరుగుతోంది. చట్టం అంటే ఏమిటండీ, స్థానిక సంస్థలకు అధికారాలు ఏమిటి? 74 రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి? ఎన్నికైన ప్రజాప్రతినిధుల నుంచి ఈ ప్లానింగ్ జరగాలి. మీరు బోర్డు పెట్టారు. ఎందుకు ఆర్డినెన్సు తెచ్చారని నేను అడుగుతున్నాను. అక్టోబరు 18, నాడు మీరు ఆర్డినెన్సు తెచ్చారు. మీటింగ్‌కు పిల్చారా అని అడుగుతున్నాను. నన్ను అందులో మీరు మెంబరుగా పెట్టారు. ఆర్డినెన్సు తెచ్చిన తరువాత ఒక రోజున మీటింగ్‌కు పిలవాలి కదా, మీటింగుకు పిలవనడప్పుడు ఆర్డినెన్సు ఎందుకు? ఖాళీగా కేంద్ర ప్రభుత్వానికి చూపించుకోడానికా జెఎన్ఎన్ఆర్ఎం నిధులు రాబట్టుకోవడం కోసం ఈ పనిచేశారని నేను ఆరోపణ చేస్తున్నాను మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను. నిధులు తెచ్చినప్పుడు, మీరు కమిటి వేసినప్పుడు ఆర్డినెన్సు ద్వారా దీనిని తీసుకొని వచ్చినప్పుడు మరి మమ్ములను పిల్చి ఎందుకు ప్లానింగ్ కమిటికి సంబంధించి అటువంటి సమావేశము జరపలేదు? జరపనప్పుడు ఎందుకు ఆర్డినెన్సు తెచ్చారు? ఇప్పటి దాకా ఆగేది వున్నది. ఈ రోజు వరకు మీరు మీటింగ్‌కు పిలవలేదు. ఇక్కడ ఉన్న శాసన సభ్యులకు తెలియదు. ఈ రోజు ప్లానింగ్ చేసినప్పుడు జెఎన్ఎన్ఆర్ఎం క్రింద హైద్రాబాదు కార్పొరేషన్‌లో ఇళ్లు కడుతున్నారు సిబ్బంది లేరు. హౌసింగ్ బోర్డు రద్దు చేశారు. గ్రేటర్ హైద్రాబాదులో ఇంజనరింగ్ స్టాఫ్ 2220 మంది ఉండాలి 436 మంది ఉన్నారు, శ్యానిటేషన్ స్టాఫ్ 1879 మంది ఉండాలి 418 మంది ఉన్నారు. టౌన్ ప్లానింగ్‌లో 533 మంది ఉండాలి 132 మంది ఉన్నారు. గ్రేటర్ హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ హైకోర్టులో ఒక డిక్లరేషన్ ఇచ్చారు, ఏమిటంటే మా దగ్గర సిబ్బంది లేరు, మీరు చెప్పినట్టు టౌన్ ప్లానింగ్ వర్క్సు చూడలేము సిబ్బంది తక్కువ ,ఆయన స్వయంగా హైకోర్టులో చెప్పారు. మీరు ఈ రకంగా ప్లానింగ్ బోర్డు పెట్టుకున్నప్పుడు నిధులు తెచ్చుకున్నప్పుడు క్రింది స్థాయిలో సిబ్బంది లేకపోతే ఈ రోజు చెత్త ఎత్తే దిక్కులేదు. స్ట్రీట్ లైట్సు ప్లానింగ్ లేదు. సరైన సమయంలో శానిటేషన్ చేసిన సిబ్బందికి జీతాలు లేని పరిస్థితి వున్నది. కాబట్టి మీరు 2600 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ప్లానింగ్ చేయండి. ఇది పూర్తిగా స్థానిక సంస్థలకు అధికారాలు బదలాంచే విధంగా ఉండాలి, అభివృద్ధి జరిగే విధంగా ఉండాలి, ఈ రోజు చట్టం చేస్తున్నప్పుడు ఈ రో జు వరకు ఆగలేరా? భవిష్యత్తులో సమావేశం జరుపుతారా, ఈ సమావేశంలో ప్లానింగ్ కమిటిలో ఈ నిధులకు సంబంధించి ప్లానింగ్ చేస్తారా? ఖాళీ చట్టాన్ని పేపర్లో కేంద్ర ప్రభుత్వానికి చూపించడం కోసం చట్టం ఉంటుంది అని మీ ద్వారా చెబుతున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్: అధ్యక్షా, ఈ రోజు నగరాలలో ఆచరణ సాధ్యమైన ప్రణాళికలు రూపొందించి సమగ్రాభివృద్దికి కృషి చేయడానికి ఉద్దేశించి పురపాలకశాఖ మంత్రివర్యులు కోనేరు రంగారావుగారు ప్రవేశపెట్టిన మహానగర ప్రణాళిక కమిటి బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటున్నాను. ఇవాళ గ్రామాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వచ్చి అక్కడ ఉండానికి సరైనటువంటి మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్న సంగతి రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పునర్నిర్మాణ పథకం నుంచి కోట్ల రూపాయలు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న సంగతి సభ్యులందరికి కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 50 వార్డులు మాత్రమే వుండేవి. ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఉత్తరాంధ్రలో ఉన్న శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల నుంచి ప్రజలు వలస వచ్చిన వాళ్లకి సరైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని32 గ్రామపంచాయితీలను, పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక మున్సిపాలిటిని ఇందులో విలీనం చేసి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపకల్పన చేశారు. మన ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టిన

జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పునర్నిర్మాణ పథకం క్రింద వస్తున్న నిధులు విశాఖకు అందచేయడమే కాకుండా అప్రమత్తంగా ఉండిపోయిన ప్రధానమైన సమస్యల పరిష్కారానికి ఉపయోగిస్తున్నారు. ఇవాళ జెఎన్‌ఎన్‌ఆర్‌ఎం క్రింద లక్ష ఐదు వేల రూపాయలకు ఇళ్లు నిర్మించుకుంటే 52,500 రూపాయలు ప్రభుత్వం నుంచి సబ్సిడి ఇస్తున్నారు, 42,500 రూపాయలు బ్యాంకు లింకేజి ఇస్తున్నారు. 10 వేల రూపాయలు మార్జిన్‌మనీ కట్టుకొని అపార్టుమెంటు రూపంలో ఇల్లు కట్టిస్తే మౌలిక సదుపాయల కల్పనకు అక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో విస్మరించిన గులగడ్డ, ఎర్రగడ్డ ఇలాంటి ప్రధాన కెనాల్సు అన్ని కూడా ఆధునీకరించనందుకు ప్రజలు కట్టే పన్నులతో అక్కడ అవకాశాలు కంటే కూడా నిర్మాణాత్మకంగా జరగనందుకు కావలిసిన నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు గుర్తించిన సంగతి గుర్తుంచుకోవాలని తెలియచేస్తున్నాను. అందుకని ఈ నగరాలు పకడ్బందిగా ప్రణాళికలు రూపొందించుకోవలసిన అవసరం వుంది. ముఖ్యంగా రాష్ట్ర బడ్జెటు నగరాల అభివృ ద్ధికి నిధులు కేటాయించే సందర్భంలో కొత్తగా ఏర్పడ్డ ముసాయిదా ప్రతిపాదనలు ప్రధానంగా పరిధిలోకి తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయం ఎంతో అభినందనీయం . దిగువ స్థాయిలో ఏవైనా రియాలిటీస్ ఉన్నాయి అనేదాన్ని ఆధారంగా తీసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం ప్రాణాళికా కమిటి సిపార్సులను రాష్ట్ర బడ్జెటు ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోవడంవల్ల కీలక సమస్యల ప్రకారం బడ్జెటు కేటాయింపులు లభించే అవకాశం కూడా వుంటుంది. జెఎన్‌ఎన్‌ఆర్‌ఎం నిధులు 2992.79 కోట్ల రూపాయలు ఇవాళ విజయవాడ, విశాఖపట్టణం, హైద్రాబాదు నగరాల అభివృద్ధి కొరకు కేటాయించారు. ఇవాళ పరిపాలన వికేంద్రీకరణ జరిగేటటువంటి కార్యక్రమానికి రూపకల్పన చేసినటువంటి ముఖ్యమంత్రి ఎవరైనా వుంటే అది డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారే అని చెబుతున్నాను. అదే విధంగా ఒక దగ్గర అధికారం కేంద్రీకరణ కాకుండా అధికార వికేంద్రీకరణ చేయాలని ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులను ఇన్‌వాల్వుచేసి ఎగ్జిక్యూటివ్స్ వుంటే వాళ్లను కూడా పరిగణలోకి తీసుకొని మౌలిక సదుపాయల కల్పనకు కూడా కావలసినటువంటి ఒక ప్రణాళికాబద్ధ మైన కార్య క్రమం చేపట్టేందుకు ఇవాళ ప్రయత్నం చేస్తావుంటే,ఈ ప్రభుత్వాన్ని సమర్ధించి ఈ బిల్లును ఆమోదించండి ఇందులో ఇవాళ ప్రతిపాదనలు లేకపోవడం చాలా దురదృష్ట సంఘటనగా నేను భావిస్తున్నాను.

సా.6.50

ముఖ్యంగా ప్రణాళిక కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను ప్రభుత్వం నియమిస్తుందని బిల్లులో పేర్కొన్నారు. అయితే ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎవరు ఉంటారు? అలాగే నామినేటెడ్ మెంబర్స్ అపాయింట్‌మెంట్‌కు ప్రాతిపదిక ఏమిటో మంత్రిగారు సభకు వివరించవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఈ బిల్లు ఆమోదింపబడిన వెంటనే ఒక టైమ్ షెడ్యూల్ నిర్ణయించి ప్లానింగ్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించాలి. అలాగే నామినేటెడ్ మెంబర్స్‌కు టైమ్ షెడ్యూల్ ప్రకటించాలి. నగరాల్ని పకడ్బందీగా, ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో తీసుకుని వచ్చిన ఈ బిల్లు చాలా మంచి బిల్లు. ఇది అందరికీ ఆమోదయోగ్యమైన బిల్లు. ఈ బిల్లు ద్వారా క్రింది స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే బడ్జెట్‌లో ప్రాతినిధ్యం ఉంటుందనే ఆత్మవిశ్వాసం కల్గిస్తుంది. అదే విధంగా ప్రజల అవసరాల్ని గుర్తించి వాటిని ముసాయిదా రూపంలో, ప్రణాళిక రూపంలో, సలహా రూపంలో తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడానికి వారికి ఒక మంచి అవకాశం కల్పించినట్లవుతుంది ఈ బిల్లు ద్వారా. కాబట్టి ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. జైహింద్.

SRI KOMIREDDY RAMLU: Thank you Sir for giving me this opportunity. I strongly support the Bills. Sir, the 74th Constitution (Amendment) Act is an important

one. These two are also most welcome Bills. I strongly support them and request that these Bills should be passed.

SRI AKBARUDDIN OWAISI: Sir, as far as the stand of my party is concerned, my member had already made it very clear about this Bill. But I want only few clarifications from the Hon'ble Minister in this regard. When he was making a brief introductory speech on this Bill, he had mentioned that it is compulsory that after the 74th Constitution (Amendment) Act, this Bill is being introduced and it needs to be passed for the sake of JNNURM funds to be released to all the cities which are going to have a population of more than10 lakh or less than 4 million. But as far as this clause (1) is concerned, I do not know what is the 74th Amendment. My party made a request to please circulate that Amendment to us. Sir, the main thing is that Hon'ble Minister had mentioned that this legislation is compulsory. When we talk about the funds to be released under JNNURM to the State, the first mandatory reform is 74th Amendment. Sir, there are many other mandatory reforms like rationalization of stamp duty to bring it down. Has this Bill been brought? Has that been introduced? Has that been passed? Thirdly, has the enactment of community participation law to institutionalize citizen participation in introducing a concept of area sabha in urban areas been brought? For assigning or associating elected ULBs, i.e., urban local bodies in city planning function over a period of five years, all agencies in urban areas creating accountability platform for all urban civic service providers in transition, not completely, but a few of these have been addressed in this Bill. The rest have been left over. For urban local bodies about seven mandatory reforms are to be made. Is the Government going to introduce a separate Bill? This is not made clear. This has not been made clear. It is not only by passing one Bill the JNNURM funds would come. No, Sir. Because the latest guideline for JNNURM says that there are so many things which need to be done. By just doing this one, is that through? Is that O.K.? Is that fine?

Sir, about the second Bill. My member has not spoken on packaged drinking water. If we have to say about this Bill, yes, we support it. But Sir, few changes are requested in this regard. The Government can make note of them. The rate of water supplied to all the Companies and firms should tally with the price at which they are selling that water. Sir, the House would be surprised that these people have 400 percent profit on that. This observation was also made by the Hon'ble High Court. It came in the newspapers also. The actual cost of water per one liter is Rs.3/- to Rs.4/- after enhancing the rate. They sell one liter at Rs.14/-. So, we can imagine what is the profit they are getting. In the Bill that should also be included so that more money can be brought into the treasury of the State Government. I request the Hon'ble Minister to reply to all these queries.

I thank you very much for giving me this opportunity Sir.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు : అధ్యక్షా, బిల్లు యొక్క అవసరం గురించి మంత్రిగారు చెప్పారు. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీలు ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. అందులో సందేహం లేదు. కేంద్రం నుండి డబ్బు రాబట్టుకోవడానికి మాత్రమే కాదు, నిజంగా డబ్బు రావాలంటే ప్లానింగ్ అనేది అవసరం.

తరువాత అధ్యక్షా, మీకు తెలియంది కాదు, 74వ అమెండ్‌మెంట్‌లో కూడా ప్లానింగ్ అని ఎందుకు పెట్టుకున్నామంటే, మొత్తం మెట్రోపాలిటన్ ఏరియా కింద ఉన్న మున్సిపాల్టీలు, పంచాయితీలు అన్నీ కలిసి ఎలక్టెడ్ బాడీస్ అయ్యాయి. కాబట్టి, ఇందులో కూడా two third వాళ్లే ఉంటారు. Elected representatives ఉంటారు. ఆ తర్వాత, one third members ను ప్రభుత్వం ఎక్స్‌పర్ట్స్‌ను గాని,

సైంటిస్టులను గాని, ఇతర రంగాలకు చెందిన నిపుణులను కాని నామినేట్ చేస్తుంది. అంతవరకు మాకు అభ్యంతరం లేదు. కాని ఇక్కడ క్లాజ్ VI చూసినట్లయితే, "The Chairperson, Vice-Chairperson and other non-elected members shall be appointed by the Government." ఇదెక్కడ? రాజ్యాంగంలోని 74వ సవరణకు ఇది పూర్తిగా వ్యతిరేకం. దాని స్పిరిట్‌కు వ్యతిరేకం. ఆ విధంగా ఈ బిల్లు unconstitutional. వాళ్లంతా కూడా ప్లానింగ్ చేయడం కాని, ఇంప్లిమెంట్ చేయడం కాని, అభివృద్ధి చేయడం కాని మెట్రోపాలిటన్ ఏరియాలో ప్రజాస్వామ్యాన్ని మరీ కిందకు తీసుకుని వెళ్లే , ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని ఆశించి, డైరక్షన్ ఇస్తే, దానిని అమలుపరిచేటటువంటి ఒక బిల్లు మనకు అధికారం ఉందని చెప్పి తీసుకుని వచ్చారు. బాగానే ఉంది. మిగతా క్లాజులకు నాకేమి అభ్యంతరం లేదు. కాని ఇందులో ఎన్నుకోబడిన వాళ్ల నుండి అని కూడా లేదు. ఏది --two third ఎన్నుకోబడ్డ వాళ్లు ఉంటారే, వాళ్ల నుంచే నామినేట్ చేయాలని కూడా లేదు. ఈ బాడీలో "The Chairperson, Vice-Chairperson and other non-elected members shall be appointed by the Government." అంత సింపుల్ లైన్‌లో ఇంత ముఖ్యమైన, ఒక శరీరానికి తలకాయ ఎంత ముఖ్యమో ఆలోచించడానికి, అలాంటి ముఖ్యమైన ప్లానింగ్ కమిటీకి అధ్యక్షత వహించవలసిన మౌలికమైన, మూలమైన, ముఖ్యమైన, బాధ్యత కల్గిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ should they be nominated by the Government? అందులో ఎలక్టెడ్ బాడీస్ మెంబర్స్ two third ఉన్నారు. It is an absolute insult to democracy. We will never tolerate such a Bill Sir.
రా.7.00

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, దాదాపు 9 - 10 మంది అనుభవం కలిగిన గౌరవ సభ్యులు ఈ రెండు బిల్లులపై మాట్లాడేరు. నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో పాలిటన్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ మూడింటి జనాభా ఒక్కొక్క రకంగా ఉంది, అందుచేత ఆ జనాభా ప్రాతిపదికన కమిటీని ఎంతమంది సభ్యులు ఉండాలో ఇవన్నీ అడిగేరు. అధ్యక్షా, ఇది చట్టం. దీనిని ఆమోదం కోసం పెట్టాము. రూల్సులో దీనిని తప్పకుండా 3 ప్రాంతాల సంఖ్యను ప్రభుత్వం రూల్సు ప్రకారం నిర్ణయిస్తుంది. అదే విధంగా రాష్ట్రంలో మెట్రోపాలిటన్ ఏరియాలో జనాభా వివరాలు అడిగేరు. హైదరాబాదులో 57,42,036 జనాభా. విశాఖపట్నం 13,45,938. విజయవాడ 10,39,518. పది లక్షల పై బడిన ఈ 3 ప్రాంతాలను మహా నగరాలుగా నిర్ణయించాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం జరిగింది. అట్లాగే హైదరాబాదు, విజయవాడ మెట్రోపాలిటన్‌లలో సభ్యుల సంఖ్య ప్రభుత్వం నిర్ణయిస్తుంది. రూల్సులో ఈ విషయం ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనిలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. అధ్యక్షా, ఈ మెట్రోపాలిటన్ కమిటీలు అనేవి ఆల్‌మోస్టు అందరు గౌరవ సభ్యులకీ తెలుసు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ ఎలాంటిదో ఇది కూడా ఆ విధంగా ఏర్పాటు చేయాలని. కేంద్ర ప్రభుత్వం జెఎన్ఎన్‌యుఆర్ఎం, యుఐడిఎస్ఎస్ఎంటి వంటి రకరకాల నిధులు ఇచ్చేటప్పుడు కేవలం బ్యూరోక్రాట్సు మాత్రమే ఇది నిర్ణయించడానికి వీలు లేదు. అందుచేత ప్రజాప్రతినిధులతో కూడిన కమిటీలు వేసి, నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో వారు వారు ఆదేశించడం జరిగింది. ఏదో వేరే ఉద్దేశ్యంతో చేసింది కాదని మనవి చేస్తున్నాను. ఆయా ప్రాంతాలలో ఉన్న గౌరవ సభ్యులు తప్పకుండా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారని మనవి చేస్తున్నాను.

నాయని నర్సింహారెడ్డి గారు బ్యూరోక్రాట్సుతో నింపుకుంటున్నారని అన్నారు. కాదు. ఆ విధానాన్ని తీసి వేసి, కొద్ది మంది బ్యూరోక్రాట్సు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి ఖర్చు చేసే

విధంగా కాకుండా, ఇక నుంచి లోకల్‌గా ప్రజలతో ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులను కూడా ఈ కమిటీలో ఉంచి, వారి సలహాలు, ఆదేశాలు తీసుకుని కమిటీలో తీర్మానం ప్రకారం ఈ నిధులు ప్రజల ఉపయోగానికి ఖర్చు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఆర్డినెన్సును ఇచ్చి, తర్వాత ఈ సభలో దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. మా అంతట మేము చేయడం కాదు. మీరు ఎందుకు ముందు చెప్పలేదు, చర్చించలేదూ అంటే ఆర్డినెన్సు ఇచ్చేటప్పుడు ఎవరితో చర్చించడం జరగదు. అవసరాన్ని బట్టి, అప్పుడున్న పరిస్థితులను బట్టి ఆర్డినెన్సు ఇవ్వడం జరిగింది. త్వరగా ఇవ్వవలసి వచ్చింది. అప్పుడు సభ లేదు కనుక. ఇప్పుడు గౌరవ సభ్యుల అభిప్రాయాలు తీసుకోడానికే ఈవేళ ఈ చట్టాన్ని గౌరవ సభలో పెట్టి, వారి అభిప్రాయాలు కూడా తీసుకోవడం జరుగుతోంది. వారు అడిగేరు. వారు తప్పకుండా ఈ కమిటీలో సభ్యులుగా ఉండవచ్చు. ఆహ్వానితులుగా ఉంటారు. వారి అభిప్రాయాలు, ఉద్దేశ్యాలు చెప్పడానికి తప్పకుండా కమిటీలో ఉంటారు. వాటిని కన్సిడర్ చేయడానికి అవకాశం ఉంటుంది.

రంగారెడ్డి గారు చెప్పారు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ లాంటిది. మీరు కూడా అక్కడ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మీ అభిప్రాయాలు కూడా తీసుకుని డెమోక్రాటిక్‌గా అక్కడ ఉన్న ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ యొక్క ఉద్దేశ్యాలను కూడా తీసుకుని, ఆయా ప్రాంతాలలో నిధులను ఖర్చు చేయాలనే సదుద్దేశ్యంతో వికేంద్రీకరణ పద్ధతితో మేము ఈ చట్టాన్ని తమ ముందు ఉంచడం జరిగింది.

నాజర్‌వలీ గారు చెప్పినట్లు నామినేట్ చేసే వారిలో తప్పకుండా ఎక్స్‌పర్ట్సుని వేస్తాము. వేయడానికి అనుభవం కలిగిన నిపుణులను కూడా ఈ కమిటీలో ఉంచడం జరుగుతుంది. బెంగాల్‌లో ఉంది ఈ కమిటీ. మా అధికారులు పరిశీలన చేశారు దీనిని. మంచిగా ఉంటుందనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ విధంగా డెమోక్రాటిక్‌గా ఉంటుందని ఈ బిల్లు పెట్టడం జరిగింది. కమిటీ వేయాలనే ఆలోచన వచ్చిందని నేను మనవి చేస్తున్నాను.

అట్లాగే, పాషాఖాద్రి గారు అడిగేరు. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం మెట్రో పాలిటన్ కమిటీ అవసరమైంది. వారు అడిగేరు. ఈ 74వ రాజ్యాంగ సవరణ ప్రకారమే ఈ కమిటీని వేశాము. ఈ కమిటీకి చర్చించే అధికారం అవకాశం ఉంటుంది. 74వ ఎమెండుమెంటు ప్రకారం ప్రజాప్రతినిధులు కూడా దీనిని గురించి చర్చించి, ఆలోచించి, సలహాలు ఇచ్చే అవకాశం కలుగుతుందని, మీరు కూడా ఈ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారని మనవి చేస్తున్నాను.

కిషన్ రెడ్డి గారు మెట్రో పాలిటన్ కమిటీ మీటింగు ఇంకా కాలేదని అన్నారు. చట్టం పాస్ అయినాక తమ ఆమోదం తర్వాత తప్పకుండా ఈ కమిటీ మీటింగు జరుగుతుంది. దానిలో మీరు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. దానిని గురించి ఇంకో ఆలోచన చేయాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

సంస్కరణల గురించి క్లారిఫికేషన్ అడిగేరు ఒవైసీ గారు. Ratification of stamp duty తగ్గించడం జరిగింది. అదే విధంగా associating of local bodies in the planning. దీని మీద గత అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం జరిగింది. కేవలం పట్టణాలలోనే కాకుండా దీని పరిధి చాలా పెద్దది కాబట్టి, ఆ పరిధిలో ఉన్న పంచాయతీ సర్పంచులు, వారిని కూడా ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సుగా కొంతమందిని ఎన్నుకోవడం జరుగుతుంది. అందుచేత దీని మీద ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

మంచినీటి విషయం . అనేక కంపెనీలు ఐఎస్ఐ ముద్ర లేకుండా, ప్యాకింగ్ లేకుండా చాలా పద్ధతులలో వ్యాపార రీత్యా, పంపులలో ఉండే నీళ్లను సీసాలలో వేసి, కాగితం అతికించి, వాటిని అనేక రకాల పేర్లతో పెట్టడం వల్ల కాలుష్యానికి, రోగాలు రావడానికి అవకాశం ఉంటుందని ఎవరూ చెప్పవలసిన అవసరం లే దు. అందుచేతనే గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం మేము కూడా పరిశీలన చేసి, అప్పటికే మా అధికారులు పరిశీలన చేసి, దానికి ఉన్న రకరకాలుగా కంపెనీలు ప్రజలను మోసగించి, మంచినీళ్లు అమ్ముతున్నారు కనుక దానిని అరికట్టడానికి ఈ 'లా' ను తీసుకు రావడం జరిగింది.

రా.7.10

అందువల్ల అనేక రకాలైన కంపెనీలను రద్దు చేసే క్లాజ్ పెట్టాము. ఆ నీటిని తయారు చేయడానికి అవకాశం లేకుండా వుండేందుకు మా అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ చట్టం ద్వారా చాలా ప్రసస్తమైన మంచినీరు ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది. అనేకమైన కంపెనీల పేర్లతో లేబుల్స్ తయారు చేసి సీసాలలో మునిసిపల్ నీటిని పోసి ఆ లేబుల్స్‌ను వాటికి అతికించి, బజార్లలో అమ్ముకుంటున్నారు. దీని మీద మా అధికారులు కూడా చర్యలు తీసుకుంటున్నారు. ఇది అందరికీ ఉపయోగకరమైనది. ప్రజా ప్రతినిధులను చాలా మందిని ఇన్‌వాల్వ్ చేసి, ఆ ప్రాంతాలలో వారి సలహాలతో ఈ 2 చట్టాల వల్ల మెట్రోపాలిటన్ నగరాలలో మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి, కేంద్ర ప్రభుత్వం నుంచి ఇతరత్రా మనం నిధులను తెచ్చుకుని మంచి కార్యక్రమాలను అమలు జరుపుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

గౌరవ సభ్యులు నరేంద్ర కుమార్ గారు చాలా విషయాలను అడిగారు, నేను వాటికి చెప్పాను. ఇంకా వారు స్ట్రెయిన్ తీసుకోవలసిన అవసరం లేదు. దీనిని తమరు అందరూ ఆమోదిస్తే వెంటనే కమిటీలను వేసి, ఆ కమిటీలలో మిమ్మల్ని గౌరవ సభ్యులుగా నియమించి, మంచి కార్యక్రమాలు అమలు జరపడానికి అవకాశం వుంటుందని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, మేము ఒకటే మంత్రిగారిని అడుగుతున్నాము. మేము మొదటే చాలా స్పష్టంగా అడిగాము. ఇప్పుడే మా సీనియర్ సభ్యులు రాజేశ్వర రావు గారు చెప్పారు. క్లాజ్ 6 ను విత్‌డ్రా చేసుకోమని డిమాండ్ చేసాము. చైర్మన్, వైస్ చైర్మన్‌ను నామినేట్ చేసే విధానం 74వ రాజ్యాంగ సవరణకు విరుద్ధం . జిల్లాలలో డి పి సి లు వేసాము, అదే విధంగా అని అంటున్నారు. మంత్రి గారి జిల్లాలో కూడా డి పి సి వుంది. దానికి జిల్లా పరిషత్ చైర్మన్ చైర్మన్‌గా వుంటారని మీకు కూడా తెలిసిందే. 2/3 వంతు ఎలక్టెడ్ మెంబర్స్ ఎవరైతే వున్నారో, వారి నుంచి చైర్మన్ వుండాలి తప్ప, మీరు సర్వాధికారాలు వుంచుకుని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే దాని కోసము చేసామని చెప్పడం కరెక్ట్ కాదు.

మేము కోరేది ఒక్కటే. ఇది 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి విరుద్ధం. మీ నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి ఆశయాలకు విరుద్ధం . కాబట్టి క్లాజ్ 6 ను విత్‌డ్రా చేయండి, అప్పుడే ఆ బిల్లును మేము ఆమోదిస్తాము, లేనట్లయితే మేము ఆమోదించడానికి సిద్ధంగా లేమని మనవి చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు ఇది చాలా బ్రహ్మాండమైన బిల్లని చెప్పారు. అసలు 74వ రాజ్యాంగ సవరణ ఏమి చెబుతోంది ? స్థానిక సంస్థలకు అధికారాలను ఇవ్వమన్నది. 5 సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా ఎన్నికలు జరపమన్నది. 18 అంశాలను మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు ఇవ్వమన్నది. నిధులకు సంబంధించి జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ నవీకరణ మిషన్ నుంచి నిధులను రాబట్టడానికని ప్రభుత్వం చెబుతున్నది. మహానగరంగా చేస్తేనే నిధులు వస్తాయా లేకపోతే నిధులు రావా ? ఇదంతా ఒక భాగము. 6వ క్లాజులో చైర్మన్, వైస్ చైర్మన్‌కు సంబంధించి చాలా అసంబద్ధంగా వుంది. దానికి క్లారిఫికేషన్ ఇవ్వకుండా ఆషామాషీగా చట్టాలు పాస్ చేసుకుంటూ వుంటే మనం అప్రజాస్వామిక పద్ధతులను అలవరుచుకున్నట్లవుతుంది.

SRI AKBARUDDIN OWAISI: What is 74 Constitutional amendment?

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, 74వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగానే ఈ మెట్రోపాలిటన్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. నేను ఇందాకే మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసాను, కొద్దిమంది అధికారులు మాత్రము ఈ కార్యక్రమాన్ని కాని, వచ్చే నిధులు కాని, ప్లానింగ్ కాని చేయకుండా ఈ ప్లానింగ్‌లో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను కూడా ఇన్‌వాల్వ్ చేసి వారి సలహాలూ సంప్రతింపులు ద్వారానే ఈ కార్యక్రమం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది.

బెంగాల్‌లో కూడా ఇటువంటి కమిటీ వుంది. ఇటువంటి కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసారు. ఆ కమిటీ అమలులో వుంది. ఇది రాజ్యాంగ సవరణకు విరుద్ధమైనది కాదు. రాజ్యాంగ సవరణకు అనుగుణంగానే ఈ కమిటీలను ఏర్పాటు చేస్తున్నాము, వాటికి అధికారాలు ఇస్తున్నాము. అధికారాలను ఇచ్చి వారి ద్వారానే కార్యక్రమాలు అన్నీ కూడా నిర్వహించడం జరుగుతుంది.

74వ రాజ్యాంగ సవరణ 1993వ సంవత్సరంలో వచ్చింది. ఈ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగం స్వయం ప్రతిపత్తిని కల్పించడం జరిగిందని మీకందరికీ కూడా తెలుసు. కాబట్టి కొద్దిమంది బ్యూరోక్రాట్స్‌తో కమిటీలు వేసుకుని ఆ కమిటీల ద్వారా మేము కార్యక్రమాలు చేయాలని అనుకోవడం లేదు. గౌరవ సభ్యులు ఆలోచించాలి, మీ అందరినీ ఇన్‌వాల్వ్ చేస్తున్నాము. ఈ వాళ మనం చట్టాన్ని చేస్తున్నాము, తరువాత రూల్స్‌లో నిబంధనలను రూపొందిస్తాము. ఎవరు ఏ విధులను నిర్వహించాలి, ఏ విధమైన అధికారాలు వున్నాయి, ఎవరు ఎన్నుకోబడతారు, ఏ రకమైన కమిటీని ఎన్నుకోవాలి మొదలైనవన్నీ రూల్స్‌లో వస్తాయి. ప్రజా ప్రతినిధులను అందరినీ ఇన్‌వాల్వ్ చేసే ఒక మంచి కమిటీ. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే, ఇతరత్రా వచ్చే నిధులను మీ అందరి ముందూ పెట్టి, ఆలోచించి, మీ సలహాల మేరకు అభివృద్ధి చేసుకోడానికి అవకాశం వుంటుంది.

ఇది 74వ రాజ్యాంగ సవరణకు విరుద్ధమైనది కాదు. అందుచేత దీని మీద వేరే ఆలోచన అనవసరం. కిషన్‌రెడ్డి గారు చెప్పారు, ఆయన చాలా గంభీరంగా మాట్లాడతారు. దానికి తగిన విధంగా చెప్పాను, మీరు ఇంకా మాట్లాడి దీనిని ఇంకా పెద్దదిగా చెయ్యవద్దు. ఇది ఉపయోగకరమైన బిల్లు. చాలా చిన్న బిల్లు, దీనిని ఏకగ్రీవంగా ఆమోదించమని తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారికి నేను చెప్పదలచుకున్న అంశం ఏమిటంటే, బెంగాల్‌లో ఇటువంటిది వున్నదని అంటున్నారు. బెంగాల్‌లో, 73, 74 రాజ్యాంగ సవరణలు స్థానిక సంస్థలకు, పట్టణాలకు సంబంధించి ఇచ్చిన హక్కులను వినియోగించుకోడానికి వున్నది. దీంట్లో ఒక మాట ప్లానింగ్ అని అంటున్నారు. ఎన్నికైన వారు ప్లానింగ్‌కు పనికి రాడా ? మీరు నామినేట్ చేసే వాడే పనికొస్తాడా ప్లానింగ్‌లో ?

రా.7.20

శ్రీ నోముల నర్సింహయ్య: మేము పదే పదే చెబుతున్నాము. తమరు కూడా ఆలోచించాలి. క్లాజ్6లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్‌లు తరువాత ఎన్నికేతర సభ్యులు ప్రభుత్వ చేత నియమించబడవలెనని అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్స్, కౌన్సిలర్స్ వారిని పక్కనపెట్టి ఎన్నికేతరులను ఎన్నుకుంటారంటే, ఇన్‌వైటీస్‌గా మాత్రం ఎంఎల్ఏస్.,ఎంపీస్, కొంత మంది ఉంటారు. అంటే ఏనుగు దంతాలు మోసేదొకటీ, చూసేదొకటా? ఎన్నికైనది ప్రజలతో వారు నామినేట్ చేసింది, వారి మోచేతి నీరు త్రాగే వారినే చేస్తారు. వీరి అభీష్టం ప్రజాస్వామ్య విధంగా ఉంటుందా, లేకుంటే ఎన్నికైనవారు ప్రజాస్వామ్యవిధంగా ఉంటారా? రాజ్యాంగానికి సంబంధించి 74వ రాజ్యాంగ సవరణ అనుకుంటూనే రాజ్యాంగ వ్యతిరేకంగా ఎన్నికైన వారి హక్కులను హరించే విధంగా ఉంది. ఎన్నికైన సభ్యుడిని తీసుకోమనండి. జిల్లా ప్లానింగ్ బోర్డ్‌లో ఎన్నికైనవారిని తీసుకుంటున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ వి.సిగా ఉంటున్నారు. మంత్రి ఛైర్మన్‌గా ఉంటారు. అమాంతంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సభ్యులను కూడా ఇలా అంటె ఎలా? ఇది అన్యాయం కదా? ఇది అన్ని రకాలుగా అప్రాజాస్వామ్యం. మంత్రిగారికి ఇది ఉద్ధేశ్య పూర్వకంగా లేదు. ఇది సరైనది కాదని వారి అంతరాత్మ చెబుతోంది. కానీ వారొక మంత్రిగా చట్టం చేశారు. కాబట్టి వారు చెబుతున్నారు. దయచేసి దీనిని ఎక్స్‌పర్ట్ కమిటికి పంపించమనండి. ఒక్కసారి సెలెక్ట్ కమిటికి పంపించి చేయమనండి. కాదు, అలాగే చేస్తామంటే వోటింగ్ పెట్టించి చేయమనండి.

CHAIRMAN: The Hon'ble Minister has already clarified it.

SRI AKBARUDDIN OWAISI: Let the House decide what I am right or wrong. I know what is 74th Constitutional Amendment. But, I want to bring it to the notice of the House that this Bill is against 74th Constitutional Amendment.

శ్రీ కోనేరు రంగారావు: కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు ఈ కమిటిలు వేసే చట్టాన్ని తీసుకురావాలనే ఉద్ధేశ్యం మాకు కలిగింది. ఎందుకంటే వారు చాలా నిధులు ఇస్తున్నారు. దేశంలో ఒక కమిటిని వేశారు. వారు కొన్ని రాష్ట్రాలకు వెళ్లి వచ్చారు. అక్కడ పరిశీలన చేయడం జరిగింది. ఆ రాష్ట్రంలో ఉన్న కమిటి అప్రజాస్వామికమయితే ప్రజాస్వామ్య విరుద్ధమయితే నోముల నర్సింహయ్యగారిని చెప్పమనండి. మేము దానికి వ్యతిరేకం కాదు. కాబట్టి ప్రభుత్వమే నియమించాలి. తరువాత కొన్ని పరిస్థితులను బట్టి, ఫంక్షన్స్‌ని బట్టి మనం మార్పులు చేసుకోవచ్చు.ప్రస్తుతం వెంటనే కమిటి వేయడానికి, ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ఉంటారు. వారు కొంత మందిని ఎన్నుకుంటారు. ఛైర్మన్‌ని వేసేప్పుడు ప్రభుత్వం తాత్కాలికంగా ఒక ఛైర్మన్‌ని ఈ కమిటికి వేసి ఇది ఫంక్షన్ అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఇది చట్టవిరుద్ధమంటే, బెంగాల్‌లో వేసింది, చట్టవిరుద్ధమని నోముల నర్సింహయ్యగారిని లేచి చెప్పమనండి.

SRI AKBARUDDIN OWAISI: I would like to read out the first paragraph i.e. with regard to urban local bodies which are playing a very significant role. Performance of the municipalities in the discharge of duties is continued to be deteriorated over a period

of time. It is noted that municipalities in India are facing a number of problems such inefficiency, conduct of finances and ineffective participation by the weaker sections of the population in local governance, lack of transparency etc. in planning and implementation of various projects etc. In order to strengthen the municipal governance, the Government of India has taken initiative to bring in this 74th Constitutional Amendment Act, 1992. Further, now it is very important. "Until the recent amendment, the Local Governments in India were organised on the basis of ultra wire, principle, beyond the power of the authority granted by the law and the State Governments were free to expand or control the functioning through executive decision without amendment to the legislative provision. Though, this initiative attempt was made to improve the performance of the municipalities so that they are able to discharge their duties in an efficient manner. The important provision specified in the Act include constitution of three tire type of municipality, devolution of greater functioning, financial powers to the municipalities, adequate representation of the weaker sections and women in municipalities, regular and fair conduct of municipal elections, constitution of ward committees, district planning committees, planning committees, and state finance commission. Now, where are we? This is what the 74th Constitutional Amendment speaks. The Government says that the Metropolitan projects should be formed. In that the State Government is interfering. Therefore, through you, Mr. Chairman, Sir, I request this Government to kindly refer this Bill to the Select Committee so as to enable us to discuss at length. Thanking you for giving me this opportunity.

CHAIRMAN: We thank you for enlightening us.

SRI K. RANGA RAO: According to the 2(e), there shall be constitution of Metropolitan Committee to prepare a draft development plan for the metropolitan area as a whole. The State Legislature may be made law by making necessary provisions with respect to the composition of the Metropolitan Planning Committee.

SRI AKBARUDDIN OWAISI: Where is the Chairman and the Vice Chariaman. They are not mentioned here.

SRI K. RANGA RAO: I have told that so many times, the elected representatives are part of these committees. Every Metropolitan Planning Committee shall, proper, in preparing the draft development plan. We are respecting and honouring the 74th Constitutional Amendment. In order to respect the Elected Representatives, the Government has decided to constitute the Metropolitan Planning Committees.

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Metropolitan Planning Committee ORdinance, 2007 (A.P. Ordinance NO. 13 of2007) promulgated by the Governer on 18th October,2007."

(Pause)

Motion was adopted and the Statutory Resolution was lost.

CHAIRMAN: The qurstion is:

"That the Andhra Pradesh Metropolitan Planning Committee Bill be taken into consideration"

(Pause)

Motion was adopted and the Bill was considered.

# CLAUSES 2 TO 11

CHAIRMAN: There are no amendments to Clauses2 to 11and they are before the House.
The question is:

"That there are no amendments to Clauses2 to 11and they are before the House".

(Pause)

Motion was adopted and the Clauses 2 to 11 were added to the Bill.

ల. **7.30**

Non Official Amendment to Clause 12:

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

That Add the following as sub clause (4) to Clause 12:

" (4) The draft plan will be sent to the Government for its approval only after it is ratified in the respective Municipal Metropolitan local bodies".

CHAIRMAN: Non Official Amendment moved. The question is:

That add the following as sub clause (4) to Clause 12:

" (4) The draft plan will be sent to the Government for its approval only after it is ratified in the respective Municipal Metropolitan local bodies".

(PAUSE)

The non-official amendment was lost.

Clause 12:

CHAIRMAN: The question is:

" That the Clause 12 do stand part of the Bill"

(PAUSE)

The motion was carried and the Clause 12 was added to the Bill.

Clauses 13-18, Clause 1, Enacting Formula and Long Title:

CHAIRMAN: The question is:

"That Clauses 13-18, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The motion was carried and the Clauses 13-18, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

(At that juncture, Sarva Sri Nomula Narasimhaiah, Chada Venkat Reddy, Akbaruddin Owaisi Kala Venkat Rao D. Narendra Kumar have insisted for Division for passing of the Bill)

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Metropolitan Planning Committee Bill, 2007 (L.A. Bill No.24 of 2007) be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Metropolitan Planning Committee Bill, 2007 (L.A. Bill No.24 of 2007) be passed."

**The House divided thus: -- Ayes : 38**
**Noes : 29**
**Neutrals : Nil**

The motion was carried and the Bill was passed.

STATUTORY RESOLUTION:

CHAIRMAN: The question is:

" That this House disapproves the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2007 (A.P. Ordinance No.12 of 2007) promulgated by the Governor on 18th October, 2007."

(PAUSE)

The Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2007 (L.A. Bill No.25 of 2007) be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title:

CHAIRMAN: The question is:

" That Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2007 (L.A. Bill No.25 of 2007) be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2007 (L.A. Bill No.25 of 2007) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**4. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.21)**

మరియు

**5. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (నాల్గవ సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.22) (ఆమోదించబడినవి)**

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

" That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2007 (L.A. Bill No. 21 of 2007) be taken into consideration. "

" That the Andhra Pradesh Value Added Tax (Fourth Amendment) Bill, 2007 (L.A. Bill No.22 of 2007) be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

## చట్టబద్ధ తీర్మానము

**3. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( సవరణ) ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.10) (నిరాకరిస్తూ)**

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That this House disapproves the Andhra Pradesh Value Added Tax (Amendment) Ordinance, 2007 (A.P. Ordinance No.10 of 2007) promulgated by the Governor on 18th September, 2007. "

CHAIRMAN: Statutory Resolution moved.

ప్రభుత్వ బిల్లులు

6. **2007,** ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (ఐదవ సవరణ) బిల్లు

(**2007**/ ఎల్.ఎ.బిల్లు నెం.**27**)

7. **2007,** ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( ఆరవ సవరణ) బిల్లు

(**2007**/ ఎల్.ఎ.బిల్లు నెం.**28**)

8. **2007,** ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి సరుకుల ప్రవేశంపై పన్ను విధింపు

(సవరణ) బిల్లు (**2007**/ ఎల్.ఎ.బిల్లు నెం.**20**)

(ఆమోదించబడినవి)

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

" That the Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007 (L.A. Bill No.27 of 2007) be taken into consideration. "

" That the Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007 (L.A. Bill No.28 of 2007) be taken into consideration. "

" That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2007 (L.A. Bill No.20 of 2007) be taken into consideration. "

CHAIRMAN: Motion moved. We will club all these Bills and together we will take it up for consideration.

శ్రీ కొణతల రామకృష్ణ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 1.4.2005న విలువ ఆధారిత పన్ను చట్టం తీసుకురావడం జరిగింది. ఆ చట్టం తీసుకు వచ్చే ముందు దేశ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం ఎంపవర్డ్ కమిటి సమావేశంలో విలువ ఆధారిత పన్ను తీసుకు వచ్చిన తరువాత, రేషనలైజేషన్‌లో సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ కూడా దశల వారీగా ఫేజ్ అవుట్ చేయాలనే ఆలోచనతో ఒక అంగీకారానికి రావడం జరిగింది. అందులో భాగంగా సి.ఎస్.టి. గాఉన్న నాలుగు శాతాన్ని ఈ ఏడాది 1.4.2007న ఫస్ట్ ఒక శాతం తగ్గించి మూడు శాతంగా చేయడం జరిగింది....

రా. 7.40

సెంట్రల్ సేల్సు టాక్సు దశల వారీగా ఫేజౌట్ చేయాలన్న ఆలోచనతో ఒక అంగీకారానికి రావడం జరిగింది. అందులో భాగంగా సిఎస్‌టి ఉన్నటువంటి 4 శాతాన్ని ఈ ఏడాది 1, ఏప్రిల్, 2007 లో ఒక శాతం తగ్గించి 3 శాతాన్ని చేయడం జరిగింది. దశల వారీగా ప్రతి సంవత్సరం ఒక్కొక్క శాతాన్ని తగ్గించాలన్న ఆలోచనలో భాగంగా ఈ ఏర్పాటు చేయడం జరిగింది. దీన్ని తగ్గించడం వల్ల సిఎస్‌టి ద్వారా సుమారు రూ. 1500 కోట్ల నుంచి రూ. 1600 కోట్ల వరకూ రాష్ట్రానికి ఆదాయం వచ్చే పరిస్థితిలో ఈ ఒక్క శాతం తగ్గించడం మూలంగా సుమారుగా రూ. 400 కోట్లకు పైబడే ఆదాయం కోల్పోయే పరిస్థితి ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో వీటికి సంబంధించినటువంటి కాంపెన్సేషన్ ఇవ్వాలన్న ఆలోచనతో దానిలో ప్రతిపాదనలు

పెట్టినప్పుడు , అడిషినల్ ఎక్సైజ్ డ్యూటీలో ఉన్న టుబాకో ను డిక్లేర్డ్ గుడ్స్ నుంచి తొలగించి రాష్ట్ర పరిధిలో వీటికి టాక్స్ వేసుకునే విధంగా వారు అనుమతి ఇస్తూ , శాసన చట్టంలో కూడా పార్లమెంట్‌లో అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. వాటికి అనుగుణంగా మన చట్టంలో మార్పులు తెచ్చే విధంగా టొబాకో ప్రొడెక్ట్సు 12.5 శాతం టాక్స్ వేయాలనే ఆలోచనతో టాక్స్ వేయడం జరిగింది. దానికి సంబంధించిన ఒక బిల్లును ఈ అమెండ్‌మెంట్ ద్వారా ఈ రోజున బిల్ నెం . 21 ద్వారా ప్రవేశపెట్టడం జరుగుతోంది. దీనితోబాటు బిల్ నెంబర్ 22లో టొబాకో ప్రొడక్ట్సుతో సంబంధించిన గుట్కా, ఇతర అంశాలను అందులో చేర్చాలని. తర్వాత భీమిలి మెస్తాకు సంబంధించి. గతంలో 4 శాతం ఉండే టాక్స్‌ను పూర్తిగా ఎగ్జెమ్ట్ చేయడం జరిగి షెడ్యూల్ వన్‌లో పెట్టడానికి పెప్పలమోడ్ అని అది హెర్బల్ ప్రొడక్ట్ ఏజెన్సీ ప్రాంతంలో ఉంటుంది. అది కూడా రెసిడ్యూల్ ఐటెమ్స్‌లో ఉంది కాబట్టి 12.5 శాతం టాక్స్ పడుతోంది. దానిని కూడా ఎగ్జెమ్ట్ చేయడం జరిగింది. కాయర్ ప్రొడక్ట్సు,కాయర్ సంబంధించి 4 శాతం ఉన్న టాక్స్‌ని ఎగ్జెమ్ట్ చేస్తూ, చేసిన ఎమెండ్‌మెంట్ ఒకటి , ఖండసారి చక్కెర 4 శాతం ఉండేది అది పూర్తిగా రద్దు చేసి, ఎగ్జెమ్ట్ చేయడం జరిగింది. అదే విధంగా గవర్నమెంట్ కార్పొరేషన్సు పర్చేజ్ చేసే వాటిలో సేల్స్ టాక్స్‌లో ఎగ్జెమ్ట్ చేస్తూ 4 శాతం టాక్స్ విధించేలా ఉంటే దానిని ఇప్పుడు వాట్‌లో 12.5 శాతం ఉంటే, ట్రాన్స్‌కో గానీ, ఎపిజెన్కో గానీ ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి చేసే సంస్థలకు 4 శాతం ఉండేలా వెసులు బాటు కల్పించడం జరిగింది. ఆ వెసులుబాటును రెస్కోస్‌కు సంబంధించి కుప్పం గాని, సిరిసిల్లా, అనకాపల్లి రెస్కోస్ ఉన్నాయి . వాటి పర్చేజెస్‌ని కూడా ఈ 4 శాతానికి తగ్గించే అమెండ్‌మెంట్ ఒకటి అధ్యక్షా.

మరొక బిల్లు 27 బిల్లుకు సంబంధించి ఆర్డినెన్సు 18 సెప్టెంబరు, 2007న ఇష్యూ చేయడం జరిగింది. దీనికి సంబంధించినటువంటి కాంట్రాక్టర్సు కట్టే అపార్ట్‌మెంట్స్ మీద టాక్స్ గతంలో ఉన్న సంఖ్యను మారుస్తూ అప్పుడు మెయిన్ కాంట్రాక్టర్సు సబ్ కాంట్రాక్టర్సు వద్ద టాక్స్ కలెక్టు చేసే అవకాశం ఉండేది. దీనివల్ల చాలా కన్‌ఫ్యూజన్ జరుగుతోంది. టాక్స్ ట్రాన్స్‌పరెన్సీ లేదనే ఉద్దేశ్యంతో దీని మార్పు చేయాలనే ఆలోచనతో, మెయిన్ కాంట్రాక్టరు వద్దే ఎట్ సోర్సు టాక్స్ వేయాలని ఆలోచనతో కాంపోజిషన్ స్కీంలో పెట్టి, రిజిస్ట్రేషన్ జరిగే టైం లోనే అక్కడ టాక్స్ వసూలు చేయాలనే అమెండ్‌మెంటును ఈ బిల్ నెంబర్ 27 లో పెట్టడం జరిగింది.

బిల్ నెంబర్ 28 లో 6 అమెండ్‌మెంట్‌లో గతంలో ప్రాన్ సీడ్స్‌ని షెడ్యూల్ 1 లో ఎగ్జెమ్టెడ్ కేటగిరీలో ఉండేది. తర్వాత డ్రై ఫిష్‌కు సంబంధించి గతంలో ఒక అమెండ్‌మెంట్ తీసుకు వచ్చినప్పుడు ప్రాన్ సీడ్ పొరపాటున అందులో మిస్ అయింది. ఇప్పుడు ఆ ప్రాన్ సీడ్‌ను కూడా ఆ కాటగిరీలో కలిపి దీనిని ఎగ్జెమ్టెడ్ కేటగిరీలో మీట్, పౌల్ట్రీ ప్రొడక్ట్సు, ఫిష్, డ్రై ఫిష్ కూడా ఈ కేటగిరీలోకి తీసుకురావడం జరిగింది.

రైల్వే వ్యాగన్సు, ఇంజనుసుకు సంబంధించిన స్పేర్ పార్ట్స్ విషయంలో 12.5 శాతం టాక్స్ ఉంటే దానిని షెడ్యూల్ 4 లో 4 శాతానికి తగ్గించడానికి ఒక ఎమెండ్‌మెంటును తీసుకువస్తున్నాము.

ఇంకొక ఎమెండ్‌మెంట్ టొబాకో ప్రొడక్ట్సుకు సంబంధించిన గుట్కాగాని, కారాగాని, ఇతర పాన్ మసాలాగానీ వీటికి 12.5 శాతం కంటే ఎక్కువ ఉండాలి. దీనివల్ల ప్రజల ఆరోగ్యం పాడవుతోంది అన్న ఆలోచనతో 25 శాతానికి పెంచాలన్న ఎమెండ్‌మెంట్ ఈ బిల్లు ద్వారా 6 వ ఎమెండ్‌మెంట్ ద్వారా తీసుకు వస్తున్నాము.

ఇక , 5 వ బిల్లు . బిల్ నెం 25 ద్వారా ఎంట్రీ టాక్సులో మార్పు తీసుకు వచ్చి గతంలో ఎంట్రీ టాక్సు లోకల్ వ్యాట్ టాక్స్‌కి సెటాఫ్ ఉండే అవకాశం ఉంది. అదే విధంగా మీకు సెంట్రల్ సిఎస్‌టిలో కూడా ఈ సెటాఫ్ ప్రొవిజన్ కల్పించాలనే ఆలోచనతో ఈ ప్రొవిజన్ ఎమెండ్‌మెంట్ ద్వారా సిఎస్‌టి ఎంట్రీ టాక్స్ సెటప్ చేసే అవకాశాన్ని కల్పించడం వల్ల కొద్దిగా ఆదాయం తగ్గుతున్నప్పటికీ కాన్‌స్టిట్యూషన్ ఆర్డినెన్సు ప్రకారం రిక్వైర్‌మెంటి ట్రైడ్ చేయడానికి కావలసిన రైట్స్ అందరికీ ఉంటాయి కాబట్టి , సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ ఎమెండ్‌మెంట్ ఈ చట్టం ద్వారా తీసుకు రావడం జరిగింది అధ్యక్షా. ఇవన్నీ కూడా ప్రజలకు ఉపయోగపడే , టాక్స్ తగ్గించే సవరణలు కాబట్టి , బహుశా దీనికి ఇక చర్చ అవసరం ఉండదని, చర్చించాల్సిన అవసరం ఉంటుందని నేను అనుకోవడం లేదు. కాబట్టి సభ్యులందరినీ కూడా అంగీకరిస్తారని మీ ద్వారా గౌరవ సభ్యులందరినీ అంగీకరించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. కళా వెంకట్రావు: అధ్యక్షా, దీనిలో విషయాలన్నీ మంత్రి గారు చెప్పారు గానీ, ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో 6 మంత్స్ గడచిపోయాయి, కాబట్టి వాల్యూ యాడెడ్ టాక్స వచ్చిన తర్వాత, లాస్ట్ ఇయర్‌కు, ఈ ఏడాదికి కంపేరిటివ్‌గా ఆదాయం ఎలా ఉంది అనేది చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా రైల్వేస్‌కు సప్లై చేసే ఈ ముడి పదార్థాలు, స్పేర్ పార్ట్స్ ఏవైతే ఉన్నాయో అవి మన స్టేట్ వాళ్లు సప్లై చేస్తున్నారా? దాని వల్ల మనకి ఎంత నష్టం వస్తున్నది? కోచ్ ఫ్యాక్టరీలు ఉన్నప్పుడు అదర్ స్టేట్స్ నుంచి సప్లై చేసే వారికి మనం రాయితీ ఇచ్చినా ఇవ్వకపోయినా కూడా వారు ఇక్కడ కొనుక్కోవలసిన పరిస్థితి ఉండేది. కాని సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఆదాయం వస్తుంది కాబట్టి దీనిని ఎందుకు తీయవలసి వస్తోందని తమరి ద్వారా మంత్రి గారిని తెలియజేయవలసిందిగా నేను అడుగుతున్నాను. అలాగే, రొయ్యల మీద కూడా టాక్స్ వేస్తున్నారు. గతంలో ఉందా లేదా?

శ్రీ కె. రామకృష్ణ : తీసి వేయడం జరిగింది.

ఛైర్మన్: సెంట్రల్ గవర్నమెంట్ ఎగ్జెమ్ట్ చేసింది. కాబట్టి ఇది కూడా ఎగ్జెమ్ట్ చేయబడింది.

శ్రీ కె. కళా వెంకట్రావు : ఓకె. తర్వాత , మీరు టొబాకో ప్రొడక్ట్సుకు సంబంధించి అన్నిటికి టాక్స్ తీసి వేసి సిగిరెట్టుకు మాత్రం ఆదాయం రూ. 75 కోట్లు వస్తుందని తీసి వేయడం లేదని చెప్పారు. టొబాకో ప్రొడక్ట్సులో సిగిరెట్టుకు వచ్చేప్పటికి వాటికి 2500 కోట్లు వస్తుంది కాబట్టి దానికి తగ్గించలేదు అన్నారు. ఈ విషయంలో కూడా సభకు మంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. బిల్స్ చేయడానికి మేము వ్యతిరేకం కాదు. మేం ఏకగ్రీవంగా వాటికి సపోర్టు చేస్తున్నాము.

ఛైర్మన్: హెల్దీ బిగినింగ్ ఆన్ బిల్స్.

శ్రీ ఇ. రాజేంద్ర : అధ్యక్షా, మంత్రి గారు సభలో తెచ్చిన బిల్‌పై సవరణకు తెలంగాణా రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నది. ఎరిదుకంటే చాలా మటుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వస్తువుల మీద సిఎస్‌టి ఏదైతే ఉందో, ఈ 1 శాతం తగ్గించడం అన్నది ఒక మంచి శుభ పరిణామంగా మేం భావిస్తున్నాము.

అదే విధంగా గుట్కా, సిగిరెట్స్ విషయంలో కూడా మనం చూసినట్లైతే ఈ రోజు దీని వల్ల చాలా మంది అనారోగ్యం పాలవుతున్నారు. కాబట్టి మీరు వాటి పై నిషేధం విధించడానికి మేం వ్యతిరేకం కాదు. అది పాజిబుల్ కాదు కాబట్టి కనీసం టాక్స్ ఎక్కువ వేయడం ద్వారా అయినా దానిని అరికట్టడానికి కొంత ప్రయోజనం ఉంటుందని ఆశిస్తున్నాము.

మరీ ముఖ్యంగా కొన్ని ఐటెమ్స్ మీద, మాంసం, చికెన్ వంటి వాటి మీద కూడా వారు మొత్తం ఏదైతే ఎగ్జెమ్ట్ చేశారో వాటికి కూడా నేను స్వాగతం తెలుపుతూ ఈ బిల్లును సపోర్టు చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, మంత్రి గారు ప్రొవిజన్ ఏదైతే పెట్టారో ఈ 5 బిల్సుకూ కూడా భారతీయ కమ్యూనిస్టు పార్టీ సపోర్టు చేస్తున్నది. వాటికి మేము ఏమీ వ్యతిరేకం కాదు. ఈ 5 బిల్స్ మూలంగా ప్రజలకు గానీ, ఇతరులకు గానీ ఏమీ అపకారం జరగడం గానీ లేదు. ప్రభుత్వానికి డబ్బులు వస్తాయి. కాబట్టి మేం దీనికి పూర్తిగా సపోర్టు చేస్తున్నాము.

అయితే ఇదే సందర్భంగా తమ ద్వారా మంత్రి గారికి నా మనవి ఏమంటే, పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన గుట్కా, ఖైనీ లాంటి పదార్థాలన్నీ ఇప్పుడు ప్రతి సందులోనూ, ఎక్కడ పడితే అక్కడ చిన్న సందులో కూడా కిల్లీ షాప్స్‌లో దొరుకుతున్నాయి. అయితే, వీటిని 10 సంవత్సరాల నుంచి 13, 14 లేక 15 సంవత్సరాల లోపు పిల్లలు కూడా బాగా వాడుతున్నారు. వీటిని తినడం మూలంగా గొంతు, దవడలకు సంబంధించిన వ్యాధులు బాగా ఎక్కువగా వస్తున్నాయి. టి.బి. కూడా వస్తున్నది.

అంతేగాకుండా, చాలా మంది 10 నుంచి 15 సంవత్సరాల వయసులోపు పిల్లలు అనారోగ్యాలపాలవడమే కాకుండా ఆ వయసులోనే 50 లేక 60 సంవత్సరాల వయసు వారిలా బక్కగా అయిపోయి అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నారు. 50 లేక 60 సంవత్సరాల వారు తిని వారి ఆరోగ్యం చెడి వారు చని పోయినా, ఏదో పెద్ద వాళ్లు పోయారు, జనాభా తగ్గ తుంది అనుకోవచ్చు. కానీ ఈ రోజు యువత ఈ విధంగా పాడై జబ్బుల పాలవుతున్నారు. కాబట్టి దీని వల్ల చాలా నష్టం ఉంది. కాబట్టి దీనిని బ్యాన్ చేయవలసి ఉంది. బ్యాన్ చేసే అవకాశం ఉంటే బ్యాన్ చేయాలని , చేస్తారని ఆ విధంగా చేయమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రా. 7.50

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లుగా ఇది రాష్ట్ర ఖజానాకు లాభం చేకూర్చేదే. కాని తెలుగుదేశం వైపు నుంచి గౌరవ సభ్యులు కళా వెంకట్రావు గారన్నట్లు బిల్లు నెంబర్ 28లోని ఉద్దేశాలకు సంబంధించి కొంత కాంట్రడిక్టరీ కనపడుతోంది. ఇంతకుముందున్న రైలు పెట్టెల, వ్యాగన్ల మరియు ఇంజన్ల విడిభాగాలపై పన్ను రేటును 12.5 శాతం నుంచి నాలుగు శాతానికి తగ్గించడానికి, రొయ్యలు, సిగరెట్లు బీడీలు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులపై 25 శాతం అధిక రేటు చొప్పున పన్నును విధించుటకు ప్రతిపాదిత సవరణ ఉద్దేశిస్తోందంటున్నారు. అందువల్ల ఏడాదికి నికరంగా కోటి రూపాయల అదనపు ఆదాయం రాగలదని అంచనా వేస్తున్నట్లు చెబుతున్నారు. అంటే దీనితో ఆదాయం పెరుగుతుందా తగ్గుతుందా అర్థం కావడం లేదు. అది మంత్రి గారు వివరించాలని కోరుతున్నాను. రెండోది ఈ విలువ ఆధారిత పన్నుకు సంబంధించి ప్రతి సెషన్‌లోనూ సవరణలు తీసుకొస్తున్నారు. అంటే అధికారులు ఏపూట కాపూట వచ్చే హర్డిల్స్‌ను

అధిగమించేందుకు ఈ సవరణలు తెస్తున్నట్లు కనపడుతున్నది. విలువ ఆధారిత పన్ను విధానం వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైంది. దానిని ఎవరూ కాదనేది లేదు. అయితే ఆ విధానం వల్ల పన్నుల రూపంలో రావలసిన ఆదాయం ఎంత రాకుండా పోతున్నదో ఒక టీమ్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ చేత అధ్యయనం చేయించాల్సిన అవసరమున్నది. మన పన్ను విధానం పరోక్షంగా పేదవారి మీద భారం పడుతున్నది కాని పెద్దవారి మీద పడడం లేదు. ఎందుకంటే వాళ్లు సుప్రీం కోర్టు లేదా హైకోర్టులను అడ్డం పెట్టుకొని ఎగవేస్తున్నారు కాబట్టి అలా ఎగవేస్తున్న మొత్తం ఎంత అనేది ఎక్స్‌పర్ట్స్‌తో స్టడీ చేయించండి. ఆ మొత్తాన్ని ఎప్పుడు రాబడతారో చెప్పండి.

SRI AKBARUDDIN OWAISI: I want one clarification from the Hon'ble Minister. In the Bill No. 21, page 4, Financial Memorandum, last paragraph - As a result of this amendment, the revenue on cigarettes per annum is expected to be around Rs. 75 crores.

Bill No. 22, page 7, Financial Memorandum, - This bill seeks to amend Schedules I and IV of APVAT Act, 2005. The revenue gain estimated, on Cigarettes and manufactured tobacco products which are proposed to be taxed at 12.5% is Rs. 205 crores. It is says Rs. 75 crores. It is only about cigarettes. The loss of revenue on account of deletion of (1) mesta or bimli (2) pippalamodi (3) coir and coir products (excluding rubberized mattresses) (4) Khandasari Sugar from the IVth Schedule liable for VAT at the rate of 4% and inclusion in 1st schedule containing the list of exempted goods, is estimated at Rs. 95 lakhs. It is not only about cigarettes but also of other products. I want to know whether these figures are correct and with regard to other issues, we are here to support the Government.

శ్రీ జి.కిషన్ రెడ్డిః సార్ ఈ బిల్స్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపచడం కోసం, దాని తోపాటు టొబాకో ఉత్పతుల వాడకాన్ని తగ్గించడం కోసం వాటిపై ట్యాక్స్‌లను పెంచడానికి ఉద్దేశంచినవి. గతంలో పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన యాడ్స్‌ను వార్తాపత్రికలలో పూర్తిగా నిషేధించాలనుకున్నాము. కాని అవి ఇంకా వస్తున్నట్లు కనపడుతున్నది. అందువల్ల వాటిని పూర్తిగా నిషేధించారా లేదా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

CHAIRMAN: I don't think that the Hon'ble Minister may reply.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః ఆ అంశం ఏ మినిస్టర్ గారు చూస్తారో నాకు తెలియదు. అందుకే అడుగుతున్నాను సార్..... పొగాకు ఉత్పత్తుల మార్కెటింగ్ బాగా జరిగితే తద్వారా తమ శాఖకు పన్నెండున్నర శాతం పన్ను వస్తుందని మంత్రి గారు భావిస్తున్నారేమో! ఆ విషయాన్ని క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు ఐదు బిల్లులను ప్రవేశపెట్టారు. బిల్లు నెంబర్ 21లోని ఆర్థిక వివరణ చూస్తే మిత్రులు అక్బర్ గారు చెప్పారు. పొగాకు మరియు బీడీలపై మినహాయింపును కొనసాగిస్తూనే సిగరెట్లపై పన్నెండున్నర శాతం రేటు చొప్పున విధించడం జరుగుతుందన్నారు. కేంద్ర అమ్మకముల పన్నుకు చేసిన సవరణ,2007 అమలులోనికి వచ్చిన తేదీనుండి దీనిని అమలు చేయడు జరుగుతుందన్నారు. ఈ సవరణ ఫలితంగా సంవత్సరానికి సిగరెట్లపై 75 కోట్ల రూపాయల వరకు రెవిన్యూ ఆశించడం జరుగుతోందన్నారు. బిల్లు నెంబర్ 28లో ఇంతకుముందే పన్ను రేటును నాలుగు శాతానికి తగ్గించినట్టే, ఇతర రాష్ట్రాలకు వ్యాపారం తరలిపోకుండా చూడడానికి రైలు పెట్టెల, వ్యాగన్ల మరియు ఇంజన్ల

విడిభాగములపై పన్ను రేటును పన్నెండున్నర శాతం నుండి నాలుగు శాతానికి తగ్గించడానికి మరియు మొదటి అనుసూచిలోని 24వ నమోదులో రొయ్యలను తిరిగి చేర్చుటకు; మరియు సిగరెట్లు, బీడీలు కాని ఇతర పొగాకు ఉత్పత్తులపై 25 శాతం అధిక రేటు చొప్పున పన్నునువిధించుటకు ప్రతిపాదిత సవరణ ఉద్దేశిస్తోందన్నారు. దాని వల్ల ఏడాదికి నికరంగా ఒక కోటి రూపాయల అదనపు ఆదాయం రాగలదని అంచనా వేస్తున్నామన్నారు. ఇక్కడ నా అబ్జెక్షన్ ఏమంటే పొగాకు పైన ట్యాక్స్ వేస్తున్నారు. మళ్లీ బీడీలపైన ఇతర పొగాకు ఉత్పత్తులపైన నాలుగు శాతం నుండి పన్నెండున్నర శాతం వేస్తున్నారు. అంటే దాని వల్ల బీడీ పరిశ్రమ మరింతగా కృ షించిపోయేపరిస్థితి వస్తుంది. కాబట్టి దానిపై మంత్రి గారు పునరాలోచించాలని కోరుతున్నాను.

శ్రీ తోట నరసింహం (జగ్గంపేట): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా 2005లో వాల్యూ యాడెడ్ ట్యాక్స్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దాని వల్ల ఈ రాష్ట్రంలోని వ్యాపారస్తులు, వినియోగదారులకు మేలుచేసే యాక్టును తీసుకువచ్చినట్లయింది. ఆ యాక్టుకు సంబంధించి కొన్ని సవరణలు ఐదు బిల్లుల రూపంలో ఈ రోజున గౌరవ మంత్రి కొణతల రామకృష్ణ గారు ప్రవేశపెట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో కూడా ఈ వాల్యూ యాడెడ్ ట్యాక్స్ విధానాన్ని రెండు, మూడు సార్లు ప్రవేశపెట్టాలని చూసినా అప్పుడు అది సాధ్యం కాలేదు. 2005వ సంవత్సరంలో డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీకొణతల రామకృష్ణ గారు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని వాల్యూ యాడెడ్ ట్యాక్స్ అమలు చేయాలని, దాని వలన వ్యాపారస్తులకు, వినియోగదారులకు తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చక్కటి ఆదాయం వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ అనేది మన రాష్ట్రంలోని అన్ని వస్తువులపై నాలుగు శాతం ట్యాక్స్ వేయడం వల్ల రు. 15 వందల నుంచి రు. 16 వందల కోట్ల వరకు ఆదాయం వస్తుందని చెప్పడం జరుగుతున్నది. కేంద్రం ఈ రోజున ట్యాక్స్ విధానాన్ని ఇంకా భారం కాకుండా చేయాలనే ఉద్దేశంతో నాలుగు శాతం నుండి మూడు శాతానికి తగ్గించడం జరిగింది. అంటే ఒక్క శాతం తగ్గడం వల్ల మన రాష్ట్రం దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని నష్టపోవలసిన పరిస్థితి వుంది.

రా. 8.00

దాని గురించే ఈరోజు సెంట్రల్ గవర్నమెంటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ట్యాక్స్ రూపంలో ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఏదైతే టొబాకో కు సంబంధించిన సిగరెట్స్ వున్నాయో వాటికి 12.5 శాతం ఎన్‌హ్యాన్స్ చేయడం, మనకు వచ్చే రూ. 400 కోట్లలో సుమారుగా రూ. 75 కోట్లు వచ్చేలా చర్యలు తీసుకరావడం జరుగుతోంది. దానికి సంబంధించిన సవరణను ఆమోదించాలని సభను కోరడం జరుగుతోంది. కన్‌స్ట్రక్షన్ చేస్తున్న కాంట్రాక్టర్స్‌కు సంబంధించిన ట్యాక్స్ విధానంలో సబ్‌కాంట్రాక్ట్స్ ఎవరైతే చేస్తున్నారో వారి నుంచి వసూలు చేసే విధానాన్ని రద్దు చేసి , సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం కాంట్రాక్టర్‌కు వచ్చే లాభం నుంచే ట్యాక్స్ వసూలు చేయడం జరుగుతుంది. ఫిష్, డ్రై ఫిష్, ప్రాన్స్‌కు సంబంధించి పూర్తి స్థాయిలో పన్ను మినహాయింపు ఇవ్వడం, అదే రకంగా ప్రాన్ సీడ్‌కు ట్యాక్స్ నుంచి వెసులుబాటు కల్పించడానికి ఈరోజు సవరణ చేయడం దీనిలో భాగమే. రైల్వే వ్యాగన్స్, కంపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి 12.5 శాతం ట్యాక్స్ ఏదైతే వుందో దాన్ని నాలుగు శాతానికి తగ్గిస్తూ సవరణకు బిల్లు తీసుకరావడం జరిగింది. మంత్రివర్యులు, ఇతర గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, గుట్కా, జర్దా, ఇతర పొగాకు సంబంధించిన ఉత్పత్తుల మీద ట్యాక్స్‌ను 12.5 శాతం నుంచి 25 శాతానికి పెంచడం జరిగింది. అదే రకంగా ఎంట్రీ ట్యాక్స్ విషయంలో ప్రభుత్వం చక్కటి నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో ఎంటర్ అయ్యే గూడ్స్ మీద విధించే ట్యాక్స్ విషయంలో కొంత ఊరట ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, మన రాష్ట్రంలోకి వచ్చిన తర్వాత , సరుకుల మీద వేసే ట్యాక్స్ విషయంలో కొంత వెసులుబాటు కల్పించడం, ఎంట్రీ ట్యాక్స్ విషయంలో

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వర్తకులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది. అనేక సరుకుల మీద పది, నాలుగు, 12.5 శాతం ఈవిధంగా తగ్గిస్తూ, మినహాయింపు ఇవ్వడం జరిగింది. దాదాపు నలభై ఐటె మ్స్‌కు సంబంధించి ట్యాక్స్ తగ్గించడం గానీ, మినహాయింపు ఇవ్వడం గానీ జరిగింది. అంతకు ముందు రూ. 9కోట్ల ఆదాయం ఉంటే 2007-08 అక్టోబర్ వరకు తీసుకుంటే దాదాపు రూ. 9కోట్లు కేవలం ఈ ఆరు నెల లకే వచ్చింది. మార్చి చివరికి చూస్తే రూ. 18 క ఓట్లు సేల్స్ ట్యాక్స్ రూపంలో వచ్చే పరిస్థితి ఉంది. ఈ వ్యాట్ వల్ల ఎన్నో రకాలైన వెసులుబాట్లు మనం కల్పిస్తున్నాం . మంత్రివర్యులకు ఒక చిన్న విన్నపం చేస్తున్నాను. సామాన్యుడు హోటల్‌కు వెళ్లి భోజనం గానీ టిఫిన్ గానీ చేస్తే, రూ. 400, 500 లు బిల్లు వేస్తూ, ఆ బిల్లుకు సగా నికి పైగా వ్యాట్ వేయడం జరుగుతోంది. ఏరకంగా హోటల్స్ వాళ్లు దోపిడీ చేస్తున్నారో గమనించాలి. చాలా భయంకరంగా వసూలు చేస్తున్నారు వ్యాట్. ఏ రేటు ప్రకారం వ్యాట్ వేస్తున్నారో కొంచెం ఆలోచించాలి. ఈ విషయంపై దృష్టి సారించి చెక్ చేయాలని మంత్రివర్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొణతల రామకృష్ణః అధ్యక్షా, మీద్వారా గౌరవ సభ్యులందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. వాళ్లు మనస్ఫూర్తిగా ఈ బిల్లులన్నింటి కీ మద్దతు తెలుపుతూ ఆమోదించినందుకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ బిల్లుల్లో అన్ని ట్యాక్సులు తగ్గింపులే వున్నాయి, ఒక్క టొబాకో ప్రొడక్ట్ సిగరెట్ తప్ప , అన్ని వస్తువుల మీద ట్యాక్స్ తగ్గింపులున్నాయి. బీడీల మీద ట్యాక్స్ అసలే లేదు. బహుశా గౌరవ సభ్యులు తప్పుగా అర్థం చేసుకున్నట్లున్నారు. only tobacco products అంటే cigarette plus other related products మీద తప్ప, బీడీల మీద లేదు. సిగరెట్ ఒక్కదాన్ని మాత్రం అందులో చేర్చారు.

గౌరవ సభ్యులు కళా వెంకట్రావుగారు ట్యాక్స్ రెవెన్యూస్ గురించి అడిగారు. వ్యాట్ సిస్టం వచ్చిన తర్వాత ఏవిధంగా రెవెన్యూస్ ఉంటాయోనని అనుకున్నారు, మనం ఆశించిన విధంగా వస్తాయా లేదా అనుకు న్నారు, అయితే రెవెన్యూస్ చాలా బాగా వున్నాయి అధ్యక్షా . ఈ ఏడాదైతే అక్టోబర్ వరకు రూ. 10287 కోట్లు వచ్చింది. గత ఏడాది ఇదే అక్టోబర్ వరకు రూ. 8870కోట్లు వచ్చింది. అంటే సుమారు ఏడు మాసా లలో రూ. 1829 కోట్లు అదనంగా రెవెన్యూ వచ్చింది. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఈ ప్రభుత్వం వచ్చేసరికి రూ. 9167కోట్లుంటే ఇప్పటివరకు రూ. 10287 కోట్లుంది, గ్రోత్ రేటు చాలా బాగా వుంది. వ్యాట్ మొదలు పెట్టిన సంవత్సరంలో గ్రోత్ రేటు 13.64 శాతం వుంటే రెండో సంవత్సరంలో అది 22.42 శాతానికి పెరిగింది. ఈ సంవత్సరం నేటి వరకు చూస్తే 28.84 శాతం వుంది. ఇతర పెద్ద రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఈ సంవత్సరం సెప్టెంబరు వరకు మన రాష్ట్రములోనే వ్యాట్ గ్రోత్ రేటు ఎక్కువగా వుంది . కర్ణాటకలో 15 శాతం, మధ్యప్రదేశ్‌లో 11 శాతం, గుజరాతులో 18 శాతం వుంటే మన రాష్ట్రంలో 21.3 శాతం వుంది. వ్యాట్ వచ్చిన తర్వాత ట్యాక్స్ రేట్లు బాగా తగ్గించడం జరిగింది. సిమెంటు, ఐరన్, పెయింట్స్, యల్‌పిజి, కిరోసిన్ ఇంచు మించు అన్ని ఐటెమ్స్‌లో కూడా సుమారు రూ. 1500 కోట్ల వరకు ట్యాక్సులు తగ్గించాం . ట్యాక్సులు తగ్గించిన ప్పటికీ గ్రోత్ రేటు బాగానే వుంది. ఈ రెండు సంవత్సరాలలో పెట్రోలియం ప్రొడక్టుల మీద ఒక శాతం, డీజిల్ మీద 0.75 శాతం తగ్గించాం . దీని వల్ల సుమారు రూ. 300 నుంచి రూ. 400 కోట్ల ఆదాయం కోల్పోయిన ప్పటికీ ఎకానమీ బాగా ఉండడం వల్ల గ్రోత్ రేటు బాగానే వస్తోంది. దాంతోపాటు ఈ ఏడాది సియస్‌టి కి సంబంధించి ఈ ఏడాది రూ. 400 కోట్ల నష్టం వచ్చినప్పటికీ సిగరెట్స్ మీద ట్యాక్స్ వేయడం వల్ల రూ. 75 కోట్లు రావచ్చుని మనం అనుకుని నమోదు చేయడం జరిగింది, ఎందుకుంటే గతంలో ఎప్పుడూ సిగరెట్సు మీద ట్యాక్స్ వేయలేదు . తదుపతి ఈ గుట్కా, ఇతర రిలేటెడ్ ప్రొడక్టులు కలుపుతూ సవరణలు తీసుకొచ్చాం

. ఈ సవరణ వచ్చే సమయానికి ఆదాయం సుమారు రూ. 200 కోట్లుంటుంది, ఎందుకంటే ఇంతవరకు రూ. 134 కోట్లు సిగరెట్స్ మీద వచ్చింది. ఈ అంచనాను బట్టే రూ. 200 కోట్లు పెట్టాం . ఎందుకంటే సిగరెట్స్‌కు సంబంధించి సవరణకోసం ఏప్రిల్‌లో బిల్లు పెట్టడం జరిగింది. ఈ మధ్య ఆరు మాసాలు గ్యాప్ వుండడం, ఈ అసెస్‌మెంటు కు రావడం వల్ల రూ. 200 కోట్ల క్రింద నమోదు చేయడం జరిగింది. ఫ్యాక్ట్స్ లోకి వస్తే ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం వుంది. సిగరెట్, గుట్కా విషయంలో ఇంకా ఎక్కువ ట్యాక్స్ వేయాలని, లేకపోతే పూర్తిగా వాటిని నిషేధిస్తే బాగుంటుందని సభ్యులు రాజేందర్‌గారు చెప్పారు. వాస్తవంగా నిషేధించేటటువంటి హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వానికి బ్యాన్ చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ దాన్ని నిషేధించే అవకాశం లేదు. ఇది సుప్రీంకోర్టులో ఒకసారి డెఫర్ అయింది, నిషేధించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నా సుప్రీంకోర్టు కొట్టేయడం జరిగింది. ఇది కూడా అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ నుంచి, డిక్లేర్డ్ గూడ్స్ నుంచి డెలిట్ చేయడం వల్ల, అదనంగా ట్యాక్స్ వేసి డిస్ట్రెస్ చేయాలనే ఆలోచనతో, ఇంతకు ముందు దేముడుగారు మాట్లాడుతూ, చాలా మంది దీని వల్ల అనారోగ్యానికి గురై చనిపోతున్నారని చెప్పారు, దీన్ని డిస్ట్రెస్ చేయాలనే ఉద్దేశ్యంతో ట్యాక్స్ 25 శాతం ప్రతిపాదించడం జరిగింది.

రెవెన్యూస్‌కు సంబంధించి ఇప్పుడు డి ఫార్మ్ రద్దు చేశారు. ఇతర రాష్ట్రాలలో నాలుగు శాతం వుంది, మన రాష్ట్రంలో 12.5 శాతం వుంది. ఈ రాష్ట్రంలో తయారైన విడిభాగాలు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయాలనుకున్నపుడు వీళ్లు కంపీట్ చేయలేని పరిస్థితుల్లో, మిగతా రాష్ట్రాలలో నాలుగు శాతం ట్యాక్స్ వేస్తుంటే మన ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యుఫ్యాక్చరర్స్ 12.5 శాతం వేస్తుండడం వల్ల వారికి ఇబ్బంది కలుగుతుంది కాబట్టి దీని వల్ల మనకు రెవెన్యూ నష్టం ఉన్నప్పటికీ equal play field రావాలనే ఉద్దేశ్యంతో దాన్ని తగ్గించడం జరిగింది. నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, ఈ చట్టాలను తరచుగా మారుస్తున్నారు, దీని వల్ల చాలా కన్‌ఫ్యూజన్ వస్తోంది, దీన్ని పూర్తిగా స్టడీ చేసినట్లుగా లేరని చెప్పారు. వాస్తవంగా గత 38 సంవత్సరాలలో జనరల్ సేల్స్‌ట్యాక్స్ చట్టంలో ఈ విలువ ఆధారిత పన్నును కొత్తగా తీసుకరావడం జరిగింది. దీన్ని బాగా స్టడీ చేసిన తర్వాతే తీసుకరావడం జరిగింది. మన రాష్ట్రంలో చేసిన చట్టాలను ఇతర రాష్ట్రాల వాళ్లు కూడా మార్గదర్శకంగా తీసుకుని వారివారి రాష్ట్రాలలో దాన్ని అమలు చేస్తున్నారు, ఇటువంటి చట్టాలను రూపొందించడానికి మన అధికారాలను ఇతర రాష్ట్రాల వాళ్లు తీసుకపోవడం జరుగుతోంది.

రా. 8.10

**THE ANDHRA PRADESH VALUE ADDED TAX (THIRD AMENDMENT) BILL, 2007**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2007 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

Amendments are deemed to have been moved.

**CLAUSES 2 TO 6**

CHAIRMAN: There are no amendments to Clauses 2 to 6 and they are before the House: The question is:

"That the Clauses 2 to 6 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 2 to 6 were added to the Bill.

**CLAUSES 1 - (OFFICIAL AMENDMENT)**

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 1 (3) substitute with the following:

"(3) It shall be deemed to have come into force with effect on and from 1st April, 2007".

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 1 (3) substitute with the following:

"(3) It shall be deemed to have come into force with effect on and from 1st April, 2007".

(Pause)

Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 1 as amended do stand part of the Bill.

(Pause)

Motion was adopted and the Clause 1 as amended was added to the Bill.

**ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2007 be passed".

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2007 be passed".

(Pause)

Motion was adopted and the Bill was passed.

**THE ANDHRA PRADESH VALUE ADDED TAX (FOURTH AMENDMENT) BILL, 2007**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Fourth Amendment) Bill, 2007 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

Amendments are deemed to have been moved.

**CLAUSES 2 TO 6**

CHAIRMAN: There are no amendments to Clauses 2 to 6 and they are before the House: The question is:

"That the Clauses 2 to 6 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 2 to 6 were added to the Bill.

**CLAUSES 1 - (OFFICIAL AMENDMENT)**

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 1 (3) (a) for the words "6th July, 2007" substitute with 1st September, 2007"

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 1 (3) (a) for the words "6th July, 2007" substitute with 1st September, 2007"

(Pause)

Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 1 as amended do stand part of the Bill.

(Pause)

Motion was adopted and the Clause 1 as amended was added to the Bill.

**ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Fourth Amendment) Bill, 2007 be passed".

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Fourth Amendment) Bill, 2007 be passed".

(Pause)

Motion was adopted and the Bill was passed.

**STATUTORY RESOLUTION**

**Sri** M.A. Gafoor: Mr. Chairman, Sir,I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Value Added Tax (Amendment ) Ordinance, 2007 (A.P. Ordinance No. 10 of 2007) promulgated by the Governor on 18th September, 2007".

CHAIRMAN: Motion moved. The question is:

" That this disapproves the Andhra Pradesh Value Added Tax (Amendment ) Ordinance, 2007 (A.P. Ordinance No. 10 of 2007) promulgated by the Governor on 18th September, 2007".

(Pause)

Motion was adopted and the Statutory Resolution was lost.

**THE ANDHRA PRADESH VALUE ADDED TAX (FIFTH AMENDMENT) BILL, 2007**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

Amendments are deemed to have been moved.

**CLAUSE 2 - NON-OFFICIAL AMENDMENT**

SRI G. KISHAN REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 2 (i) for the words " No tax shall be payable under" substitute with "Tax shall be payable under"

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 2 (i) for the words " No tax shall be payable under" substitute with "Tax shall be payable under"

(Pause)

Motion was adopted and the amendment was lost.

"That the Clause 2 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 2 was added to the Bill.

**<u>CLAUSES 3, 2, 1, ENACTING FORMULA AND LONG TITLE</u>**

CHAIRMAN: There are no amendments to Clauses 3, 2,1, Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Clauses 3, 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 3, 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007 be passed".

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007 be passed".

(Pause)

Motion was adopted and the Bill was passed.

**THE ANDHRA PRADESH VALUE ADDED TAX (SIXTH AMENDMENT) BILL, 2007**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

## CLAUSES 2, 1, ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: There are no amendments to Clauses 2, 1, Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007 be passed".

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007 be passed".

(Pause)

Motion was adopted and the Bill was passed.

## THE ANDHRA PRADESH TAX ON ENTRY OF GOODS INTO LOCAL AREAS (AMENDMENT) BILL, 2007

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2007 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

Amendments are deemed to have been moved.

## CLAUSE 2 - (OFFICIAL AMENDMENT)

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That in Clause 2 for the words "in sub-section (2) after the words, "The Andhra Pradesh Value Added Tax Act, 2005" substitute "in the end of proviso of Clause (c) of Sub-section (1)",

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 2 for the words "in sub-section (2) after the words, "The Andhra Pradesh Value Added Tax Act, 2005" substitute "in the end of proviso of Clause (c) of Sub-section (1)",

(Pause)

Motion was adopted and the amendment was carried.

The question is:

"That the Clause 2 as amended do stand part of the Bill.

(Pause)

Motion was adopted and the Clause 2 as amended was added to the Bill.

## CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2007 be passed".

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2007 be passed".

(Pause)

Motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

## 4. 2007, ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ ( సవరణ) ఆర్డినెన్సు (2007/ఆర్డినెన్సు నెం.11) (నిరాకరిస్తూ)

SRI N. NARASIMHAIAH: Mr. Chairman, Sir, I beg to move:

"That this house disapproves the Andhra Pradesh Chit Fund (Amendment) Bill, 2007"

CHAIRMAN: Motion moved. The question is:

"That this house disapproves the Andhra Pradesh Chit Fund (Amendment) Bill, 2007"

(Pause)

Motion was carried and the Statutory Resolution was lost.

## ప్రభుత్వ బిల్లు

## 9. 2007, ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ ( సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.26) (ఆమోదించబడినది)

SRI J. RATNAKAR RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007 be taken into consideration"

CHAIRMAN: Motion moved. Now the salient features of the Bill.

రా. 8.20

శ్రీ జె. రత్నాకర్ రావు : అందులో సబ్‌కమిటి కూడా మంత్రుల ద్వారా వేయడం జరిగింది. దానిలో శ్రీ రోశయ్య గారు, ధర్మాన ప్రసాద రావు గారు, కొణతాల రామకృష్ణ గారు, కె. జానారెడ్డి గారు సభ్యులుగా వుండి వారు సిఫార్సు చేసినారు. గతంలో వున్న సవరణలు అన్నీ కూడా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. సవరణలలో ముఖ్యమైనటువంటి సవరణలు, ప్రత్యేకంగా చట్టాన్ని సవ రించడానికి నిర్ణయం తీసుకున్న సిఫార్సులు ఏవైతే వున్నాయో, అందులో ఆర్డినెన్స్ వుందో, లక్ష రూపాయలకు సంబంధించి చట్టం ఏదైతే వుందో దానిలో 50 శాతం డ్రాఫ్టు ద్వారా తీసుకున్నారు. ఇప్పుడున్న చట్టం ప్రకారం లక్ష రూపాయల డ్రాఫ్ట్, 50 శాతం బాంకుల ద్వారా ఇస్తే, ఈ బిల్లుకు సంబంధించి ఎవరైతే లక్ష రూపాయలకు చిట్టీ తీసుకుంటారో వారికి గారంటీ కొరకు ఈ సవరణ చేయడం జరిగింది. ఈ చట్ట సవరణ ఎందుకొరకంటే ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 642 చిట్‌ఫండ్స్ వున్నాయి. చాలా వరకు అక్కడ, అక్కడ ప్రజలను ముంచుతున్నారు కాబట్టి గారంటీ కొరకు ఈ బాంకు ద్వారా లక్ష రూపాయలు తీసుకోవడం జరుగుతుంది. రెండవది ఇంతకు ముందు ఈ చిట్‌ఫండ్‌లు ఏవైనా సమస్యలు వచ్చినపుడు అవి సివిల్ కోర్టు ద్వారా పరిష్కారం అయ్యే అవకాశం వుంది. ఆ పరిష్కారం కావడానికి చాలా సమయం తీసుకుంటోంది. కాబట్టి ఇక్కడ లేవనెత్తిన అంశం, రిజిస్ట్రారుకు అధికారం ఇవ్వడం గురించి. దాని వల్ల త్వరగా పరిష్కారం కావడానికి వీలుంటుంది కాబట్టి ఆ అవకాశాన్ని తీసుకోవడం జరిగింది. కాబట్టి, ఈ బిల్లును అమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ వి. నరేందర్ రెడ్డి : అధ్యక్షా, 1971 ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ యాక్టుకు 9 సవరణలు చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తీర్మానంలో ముఖ్యంగా ఈ బిల్లు లోపల మేజర్‌గా కేంద్రాన్ని ఇబ్బంది పెట్టాలని చెప్పినట్లు మనకు అర్థం అవుతుంది. అయితే ఈ చట్టసభల్లో ప్రజలకు ఉపయోగపడే చట్టాలను చేస్తే బాగుంటుందే తప్ప, ఈ చట్టసభలను దుర్వినియోగం చేసుకునే విధంగా తమకు వ్యతిరేకం అయినటువంటి వ్యక్తులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో చేస్తే మాత్రం చట్టసభకు ఉన్న గౌరవం దెబ్బ తినే అవకాశం వుంది. దాదాపు 36 సంవత్సరాల నుండి అమలులో వున్న ఈ చట్టము దేశానికే ఆదర్శంగా వున్నది. ఇంతకు ముందు కూడా కేంద్ర ప్రభుత్వంలో కూడా చట్టము లేని పరిస్థితిలో కూడా 1971 చట్టము ఉన్నపుడు 1981లో కేంద్రప్రభుత్వం ఒక చట్టం తీసుకుని వచ్చింది. మీరు మెన్షన్ చేసిన దానిలోపల ఈ చట్టం లేని రాష్ట్రాలలో కూడా అది ఆటోమేటిక్‌గా

అమలయ్యింది. అయితే ఇక్కడికి కూడా ఈ 1982 కేంద్ర చట్టాన్ని తీసుకునివచ్చినట్లైతే సరిపోయేది. అలాకాకుండా, ఇప్పుడు మనం దీనిలో చూసినట్లైతే, దీన్ని సివిల్ కోర్టుల నుంచి తీసేసి రిజిస్ట్రారుకు అప్పచెప్పాలనే 9 వ క్లాజు డిఫరెంట్‌గా వుంది. ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా ఉన్న వారిమీద ఇబ్బంది పెడదాం అనే ఉద్దేశంతో తన చేతిలోకి తీసుకుని ప్రయత్నం చేస్తోంది. ఎందుకంటే ఈ ఆర్డినెన్స్ తీసుకుని వచ్చి కూడా ఇప్పటికి రెండు నెలలు అవుతుంది. ఈ రెండు నెలల నుంచి కూడా రిజిస్ట్రారు దగ్గర ఒక్క కేసు కూడా పరిష్కారం అయిన పరిస్థితి లేదు. ఏదేమైనప్పటికీ, దీన్ని న్యాయస్థానాల నుంచి తప్పించి కొంత మంది తమకు నచ్చని వ్యక్తులను రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం ఇందులో స్పష్టంగా మనకు కనపడుతున్నది. ముఖ్యంగా వీళ్లకు పెట్టుబడులు, డిపాజిట్లు మొదలుకొని వాటిని స్వీకరించిన వారు ఇతర ఆర్థిక వ్యావహారాలను నిర్వహించకూడదు అని, చిట్‌ఫండ్ కంపెనీలపై నిర్బంధం విధించాలని చెప్పి చేయడం జరుగుతుంది. వాస్తవంగా చట్టాన్ని ఖచ్చితంగా అమలుచేస్తూ వుంటే ఇందులో ఎలాంటి ఇబ్బందులు లేవు. ప్రస్తుతం వున్న చట్టం కింద రెండు సంవత్సరాలకు శిక్షలు పెంచడం, 5 వేల రూపాయలు పెనాల్టీలు పెంచినంత మాత్రాన పరిష్కారం అవుతుందనేది కాదు. ఏవైతే చట్టాలున్నాయో ఆ చట్టాలను అమలుచేసినపుడు అక్కడికే సరిపోయిన పరిస్థితి వుంది. అది అడిగితే ఇందులో మేజరుగా ప్రభుత్వానికి చాలా పనులు వున్నాయి. ముఖ్యంగా రెండు మూడు విషయాలు చెబుతాను. ఎందుకంటే పెద్దలు కిరణ్‌కుమార్ రెడ్డిగారు అక్కడ నుండి మాట్లాడుతున్నారు, కాబట్టి నేను చెబుతున్నాను. ఎందుకంటే ఈ సభ లోపల తమకు అనుకూలమైన వ్యక్తుల కోసం చట్టాలను చేసుకునేందుకు ఈ చట్టసభలను వాడుకుంటున్నారు. తమకు వ్యతిరేకమైన వ్యక్తులను సాధించడానికి కూడా ఇదే సభలో చట్టాలు చేస్తున్నారు. ఒక్కమాట మంత్రి రఘువీరా రెడ్డిగారు. ముఖ్యమంత్రిగారు తన అసైన్డ్ ల్యాండ్స్‌ను చట్టవిరుద్ధంగా వుంచుకున్నారు. ముఖ్యమంత్రిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో అసైన్డ్ లాండ్ చట్టానికి ఇదే చట్ట సభలో సవరణలు తీసుకువచ్చారు. అదే ఈనాడు మార్గదర్శి చిట్‌ఫండ్‌ను గానీయండి, రామోజీరావు గారిని కానీయండి ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవంగా వినియోగదారుల పేరు చెప్పి , ఖాతాదారుల సంక్షేమం పేరు చెప్పి, ప్రభుత్వం తన రాజకీయ ఒత్తిడులకు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నది. ఇది సరైంది కాదు అని చెప్పి ఈ చట్టము, ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఇది కేవలం కక్షసాధింపు కోసం పెట్టిన బిల్లు కాబట్టి ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము.

మిస్టర్ చైర్మన్ ః రాజేందర్ గారు.

శ్రీ ఇ. రాజేందర్ ః అధ్యక్షా, ఈ చిట్‌ఫండ్ వ్యవహారాలు, రెండు రకాలుగా వుంటాయి. ఒకటి ఇల్లీగల్ చిట్లు వుంటాయి. అంటే కులాల చిట్లు గాని, ఊళ్లలో నమ్మకాల మీదగాని ఈ చిట్లను నడుపుతుంటారు. రెండవ రకం చిట్స్ రిజిస్టర్డ్ చిట్స్ వుంటాయి. మొదటి రకానికి సంబంధించినవి మన కంట్రోలు వుండవు. అవి రిజిస్టర్ అయినవి కాదు గాబట్టి, ఊళ్లలో పరిష్కారాలు ఏమైనా వుంటే వాళ్లే చేసుకుంటారు. కానీ ఎక్కువ శాతం మోసానికి గురయ్యేటటువంటి, మోసముచేసే ఆస్కారం ఉన్న చిట్‌ఫండ్స్ అన్నీ కూడా రిజిస్టర్ అయిన చిట్‌ఫండ్స్. గతంలో మానవ విలువలు గొప్పగా వుండేవి, నమ్మకాలు బాగుండేవి. లేబెట్టుడు, ముంచుడు సిస్టమ్ లేకుండేది. ఈ మధ్య కాలంలో అనేక చిట్‌ఫండ్ కంపెనీలు, ఫైనాన్స్‌లు మా కోరుట్లలోను, జగిత్యాలలోను వచ్చాయి. పాపం పేద ప్రజానీకం ఎప్పుడన్నా పెళ్లిళ్ల కోసమనో, లేకపోతే ఇంకొక మంచి అవసరం కోసం వస్తుందనో పైసలు దాచుకుంటే కోట్ల, కోట్ల రూపాయలు ఎగబెట్టి పోయిన సందర్భాలు అనేకం వున్నాయి. కొద్ది మంది వ్యక్తులు ప్రజలను ముంచిన సందర్భాలు అనేకం వున్నాయి. చట్టాలు జడపదార్థాలు కాదు, అవసరం

రీత్యా, ఉపయోగం రీత్యా ఎక్కువ ప్రజానీకానికి మేలు చేసే విధంగా సవరించుకోవడమే తప్ప వేరే ఉద్దేశం వుండదని నేను అనుకుంటున్నాను. కాకపోతే 1971 లో మన చట్టం ఉన్నప్పటికి కూడా 1982 లో కేంద్ర ప్రభుత్వంలో వున్నవాటిని అడాప్ట్ చేసుకోవడంలో మంచి వుందని చెబుతున్నాను అధ్యక్షా. ఇప్పుడు వాస్తవంగా కోర్టుల ద్వారా ఏం పరిష్కారం కావడంలేదు. మేము మంత్రిగారిని కేరేదేమిటంటే మీరు ఏదైతే ఇవాళ అతి త్వరగా పరిష్కారం కావాలని చెప్పి, మీ డిపార్టుమెంట్ పరంగా ఏదైతే పరిష్కరించాలని చెప్పి మీరు తీసుకుంటున్నారో తప్పకుండా దాన్ని మాటల్లో కాకుండా, చేతల్లో జరగాలంటే మీ ఆఫీసులో స్టాఫ్ వుండాల్సిన అవసరం వుంది. ఎవరన్నా అన్యాయం జరిగిందని చెప్పి రాగానే పట్టించుకునే పరిస్థితి వుంటేనే దీనికి న్యాయం జరుగుతుందని మేము భావిస్తున్నాము. మిగతా ఇతరత్రా చిట్‌ఫండ్ కంపెనీలు రాత్రికి రాత్రే మూసేసి పోయినప్పుడు కస్టమర్లకు ఇబ్బందులు కలిగినపుడు డిపార్టుమెంటల్ వ్యవస్థ తూచా తప్పకుండా వాటిని అమలు చేయాలని సూచన చేస్తూ ఈ బిల్లును మా పార్టీ సపోర్టు చేస్తుంది.

రా.8.30

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా ఈ బిల్లుకి సంబంధించినటువంటి ఉద్దేశ్యాలు, దీనికి సంబంధించిన ప్రయోజనాల గురించి ఒకసారి ఆలోచించాలి. మంత్రి గారు చాలా సీనియర్, పెద్ద మనిషి, పాపం అనవసరంగా ఆయన చిక్కులో పడ్డాడేమో అనిపిస్తుంది. చిట్‌ఫండ్ చట్టం ఉంది, పార్లమెంట్ 1982లో చట్టం చేసింది. చట్టం చేసిన తరువాత మనం దానిని అడాప్ట్ చేసుకొని ఇప్పటి దాకా నడిపాము. ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ చట్టం ఆధారం చేసుకొని ఇవన్నీ నడుస్తున్నాయి. లెక్క ప్రకారం రిజిస్టర్డ్ చిట్స్ ఆరు వందల చిల్లర ఉన్నాయని అన్నారు. ఎంత మంది చిట్ హోల్డర్స్ మాకు నష్టం జరిగింది, మాకు అన్యాయం జరిగిందని చెప్పారు? వైట్ కాలర్ అఫెండర్ యాక్ట్ ఆల్‌రెడీ ఉంది. ఎవరెవరైతే డబ్బును మన నుండి మోసం చేసి తీసుకుంటారో వాడి మీద చర్య తీసుకోడానికి మనం ఇక్కడ చట్టం చేసాము. ఏ ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకొచ్చినా, చిట్‌ఫండ్ వ్యాపారాన్ని దెబ్బతీసే పరిస్థితులు వస్తాయి. మనవరకూ మనం ఒకసారి ఆలోచిస్తే ఏ స్టేట్ బ్యాంక్ అయినా సరే, డిపాజిటర్స్ అందరూ కూడా మా డిపాజిట్స్ మాకు ఇవ్వాలని వెళ్తే చేతులెత్తేస్తుంది. వెంటనే బ్యాంకులు దివాళా తీసినంత పని అవుతుంది. ఇది ఆర్థికశాస్త్రంలో ఒక ప్రధానమైన అంశం. చిట్ హోల్డర్స్‌కు రక్షణ కల్పించడానికి చెయ్యడం చాలా మంచిది. ఆ సందర్భంగా మీకు వచ్చిన అనుమానాలు, ఇబ్బందులు ఏమిటి? ఫలానా రిఫరెన్సులున్నాయని చెప్పగలిగితే మంచిది. అవి ఏవి లేకుండా కావాలని దీనిని తీసుకొస్తున్నామంటే చిట్ ఫండ్ వ్యవస్థ ఉండొద్దనా? దాని వల్ల మనకు వచ్చే ట్యాక్స్ అవాయిడ్ చెయ్యబడుతుందా? శ్రీరాంచిట్స్, మార్గదర్శి కాని ఏవైనా సరే, చిట్‌హోల్డర్స్ మేము ఫలానా రూపంగా నష్టపోయామని ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారా? చేస్తే దీనిని సరిచెయ్యాలనే ఆలోచనతో మీరేమైనా చేశారా? అదైనా చెబితే బాగుండేది. అయిదు సంవత్సరాలు ఉండొద్దని అంటున్నారు. మీరెవరు చెప్పడానికి? What is your laws? It is a private chit. ఇది మీకు సంబంధించిది కాదు. మీకు వచ్చే నష్టం లేదు. మీరు మోసేది కాదు. తాగిన వాడే కడతాడు తాళ్ల పన్ను. మీకొచ్చిన ఇబ్బంది ఏమిటి? మీరు రిఫరెన్సులు ఇవ్వకుండా, నష్టం ఫలానా విధంగా జరిగిందని చెప్పకుండా, చిట్ ఫండ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, టోటల్‌గా లేకుండా చేస్తామంటే ఎట్లా? పోనీ మనం ఏమైనా ఫైనాన్షియల్‌గా ఆదుకోగలమా? ఏ బ్యాంక్ కూడా సర్కార్ చెబితే వినదు. అప్పు కూడా ఇవ్వరు. చేను మేసిన కోపాన గాడిదను ఎక్కి తిరిగితే ఎంత అవమానం సార్? చిట్ ఫండ్ వ్యవస్థను నాశనం చేసే విధంగా ఉండకూడదు. చిట్ హోల్డర్స్‌కి ఇబ్బంది జరగకుండా ఉండే విధంగా చూడమని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ చిట్‌ఫండ్ కంపెనీల చట్టం 1971ని అనుసరించి మన రాష్ట్రంలో అమలవుతున్న దానికి 1982 కేంద్రప్రభుత్వ చట్టానికి సవరణలు తీసుకొచ్చారు. మంత్రి గారు చాలా అనుభవజ్ఞులు. ఈరోజు వారు బిల్లు ఆమోదం కొరకు ప్రవేశపెడతారు. దీనికి సంబంధించి అనుభవం ఉన్న మంత్రులు స్టడీ చేసి 9 ప్రతిపాదనలు ఇందులో పొందుపరిచారు. చిట్టీలకు సంబంధించి మంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ చట్టాలు ఎట్లా జరుగుతున్నాయంటే వాడ వాడ, మూల మూలల జరుగుతున్నాయి. కొన్ని రిజిస్టర్డ్ పేరుతో జరుగుతున్నాయి. అందువల్ల ఈ చిట్టీలకు సంబంధించి చాలా మంది మోసపోయారు. దివాళా తీసి నష్టపోయినవారున్నారు. వారు ఆస్తులు అమ్ముకున్న పరిస్థితులున్నాయి. ఇలాంటి పరిస్థితులలో మరింత పకడ్బందీగా చెయ్యడానికి 9 సవరణలు పొందుపరిచారు. ఈ సవరణ లు దాదాపు అన్నీ బాగానే ఉన్నాయి. మాకేమి అభ్యంతరం లేదు. రిజిస్ట్రేషన్ శాఖ వారు దీనిని అమలు చెయ్యగలుగుతారా అనేది ఒక సందేహం ఉంది. ఇవ్వాళ వాళ్లకు సిబ్బంది లేదు. చట్టాలు చెయ్యడం కాదు, చట్టాలు అమలు చెయ్యడం ప్రధానమైన అంశం. వీళ్లకు సంబంధించిన విషయంలో 9 నిబంధనలు చేశారు. లక్ష రూపాయల కంటే వాళ్లు చిట్టీ నడిపే పరిస్థితి లేదు. 5 లక్షలు, 3 లక్షలు, 2 లక్షలు ఇట్లా నడుస్తున్నాయి. అందువల్ల చిట్టీలకు సంబంధించిన విషయంలో కంట్రోలింగ్ చెయ్యడానికి, చెకప్ చెయ్యడానికి రిజిస్ట్రేషన్ చేసుకోడానికి రూల్స్‌లో ఏమైనా పెడతారా? వాటిని రెగ్యులరైజ్ చెయ్యడానికి ప్రతిపాదన ఉందా? ఒక విలేజ్, మండలం చూసుకొని కంట్రోలింగ్ చెయ్యడానికి, చెకప్ చెయ్యడానికి సెటర్‌రైట్ చెయ్యడానికి పద్ధతులు ఏర్పాటు చేస్తారా? ఏమీ లేకుండా కేవలం చట్టం చేసి పెడతామంటే ఎట్లా ? చట్టం ఉందనిపించుకోడానికి వీలు ఉంటుంది తప్ప మరొకటి కాదు. అందువల్ల దీనిని అమలుపరచడానికి చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని అడుగుతూ దీనిని మా పార్టీ వైపు నుండి ఆమోదిస్తున్నాము.

جناب سید احمد پاشاہ قادری: اسپیکر صاحب! جو بل پیش کیا گیا ہے، اس کے تعلق سے میں ایم آئی ایم کی طرف سے کہنا چاہتا ہوں کہ آج جو chit funds غیر قانونی طور پر چل رہے ہیں، اس کے تعلق سے بھی ہم کو غور کرنا ہے۔ اس سے خصوصاً غریب لوگوں کا استحصال ہوتا ہے اور غریب لوگ اسکا شکار ہوکر پریشان ہوتے ہیں۔ اس تعلق سے آپ جو قوانین اور rules بنا رہے ہیں، اس میں اور سختی ہونا چاہئے۔ آپ نے ابھی ایک لاکھ روپے کا ذکر کیا، اس میں اور اضافہ ہونا چاہئے، کیونکہ یہ ایسے کاروبار ہیں، جن سے کئی لوگ آج پریشان ہیں، اور اس کی آڑ میں انٹرسٹ کا کاروبار کرنے والوں، سود کھانے والوں کو ایک موقع ملا کہ وہ illegal طور پر چٹ فنڈ یا پھر سود کے کاروبار حیدرآباد میں اور خصوصاً پرانے شہر میں کر رہے ہیں جس سے غریب لوگ متاثر ہو رہے ہیں، حکومت کو چاہئے کہ اس سلسلہ میں سخت قوانین بنائیں تا کہ غریب لوگوں کا استحصال نہ ہو سکے، بلکہ غریبوں کا تحفظ ہو سکے۔ اس تعلق سے بھی آپ کو سختی کرنا چاہئے، اس لئے کہ اس میں سب سے زیادہ نقصان غریب شہریوں کا ہوتا ہے۔ میں چاہوں گا کہ اس تعلق سے بھی حکومت غور کرے۔ اس بل کی ہم تائید کرتے ہیں۔

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, దేవుడు మంత్రి గారు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆయన ఎండోమెంట్స్ మినిస్టర్. ఈ పొరపాటు ఆయనతో చేయించడం నాకు చాలా బాధ కలుగుతుంది.

CHAIRMAN: He also holds that portfolio.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈ బిల్లు వారి నాయకత్వంలో రావడం నాకు బాధ కలుగుతుంది. వారు సబ్‌కమిటీలో లేరు. వారుంటే అనుకోవచ్చు. వారు చేసిన పాపం ఈ మంత్రి గారు మొయ్యవలసి వస్తుంది. అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు ఉంది. ఆ రకంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. రాజకీయ దురుద్దేశ్యంతో, వ్యక్తిగత కక్ష సాధించాలని చేస్తున్నారు. ఈ చట్టం కారణంగా, చిట్‌ఫండ్ కంపెనీలు ఎవరూ రిజిస్టర్ చేసుకోవద్దు, ఇల్లీగల్‌గా నడుపుకుంటే బాగుంటుంది అన్నట్లు ఉంటుంది. డిపాజిట్స్ వంద శాతం చెయ్యవలసి వస్తుంది, లక్ష రూపాయల చిట్ ఉంటే యాభై శాతం బ్యాంక్ గ్యారెంటీ, యాభై శాతం క్యాష్ ఇవ్వాలి. ఇప్పుడు ఫిఫ్టీ పర్సెంట్ క్యాష్ ఉంది. ఇప్పుడు వంద శాతం చెయ్యడంతో ఇల్లీగల్ కంపెనీలు పెరుగుతాయా? ఇల్లీగల్ కంపెనీలు పెరగడం కోసం ఈరోజు మీరు చేస్తున్న చట్టం ఉపయోగపడుతుందా లేదా అనేది ఆలోచించాలి.
రా.8-40

చట్టం యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి గానీ విరుద్ధంగా ఉంది. ఇప్పుడు తెస్తున్న చట్టం విరుద్ధంగా ఉంది. మంత్రివర్గ ఉపసంఘ రిపోర్టు ఎప్పుడు వచ్చింది? అసలు ఏ ఆధారంగా మంత్రివర్గ ఉపసంఘాన్ని వేశారు. మంత్రివర్గ ఉపసంఘం వేయడం చాలా విచారకరం . మంత్రివర్గ ఉపసంఘం 8.6.2006వ తేదీన ఉదయం పదిన్నర గంటలకు సమావేశమై పది గంటల నలభై ఐదు నిమిషాలకు ముగిసింది. బిస్కట్లు తిని, టీ తాగి వెళ్లిపోయారు. మంత్రివర్గ ఉపసంఘంలోని సభ్యులు శ్రీ కొణతల రామకృష్ణగారు సమావేశానికి లేరు. ముసాయిదా సిద్ధంగా ఉందని కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. మంత్రివర్గ ఉపసంఘం గురించి వారికి తెలియదు.

ఇప్పుడు చిట్ ఫండ్ కంపెనీలలో సుమారు నలభై వేల మంది ప్రత్యక్షంగా, లక్షమంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. (అంతరాయం)

మీరు వినండి అయ్యా. 1982లో కేంద్ర ప్రభుత్వం చిట్ ఫండ్‌ల చట్టం చేసింది. అప్పటినుంచి ఇప్పటికి జ్ఞాపకం వచ్చిందా వీరికి. 2006వ సంవత్సరంలో మీరు సవరణలు తీసుకరావాలని అనుకున్నారు. 2007లో చట్టానికి మనం సవరణ చేస్తున్నాం . 1982 నుంచి లేని ఇబ్బందులు ఇప్పుడెందుకు వచ్చాయి. చిట్ ఫండ్ కంపెనీలలో డిపాజిట్లు బాగా పెరగడంతో అదీ రెండు ప్రముఖ కంపెనీలు అనగా మార్గదర్శి, మరియు శ్రీరామ్ చిట్ ఫండ్స్. రాష్ట్రంలో మొత్తం చిట్ ఫండ్ బిజినెస్‌లో సుమారు పద్నాలుగు శాతమే ఈ రెండు కంపెనీలు నిర్వహిస్తున్నాయి. మిగతా డెబ్బై ఆరు శాతం బిజినెస్ చిన్న, మధ్యతరగతి చిట్ ఫండ్ కంపెనీలు నిర్వహిస్తున్నాయి. ఈ చట్టానికి సవరణలు తేవాలని అనుకున్నప్పుడు చిట్ ఫండ్ కంపెనీల యజమానులు రూలింగ్ పార్టీకి సంబంధించిన వారిని సంప్రదించి మాకు చాలా నష్టం జరుగుతుందని, పెద్ద కంపెనీల బిజినెస్ పద్నాలుగు శాతం మాత్రమేనని వారు తెలియజేస్తే రూలింగ్ పార్టీ వారు ఏమన్నారంటే బస్సులో ప్రయాణిస్తున్న ఒకరిని చంపాలని బాంబులు పెడితే, అతడు చనిపోవచ్చు, మిగిలినవారు కూడా చనిపోవచ్చు. మా లక్ష్యం అతడే కాబట్టి, మిగతావారు బాధపడవద్దు అని అప్పటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కేశవరావుగారు చెప్పారు. ఆ విషయం పాలకపక్షంవారికి ఇప్పుడు జ్ఞాపకం వచ్చి ఉంటుంది. డిపాజిట్లు పెరగడంద్వారా లిక్విడిటీ పెరుగుతుంది, దానితో అనేక కంపెనీలు మూతపడే పరిస్థితి వస్తుంది. ఇల్లీగల్ కంపెనీలు పెరగడానికి అవకాశముంటుంది.

(అంతరాయం)

కాబట్టి మంచిగా జరుగుతున్న వ్యాపారం వలన మీకు ఇబ్బంది ఏమీ లేదు. మీరు ఈ రకంగా వంద శాతం డిపాజిట్ పెంచడం, ముప్పై ఆరు సంవత్సరాల నుంచి చట్టానికి ఈరోజు సవరణలు చేయాల్సిన అవసరమేముంది? ఇలా సవరణలు ప్రతిపాదించడం చాలా బాధాకరం . చిట్ ఫండ్ కంపెనీలకు సంబంధించిన కేసులు ఇప్పటిదాకా కోర్టుకు వెళ్లేవారు. కానీ సవరించిన చట్టం ప్రకారం ఆ అధికారం రిజిస్ట్రార్లకు కట్టబెడుతున్నారు. రిజిస్ట్రార్లు ఎంత పని ఒత్తిడితో ఉంటారో అందరికీ తెలిసిందే. అటువంటప్పుడు రిజిస్ట్రార్లు కేసులు ఎలా సెటిల్ చేస్తారు. ఈ విధంగా సవరించినచో పరోక్షంగా మదుపుదార్లకు కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇప్పుడు సవరణ ప్రతిపాదించినట్లు రిజిస్ట్రార్‌లకు కాకుండా తిరిగి ఆ అధికారం కోర్టులకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: కిషన్‌రెడ్డిగారూ, తొందరగా మీరు కంప్లీట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్‌రెడ్డి: ఒకరిద్దరు వ్యక్తులను సాధించడానికి ఇంత పథకం చేయకూడదు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతున్నది వారి పార్టీ అభిప్రాయమా, లేక వారి వ్యక్తిగత అభిప్రాయమా? మీరు ఆరు వందల మంది గురించి మాట్లాడుతున్నారా లేక అయిదు లక్షలమంది గురించి మాట్లాడుతున్నారా అని తెలుసుకోగోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, చిట్ ఫండ్ కంపెనీలు బాగా నడిచినచో చిట్ వేసినవారికి కంపెనీలు డబ్బులు చెల్లించగలుగుతాయి. చిట్ ఫండ్ కంపెనీ నడవకపోతే కిరణ్‌కుమార్ రెడ్డిగారు, రాజశేఖరరెడ్డిగారు గానీ ఇవ్వరు. మార్గదర్శి చిట్ ఫండ్ మూతపడితే అందులో మదుపుదార్లకు మీ ప్రభుత్వం డిపాజిట్ మొత్తాలు తిరిగి చెల్లిస్తారా? అవి బాగుంటనే డిపాజిట్‌దార్లు బాగుంటారు. మీరు కంపెనీలను వేధించినట్లయితే, ఇబ్బందులకు గురిచేసినట్లయితే ప్రజలు ఇబ్బ ంది పడతారు. నలభై వేల మంది ప్రత్యక్షంగా, నాలుగు లక్షలమంది పరోక్షంగా చిట్ ఫండ్ కంపెనీలద్వారా ఉపాధి పొందుతున్నారు. వారు నష్టపోతే వారికి డబ్బులు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ఇస్తారా అని అడుగుతున్నాను. కిషన్‌రెడ్డి భారతీయ జనతా పార్టీ సభ్యునిగా ఏమి మాట్లాడినా పార్టీ నియమ నిబంధనల మేరకు, విధానాల మేరకు మాట్లాడతాడు తప్ప మీ పార్టీలాగా ఒక్కో నాయకుడు ఒక్కో విధంగా వారిష్టం వచ్చినట్లు మాట్లాడరు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం విషయంలో మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఎలా మాట్లాడుతున్నారో మేం చూడడంలేదా. మా పార్టీకి క్రమశిక్షణ ఉంటుంది, పాలసీలు కరెక్టుగా ఉంటాయి.

మిస్టర్ ఛైర్మన్: కిషన్‌రెడ్డిగారూ, మీరు ముగిస్తారా? లేదా?

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిః      అధ్యక్షా, ఒక వోటుకు రెండు రాష్ట్రాలు ఏమయ్యాయని వారిని అడుగుతున్నాను.  మీరు కూడా మాట్లాడడం దేనికి.  మీ సభ్యుల సంఖ్య పన్నెండునుంచి రెండుకు వచ్చింది. మిత్రులను  బాగా సెలక్ట్ చేసుకో.  ఇక ముందు ఆ రెండు కూడా మిగలవు.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఒక వోటు రెండు రాష్ట్రాలు అని ప్రకటించినా పార్టీ నిర్ణయంమేరకు చెప్పాం . తెలంగాణ రాష్ట్రం కోసం సపోర్ట్ చేస్తాం .  కానీ మీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి.  మేం చెప్పినదానికి కట్టుబడతాం .  మీలాగా మార్చుకోం .  ఈ సందర్భంగా నేనొకటి కోరుతున్నాను.  కేవలం మార్గదర్శి సంస్థకు నష్టం కలిగించడంకోసం మాత్రమే ఈ సవరణ తీసుకొస్తున్నారు.  దీనివలన అక్రమ చిట్ ఫండ్ కంపెనీలు పెరిగిపోతాయి.  దానితో ప్రజలకు నష్టం జరుగుతుంది.  ప్రభుత్వం ఇప్పుడు తెస్తున్న సవరణలు నిలిపివేసి గతంలో ఉన్న చట్టాన్ని కొనసాగించండి.  డిపాజిట్ మొత్తాన్ని యాభై శాతం నుంచి వంద శాతానికి పెంచవద్దు అని కోరుతున్నాను.  అదే విధంగా రిజిస్ట్రార్ వద్ద సెటిల్‌మెంట్ కాకుండా దయచేసి కోర్టులకు సెటిల్మెంట్ చేసే అధికారాన్ని ఇవ్వండని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్‌ః   అధ్యక్షా, చిట్ ఫండ్ కంపెనీలలోని చందాదారులకు రక్షణ కల్పించడంకోసం ఆంధ్రప్రదేశ్ చిట్ ఫండ్ చట్టం 1971ను పటిష్టపరుస్తూ కేంద్ర చిట్ ఫండ్ కంపెనీల చట్టం 1982లోని కొన్ని నిబంధనలు ఇందులో చేర్చుటకు  ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. నిజం చెప్పాలంటే నేటి సమాజంలో చిట్ ఫండ్ కంపెనీలు జరిపే దుష్పరిణామాలను చూస్తుంటే ఈ ఆలోచన గత ప్రభుత్వ నాయకులకు వచ్చి ఉంటే ఎన్నో కుటుంబాలు ఈరోజున  రోడ్డున పడే దుస్థితి కలగకపోను.
రా.8.50

శ్రీమతి యస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత)  ః  అధ్యక్షా, చిట్‌ఫండ్ వ్యాపారంలోని చందాదారులకు రక్షణ కల్పించటం కోసం ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ చట్టం, 1971 ని పటిష్ట పరుస్తూ కేంద్ర చిట్ ఫండ్ చట్టం, 1982 లోని కొన్ని నిబంధనలను ఇందులో చేర్చుటకు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను.  నిజం చెప్పాలంటే నేటి సమాజంలో చిట్‌ఫండ్ కంపెనీల వల్ల జరిగే దుష్పరిణామాలను చూస్తూ ఉంటే ఈ ఆలోచన గత ప్రభుత్వంలోని నాయకులకు వచ్చి ఉంటే ఎన్నో కుటుంబాలు ఈ రోజు రోడ్డున పడే దుస్థితి కలగి ఉండేది కాదు. **Better late than never** అన్నట్లు  ఈ ప్రభుత్వం ఈ బిల్లులో కొన్ని సవరణలు చేయతలపెట్టినందుకు గౌరవనీయులైన మంత్రి శ్రీ రత్నాకరరావు గారిని అభినందిస్తున్నాను.

ఈ చిట్‌ఫండ్ కంపెనీలు మధ్య తరగతి మరియు అల్పాదాయ వర్గాలను ఒక మెట్టు పైకి ఎక్కించటానికి ఆసరాగా ఉంటాయనే సదుద్దేశంతో 1971 లో ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్‌ల చట్టాన్ని ఆనాటి ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.  కానీ వీటి వల్ల చిట్స్ కట్టిన వాళ్లకు వాళ్ల ప్రయోజనం కోసం కాకుండా కేవలం ఆ కంపెనీలకు లాభాలను చేకూరుస్తున్నాయి. కనుక ఖచ్చితంగా ఇప్పుడు తీసుకు వచ్చిన ఈ చట్టాన్ని అందరు కూడా ఆమోదించాలి.  అంతే కాకుండా ప్రస్తుత వాటి పని తీరు, కంపెనీలు చేసిన మోసాలు చూస్తూ ఉంటే ఏ ఆశయంతో ఈ సంస్థలు మొదలయ్యాయో ఆ ఆశయాలకు విరుద్ధంగా నడుస్తూ ప్రజల ఆశలను అడియాశలు చేయడమే కాకుండా ఇంకా ఎన్నో కుటుంబాలు చితికి పోవడానికి కూడా కారణభుతులవుతున్నాయి. ఇది నిజంగా దురదృష్టకరం.  మధ్య తరగతి కుటుంబాల వారికి వరాలుగా ఉండాల్సిన చాలా కంపెనీలు వాళ్ల పాలిట శాపాలుగా మారుతున్నాయనడంలో అతి శయోక్తి కాదు.

ఎన్నో మధ్యతరగతి కుటుంబాలు మరియు అల్పాదాయ వర్గాలు బీద, బడుగు వర్గాల వారు తాము కష్టపడి సంపాదించిన వాటిలో కొంత మొత్తాన్ని ప్రతి నెలా పొదుపు చేస్తూ వారి పిల్లల బంగారు భవితవ్యానికి బాటలు వేయాలన్న ఆలోచనతో జమ చేస్తే కొందరు స్వార్థపరులు ప్రజలను మోసం చేస్తూ ఆ డబ్బును తమ స్వప్రయోజనాలకు వాడుకొని మధ్యలోనే ఆ కంపెనీలను ఎత్తి వేయటంతో ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమై వీధిన పడడమే కాదు ఎందరో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు మన సమాజంలో కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. చట్టాన్ని మార్పు చేయడమే కాదు ఆ చట్టం సక్రమంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యతను స్వీకరించి అనధికార చిట్‌ఫండ్‌ల సంస్థలను సమూలంగా తీసి వేయడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం చాలా అవసరం.

అంతే కాకుండా ఈ అనధికార చిట్‌ఫండ్‌ల వల్ల కలిగే అనర్థాలను ప్రచార సాధనాల ద్వారా తెలియ చేసి వీటి పట్ల పూర్తి అవగాహనను కల్పించాలి. అంతే కాకుండా ఈ వ్యాపారానికి మూల ధనం కనీసం లక్ష రూపాయలు ఉండాలన్నది ఒక మంచి సూచన. మొత్తం పై వంద శాతం రక్షణ పద్ధతి కల్పించడం వల్ల ప్రజలలో వాటి పట్ల అభద్రతా భావం తొలగి పొదుపు చేయడానికి ఎక్కువగా ముందుకు రావడం జరుగుతుంది. చిట్‌ఫండ్ కంపెనీలు చేసే మోసాలు మరియు అనధికార కంపెనీలు చేసే మోసాలను అరికట్టాలంటే రెండు సంవత్సరాల కారాగారవాసం మాత్రమే కాదు వీటికి నాన్ బెయిలబుల్ వారెంటు జారీ చేసి యింకా కఠినంగా శిక్షించడం, జరిమానా కూడా విధించాలి.

అంతే కాకుండా వినాయకుడి పెళ్లికి వేయి విఘ్నాలు అన్నట్లుగా ఏ మంచి పనికైనా ఎన్నో అడ్డంకులు రావడం సహజం. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సమాజంలోని చిట్స్ కట్టే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈ వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడానికి మన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు చేస్తున్న ఈ ప్రయత్నానికి అందరు కూడా పూర్తి సహకారం అందించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.శ్రీనువాసులు రెడ్డి (కొవ్వూరు) : అధ్యక్షా, ఈరోజు గౌరవ దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖామాత్యులు, పెద్దలు రత్నాకరరావు గారు ప్రవేశ పెట్టిన బిల్లును స్వాగతిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిట్‌ఫండ్ వ్యాపారాన్ని క్రమబద్ధీకరించి, నియంత్రించడం కోసం రాష్ట్ర శాసన మండలి ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ చట్టాన్ని 1971 సంవత్సరంలో తయారు చేసారు. ఈ చట్టాన్ని పార్లమెంటు 1982 వ సంవత్సరంలో కొన్ని సవరణలతో ఆమోదించింది. అప్పటి చట్టంలో సవరణలు తీసుకు రావడానికి ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం మంత్రుల ద్వారా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. వారు ఈ చట్టాన్ని పూర్తిగా అధ్యయనం చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. దాని ప్రకారం ఈ చట్టంలో సవరణలు తీసుకు రావడం ఒక మంచి పరిణామానికి దారి తీసిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

కొంత మంది వ్యక్తుల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏదో ద్వేషం ఉందని ఆ ద్వేషంతోనే ఇటువంటి సవరణలు చేసారని భ్రమను కల్పించడానికి కొంత మంది సభ్యులు చేసిన ప్రయత్నం ఎంత వరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. గౌరవ మంత్రిగారు రిజిస్టర్డ్ చిట్‌ఫండ్‌లు ఈ రాష్ట్రంలో 672 ఉన్నాయని చెప్పారు. గౌరవ సభ్యులు శ్రీ కిషన్ రెడ్డి గారు, మా పార్టీ విధానం మా పార్టీ లక్ష్యం అని

చెప్పారు. వారిని రేపు పొద్దున్నే నా తోటి రమ్మని చెప్పండి. ఈ సిటీ ఏరియాలో ఒక్కొక్క పోలీస్ స్టేషన్‌లో ఈ అనధికార చిట్‌ఫండ్‌లకి సంబంధించి ఎన్ని వందలు కేసులు నమోదు అవుతున్నాయో తెలుస్తుంది. అధికారికంగా 300075 మంది ఇప్పటికి చిట్స్ కడుతున్నారు. సామాన్య మానవులు, చిన్న చిన్న వ్యాపారస్థులు, చిన్న చిన్న ఉద్యోగస్థులు తమ పిల్లల పెళ్ళిళ్ల కోసం, తమ బ్రతుకు దెరువు కోసం ఏదో విధంగా డబ్బును దాచుకొనే ప్రయత్నం చేస్తున్నారు. వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని రాష్ట్రంలో ఉన్న కొన్ని అనధికార చిట్‌ఫండ్ కంపెనీలు వాళ్లను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

కొంత మంది గౌరవ సభ్యులు నాణానికి ఒక వైపు చూస్తున్నారు మరొక వైపు కూడా చూడ వలసిన అవసరం ఉన్నది. ఒక వ్యక్తినో, ఒక సంస్థనో లక్ష్యం చేసుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి లేదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా అనధికారికంగా యాభై లక్షల మందికి పైగా చిట్స్ కడుతున్నారు. ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న సవరణ చేయకపోతే ఈ చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని అనధికార చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసం చేసే అవకాశం ఉంది. కాబట్టి సామాన్య మానవుడి భద్రతకు ఈ చట్టంలో సంస్కరణలు అవసరం. ఈనాడు చిట్‌ఫండ్ కంపెనీల అవసరం ఉంది. పేదవాడు దాచుకొనే డబ్బుకి భద్రత ఉండాలంటే తప్పనిసరిగా చట్టం తీసుకు రావలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ చట్టం లో సవరణల కోసం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీని నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. చేసిన సవరణల్లోని ఉన్న దాంట్లో 6 వ పాయింటులో రెండు సంవత్సరాల కారాగార వాసం మరియు 5 వేల రూపాయల పెద్ద మొత్తంలో జరిమానా అని వ్రాసారు. 5 వేల రూపాయలని మంత్రిగారు పెద్ద మొత్తం అని భావించారు. నేను తమ ద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే అనధికారికంగా ఎక్కడైనా డిపాజిట్లు సేకరించినా, అనధికారికంగా ఎక్కడైనా వ్యాపారం నిర్వహించినా, సామాన్య ప్రజల్ని ఎవరు మోసం చేసే ప్రయత్నం చేసినా వారందరి మీదా 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు : గౌరవ సభ్యులు నరేంద్ర రెడ్డి గారు, అహ్మద్‌భాషా గారు, ఖాద్రి గారు, నోముల నర్సింహయ్య గారు, కిషన్ రెడ్డి గారు, స్వర్ణ సుధాకర్ గారు, శ్రీనివాస రెడ్డి గారు, రాజి రెడ్డి గారు, వెంకట రెడ్డి గారు, రాజేందర్ గారు మొదలైన గౌరవ సభ్యులు ఈ చిట్‌ఫండ్ చట్టం గురించి మాట్లాడారు. కిషన్ రెడ్డి గారికి నా కొడుకు వయస్సు కన్నా ఇంకా తక్కువ ఉంటుంది అనుకొంటున్నాను. వారు నా గురించి దేవుడి మంత్రి అన్నారు, పాపం అన్నారు, మళ్లా ఎన్ని మాట్లాడాలో అన్ని మాట్లాడారు. ముఖ్యంగా ఒక బస్సులో ఒక ప్రయాణీకుడిని చంపటానికి బాంబు పెడతారు అని అన్నారు. గాంధీ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వారిలో నేనొకడిని. నాకు ఏ ఒక్కరిని కూడా చంపే ఉద్దేశం లేదు. నేను ఒక చెంప మీద కొడితే రెండో చెంప చూపించే వాళ్లలో నేనొకడిని. సభ్యులందరకు తెలుసు నేను సమితి ప్రెసిడెంటుగా, సర్పంచ్ గా పనిచేసాను. దేవాదాయ శాఖా మంత్రిగా ఉన్న సత్యనారాయణరావు గారు రాజీనామా చేస్తే నేను మంత్రిగా వచ్చాను. ఆ విషయం సభ్యులందరూ గుర్తుంచుకోవాలి. నాకు తెలిసి మా ప్రాంతంలో చాలా మంది చిట్‌ఫండ్ కంపెనీలు పెట్టారు. వారికి ఎలాంటి అనుమతి లేకపోయినా చిట్‌ఫండ్ కంపెనీ పెట్టి కోట్ల రూపాయలు ప్రజల డబ్బును దోచుకున్నారు. ఈ విధంగా మోసపోయి ఏడ్చే వారిని నేను చూసాను. నా దగ్గరికి వచ్చి ఫిర్యాదు చేసిన వారితో కేసులు పెట్టించాను. ఆ డబ్బును దోచుకున్న వారు జైళ్లకు పోయి కూడా తిరిగి వచ్చారు. ఆ విధంగా డబ్బును దోచుకున్న వారు వేరే వారి పేరు మీద ఆస్తులు పెట్టి తిరిగి దక్కించుకునే పయత్నం చేసారు.
రా. 9.00

శ్రీ జె. రత్నాకర్ రావు : అందులో ముఖ్యంగా ప్రతి నెలా జీతం వస్తే చిట్ కట్టేవాళ్లు వున్నారు. లక్ష రూపాయల కంటే మించిన వారు కాకుండా, చిన్న చిన్న కమతాలకు మించిన వారు ఎవరున్నారో వాళ్లను పరిరక్షించడానికే తప్ప ఇంకొకటి కాదు. 50 శాతం నుంచి 100 శాతం చేశారు అనే మాట వాస్తవం కాదు. ఇంతవరకు వున్నది 50 శాతం అయితే ఇంకొక 50 శాతం పెంచాము. ఎందుకొరకు పెంచామంటే ఎక్కడపడితే అక్కడ చిట్‌ఫండ్ కంపెనీలు ఓపెన్ చేసి తెల్లవారేసరికి లాక్ చేసుకుని వెళ్లిపోతే, వాళ్లు బజారున పడే పరిస్థితి వుంది. కాబట్టి కొన్ని నిబంధనలు తీసుకుని 1982లో ఏదైతే కేంద్ర ప్రభుత్వం తీసుకున్నదో అందులో నుంచి కొన్ని సవరణలను తీసుకోవడం జరిగింది.

(అంతరాయం )

అయితే కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ నలుగురు మంత్రుల వరకు చిట్టీలు అవసరం లేదు అన్నారు.

( కాంగ్రెసు సభ్యుల నుంచి కొందరు మరి కిషన్ రెడ్డి గారికి డబ్బులు, చిట్టీలు అవసరం లేదా అని అన్నారు. )

వారికి అవసరం లేదు. ఎందుకంటే వారు వెంకయ్య గారి శిష్యులు కాబట్టి వారికి అవసరం లేదు. లేదు నేను ఆ మాట అనడం లేదు. డబ్బుల సంగతి నాకు తెలియదు. ఇప్పుడు మేము ఏదైతే సవరణ చేశామో, దానిలో కోర్టులో ఎన్ని కేసులు పెండింగులో వున్నాయంటే 3000 కేసులు పెండింగులో వున్నాయి. పాపం చిట్టీలు కట్టిన వారందరూ కూడా తిరిగి తిరిగి అలసిపోయిన సందర్భం . ఈ రోజు మేము తీసుకున్నటువంటి సవరణ కూడా కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటు వంటి దాని నుంచి తీసుకోవడం జరిగింది. తీసుకున్న సవరణ ద్వారా మంచి ఏదైతే వుందో దాని కొరకు మేము యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నాము, చాలా వరకు ట్రైనింగ్ ఇస్తున్నాము. ఎందుకంటే ఈ చిట్టీ కట్టినవారు ఎవరైతే వుంటారో వాళ్లు తొందరగా పరిష్కారం కావాలన్న ఆలోచనతో వస్తారు. వీలైనంత తొందరగా పరిష్కారం చేసే దాని కొరకు సమాయత్తం చేస్తున్నాము. ఆఫీసర్లను పెడుతున్నాం. ట్రైనింగ్ కూడా ఇస్తున్నాం. ఎటువంటి సంఘటనలు జరగకుండా వుండే బాధ్యతను కూడా తీసుకుంటాం అనే మాట కూడా ఇస్తున్నాము. ఇప్పుడున్న మరొక సమస్య ఏమంటే దాదాపు 642 సంఘాలలో దాదాపు 4 లక్షల రూపాయల వరకు గ్రామీణ ప్రాంతాల వారు ఎవరైతే చిల్లర జీతాలు తీసుకుంటున్నారో అటువంటి వాళ్ల పరిరక్షణకే తప్ప ఇంకొకరికి కాదు. ఎవరి మీద కక్ష సాధించే ఆలోచన లేదు. ఎందుకంటే ఎక్కడపడితే అక్కడ పెడుతున్నారు, కాబట్టి ఎక్కడపడితే అక్కడ లేబట్టుకుపోతున్నారు కాబట్టి రిజిస్టరు చేసుకుంటేనే బాగుంటుందనే కార్యక్రమమే గాని, రామోజీరావు గారి గురించి నాకు జ్ఞాపకం లేదు, దాని మీద అలోచన లేదు. ఎందుకంటే రామోజీరావుగారిని గురించి అలోచన చేసే అంత గొప్ప మనిషిని కూడా కాదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : ఆ ఆలోచన సబ్ కమిటి చేసింది సార్ .....

శ్రీ జె. రత్నాకర్ రావు : సబ్‌కమిటీలో కూడా అటువంటి ఆలోచన లేదు. కిషన్ రెడ్డి గారు మీరు నా ద గ్గరకు వస్తే చూపిస్తాను. అది ఇక్కడ చెప్పదలుచుకోలేదు. అటువంటి పెద్ద వాళ్లకు చాలా లాభాలు వస్తున్నాయి, చాలా బిజినెస్‌లు కూడా చేస్తున్నారు. చిట్‌ఫండ్ బిజినెస్ చేస్తున్న వారు ఇంకొక బిజినెస్ చేసే దానికి వీలు లేదు. అది కాకుండా ఎవరి ఇష్టము వచ్చినట్లు వారు బిజినెస్ చేస్తున్నారు కాబట్టి, దాన్ని నివారించడానికే ఈ కార్యక్రమం తప్ప ఇంకొకటి కాదు అనే మాట మీ ముందు వుంచుతున్నాను. అయితే నర్సింహయ్యగారు మాట్లాడుతూ వారు కూడా పాపం పెద్దమనిషి వారు ఇరకాటంలో పెట్టడానికి ప్రయత్నించి, ఎంత ఇరకాటంలో పెట్టాలో అంత పెట్టారు. వారు కూడా ఒక మాట అన్నారు. ఏనుగునెక్కిన వాడు గాడిద నెక్కుతాడా అని. సాధారణంగా మన ఆంధ్రప్రదేశ్‌లో ఏనుగునెక్కే వారు చాలా తక్కువ మంది. నేనైతే అసలు చూడలేదు.

గాడిదనెవరు ఎక్కిస్తారంటే ప్రజలందరికీ దుర్మార్గము చేసినవాడు, బాగా దుర్మార్గుడు అయితే వాడిని గాడిద మీద ఎక్కించి ఊరేగించిన సంఘటనలు నాకు తెలుసు. అటువంటి సంఘటనలు రాకుండా చూస్తాము అనే మాట కూడా మీ ముందు వుంచుతూ, ఏదైతే చట్టాన్ని మీ ముందు ప్రవేశపెట్టామో ఈ 8 సవరణలను కూడా ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN : The Question is :

" That this House disapproves the Andhra Pradesh Chit Funds (Amendment) Ordinance, 2007 (A.P. Ordinance No. 11 of 2007 ) promulgated by the Governor on 24th September, 2007. "

(PAUSE)

The Statutory Resolution was lost.

CHAIRMAN: The question is :

"That the Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 - 7, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE :**

CHAIRMAN: The question is :

" That Clauses 2 - 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clauses 2 - 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

HON'BLE MINISTER FOR ENDOWMENTS (SRI RATNAKAR RAO JUVVADI ) : Sir, I beg to move:

" That the Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007 be passed."

CHAIRMAN: Motion moved. The question is :

" That the Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007 be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## ANNOUNCEMENT

CHAIRMAN : I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Thursday, the 15th November, 2007 and the amendments to the Bill will be received up to 1.00 P.M. on 15-11-2007:

1. The Land Acquisition (Andhra Pradesh Amendment) Bill, 2007 (L.A. Bill No.29/2007).

2. The Andhra Pradesh Government Medical and Dental Institutions ( Conversion into Semi Autonomous) Bill, 2007 (L.A.Bill No. 30/2007).

The House is adjourned to meet tomorrow at 8.30 am on Thursday, the 15th November, 2007.

(The House then adjourned at 9.06 pm to meet at 8.30 am tomorrow i.e., on Thursday, the 15th November, 2007).